మేషం  వృషభం  మిథునం

మీనం  కటకం



కుంభం  సింహం

మకరం

# శ్రీ ఆనందనామ సంవత్సర

## సిద్ధాన్త పంచాఙ్గము 1974-75

కన్య

తిరుమల తిరుపతి దేవస్థానముల ప్రచురణము

ధనస్సు  వృశ్చికం

ఓమ్

శ్రియై నమః

శ్రీలక్ష్మీవేంకటేశాయ నమః

# శ్రీ ఆనందనామ సంవత్సర

## సిద్ధాన్త పంచాఙ్గము

## 1974-75

తిరుమల తిరుపతి దేవస్థానముల సిద్ధాన్తి వగైరా మిరాశిదార్,

శ్రీమాన్ పరవస్తు సిద్ధాన్తి శ్రీ చిన్నస్వామి అయ్యంగార్ వారిచే గణింపబడి

తిరుమల తిరుపతి దేవస్థానముల ఆస్థాన పణ్డితులు

తర్క-వేదాన్త మహావిద్వాన్, విద్యాభూషణ, ఆగమవిద్యాసార్వభౌమ,

అప్పికట్ల శ్రీమాన్ పణ్డిత వేదాన్తం జగన్నాథాచార్యుల వారిచే సరిచేయబడి

తిరుమల తిరుపతి దేవస్థానముల ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారగు

శ్రీ యస్. వి. సుబ్రమణియన్, బి. యస్‌సి., (హానర్సు) ఐ. ఎ. ఎస్. గారిచే ప్రకటింపఁబడినది.

తి రు ప తి

1974

ఓమ్

## శ్రీ వేంకటేశభగవాన్



ఓమ్॥ మత్వాదౌ శరణం వ్రజేతి చరణౌ సంసార సిన్ధుస్తదా
జానుం సంస్పృశతీతి జానుమపి పాణిభ్యాం స్వయం దర్శయన్ ।
శేషాద్రౌ జగతోఽస్యరక్షణధియాఽతిష్ఠద్దయా సాగరః
స శ్రేయాంసి చతుర్భుజః కలయతాం శ్రీ శ్రీనివాసః ప్రభుః ॥

"తిరుమల తిరుపతి దేవస్థానముల ఆస్థాన విద్వాన్"

# శ్రీ ఆనందనామ సంవత్సర

# సిద్ధాన్త

# పంచాఙ్గ పీఠికా

ఓమ్

# శ్రీ పద్మావతీదేవి



ఓమ్॥ ఈశానాం జగతోఽస్య వేంకటపతేర్విష్ణోః పరాం ప్రేయసీం
తద్వక్షస్థ్సలనిత్యవాసరసికాం తత్ క్షాంతిసంవర్ధినీమ్ ।
పద్మాలంకృతపాణిపల్లవయుగాం పద్మాసనస్థాం శ్రియం
వాత్సల్యాదిగుణోజ్జ్వలాం భగవతీం వందే జగన్మాతరమ్ ॥

ఓమ్

శ్రీ రస్తు

శ్రీలక్ష్మీవేంకటేశః ప్రసన్నో భవతు

శ్రీ శ్రీనివాసాయ పరస్మై బ్రహ్మణే నమః

# * పీఠికారంభః *

ఓమ్॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ । ప్రసన్నవదనం ధ్యాయేత్సర్వవిఘ్నోపశాంతయే ॥
యస్యద్విరదవక్త్రాద్యాః పారిషద్యాః పరశ్శతమ్ । విఘ్నం నిఘ్నంతి సతతం విష్వక్సేనం తమాశ్రయే ॥

శ్రీమాన్ శ్రీశేషపృథ్వీధరశిఖరపరిస్పందిపాదారవింద-
ద్వంద్వో మందీకృతేందుప్రభరుచిరుచిరస్వాంతస్సంతనోతు ।
లక్ష్మీం లక్ష్మీవియోగాసహనిజహృదయః కోపి కారుణ్యపూర్ణో
దేవాధీశః ప్రఫుల్లాంబుజదళనయనస్సర్వదా సర్వదో నః ॥

కంధర్పకోటి సదృశం కమనీయవేషం ముక్తావళీలలితకంఠముదారహారమ్ ।
పీతాంబరద్యుతి విరాజిత దివ్యదేహం శ్రీ వేంకటేశ వపురాత్మని సన్నిధత్తామ్॥

మానాతీత ప్రథిత విభవాం మంగళం మంగళానాం
వక్షఃపీఠీం మధువిజయినో భూషయన్తీం స్వకాన్త్యా ।
ప్రత్యక్షానుశ్రవిక మహిమ ప్రార్థినీనాం ప్రజానాం
శ్రేయోమూర్తిం శ్రియమశరణస్త్వాం శరణ్యాం ప్రపద్యే ॥

శ్రీవిష్ణుచిత్తకులనందనకల్పవల్లీం శ్రీరంగరాజహరిచందనయోగదృశ్యామ్ ।
సాక్షాత్ క్షమాం కరుణయా కమలామివాన్యాం గోదామనన్యశరణశ్శరణం ప్రపద్యే ॥

విశదోర్ధ్వపుండ్రవిలసన్ముఖాంబుజం లలితోపవీతకలితోరువక్షసమ్ ।
కరపద్మవ్రజకలితత్రిదండకం కలయే యతీంద్రమహనీయవిగ్రహమ్ ॥

ఆరోగ్యం పద్మబంధుర్వితరతు సతతం సంపదం శీతరోచిః
భూలాభం భూమిపుత్రస్సకలగుణయుతాం వాగ్విభూతిం చ సౌమ్యః ।
సౌభాగ్యం దేవమంత్రీ వితరతు సతతం భార్గవశ్శౌర్యమార్కిః
ధైర్యం రాహుశ్చ కీర్తిం సకలశుభయుతాం కేతురిష్టార్థసిద్ధిమ్ ॥

అబ్దాదౌ బంధుసంయుక్తో మంగళస్నానమాచరన్ । వస్త్రైరాభరణైర్దేహమలంకృత్య తతశ్శుచిః ॥
శ్రీవేంకటాచలాధీశం శ్రీనిధిం కరుణానిధిమ్ । నమస్కృత్య హృషీకేశం యతిరాజం చ నిత్యశః ॥
సంవత్సరఫలం సమ్యగ్యశ్శృణోత్యేకమానసః । దద్యుర్మనోరథం సర్వం దేవతాః ఫలముత్తమమ్ ॥
జ్యోతిశ్శాస్త్రం మహాపుణ్యం ప్రమాణత్వేన నిశ్చితమ్। చంద్రార్కౌ తత్ర సాక్షిత్వం భజేతే నిశ్చలం యతః॥
యథా శిఖామయూరాణాంనాగానాంమణయోయథా। తథా వేదాంగశాస్త్రాణాం జ్యోతిషం మూర్ధ్నిసంస్థితమ్

త్రిస్రశ్ఛాయాంగుళీర్యో వహతి విషువతో వేంకటాఖ్యో గిరీంద్రః
తత్పార్శ్వే శ్రీనగర్యాం విరచితవసతిర్నాథమౌనీంద్రవీథ్యామ్ ।
శ్రీమాన్ పంచాంగమేతత్కలయతి పరవస్త్వయాంభోధి చంద్రః
విద్వాన్ శ్రీ చిన్నస్వామీ బుధజనవిహితః కృష్ణమాచార్యసూనుః
యేన జ్యోతిష విదుషా రవిసిద్ధాన్తం సమగ్రమనుసృత్య
గణితం పంచాంగమిదం గుణితం విబుధైశ్చిరం జీయాత్ ॥

## శ్రీ ఆనందనామ సంవత్సర ఫలితాంశములు

ఈ సంవత్సరమున నాయకులలో ఆరుగురు పాపులు, ముగ్గురు మాత్రమే శుభులైనందున ప్రజాకల్లోలములు రాజ్యాంగమునందు అన్యోన్య వైరములేర్పడుట, చోర రోగాగ్ని బాధలు, అంతట కల్లోలములెక్కువగుట, అన్యాయ మెక్కువగ నుండును. చైత్రాది మూడు నెలలు యెండలధికముగ నుండి పశ్చిమ గాలి ఎక్కువగ నుండును. సముద్ర పర్వతములందెక్కువ వర్షించును. అన్నిటికి ధర నిలకడ కల్గును. లోహాదులు గిరాకిగానుండును. తొలకరి వర్షము నిదానమగును. వర్షకాలమున తగినంత వృష్టికలుగదు. దుర్యోగము లెక్కువగ నున్నందున దేశోపద్రవాదు లేర్పడును, ప్రజలకు రోగబాధ నష్టములుండును. మొదటి పంటకు వృద్ధిలేదు. తక్కువగ ఫలించును. ఆఖరుపంట అధికముగ ఫలించును. మొత్తముమీద దుర్భిక్షముగనేయుండును, సామాన్యపంట పండును. పశుజాతికి రోగపీడలేర్పడి నష్టము కలుగును. పశుగ్రాసము కరవగును. జగల్లగ్న వర్షలగ్న విచారణ చేతను దేశము అరిష్ట ఫలములతో కూడి యుండును. ఇంటింట కలహము లెక్కువగు చుండును. జననాశ మెక్కువ, ద్రవ్యపు కొరత ఏర్పడును. రాజ్యాంగమునందు నీచస్థితి కల్గును. మే 4-వ తేది వైశాఖ శుద్ధ ౧౩ శనివారం దొల్లు కర్తరీ. వైశాఖ. బ. ౫ శనివారము (11-5-74) నిజకర్తరి జ్యేష్ట శుద్ధ సప్తమి మంగళవారము 28-5-74 కర్తరీ సమాప్తి కల్గును. జ్యేష్ఠ శుద్ధ ౧౫ మంగళవారము జూన్ 4-వ తేది చంద్రగ్రహణము, కార్తీక శుద్ధ ౧౫ శుక్రవారము నవంబరు 29 బింబాదికగ్రాస చంద్రగ్రహణము కల్గును; మాఘ శుద్ధ ౧౦ శుక్రవారము 21-2-75 పార్థ త్రికోటి తీర్థరాజ ప్రణీతానది పుష్కర ప్రవేశము. నిజభాద్రపద బహుళ షష్ఠి ఽ సోమవారం 7-10-74 ప్రభృతిమార్గశి శుద్ధషష్ఠి ఽ గురువారము 19-12-74 పర్యంతం ప్రాగస్తమిత శుక్ర మౌఢ్యం. మాఘ బహుళ ౧౪ మంగళవారము 11-3-75 ప్రభృతి ఫాల్గుణ బహుళ ౧౪ గురువారము 10-4-75 పర్యంతము పశ్చాద స్తమిత గురు మౌఢ్యం ఒక తూము గాలి రెండుతూముల వృష్టికలిగి 5 వీసము లధికఫలితము ఏర్పడినను అంతట పైరుపంటలు సామాన్యముగ నుండును.

స్వస్తి సర్వేషాం సమస్తసన్మంగళాని భవన్తు। సర్వేజనా స్సుఖినో భవన్తు.

శ్రీ శ్రీ శ్రీ

*

## భావి రాక్షసనామ సంవత్సరే రాజాది సూచనమ్

రాజా - శనిః । మంత్రీ - చంద్రః । సేనాధిపతిః - రవిః సస్యాధిపతిః - గురుః । ధాన్యాధిపతిః - కుజః । అర్ఘాధిపతిః - రవిః । మేఘాధిపతిః - రవిః । రసాధిపతిః - శనిః । నీరసాధిపతిః - బుధః । పశుపాలకః - బలభద్రః । స్థానసంరక్షకః - యమః ।

## అబ్దత్రయనిరూపణమ్

అథాస్మిన్దేశే లోకవ్యవహారార్థం చాంద్రమానాబ్దో గ్రాహ్యః। చాంద్రమానేన చైత్రశుక్ల ప్రతిపత్ భానువాసరే వత్సరారంభః। శేషాచలస్య దక్షిణదేశే సౌరమానాబ్దో గ్రాహ్యః। సౌరమానేన చైత్ర బహుళ సప్తమి భానువాసరే వత్సరారంభః। చాంద్రసౌరమానాభ్యాం ఆనందనామ సంవత్సరః। వింధ్య స్యోత్తరదేశేబార్హస్పత్యమానాబ్దోగ్రాహ్యః। బార్హస్పత్యమానేన అక్షయనామ సంవత్సరః। సర్వత్ర గురూదయవశాత్ ఫలప్రదర్శనార్థం భాద్రపదాబ్దః॥

## అబ్దత్రయ ఫలమ్

### చాంద్రసౌరమానములచే - ఆనందనామ సంవత్సర ఫలమ్

శ్లో॥ ఆనందవత్సరేసర్వజంతవః పశవస్సదా।
ఆక్రందయంతిచాన్యోన్యం నవధాన్యం క్వచిత్క్వచిత్ ॥

తా॥ సమస్త జంతువులు అన్యోన్య వైరముచే దుఃఖపడుచుండును. రోగ భయము నష్టము కల్గును. సస్యాభివృద్ధి తక్కువ. అన్ని ధాన్యములు కొద్దిగ ఫలించును.

### బార్హస్పత్యమానేన - అక్షయ (క్షయ) సంవత్సర ఫలమ్

శ్లో॥ నరాన్ గజానశ్వఖరోష్ట్రి పక్షిన్మృగాంస్తథాచాఖిల భూతరాశీన్।
త్రిభాగశేషం కురుతేక్షయాబ్దే మహీత్వనావృష్టి నృపా హతాశ్చ ॥

తా॥ మనుష్యులు, ఏనుగులు, గుర్రములు, గాడిదలు, ఒంటెలు, పక్షులు, మృగములు, ఆవులు, రోగపీడలుకల్గి మూడవభాగము మిగిలియుండును. భూమియందనావృష్టి రాజ్యాధిపతులకు నష్టము కల్గును, దూది, గంధము, తైలము, చెఱకు, తీపి సస్యములు నశించును. రోగాది ఉపద్రవములు కల్గును.

### సర్వత్ర గురూదయ వశాత్ - భాద్రపదాబ్ద ఫలమ్

శ్లో॥ అబ్దే భాద్రపదే వృష్టిః క్షేమారోగ్యం క్వచిత్క్వచిత్ ॥
పూర్వసస్యాభివృద్ధి స్స్యాన్నాశమేత్యపరం ఫలమ్ ॥

తా॥ సర్వసస్యములకు అరిష్టము కల్గును. పైరులకు పురుగుబాధ యుండును. సువృష్టి క్షేమము. ఆరోగ్యము అల్పమగును, సకాల వృష్టియుండక పునాసాపైరు తక్కువగును. ఆఖరు పంట ఫలించును. కొన్ని చోట్ల సుభిక్షము, క్షామము కల్గును.

## సావనవత్సరారంభః

శ్రీప్రమాదినామ సంవత్సర ఫాల్గుణ బహుళ త్రయోదశి గురువారం (21–3–74) తారీఖున అనగా పంగుని 8-వ తేది సావనవత్సరము ప్రారంభమైనది.

## అథ బ్రహ్మణః పరమాయుఃనిర్ణయః

శ్రీమద్భగవద్దివ్యనాభీకమలజాతస్య పరార్ధద్వయజీవినః చతుర్ముఖస్య బ్రహ్మణః పరమాయుః ప్రమాణ సౌరాబ్దాః పద్మములు ౪, మహాఖర్వములు ౨, ఖర్వం ౧, న్యర్బుదములు ౯, అర్బుదములు ౫, బ్రహ్మణః పరమాయుః వర్షశతమ్। బ్రహ్మణోదినప్రమాణం మహాయుగ సహస్రద్వయం ॥

మహాయుగము అనగా 4320000 సంవత్సరముల పరిమాణముగలది. అది కృత, త్రేతా, ద్వాపర, కలియుగములు అనునామములతో విభాగింపబడి వ్యవహరింపబడుచున్నవి. "యుగంభవేత్ వత్సరపంచకేన యుగానితు ద్వాదశ వర్షషష్ట్యాం" ఇత్యాది శాస్త్రవచనములు. ప్రభవాది షష్టిసంవత్సరము లలో అయిదు సంవత్సరములు ఒకయుగము. అట్టియుగసంఖ్యచే షష్టిసంవత్సరములు $(5 \times 12 = 60)$ 12 యుగములుగానగుచున్నవి అని చెప్పుచున్నవి. అట్లు యుగముగానైన అయిదు సంవత్సరములను గూర్చి కృష్ణయజుర్వేదము (తైత్తిరీయ బ్రాహ్మణము) ఇట్లు చెప్పుచున్నది.

"సంవత్సరోసి, పరివత్సరోసి, ఇదావత్సరోసి, ఇదువత్సరోసి, ఇద్వత్సరోసి. వత్సరోసి ॥ఇతి॥ ఇందులకు విద్యారణ్యభాష్యము.

ప్రభవాదిషు షష్టిసంవత్సరేషు ఏకైకస్మింశ్చ క్రమేణ సంవత్సర పరివత్సరాది శబ్దాఃవర్తన్తే ........................................................... పంచస్వేతేష్వనుగతాకారః వత్సరః। ఏతద్రూపోఽసి. ఏవమంగిరశ్శ్రీముఖ భవ యువాదిషు ఏకాదశసు పంచకేషు యోజయితవ్యం ॥ఇతి॥ అని చెప్పుచున్నది.

అనగా, ప్రభవాది అయిదు సంవత్సరములు, "సంవత్సరము, పరివత్సరము, ఇదావత్సరము ఇదువత్సరము, ఇద్వత్సరము. అను నామములుకలవై యున్నవి. ఇటులనే మిగతా ప్రతి అయిదు సంవత్సర ములకు నామములను తెలియదగియున్నది. ఇటుల లెక్కించిన ఈ ఆనందనామ సంవత్సరము ప్రభ వాదిగా 48 వ సంవత్సరమగుటచే పదియవ యుగములో రెండవవత్సరమగుచున్నది. దీనిని పరివత్సర శబ్దముచే వైదికులు వ్యవహరించుచున్నారు. దీనియందు విషమఫలములు కలిగియుండును. అని శాస్త్రములు చెప్పుచున్నవి.

దయానముద్రుడగు శ్రీ వేంకటేశప్రభువు యొక్క అనుగ్రహ పాత్రులగు వారలకు అన్నియు శుభప్రదములుగాను సుఖప్రదములుగాను ఉండునని తలంచవలసియున్నది.

ఏవంభూతస్యాఽస్య ఆనందనామసంవత్సరస్య సృష్ట్యాదిగత సౌరాబ్దాః–౧౯౫,౫౮,౮౫,౦౭౫, కల్యాదిగతాబ్దాః–౫౦౭౫, శాలివాహనశకగతాబ్దాః - ౧౮౯౬, విక్రమ శకఃగతాబ్దాః - ౨౦౩౦, హిజరీ - ౧౩౮౩,౮౪ హూణశకగతాబ్దాః – 1974–75.

## శ్రీ ఆనందనామ సంవత్సరస్య రాజాది నిర్ణయః

| | | |
|---|---|---|
| రాజా - రవిః | అర్ఘాధిపః - శనిః | స్థానసంరక్షకః - బలభద్రః |
| మంత్రీ - రవిః | మేఘాధిపః - శనిః | పూర్వసస్యాధిపతిః - రవిః |
| సేనాధిపః - శనిః | రసాధిపః - గురుః | మధ్యసస్యాధిపః - శనిః |
| సస్యాధిపతిః - బుధ॥ | నీరసాధిపః - కుజః | అంత్యసస్యాధిపః - చంద్రః |
| ధాన్యాధిపః - చంద్రః | పశుపాలకః - యమః | పురోహితః - కుజః |

పరీక్షకః - కుజః। గణకః - బుధః। గ్రామపాలకః - శనిః। దైవజ్ఞః - శుక్రః। రాష్ట్రాధీశః - రవిః। సర్వదేశోద్యోగనాథః - శనిః। అశ్వాధీశః - శనిః। గజాధీశః - కుజః। పశ్వాధీశః - శనిః। దేవాధిపః - కుజః। నరాధిపః - శనిః। గ్రామాధిపః - కుజః। వస్త్రాధిపః - గురుః। రత్నాధీశః - శనిః। వృక్షాధిపః - చంద్రః। జంగమాధిపః - కుజః। సర్పాధీశః - బుధః। మృగాధిపః - శుక్రః। స్త్రీణామధిపతిః - శనిః। శుభకార్యాధిపతిః - శనిః। తక్షకనామక శ్శేషః - సంవాహనామకో వాయుః। చంచలా నామికా విద్యుత్। నైరాశాఖ్యనామకగర్జితం। ఘృతనామకస్సముద్రః। సంవర్తనామకో మేఘః। మేరోః ఉత్తరదిగ్భాగే మేఘోత్పత్తిః। త్ర్యాఢకపరిమితా వృష్టిః। ఏకాఢకపరిమితో వాయుః। ఆఢకము బ్రాహ్మణ హస్తగతమగుటచే దుర్భిక్షము సస్యనాశనము కలుగును.

ఆఢక ప్రమాణం : శ్లో॥ షష్టియోజన విస్తీర్ణం శతయోజన మున్నతం।
ఆఢకస్య ప్రమాణం తు దేవమానేన గణ్యతే॥

వర్ష విభాగః : శ్లో॥ దశభాగాస్సముద్రేషు పర్వతేషు చ సప్త చ।
ద్వౌభాగౌ భువి పర్జన్యస్త్వేవం వర్షతి చ త్రిధా॥

## రాజాది నవనాయక ఫలమ్

### రాజ్ఞః రవేః ఫలమ్

శ్లో॥ అన్యోన్యవైరం క్షితిపాలకానాం నాత్యంబుముంచంతి బలాహకాశ్చ
భూపాద్భయం శస్త్రభయం నరాణాం చోరాగ్నిబాధా అబ్దపతౌ దినేశే॥

తా॥ రాజ్యాధిపతులకు పరస్పర వైరము కలుగును. మేఘములు సమవృష్టికలిగియుండును. ప్రజలకు అనుకొనని బాధలు కలుగును. చోరాగ్ని శస్త్రబాధలధికముగ నుండును.

### మంత్రిణః రవేః ఫలమ్

శ్లో॥ రాజ్ఞామన్యోన్య వైరత్వమనావృష్టిర్నిరంతరం।
అధర్మనిరతా మర్త్యాః భాస్కరస్య చ మంత్రితః॥

తా॥ రాజ్యాంగ పాలకులు పరస్పర విరోధముగ నుందురు. అనావృష్టికలుగును. ప్రజలు అధర్మపరులై యుందురు.

### సేనాధిపతేః శనేః ఫలమ్

శ్లో॥ అధర్మిణోనృపాస్సేనాహీనాః పాపకృతో నరాః।
పరస్పరం క్షోభకృతస్సేనాధీశే శనైశ్చరే॥

తా॥ రాజ్యాంగములందు అధర్మమెక్కువగును. బలహీనము కలిగియుండును. ప్రజలు పాపకార్యములధికముగ చేయుచు అన్యోన్యకలహముల పాలగుదురు.

## సస్యాధిపతేః బుధస్య ఫలమ్

శ్లో॥ మధ్యవృష్టిర్మందసస్యం మేఘా వాతేన పీడితాః ।
త్రస్యంతి మనుజా నిత్యం బుధే సస్యాధిపే సతి ॥

తా॥ మధ్యమవృష్టియు, సస్యములకు వృద్ధిలేకుండుట, పురుగుబాధ, మేఘములకు వాయు పీడకలిగి తగిన వర్షము లేకుండుట, ప్రజలు భయపీడితులై యుందురు.

## ధాన్యాధిపతేః చంద్రస్య ఫలం

శ్లో॥ బహుక్షీరప్రదా గావః సర్వే వ్యాధివివర్జితాః ।
సుభిక్షం చ మహావర్షం చంద్రే ధాన్యాధిపే సతి ॥

తా॥ ఆవులు పాలు సమృద్ధిగనిచ్చును. ప్రజలు రోగరహితులుగ నుందురు. అతివృష్టి, అనావృష్ట్యాది భయబాధలు కలుగును. కొన్నిచోట్ల అనావృష్టి కలుగును.

## అర్ఘాధిపతేః శనేః ఫలమ్

శ్లో॥ తిలమాషకుళత్థాది కృష్ణధాన్యాని యాని చ ।
ఫలంతి కృష్ణభూమిస్తుఫలత్యర్ఘాధిపే శనౌ ॥

తా॥ నూవులు - మినుములు - ఉలవలు - మొదలగు నల్లనిధాన్యములు, నల్లభూమి బాగుగా ఫలించును.

## మేఘాధిపతేః శనేః ఫలమ్

శ్లో॥ మధ్యసస్యమనర్ఘం చ ఖండవృష్టిః ప్రజాయతే।
నీలధాన్య సమృద్ధిశ్చ మందే మేఘాధిపే సతి ॥

తా॥ అన్ని పంటలు తక్కువగా ఫలించును. అన్నిటికి వెలలు తగ్గుట, సువృష్టి లేకుండుట, ఖండవృష్టి, మేఘ చలనమెక్కువ, నల్లధాన్యములు పంట కలుగును.

## రసాధిపతేః గురోః ఫలమ్

శ్లో॥ సువృష్టిస్సర్వసస్యానాం ఫలితాః వృక్షజాతయః ।
సదారోగ్యం సుభిక్షం చ జీవే యది రసాధిపే ॥

తా॥ వృక్షజాతులు ఫలవంతములగును. అంతట ఏకరీతిగ వర్షముండదు అనావృష్ట్యాది బాధలెక్కువ. మిశ్రమ ఫలములుండును.

## నీరసాధిపతేః కుజస్య ఫలమ్

శ్లో॥ ధరాసుతే నీరసపేసతీహ కస్తూరితామ్రారుణచందనాని ।
ప్రవాళహేమారుణ కుంకుమాది రక్తాని వస్తూని బహూని చ స్యుః ॥

తా॥ కస్తూరి, రాగి, చందనము, పగడము, బంగారు, అగరు, కుంకుమ మొదలగు రక్తవస్తువులు సమృద్ధిగ నుండును.

## రాజమంత్ర్యైక్యఫలమ్

యీ సం॥మున రాజును మంత్రియు సూర్యుడై నందున దొంగలచేతను, అగ్నిచేతను, శస్త్రములచేతను రాజులు పీడింపబడుదురు. రాజ్యాంగములందు కల్లోలములెక్కువగును. అధర్మమెక్కువగానుండును.

### పశుపాలకుడు – యముడు, స్థానసంరక్షకుడు – బలభద్రుడై నందున ఫలము

శ్లో॥ ప్రేతరాజా పశూన్హంతి (అనర్ఘమల్పవృష్టిశ్చ) స్వల్ప క్షీరం।
తథా తృణం పశుపీడాభవేన్నిత్యం యమశ్చే తృశునాయకే ॥

తా॥ పశువులకు రోగబాధలు ధరలు లేకుండుట, అల్పవృష్టి, పాలు తక్కువగుట, మేత కరువు కలుగును. పశువులకు పీడ కలుగును. స్థాన సంరక్షకుడు బలభద్రుడైనందున మధ్యదేశమున సుభిక్షమున్ను ఇతరత్రా అతివృష్టి అనావృష్ట్యాది విపరీతములున్ను కొన్నిచోట్ల సస్యాభివృద్ధియున్నను తగినంత పంటలేకుండుట. పైరులకు పురుగుబాధారిష్టములధికమున్ను అంతట మొత్తముమీద పంటతక్కువగనుండును.

పూర్వ, మధ్య, అంత్య సస్యాధి పతులయొక్క ఫలములు :– పూర్వ, మధ్య, సస్యాధిపతులు రవి – శనులై నందున ప్రనాసాపైరులకు తగినంత వర్షములేక నష్టము కలుగును. ముదురు పైర్లు సకాలవృష్టిలేక నష్టపడును. అంతట పంటతక్కువగును. మాగాణి, వరి, నీటిపంటకు పురుగుబాధకల్గి తగినంత ఫలితమురాదు. పైరుమీద కనుపించినంత పంట రానేరదు. అంత్య సస్యాధిపతి చంద్రుడై నందున ఆఖరుపంట పొగాకు. మిర్చి, పసుపు బాగాపండును. ధాన్యాదులు తగ్గును.

### సంవర్తనామక – మేఘఫలమ్

నవమేఘముల పక్షమున సంవర్తనామమేఘము, మేరుపర్వతమున కుత్తర భాగమునపుట్టును.

శ్లో॥ వాయుపూరిత తోయం చ వర్షణం సర్వదిక్షు చ।
లవణార్ణవపర్యంతం సంవర్తాభ్రస్య లక్షణమ్॥

తా॥ మేఘచలనమధికముగనుండును. మేఘము తగినంత వర్షము నివ్వక వాయుపీడచే భంగము కలుగుచుండును. జీవరాశికి నష్టమున్ను, భూమియందు వృష్టి భంగము కలుగును, ఉత్తర ఈశాన్యములందు అతివృష్టికలిగి జలోపద్రవాది బాధలేర్పడి నష్టము కలుగును. దేశమున శాంతిలేకుండును. కర్షకులు వర్షముకొరకెదురు చూచెదరు. సువృష్టికలుగునట్లగుపడుచు అనావృష్టియే కలుగుచుండును. అంతట సుభిక్షము కలుగదు.

### అథ కందాయములు

| అశ్వ | భర | కృత్తి | రోహి | మృగ | ఆర్ద్రా | పున | పుష్య | ఆశ్లే |
|---|---|---|---|---|---|---|---|---|
| ౩ | ౬ | ౧ | ౪ | ౭ | ౨ | ౫ | ౦ | ౩ |
| ౨ | ౦ | ౧ | ౨ | ౦ | ౧ | ౨ | ౦ | ౧ |
| ౦ | ౩ | ౧ | ౪ | ౨ | ౦ | ౩ | ౧ | ౪ |

| మఖ | పుబ్బ | ఉత్తర | హస్త | చిత్త | స్వాతి | విశా | అనూ | జ్యేష్ఠ |
|---|---|---|---|---|---|---|---|---|
| ౬ | ౧ | ౪ | ౭ | ౨ | ౫ | ౦ | ౩ | ౬ |
| ౨ | ౦ | ౧ | ౨ | ౦ | ౧ | ౨ | ౦ | ౧ |
| ౨ | ౦ | ౩ | ౧ | ౪ | ౨ | ౦ | ౩ | ౧ |

| మూల | పూ-షా | ఉ-షా | శ్రవ | ధని | శత | పూ-భా | ఉ-భా | రేవ |
|---|---|---|---|---|---|---|---|---|
| ౧ | ౪ | ౭ | ౨ | ౧ | ౦ | ౩ | ౬ | ౧ |
| ౨ | ౦ | ౧ | ౨ | ౨ | ౧ | ౨ | ౦ | ౧ |
| ౪ | ౨ | ౦ | ౩ | ౪ | ౪ | ౨ | ౦ | ౩ |

ఆదిశూన్యే మహావ్యాధిః। మధ్యశూన్యే మనోవ్యధా। అంత్యశూన్యే ఫలం స్వల్పం। త్రిశూన్యే నిష్ఫలం భవేత్ ॥
విషమేత్వర్థ లాభస్స్యాత్। సమే తు సమతా భవేత్ । శూన్యే శూన్యత్వమాప్నోతి కందాయ ఫలమీదృశమ్ ॥

విశేషములు : ఒక్కొక్క కందాయఫలము నాల్గు మాసములకు వర్తించును. మొదటి కందాయములో సున్నయున్న మహావ్యాధి, రెండవదానిలో సున్న యున్న మనో వ్యాకులత, మూడవ దానిలో సున్నయున్న స్వల్ప ఫలము, మూడు కందాయములు కలిపిన బేసిసంఖ్య ఐనచో అర్థలాభము, సమసంఖ్య అయినచో సమ ఫలము, మూడు కందాయములందు సున్న యున్నచో నానావిధ కష్టనష్టములుకలుగును.

## ఆదాయ వ్యయఫలం

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| మేషవృశ్చికయోః | ఆ. | ౨ | వ్య. | ౧౪ | సింహస్య | ఆ. | ౧౧ | వ్య. | ౧౧ |
| వృషభతులయోః | ,, | ౧౧ | ,, | ౫ | ధనుర్మీనయోః | ,, | ౫ | ,, | ౫ |
| మిథునకన్యయోః | ,, | ౧౪ | ,, | ౨ | మకరకుంభయోః | ,, | ౮ | ,, | ౧౪ |
| కటకస్య | ,, | ౮ | ,, | ౨ | సర్వాయవ్యయౌ | ,, | ౫౬ | ,, | ౫౬ |

## రాజపూజ్యత్వాఽవమానాని

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| మేషస్య | పూ. | ౫ | అ. | ౭ | సింహస్య | పూ. | ౩ | అ. | ౬ | ధనుషః | పూ. | ౧ | అ. | ౫ |
| వృషస్య | ,, | ౧ | ,, | ౩ | కన్యాయాః | ,, | ౬ | ,, | ౬ | మకరస్య | ,, | ౪ | ,, | ౫ |
| మిథునస్య | ,, | ౪ | ,, | ౩ | తులాయాః | ,, | ౨ | ,, | ౨ | కుంభస్య | ,, | ౭ | ,, | ౫ |
| కటకస్య | ,, | ౭ | ,, | ౩ | వృశ్చికస్య | ,, | ౫ | ,, | ౨ | మీనస్య | ,, | ౩ | ,, | ౧ |

## అ థ సం వ త్స ర ఫ ల మ్

| | | |
|---|---|---|
| అశ్వి, పుష్య, స్వాతి, అభిజిత్ వారికి | — | మనస్తాపము |
| భరణి, ఆశ్లే, విశాఖ, శ్రవణం వారికి | — | రాజపూజ్యత |
| కృత్తిక, మఖ, అనూరాధ, ధనిష్ఠ వారికి | — | శతృభయం |
| రోహిణి, పుబ్బ, జ్యేష్ఠ, శతతార వారికి | — | భూషణం |
| మృగ, ఉత్త, మూల, పూ-భా వారికి | — | రోగం |
| ఆర్ద్ర, హస్త, పూ-షా, ఉ-భా వారికి | — | ఆయుష్యం |
| పున, చిత్త, ఉ-షా, రేవతి వారికి | — | అర్థలాభము |

## అథ వర్షధాన్యాదయః

వర్షం ౧౩, ధాన్యం ౫, శీతం ౨, తృణం ౧౨, ఉష్ణం ౫, మారుతం ౧౩, ప్రజావృద్ధి ౧౫, తన్నాశః ౧౫, రాజవిడ్వరం ౧౧, ఉగ్రం ౫, పుణ్యం ౫, పాపం ౫, వ్యాధి ౯, ఉపశమనం ౧౨, ఆచారః ౧౫, అనాచారః ౨, జన్మాని ౧౫, మరణాని ౯, దేశోపద్రవం ౯, దేశస్వాస్థ్యం ౧౯, చోర భయం ౨, తన్నాశః ౯, అగ్నిభయం ౧౧, తన్నాశం ౧౫, మృగోపద్రవం ౫, మృగక్షయం ౧౨, కీటక భయం ౧౯, తన్నాశః ౧౧, మూషకవృద్ధి ౧౧, తన్నాశః ౩, సర్పోపద్రవం ౫, తన్నాశః ౧౯, కామః ౧౧, లోభః ౧౫, మోహః ౧౫, మదః ౧౧ మాత్సర్యం ౩, సుఖం ౯, దుఃఖం ౧౩, భోగః ౧౫, విడంబం ౧౫, మనోవ్యథ ౧౩, ద్వేషః ౯, ప్రతిష్ఠ ౩, అప్రతిష్ఠ ౧౩, ద్యూతం ౫, మత్తత ౧౩, పురుషోత్పత్తిః ౨, స్త్రీణాముత్పత్తిః ౯, ధాతువృద్ధి ౧౫, భయం ౩, శౌర్యం ౨, దుష్టనిగ్రహః ౧౧, శిష్టపాలనం ౧౫, సత్యం ౧౯, అసత్యం ౫, విశ్వాసః ౨, అవిశ్వాసః ౯, దయ ౧౧, నిర్దయ ౧౫, న్యాయం ౧౨, అన్యాయం ౧౯, సస్యవృద్ధి ౬, తన్నాశః ౮, క్షుధా ౨, తృష్ణా ౧౩, నిద్ర ౩, ఆలస్యం ౧౧, ఉద్యోగః౧౩, శాంతం ౧, క్రోధం ౧౩, డంబం ౯, మిత్రభేదం ౧౩, ఇష్టత ౩, రసనిష్పత్తిః ౧౧, ఫలనిష్పత్తిః౯, ఉత్సాహం౧౯, జ్ఞానం ౨, అజ్ఞానం ౧౧, కాపట్యం ౧౩, నిష్కాపట్యం ౯, ధార్మికం ౧౨, అధార్మికం ౧, గోమాయువృ ౧, తన్నాశః ౪, సస్యకీటవృ ౧, తన్నాశః ౧౨, శుభ ౨, తన్నాశః ౧౦, మశకవృ ౪, తన్నాశః ౧౧, మత్కుణవృ ౧౦, తన్నాశః ౧౩, వృశ్చికవృ ౧, తన్నాశః ౧౦, వ్యాఘ్రవృ ౧౩, పక్షివృ ౧౦, తన్నాశ ౪, ధేనువృ ౪, తన్నాశః ౨, మహిషవృ ౦, తన్నాశః ౪, మృగవృ ౧౩, తన్నాశః ౪, ఛాగవృ ౧౦, తన్నాశః ౧౩, అశ్వవృ ౧, తన్నాశః౧౦, గజగవృ ౧౩, తన్నాశః౧౦, ఉష్ట్రివృ ౫, తన్నాశః౫ విప్రవృ౧, తన్నాశః ౩, క్షత్రివృ ౫, తన్నాశ ౩, వైశ్యవృ ౭ తన్నాశః ౪, శూద్రవృ ౩, తన్నాశః ౪, మ్లేచ్ఛవ ౧, తన్నాశః ౫, సంకరవృ ౫, తన్నాశః ౩, నవరత్నవృ ౪, తన్నాశః ౪, మరకతం ౫, తన్నాశః ౩, వజ్రం ౭, వైడూర్యం ౫, గోమేదకం ౧, పుష్యరాగం ౧, నీలం ౧, ప్రవాళం ౧, మౌక్తికం ౧, ఇతర రత్నాది ౧, సువర్ణం ౦, రజతు ౫, తామ్రం ౭, కాంస్యం ౧౭, లోహం ౦, అయః ౮, త్రిపు ౧౦ సీసం ౧౦, రసవృ ౮, శాలివృ ౮, కుళుద్ధ ౧౭, తిలవృ ౧౪, మాష ౭, ముద్గవృ ౭, సర్షప ౧౦, చనక ౧౬, ఆఢకం ౧౦, గోధుమ ౮, కోద్రవ ౪, ప్రియంగ ౧౦, యావనాళ ౧౭, శ్యామాక ౬, రాజమాష ౧౪, నీవార ౧౬, శింబి ౧౯, వనజవృ ౧౩, నారికేళ ౧, మాతులుంగవృ ౭౭, జంబీర ౧౬, ఖర్జూర ౧౬, రంబా ౭౦, చూత ౨, కపిత్థ ౨, తింత్రిణీ ౭, ధాత్రీ ౧, అతివృ ౧౩, మౌషకవృ ౧౧, శుభ ౧౫, శుకవృ ౩, స్వచక్రభయం ౧౧, పరచక్రభయం ౩, స్వప్నం ౧౭, సుషుప్తి ౦, జాగ్రత్ ౮, పైశున్యం ౮, క్రోధ ౧, సంగమం ౭ జ్ఞానం ౧౦, అజ్ఞానం ౧౦, భక్తి ౬, ధ్యానం ౦, అండజవృ ౧౨, స్వేదజం ౧౫, ఉద్భిజం ౨, జరాయుజ ౫, స్థావర ౧౫, జంగమవృ ౧౫, శిలాపాతం ౦, గర్జితం ౩, విద్యుత్ ౩.

## కర్తరీ నిర్ణయము

(4–5–74) వైశాఖశుద్ధ ౧౩ శని మొదలు (28–5–74) జ్యేష్ఠ శుద్ధ ౭ మంగళవారము వరకు కర్తరి గాన ఈ దినములలో గృహారంభం గృహప్రవేశాదులు, గోడకట్టుట, ఇంటికప్పు, యజ్ఞము, క్రయవిక్రయ వ్యాపారము, నూతన వస్త్రధారణ, కర్రపని, వృక్షచ్ఛేదన, భూఘాతము ఆరంభింపగూడదు,

## మౌఢ్యనిర్ణయము

గురు॥ డిశంబరు 19 పర్యంతం ప్రాగస్తమిత శుక్రమౌఢ్యము. మాఘ బ ౧౪ మం॥ మార్చి 75 ప్రభృతి ఫాల్గుణ బ ౧౪ గురు॥ 10 ఏప్రెలు 75 పర్యంతం గురుమౌఢ్యము.

## పుష్కరనిర్ణయము

యీ సంవత్సరము మాఘ శుద్ధ ౧౦ శుక్రవారం (21-2-75) పాథత్రికోటి తీర్థరాజసహిత ప్రణీతానది పుష్కరప్రవేశము.

## అర్ఘనిర్ణయము

చాంద్రార్ఘము: చైత్ర, జ్యేష్ఠ, అధికభాద్రపద, నిజభాద్రపద, మార్గశిర, పుష్య, పాల్గుణ మాసములు సమార్ఘము. వైశాఖ, శ్రావణ, ఆశ్వయుజ, కార్తిక, మాఘ మాసములు శూన్యార్ఘము. ఆషాఢ మాసము అత్యర్ఘము.

సౌరాఘర్ఘ మేష, కన్యా, తులా, మకర, కుంభమాసములు శూన్యార్ఘము, వృషభ, మిధున, కటక, వృశ్చిక, ధను, మీన మాసములు సమార్ఘము సింహమాసము అత్యర్ఘము.

## చంద్రగ్రహణము

జ్యేష్ఠ శు ౧౫ లు భౌమవారము (4-6-1974) రాత్రౌ జ్యేష్ఠా నక్షత్రే రాహుగ్రస్త త్రిపాదాధిక గ్రాస చంద్రోపరాగః యీశాన్యదిశి స్పర్శః వాయువ్యదిశి మోక్షః కృష్ణతామ్రవర్ణః స్పర్శకాలః 1-48 PM మోక్షకాలః 5.00 P.M ఆద్యంతపుణ్యకాలః 3.14

నిత్యభోజనప్రత్యాబ్దికాదులు మామూలుగ ఆచరించవచ్చును. రాత్రికి భోజనముచేయరాదు. బాలవృద్ధాదులకు దోషములేదు.

## పునః చంద్రగ్రహణము

కార్తీక శు ౧౫ భృగువాసరే, రాత్రి రోహిణీ నక్షత్రే కేతుగ్రస్త బింబాధిక చంద్రోపరాగః ప్రాచ్యాం స్పర్శః, పశ్చిమదిశి మోక్షః, కపిలవర్ణః

| | |
|---|---|
| స్పర్శకాలః | 7.14 P.M |
| మోక్షకాలః | 10.49 P.M |
| ఆద్యంతపుణ్యకాలః | 3.35 |

నిత్యభోజన ప్రత్యాబ్దికాదులు ఉదయం 10 గంటల లోగా జరుపుకోవలయును. రాత్రికి గ్రహణానంతరము భోజనము చేయవచ్చును. బాలవృద్ధులకు దోషములేదు.

# రవ్యాది గ్రహసంచార ఫలములు

## రవేః మేషసంక్రాన్తి ఫలమ్

చైత్ర. బ. ౭. శ॥. (13-4-74) రాత్రి గం॥ 1.06 లకు మేషరాశియందు సూర్యుడు ప్రవేశించుటచే తిథిఫలం – క్షేమం, అల్పవృష్టికలుగును. వారఫలం—అల్పవృష్టి అనావృష్టి భయము దుర్భిక్షము కల్గును. క్షేమము ఆరోగ్యం, సుభిక్షదుర్భిక్షము సమానముగ నుండును. కాలఫలం – మధ్యమవృష్టి సస్యారిష్టత, అంతటకలహాదులు, లోకపీడ కలుగును.

## ఆర్ద్రాప్రవేశ ఫలమ్

(22–6–74) ఆషాఢ శు. ౨ శనివారం ఉదయాది గం॥ ౧౨-౩౦ (ప గం॥ 10-29) లకు సూర్యుడు, ఆర్ద్రయందు ప్రవేశించుటచేత తిధిఫలం—సుభిక్షం. కీటకభయం కల్గును. వారఫలం — అన్నిటికి ధరలుతగ్గుట. శాంతిలేకుండుట, చోరరోగాగ్ని బాధలు కల్గును, నక్షత్రఫలం — కొన్నిటికి వెలలధికమున్ను కొన్నిటికి వెలలు, తగ్గును. యోగఫలం — యుద్ధభయం, అధర్మంకల్గును. కరణఫలం — శుభ, అశుభ మిశ్రమ, ఫలములుండును. లగ్నఫలం — ప్రజలకు రోగభయం, నాశనం కల్గును. కాలఫలం — పైరులకు వృద్ధిలేకుండుట, పురుగుబాధ సస్యనాశము కల్గును. దేశమున ఆపదలు అధికముగను ప్రజలకు నష్టకష్ట ములున్నుకల్గును.

## ధరణ్యాషిణ్మండలఫలం

అతివృష్టి, అనావృష్టాదులేర్పడి, నష్టకష్టములుండును.

## మకరసంక్రాన్తి ఫలమ్

శ్లో॥ విషమేష్వర్థలాభస్స్యాత్ సమేతు సమతాభవేత్ ।
శూన్యేశూన్యత్వ మాప్నోతి కందాయఫలమీదృశం ॥
ఆదిశూన్యే మహావ్యాధిః మధ్యాశూన్యే మనోవ్యథా
అంత్యశూన్యే ఫలంస్వల్పం త్రిశూన్యే నిష్ఫలంభవేత్ ॥
రోగారోగ్యాపుణ్య పాపేలాభాలాభౌ జయాజయా
సుఖదుఃఖే వృద్ధిహీనానాదాయ వ్యయసంజ్ఞికా ॥

ఈ వత్సర పుష్యశు ౨ మంగళవారం (14–1–75) ఉదయాది ఘ ౨౩–౩౮ పగలు 3-56 గం॥ మకర సంక్రమణ ప్రవేశము, అస్యపురుషస్య-మహోదర నామధేయః-చోరాణామరిష్టంభవతి. బిల్వోదకస్నానము వలన యుద్ధంభవతి, దేశారిష్టప్రదము. విచిత్ర వస్త్రధారణచే యశోవృద్ధి కలుగును. రజతాభరణము దరించుటచే రజితనాశనకరము తామ్రపాత్రేభక్షణం-లోహనాశః. క్షీరోజ్యముచే-మారీస్ఫోటకాది భయము కలుగును. చూతఫలభక్షణచే-ప్రజాసౌఖ్యకరము, వరాహవాహనం-మహిషనాశనము. అసి ఆయుధము వలన-యుద్ధం భవతి శ్వేతచ్ఛత్రధారణచే-తద్వస్తునాశం. సితపద్మధారణచే-శుభప్రదము. ఉత్తరదిద్వానం-తద్దేశాధిపతులకు నష్టము. ఆజ్ఞాచేష్ట-ప్రజాసౌఖ్యము. ఊర్ధ్వ స్థితిః- రాజసౌఖ్యం. శుక్లమున సంక్రమణ ప్రవేశమున హాహాకార దుర్భిక్షక్షామము లధికము. ప్రజలకు వ్యాధిదుర్భిక్షభయము, లెక్కువ. తిథి-దుర్భి క్షము వారము-వ్యాధి, దుర్భిక్షక్షామములధికము. చోరాగ్నిభయములుండును. పగటికాలము గాన శూద్రులకు అరిష్టము, ౧౨ వ ముహూర్తము-సుభిక్షక్షేమములు తక్కువగయుండును. సంక్రమణ ప్రవేశము ఉదయాది ఘ ౨౩-౩౮ లకు అయినందున ప్రవేశ ప్రభృతి పుణ్యకాలము. సంక్రమణకాలమందు సర్వదానములు, విశేష ఫలప్రదములు. గాన ప్రతివారు తర్పణములుచేసి దానములు చేయవలెను.

# వారఫలాలు

## (యోగపంచక ఫలం)

**చంద్రచారఫలం:**— జ్యేష్ట శు॥ ౧ బుధవారఫలం—సుభిక్షముచేత క్షేమము ఆరోగ్యములతో కూడియుందురు. వర్షమువల్ల సస్యములు వృద్ధిపొందును. రాజులు ధర్మములయందు ఆసక్తులై యుందురు. ఆషాఢ శు॥ ౫ ఇందువారఫలం—సుభిక్షము, క్షేమము, సువృష్టి కల్గును. ఆషాఢ శు॥ ౯ చిత్తా నక్షత్రఫలం—కొన్నిచోట్ల సుభిక్ష, దుర్భిక్షములు, అనావృష్టికల్గును. ఆషాఢ శు॥ ౧౭ రోహిణీ నక్షత్ర ఫలం—అతివృష్టి అనావృష్ట్యాది నష్టకష్టములు అన్నిసస్యములకు నష్టము కల్గును. పుష్య బ॥ ౩౦ మంగళవారఫలం. క్షామం, అనావృష్టి భయము కల్గును.

**కుజచారఫలం:** అబ్దాదిచైత్ర. శు॥ ౯ ఫలం. వృక్షములకుపీడ, పులుంకు రోగభయం. కల్గును. దూదికి, వస్త్రములకు, నూలుకు ధర విశేషముగనుండును. వైశాఖ. శు॥ ౧ ఫ॥ దూదికి నష్టము. అధికవృష్టికల్గి భూమి జలమయమగును. గేదెలకు నష్టము తదాది బ॥ ౯ ఖండవృష్టి - జ్యేష్ట బ॥ ౧౭ కు నువ్వులు గేదెలకు నష్టము. ఆషాఢ శు॥ ౮ ఫ॥ దొంగల భయము, ప్రజలలో అన్యోన్య విరోధము లెక్కువ అశుభము. బ॥ ౧౪ ఫ॥ రాజ్యాంగపాలకులకు బలహీనత, సర్పభయము, దుర్భిక్షము, ధాన్యనష్టము, వర్షభంగము కల్గుట తదాది శ్రావణ. బ॥ ౫ ఫ॥ నువ్వులు, మినుములకు వృద్ధిలేదు. వర్షాభావము, ధాన్యాదులు దొరకుట దుర్లభము. ఆ పై భాద్రపద శు॥ ౧౧ ఫ॥ స్వల్పవృష్టి, ప్రజాపీడ, అగరు నూనె ధరలధికము. ఆ పై నిజ భాద్రపద శు॥ ౧ ఫ॥ వర్షంలేదు. పశువులకుపీడ అశ్వములకు వెలలధికము. తర్వాత బ॥ ౬ ఫ॥ స్వల్ప వర్షం. ధాన్యాదులు నేతికి బెల్లము ఉప్పు వీటికి అధికవెలలు. ఆశ్వయుజ శు॥ ౧౭ ఫ॥ తీవ్రరోగం పీడయు వరి, గోదుములకు వెలలధికము. కార్తీక శు॥ ౩ బ॥ ౬ ఫ॥ అతి వృష్టి అనావృష్టి. మార్గశిర, శు॥ ౧౧ ఫ॥ సుభిక్షము, పశుపక్ష్యాదులకు పీడ, పుష్య, శు॥ ౧ ఫ॥ అల్పవృష్టి, రోగభయం. బ॥ ౫ ఫ॥ ద్విజులకు, క్షత్రియులకు, పీడయు, పొట్టుధాన్యములకు, వెలలధికము. మాఘ శు॥ ౮ ఫ॥ మేఘములు అతిగావర్షించును. ఆవులు పాలు తక్కువ ఇచ్చును. అన్న సమృద్ధికల్గును. బ॥ ౧౩ ఫ॥ వరి, నువ్వులు, నూనె, నెయ్యి మొ॥వాటికి వెలలధికం. పూర్వాషాఢ ఫలములుండును. ఫాల్గుణ బ॥ ౧ ఫ॥ వర్షాభావము. రోగములు ఎక్కువ ధాన్యవృద్ధికల్గును. తదాది వత్సరాంతం అన్నిటికివెలలు తగ్గుట, ధన ధాన్యవృద్ధి, తీపివస్తువులకు ధరలు నిలకడయు కల్గును. ఈ సంవత్సరం కుజవక్షంలేదు.

**బుధచారఫలం:** అబ్దాది చైత్ర. శు॥ ౯ ఫ॥ పశువులకుపీడ, బ॥ ౩ ఫ॥ శూద్రులకు రోగభయం, బ॥ ౯ ఫ॥ దుర్భిక్షముగనుండును. కొన్నిచోట్ల సుభిక్షము. వైశాఖ శు॥ ౧ ఫ॥ రాజ్యాంగమందు క్లేశము లెక్కువ పశుపక్షులకు ఆరోగ్యం శు॥ ౮ ఫ॥ కుంకుమాదిరక్తవస్తువులు గిరాకి. శు॥ ౧౫ఫ॥ గోధుమ, యవాదులు, చెరుకు, పాలు రసాదులు నెయ్యికి గిరాకిగానుండును. బ॥ ౨ ఫ॥ మాతంగచండాలాదులకుపీడ, నాశము తీవ్రరోగబాధలు. జనులకువైరము, ధాన్యము వస్తువులకు గిరాకి బ॥ ౧౩ ఫ॥ అల్పవృష్టి, విప్రులకుపీడ కలహము జ్వరబాధలు. తర్వాత జ్యేష్ట శు॥ ౫ ఫ॥ ప్రత్తి, నూలు,

నువ్వులుగిరాకి. శు॥ ౧౪ ఫ॥ వాయుసహితవృష్టి. సుభిక్షము. బ॥ ౯ ఫ॥ గ్రహపాతవలన జన నష్టము. వృష్టిభంగము అటుపై శ్రావణ శు॥ ౭ ఫ॥ ప్రత్తి, నూలుధరలధికము. పిల్లలకు పీడ. బ॥ ౬ ఫ॥ ప్రజలకు సుఖదుఃఖములు. సుభిక్షము స్వల్పముగనుండును. అధికభాద్రపద శు॥ ౯ ఫ॥ ధాన్యము సమమైన ధరలు అంగడివస్తువులు దేవదారుద్రావకములు గిరాకి శు ౧౧ బంగారు, పటిక, బెల్లము 6 నెలలకుపైన లాభించును. నిజభాద్రపద. బ॥ ౧౪ ఫ॥ అధికవృష్టి కలహములు ఎక్కువ. కార్తిక శు॥ ౧౪ ఫ॥ పై ఫలం. మార్గశిర శు॥ ౪ ఫ॥ పశువులకుగిరాకి. స్వర్ణలోహాదులు, ధరలునిలకడ, బ॥ ౯ ఫ॥ గజమృగములకు నష్టము, రాజులకు విరోధము. ఫాల్గుణ శు॥ ౯ ఫ॥ సంవత్సరాంతం సుఖదుఃఖములు, శుభాశుభములు సమానముగ వుండును. రాజ్యాంగమున కల్లోలమెక్కువ. గజమృగాదులకు నష్టముకల్గును.

బుధాస్తమయఫలం : చైత్ర బ॥ ౫ ఫ॥ కుంభమున అస్తమించుటచే వృక్షములు దగ్ధమగును. గాలి అధికము. ఆషాఢ శు॥ ౭ ఫ॥ మిథునమున అస్తమించుటచే రాజ్యాంగపాలకులకు పీడకలహాదులు కల్గును. శ్రావణ బ॥ ౧౭ ఫ॥ సింహమునఅస్తమించుటచే ఖండవృష్టి ఆశ్వయుజ శు॥ ౩ ఫ॥ తులయందస్తమించుటచే పదార్థములునిల్వచేయువారికి గిరాకికల్గును. కార్తిక, బ॥ ౪ ఫ॥ వృశ్చికాస్తమయముచే ధాతువస్తువులు గిరాకి. పుష్య బ॥ ౫ ఫ॥ మకరమున అస్తమించుటచే చోరరోగాది భయపీడలు, వ్యవసాయకులకు స్వల్పలాభము. పాల్గుణ శు॥ ౯ ఫ॥ కు పై ఫలమే కల్గును.

బుధోదయఫలం : వైశా బ॥ ౨ ఫ॥ మేషమున ఉదయించుటచే పశువులకుపీడ. ఆషాఢ. బ॥ ౬ ఫ॥ మిథునమున ఉదయించుటచే వర్ష ౯ భంగము. ఖండవృష్టి నిజభాద్రపద శు॥ ౧ ఫ॥ తులయందుదయించుటచే భూకంపాద్యుపద్రవములు యుద్ధభయము రాజకల్లోలములెక్కువ. ఆశ్వయుజ బ॥ ౩ ఫ॥ పై ఫలములే కల్గును. మార్గశిర. బ॥ ౪ ఫ॥ ధనుస్సులో ఉదయించుటచే సుభిక్షముగనుండును. మాఖ శు॥ ౫ ఫ॥ ధనుస్సునందును పై ఫలమే జరుగును.

గురుచారఫలం : అబ్దాది. మాఖ శు॥ ౯ ఫ॥ కుంభరాశిలోనుండుటచే అల్పవృష్టి వ్యవసాయకులకు నష్టము, తూర్పుదేశమున దుర్భిక్షము, గిరాకి గల్గి ఉండును. సుభిక్షముగ నుండును. అచ్చటచ్చట వేద, ఋషి, ద్విజార్చనలు, చక్కగ జరుగుచుండును. కంచు, యిత్తడి, లోహము, మంజిష్టాదులు సత్తు, బంగారు ౩ నెలలు సమార్ఘము గల్గియుండును. రోగభయము లెక్కువ. ఉప్పు ధాన్యము గిరాకిగా నుండును. వస్త్రములు, కంబళ్లు, హింగుతేజీ కలుగును. ఆశ్వీయుజ కార్తీకములయందు రోగములు, ఛత్రభంగము, మహాభయము కలుగును. రసవస్తువులు ప్రత్తి వస్త్రములు అంతట గిరాకిగా వుండును. వ్యాపారస్తులు క్రయవిక్రయములచే అధికలాభము పొందుదురు. తదాది వత్సరాంతము వరకు మీనరాశియందుండుటచే ఖండవృష్టి అన్ని ధాన్యములు గిరాకి, నానావిధపీడలు కలుగును. జనులు దేశాంతరగమనము చేయుదురు. భయము, రాజవిరోధము కలుగును. వడ్లు గోధుమలు, చక్కెర, నువ్వులు, నూనె, బెల్లము గిరాకిగా నుండును. మంజిష్టాదులు నారికేళము శ్వేతవస్త్రములు, దస్తపు సామానులు, కర్పూరము, ఉప్పు, నేయి, నువ్వులు, ప్రత్తి గిరాకి. రాజ్యాంగములందు ఉత్పాదములు జరుగుచుండును.

**గుర్వస్తోదయఫలం :** మాఘ బ॥ ౧౪ ఫ॥ మీనమున అస్తమించుట, ఫాల్గుణ ౧౪ ఫ॥ మీనమున ఉదయించుటచే ధాన్యములు సమార్ఘములు అల్ప ఖండవృష్టి యుద్ధభయము జననష్టము ప్రజలకు నరకతుల్య బాధలు కలుగుచుండును.

**గురువక్రఫలం :** ఆషాఢ బ॥ ౬ ఫ॥ మొ॥ ఆశ్వయుజ శు॥ ౧౪ ఫ॥ వరకు కుంభరాశిలో వక్రించియుండుటచే ఘృతతైలభాండములకుగిరాకి. దేవతలు బ్రాహ్మణులు, గోవులు, పూజాపాత్రములె భయరహితులై యుందురు. సుభిక్ష దుర్భిక్షములు సమానముగ నుండును. ధాన్యజాతులు గిరాకి కల్గుచుండును

**శుక్రోదయాస్తమయఫలం :** నిజభాద్రపద బ॥ ౫ ఫ॥ కన్యయందస్తమించుటచే వైద్యులకు, నేతగాండ్రకు పీడ. ధవనఘూర్జరమాళవ ప్రదేశమందుభయము. రాజకలహములు, ధాన్యముగిరాకి, బంగారు, వెండిలోహదులు, గిరాకి. ప్రజలకు అధిక కోపము, దేశమున దుర్భిక్షము, విపత్తు, పరాజయం భయం, పరాభవముకల్గును. మార్గశిర శు॥ ౬ ఫ॥ ధనుస్సునం దుదయించుటచే స్త్రీరాజ్యపాలనము, మధ్యమవర్షము క్షేమము, ధాన్యము, నెయ్యి. గిరాకి. బంగారు వెండి ప్రత్తి దూదిదారము గిరాకి ఎనుములు, ఎద్దులకు నష్టము. రాజద్వారమున ఉదయించుటచే ప్రజలకు ఛత్రాధిపతులకు భయము, నష్టం కల్గును.

**శనిచారఫలం :** అబ్దాది వత్సరాంతము మిథునరాశియందుండుటచే ధాన్యాదులు క్రయవిక్రయాదులచే లాభించును. మృగములకు నష్టము, వస్త్రము, ప్రత్తి, లోహము, ఉప్పు, నువ్వులు, బెల్లము అన్నిదేశములయందు గిరాకి కల్గియుండును. బంగారాది లోహాదులు, పశువులు, ధాన్యాదులు గిరాకి. గంగాతీరమున భూములు చెడిపోవును. జలోపద్రవాదిబాధలధికముగ నుండును. దుర్భిక్షము అన్నకొరత కలుగును.

**శన్యస్తోదయఫలము :** వక్రఫలము జ్యేష్ఠ బ॥ ౫ ఫ॥ మిథునమున అస్తమించి శ్రావణ శు॥ ౪ ఫ॥ మిథునమున ఉదయించుటచే వేశ్యలు మార్గస్థులు దుఃఖము కల్గియుందురు. బెల్లము తీపిపదార్థములు గిరాకి. కొన్నిచోట్ల సుభిక్షము కల్గును ఆశ్వయుజ శు॥ ౧౫ ఫ॥ మొ॥ ఫాల్గుణ శు॥ ౩ ఫ॥ వరకు ఆర్ద్ర పునర్వసు నక్షత్రములందు వక్రించియుండుటచే ప్రజలకు పీడ, రోగభయము, చోరాగ్ని భయాదులు, ప్రజలలో అన్యోన్యవైరము, రాజ్యాంగమందు కల్లోలము, పరదేశ రాజకలహము, యుద్ధభయము, ప్రజలకు పీడ, కొన్నిచోట్ల దుర్భిక్షము కల్గును. దేశమున శాన్తి లేకుండును.

**రాహుకేతుచార ఫలము :** ఈ సంవత్సరమంతా వృశ్చికమున రాహు, వృషభమున కేతువుండుటచే, నెయ్యి వస్త్రములు గిరాకికల్గి బాగా లాభించును. కుంకుమ, సుగంధద్రవ్యములు, ప్రత్తి, బెల్లము, కంచు, లక్క, మంజిష్ట, శొంఠి, మిరియాలు, హింగు గిరాకిగా నుండును. దేశాధిపతులకు ఆకస్మిక ఉపద్రవములు, దేశమున చోరరోగాగ్ని భయబాధ లధికముగ నుండును.

**శుభం భూయాత్**

# వర్షయోగములు, ధరలు

## ఫలములు

చైత్రమాసము :– శుక్లమందనావృష్టి మేఘచలనము కలుగును. బహుళమున అశ్వనికార్తెయందచ్చటచ్చట ఖండవృష్టిన్ని మాసాంతమున దేశభేదముచే సువృష్టికలుగును. శుక్లమున రసనీరసాది వస్తువుల కన్నింటికి నిలకడ కల్గును. బహుళమున అన్నిటికి క్రమముగ గిరాకికల్గుచుండును. ఉప్పు తిలతైలాదులు, మినుములు, పెసలు, మిర్చి, పసుపు వగైరా గిరాకికల్గును. రక్తపదార్థములున్ను గిరాకి కల్గుచుండును. బెల్లము, చక్కెరగిరాకి. రాజ్యములందు యుద్ధభయము. కల్లోలములెక్కువగుచుండును. పశుజాతికిరోగభయము, నష్టముకల్గును. ప్రజలకురోగభయము, నష్టముకలుగును, గాలిఎక్కువగును. వృక్షములకుపీడ, అగ్నిభయము కల్గును.

వైశాఖమాసము :– రవి, బుధ, శుక్రులు క్రూరనాడీసంచారము మిగతగ్రహాలు, సౌమ్యాది నాడులందుండుటచే శుక్లమందు మేఘచలనమున్నను అనావృష్టికల్గును. గాలి, ఎండ, అధికమగును. అరణ్య పర్వతములందధిక వృష్టికల్గును. బహుళమున కృత్తికయందు దేశభేదముచే అతివృష్టికలుగు అవకాశము లెక్కువ, శుక్లమందన్ని వస్తువులు నిలకడగాయుండును. బహుళమున, ఫలాదులు తూచేవస్తువులునిలకడగాయుండును. చెఱకు మొదలయినవి, తిలతైలాదులు, పసుపు, మినుములు, పెసలు, శెనగలు, అపరాలు, కొద్ది గిరాకిచూపును. బంగారాదిలోహాదులన్నియు నిలకడకల్గును. ఆవులు, మహిషములు, వడ్లు, భోజన పదార్థములు, వస్త్రాదులకు తేజీకల్గును. అన్నిటిధర హెచ్చుతగ్గులు కలుగుచుండును. రసాదులు నేయి, గోధుమలు, అపరాలు, గిరాకిగాయుండును. అంతట ప్రజలలో కల్లోలములెక్కువ, రోగభయము రాజ్యమున, ఛత్రభంగమున్ను, చోర రోగాగ్నియుద్ధభయములున్ను పశువులకు పీడనష్టముకలుగును. ప్రజలకుదుఃఖములెక్కువగును.

జ్యేష్ఠమాసము :– రవి, బుధ, శుక్రులు, క్రూరనాడీసంచారము మిగత గ్రహాదులు, సౌమ్యాదులనాడుల యందుండుటచే శుక్లప్రాంతమున ఖండవృష్టిన్ని, ఎండ, గాలి అధికమగును. శుక్రస్యరాశి, మారభ్య చతురష్టగతే శనౌ, వృష్టియోగం ప్రకుర్వీత జలరాశిగ తే శశిః "పురోంగారమనావృష్టిః" అనినట్లు వృష్టియోగము అల్పముగనున్నను భంగములెక్కువగనున్నందున అనావృష్టియే కలుగును. అరణ్యపర్వతము లందధిక వృష్టికలిగి నదులు బాగా ప్రవహించి నష్ట కష్టము లుండును. బహుళమున మేఘచలనము, ఖండవృష్టికలుగును. చెఱకు తిలతైలాదులు ప్రత్తి కందమూలములు, ధాన్యాదులు, మహిషి, ఇక్షుఖండములకు గిరాకి రసద్రవ్యములు, పసుపు, ముల్లుతోగూడిన ధాన్యములు లోహాదులు, క్రమముగా గిరాకికల్గును. ప్రజలకు విరోధ దుఃఖము లెక్కువగును. గేదెలు, పశువులకు రోగభయము, నష్టముకలుగును. అంతట ద్రవ్యకొరత యుండును. వేశ్యలు, మార్గస్థులు అధికదుఃఖముల పాలగుదురు. ప్రజలకు రోగభయము, రాజ్యాంగమునందు కల్లోలాది వైషమ్యము లధికముగనుండును. పసుపునిలకడగల్గును.

ఆషాఢమాసము :– రవి, బుధ, గురు, శుక్రులు, శుభనాడీ సంచారయోగములున్నను, మిగతగ్రహాలు క్రూరనాడీ సంచారదోషముచే, కుజజ్ఞజీవరవిజాః శుక్రస్యాగ్రేసరాయది యుద్ధంచ వాయు

దుర్భిక్షం, కరోతిజలనాశనం" ముందు రవి కుజ బుధులు, వెనుక శుక్రసంచారముచే శుక్లమం దనావృష్టిన్ని బహుళమున ఖండవృష్టికలుగును. ఎండ, గాలి, యధికము కొన్నిచోట్ల జలాభావము, దుర్భిక్షముగనుండును. మాసాంతమున కొన్నికొన్నిచోట్ల సస్యానుకూలముగ వర్షించును. అరణ్యాపర్వతములందధికవృష్టి కలుగును. అన్నిధాన్యములు, పశువులు, తీపి పదార్థములు, ప్రత్తి, కందమూలములు, నువ్వులు, తిలతైలాదులు, శ్వేతధాన్యములు, అపరాలు మిర్చి, ఔషధ దినుసులు శుక్లమున నిలకడకల్గి, బహుళమున గిరాగిచూపును. బంగా రాది లోహములుగిరాకి. తూర్పున ధరలకు వృద్ధికలుగును. అనావృష్టి, సస్యనాశనముకలుగును. రాజ్యాంగపాలకులకు వైషమ్యవృద్ధి, యుద్ధభయము, మృత్యుభీతికలుగును, దేశమంతా క్షామా రిష్టములతో కూడియుండును. అంతట ప్రజాకల్లోలములున్ను, వర్షభంగముకలుగును. ప్రజలకుపీడలెక్కువ. దొంగలభయమెక్కువ. అంతట ద్రవ్యకొరతకలుగును. దుఃఖము లెక్కువ. ప్రజానష్టముకలుగును.

శ్రావణమాసము:— గ్రహములన్ని సౌమ్యాది జలామృత నాడీ సంచారయోగములున్నను, భంగములధిక ముగ నున్నందున "పురోంగారమనావృష్టిః" పురస్సౌమ్యేత్వనావృష్టిః బుధశుక్ర సమీపస్థౌ దాస్యాతాం తథాభువి। దుర్జనాయత్ర తిష్టంతి తత్రవృష్టిర్నజాయతే॥ వర్షయోగముకన్న, భంగములధికముగనున్నందున సింహాగారకాది దోషముచేతను, మేఘచలనమున్నను, అల్ప వృష్టియే చూపును. ఎచట ప్రజలుదైవసేవలేక పాపచింతకలవారైయుందురో, అచటంతా అనావృష్టి యేర్పడును. ఎండ గాలి యధికముగానుండును. ధాన్యాధులన్నింటికి నిలకడకల్గును. బహుళమున దేశీయభేదముచే ఖండవృష్టికలుగును. బంగారాది లోహాదులు, వెండి, రాగి, చందనము వగైరా రక్తవస్తువులు గిరాకికలుగును. అంగడివస్తువులు దేవదారు ద్రావకములు గిరాకి. శుక్లమున శ్వేతధాన్యములు. ఘృత తిల తైలాదులు హెచ్చుతగ్గులు కలుగును. పంచదార ఔషధదినుసులు పోకలు, మూలికలు, దూది. పసుపు నిలకడగానుండును. ప్రజలకు రోగపీడాదులెక్కువ. రాజ్యాంగమునందు కల్లోలములెక్కువ, అంతట దుర్భిక్షముగనుండును. దేశమంతట హాహాకారము లెక్కువ. ప్రజానష్టము. రాజ్యాంగములందు ఛత్రభంగము, మృత్యుభయముకలదు. దేశక్షోభ యధికము. ప్రజలు వర్షముకొరకై యెదురుచూచుచుందురు.

అధికభాద్రపదమాసము:— గ్రహములు జలామృత (సౌమ్య) నాడీసంచార సుయోగములున్నను అందుకు భంగములధికముగ నున్నందున "స్వాతిప్రీతై9ంద్ర రౌద్రాహ ప్రజాపత్యోత్తరాసుచ, సంచరే జలదాన్హంతిభౌమ సంవర్తకానపి. "భృగోః కరోత్యనావృష్టిం" విపరీతే ప్రవర్షణం దుర్జనాయ త్రతిష్ఠంతి తత్రవృష్టిర్నజాయతే" సుయోగముకన్న దుర్యోగము లధికముగనున్నందున ఈ నెలంతా అనావృష్టియేకలుగును. మేఘాడంబరమెక్కువ. బ॥ ౨ ప్రాంతమున కుజచల నాదులచే అతివృష్టి అనావృష్ట్యాది విపరీతములేర్పడి నష్టముండును. మాసాంతమున ఉత్తర యందు కొద్దిపాటి సువృష్టికలుగును. దైవసేవలేనిది, సువృష్టికలుగుట దుర్లభము. అనావృష్టి ఈతిబాధలెక్కువ. నెలంతా చెరకు మొదలగు తీపిపదార్థములు రక్తవస్తువులు తిలతైలాది రత్నములకు ధరహెచ్చును. ధాన్యాదులకు నిలకడకలుగును. అంగడివస్తువులు, ద్రావకములు దేనువులకు గిరాకి, బహుళమున సుగందాదులు, పట్టుబట్టలు, ఎర్రబట్టలు, రంగులు గిరాకి.

అపరాలు, పసుపు కొద్ది గిరాకి కల్గి ధరతగ్గును. దేశమంతట కలహాదులెక్కువగును. అంతట దుర్భిక్షముగనుండును. పశువులకు రోగభయము నష్టముకలుగును, దోషములధికము, యుద్ధ భయము, రాజ్యాంగములందు అవినీతి వృద్ధియగును, అన్నకొరత అశ్వాదులకుపీడ, పశువులకు గిరాకిన్ని కలుగును.

నిజభాద్రపదమాసము :– రవి శుక్రులు శుభనాడీసంచారము, మిగత గ్రహాలు క్రూరనాడీసంచార దుర్యోగము లెక్కువగనున్నందున "ఆదిత్య బుధసౌమాశ్చ ఏకత్రయతిష్ఠంతి। సర్వధాన్యం మహార్ఘత్వం దుర్భిక్ష జనవిప్లవమ్॥ పురోంగారోహ్యనావృష్టిః" "పురస్సౌమేత్యనావృష్టిః" దుర్యోగము లెక్కువగనున్నందున శుక్లమున ఖండవృష్టి, అల్పవృష్టి కలుగును. మేఘచలనమెక్కువ. తగినంతవృష్టి లేకుండుట. అరణ్యపర్వతములందతివృష్టి కలిగి నదీనదములు ప్రవహించును. భూమియందు తగినంతవర్షముండదు. అతివృష్టి అనావృష్ట్యాది విపరీతములుండును. దైవ సేవగలచోట సువృష్టి కలుగును. వర్షయోగముకన్న భంగములధికముగనున్నవి. ప్రజలకు దుఃఖములధికమగుచుండును. టెంకాయలు తిలతైల మంజిష్ఠాదులు సుగంధాదులు వట్టువస్త్రములు ఎఱ్ఱబట్టలు గిరాకి. నీరసధాన్యములకన్నింటికి నిలకడకలుగును. ధరలన్నింటికి హెచ్చుతగ్గులు కలుగును. రసవస్తువులు నిలకడలేక మందముగానిలుచును. ప్రజలలో కలహము లెక్కువ. అధర్మవృద్ధి కలుగును. పశువులకుగిరాకి. పైరులకుపురుగుబాధకలుగును. అంతట దుర్భిక్షము, యుద్ధభయము, ప్రజలకురోగభయము నాశముకలుగును. దేశమున అన్నకొరత హాహాకారములెక్కువగును. భూకంపాద్యుపద్రవములేర్పడి నష్టములుండును. వైశ్యులకుపీడ, నేతగాండ్రకువృద్ధి లేకుండుటకలుగును.

ఆశ్వయుజమాసము :– శనితప్ప మిగత గ్రహాలన్ని క్రూర నాడీసంచార దోషముచేతను శుక్లమున కుజ చలనాది జలచంద్రయోగాదులున్నందువలన "పురశ్శుక్రేప్రవర్షణ" శుక్లముమొదలు రవి, బుధ శుక్రులకు ముందుగతి గల్గినందున స్వాతియందతివృష్టి కలిగి జలసమృద్ధి కలుగును. క్రమముగ అంతట వర్షించును. అరణ్యపర్వతములందతి వృష్టికలుగును. బహుళమున విశాఖలో సువృష్టి కలుగుచు వాయుసహిత వృష్టికలిగి మృగాదులు మానుష పశుపక్షులు పీడింపబడి నశించును. కొన్నిచోట్ల విపరీతవృష్టికలిగి నష్టమేర్పడును. ధాన్యమునకు, బంగారము ఆదిలోహములకు మృగములకు నష్టము కలుగును. మినుములు, పెసలు, పాదరసము, దూది గిరాకి అన్నిటికి ధర హెచ్చుతగ్గులు కలుగుచుండును. చెరకు బెల్లము ఆహారపదార్థములు గిరాకికలుగును. నేయి మణులు ముత్యములు వస్త్రములు ఫలాదులు గిరాకి. గంగ యమున నదీప్రాంతములందు నష్టకష్టములెక్కువ. చోరరోగాగ్నిభయము ఆహారకొరత, దుర్భిక్షము కలుగును. భూకంపాద్యుపద్రవములు, ప్రజానష్టము రాజ్యాంగములందు కల్లోలములెక్కువ. లోకమున వ్యాధి దుర్భిక్ష అగ్నిపీడలుండును పరస్పరవైషమ్యము ఎక్కువ. కాలము విపరీతముగనుండును.

కార్తీకమాసము :– గురు శనులు సౌమ్యజలనాడి యందును మిగత గ్రహాలన్ని క్రూరనాడీ సంచారదోషములధికముగ నున్నందున వర్షభంగము. గాలి యధికమున్ను శుక్లమందు ఖండవృష్టిన్ని కొన్నిచోట్ల అతివృష్టిన్ని కలిగి నష్టముకలుగును. "ఏకత్ర బుధశుక్రాభ్యాం శశిశుక్రౌ భవేద్యది। మహావృష్టిం ప్రదానైన కిరోత్యే కార్ణవం మహీః॥ గాలి వానకలుగును. మేఘచలనమెక్కువ. బహుళమున విపరీతవృష్టి, దక్షిణమునందధికవృష్టి కలుగును. క్రమముగ చలియధికమగును. ప్రజలకు శీతజ్వరాది రోగబాధలెక్కువ. ప్రజానష్టముకలుగును. పెసలు, శెనగలు, పాదరసము, పసుపు గిరాకి. ధాన్యము, యవలు రసద్రవ్యములు రత్నములు తిలలు నూనె బెల్లము లవణము

గిరాకి. ధాతువస్తువులు గిరాకి శుక్లమందన్నింటికి నిలకడకలిగి బహుళమున గిరాకి చూపును. రాజ్యాంగములందు కల్లోలములెక్కువ. అధర్మమెక్కువగును. కొన్నిచోట్లసుభిక్షము కొన్ని చోట్లదుర్భిక్షము కలుగును. ప్రజలలో వైషమ్యములెక్కువగును. కొన్నిచోట్ల దుర్భిక్షము భయంకరమైయుండును, శీతజ్వరాది రోగబాధలు ప్రజానష్టము, రాజభయము, చోరాగ్నిభయము రాజ్యాంగములందు కల్లోలములెక్కువగా నుండును. రాజనిబంధనలచే భోజనవస్తువులకు అరిష్టత గిరాకికలుగును. చోరాగ్నిభయము ఎక్కువగనుండును

**మార్గశిరమాసము :—** శుక్లమందు ఖండవృష్టి కలుగును. శు॥ ౬ శుక్రోదయముచే మేఘచలనములేక అధిక వృష్టి కలుగును, దక్షిణమున విశేషముగ వర్షించును. బహుళమునుండిమంచు చలి బాగా ప్రబలును. పైరులకు పురుగుబాధ నష్టముకలుగును. తిలతైలాదులు, ప్రత్తి వగైరా గిరాకి ధరలన్నిటికి హెచ్చుతగ్గులు కలుగును. నూలు, ప్రత్తి ధాన్యములు కంబళములు రసవస్తువులు రత్నములు ఏనుగులు గుఱ్ఱములు గిరాకి. ద్రవ్యకొరత ఎక్కువగనుండును. అన్నింటికిధర మందముగానుండును. రాజ్యాంగపాలకులకు వైషమ్యవృద్ధిన్ని మృత్యుభయము కలుగును. మృగజాతికి పశువులకు నష్టము. సుఖదుఃఖములు సమానము. దేశమున కలహాది వైషమ్యము అధికము దుర్భిక్ష హాహాకారము లెక్కువ. చోరరోగాగ్ని భయపీడలెక్కువగును.

**పుష్యమాసము :—** శుక్లమున దేశభేదముచే ఖండవృష్టి, చలి ప్రబలి మంచు వృద్ధియగును. పైరులకు తెగుళ్ళు ఎక్కువగును, మేఘచలనమెక్కువ. ప్రజలకు రోగభయమెక్కువ. ఘృతతైల తిలాదులు మూలద్రవ్యములు, కస్తూరి, రక్తద్రవ్యములు. ప్రత్తిగిరాకి కర్పూరము బంగారాది లోహాదులన్నియు, రంగులు పట్టువస్త్రములుగిరాకి. ప్రజలకు సుఖదుఃఖ ములు సుభిక్ష దుర్భిక్ష ములు సమానముగ నుండును, పైరులకు అరిష్టతయున్ను ఖండవృష్టిన్నితూర్పు ఉత్తరదేశము లందు ధరవృద్ధిన్ని కలుగును. ప్రజలలో కల్లోలము లెక్కువగును. దేశమున చోరరోగాగ్ని భయము లెక్కువగనుండును. వ్యవసాయులకు ఫలితము తక్కువగును అంతట దుఃఖము లెక్కువగ నుండుచుండును.

**మాఘమాసము :—** శు ౧౫, ప్రాంతమున అరణ్యపర్వతము లందధికవృష్టిన్ని మేఘచలనము కలుగును. లవణము నూనెలకు నేయికి మిరియాలు గోధుమలు వడ్లు అపరాలు, పసుపు యవలు రత్నములు ధర హెచ్చు తగ్గులుగ నుండును. ధాన్యాదులన్నింటికి నిలకడకలుగును. రసనీరసాదివస్తువు లన్నియు నిలకడకలుగును. చోరరోగాగ్ని భయబాధ లెక్కువగనుండును. ప్రజలకు దుఃఖము లెక్కువగును. అన్యాయవృద్ధి అదర్మ మెక్కువగును. సుఖదుఃఖములు సమానము రాజులకు యుద్ధభయము వైషమ్య వృద్ధికలుగును. ప్రజాకల్లోలములెక్కువ. ప్రజలకు భయపీడ లెక్కువగును. ఈతి బాధలధికముగనుండును.

**ఫాల్గుణమాసము :—** అంతట క్రమముగ ఎండలధికమగుచుండును. బహుళమునందు అరణ్యపర్వతము లందధికవృష్టి కలుగును. మధ్యదేశప్రాంతమున వడగండ్ల వర్షము కురిసి పైరులకు నష్టము కలుగును. కొన్నిచోట్లనావృష్టియేర్పడును, ఉప్పు తిలతైలాదులు ధాన్యములు ఘృతము కలప గడ్డి పశువులకు. పసుపు మిర్చి క్రమముగా గిరాకికలుగుచుండును. రసనీరసాది పదార్థములన్ని టికి గిరాకి కలుగును, ప్రజలకు దుఃఖములెక్కువగును. అధర్మవృద్ధిన్ని ప్రజాకల్లోలములున్ను తూర్పున దుర్భిక్షమున్ను ప్రజలకు నరక తుల్యమగు బాధలుకలుగును, రాజ్యాంగములందు వైషమ్యవృద్ధి కలుగును. గేదెలు, పశువులకు రోగాది పీడలున్ను నష్టముకలుగును. అంతట అశాంతికరముగ నుండును.

# గోచార ఫలములు

**మేషరాశి :** అశ్విని, భరణి, కృత్తిక, 1 చూ, చె, చో, - ల, లీ, లూ, లే, లో, - అ, మేషరాశివారికి 11, 12 గురువు. 3 శని. 8 రాహువు. 2 కేతువు అయినందున కీర్తివృద్ధి, బలము, తేజస్సు, అన్నిచోట జయము, సుఖము, శతృజయము, మంత్రసిద్ధి, ధనలాభము, తీర్థయాత్రచేయుట, దేవతా సేవయున్ను, దారపుత్రాది సౌఖ్యమున్ను, దేహారోగ్యత, మనస్సంతోషము, భోజనసౌఖ్యము పశువృద్ధి, నూతన కార్యాలోచనలున్ను, క్రయ విక్రయాదులచే లాభించుట, వస్త్రాలంకార ప్రాప్తియు, స్త్రీ మూలకచిక్కులు, చేయుప్రయాణ విఘ్నము, మనోచింతలధికమున్ను, స్థానచలనమున్ను, అపవాదభయము, దేహపీడకలుగును.

**వృషభరాశి :** కృత్తిక 2, 3, 4 రోహిణి, మృగశిర 1. 2 ఇ. ఉ, ఏ,-ఓ, వా, వీ, వూ.-వే, వో, వృషభ రాశివారికి 10, 11, గురువు. 2 శని. 7 రాహువు 1 కేతువు అయినందున సర్వదాచింత, వృధాచిక్కులుకల్గుట, కొదగినపనులకు విఘ్నము, రాదగిన ఆదాయమునకు ఆటంకమున్ను స్వజనవిరోధము, ధనధాన్యవ్యయము, వృధాప్రయాణముచేయుట, స్వజనులచిక్కులు, అపనిందలున్ను, అనుకొనని ఆపదలువచ్చుట, దుఃఖకరమగు మాటలు వినుట, మనోవిచారమున్ను, స్త్రీ మూలకచిక్కులు, నష్టకష్టములు కలుగును. శరీరారోగ్యతలేకుండుట, ద్రవ్యమునకు ఇబ్బందిపడుట అన్నిట ఫలముతగ్గుట, అల్పధనాదాయము, అల్పసౌఖ్యము కలుగును.

**మిథునరాశి :** మృగశిర 3, 4 ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 కా, కి - కూ, ఘం, జ్ఞ, చ్ఛా - కే, కో, హా మిథునరాశివారికి 9, 10 గురువు. 1 శని. 6 రాహువు. 12 కేతువు అయినందున తేజోహాని. మతిభ్రంశము, మనస్సుకు పీడయున్ను, బంధువిరోధమున్ను మనోచింత దుఃఖములున్ను. ఋణమూలకచిక్కులున్ను, ధనవ్యయము, సర్వదాచింతయున్ను, వృధావిరోధములేర్పడుట, యత్నకార్య భంగమున్ను ఇంట్లో కలహాదులున్ను, పరులచే చిక్కులున్ను, శరీరబాధ మనోవిచారము, రాజకీయాది చిక్కులున్ను, దేవతాసేవయున్ను, కులాచారధర్మములాచరించుట, అల్పసుఖము, ధనాదాయము, కీర్తి, మనస్సంతోషము, పరధనలాభము జరుగును.

**కటకరాశి :** పునర్వసు 4 పుష్యమి, ఆశ్లేష, హి,-హు, హే, హో, డా - డీ, డూ, డే, డో కటకరాశివారికి 8, 9 గురువు. 12 శని. 5 రాహువు. 11 కేతువు అయినందున చోరాగ్నిభయము, రాజకీయాది చిక్కులున్ను. అపకీర్తియున్ను, అకారణనిష్టురములువచ్చుట, అధికకోపము, పరులచేచిక్కులున్ను, దుఃఖకరమగు మాటలువినుట, మనోక్లేశమున్ను, ఇంట్లోకలహాదిచిక్కులున్ను, శతృవృద్ధి, మనోచింత, అనుకొనని కష్టములువచ్చుట, ఆదాయమును మించినఖర్చు, వ్యర్థమగు రాకపోకలున్ను, అపనిందలు వచ్చుటయున్ను, ఇంట్లోపోరుకలుగుట, క్రయ విక్రయాదులచే లాభించుట, భోజనసౌఖ్యమున్ను, వస్త్రాభరణలాభమున్ను కలుగును.

**సింహరాశి :** మఖ, పుబ్బ ఉ-పల్గుని 1 మా, మి, ము, మె-మో, టా, టీ, టు-టే, సింహరాశివారికి 7, 8 గురువు. 11 శని 4 రాహువు. 10 కేతువు అయినందున దారపుత్రాది విరోధము, చోరాగ్ని భయము, రాజకీయాదిచిక్కులున్ను, అనుకొనని సంకటములున్ను, వృధాప్రయాసలున్ను, శతృమూలకచిక్కులున్ను, స్వజనకలహాదులున్ను, చిత్తచాంచల్యము, వాతరోగభయము, భోజనసుఖము, పరులచేలాభించుట, దేహారోగ్యతయున్ను, గొప్పవారిదర్శనము, ఇష్టకార్యానుకూలత ధనధాన్యవృద్ధి, దేవతాసేవయున్ను, ధర్మమార్గాసక్తియు, కృషిలోలాభించుట కలుగును.

**కన్యారాశి:** ఉత్తర 2, 3, 4 హస్త, చిత్త. 1. 2 టో, పా, పి-పూ, షం, ణా, ఠా-పే, పో, కన్యారాశివారికి 6, 7 గురువు. 10 శని. 3 రాహువు. 9 కేతువు అయినందున దారపుత్రాదులతో కలహము, స్వజనకలహాదులున్ను చోరాగ్నిభయము, రాజకీయాది చిక్కులు, ధనధాన్యవ్యయము, వృధా ప్రయాసకలుగుట, స్వజనులచేదూషింపబడుట, మనస్సిమితములేకుండుట, అపనిందలువచ్చుట, అనుకొనని చిక్కులున్ను, శతృభయము, పరులనమ్మి మోసపోవుట, రాజకీయాదులందు అనుకూలముకల్గుట, అల్పసౌఖ్యము ధనాదాయము, అపకీర్తియు కల్గుచుండును.

**తులారాశి:** చిత్త, 3, 4 స్వాతి, విశాఖ 1, 2, 3 రా, రి-రు, రె, రో, తా-తి, తు, తె, తులారాశివారికి 5, 6 గురువు, 9 శని, 2 రాహువు. 8 కేతువు అయినందున కృషిలో లాభించుట స్వకర్మాభివృద్ధి, స్వజన సౌఖ్యమున్ను, మనస్సుకుశాంతియున్ను పరులచే లాభించుటయున్ను, దేవతాసేవయున్ను, ఇష్టకార్యానుకూలతయున్ను, శోక రోగ దుఃఖము లెక్కువగుట, ద్రవ్యమునకు శ్రమపడుట, మనోక్లేశమున్ను, నమ్మినవారిచే చిక్కులున్ను, కాదగినపనులకు, రావగిన ఆదాయమునకు ఆటంకముకలుగుట. నష్ట కష్టములున్ను, ఇటువంటి మిశ్రమఫలములన్నియు జరుగును.

**వృశ్చికరాశి:** విశాఖ4 అనూరాధ, జ్యేష్ఠ-తో,-నా, నీ, నూ. నె-నో, యా, యీ, యు, వృశ్చికరాశివారికి 4, 5 గురువు. 8 శని. 1 రాహువు, 7 కేతువు అయినందున ద్రవ్యమునకు శ్రమపడుట, బుద్ధిచాంచల్యమున్ను, తేజోహాని, ధనవ్యయము అకారణ కలహాదులున్ను, అన్నిటికి విఘ్నము కలుగుట, శరీరారోగ్యత లేకుండుట, ప్రాణాపాయకరమగుచిక్కులు కలుగునవేభయమున్ను. శోక రోగ దుఃఖములు కలుగుటయున్ను, ధారపుత్రాదులతో క్లేశముకలుగుట, అపకీర్తి, మనోవిచారము, పశునష్టమున్ను, అన్ని విషయములందు వ్యతిరేకత కలిగియుండుట, అపమృత్యు భయమున్ను, వ్యాధిచే ధనవ్యయము జరుగును.

**ధనూరాశి:** మూల, పూ-షాఢ, ఉ-షాఢ 1 యె, యో, బా, బి-బు, ధ, భా, ఢా-బె, ధనూరాశివారికి 3 - 4 గురువు. 7 శని. 12 రాహువు. 6 కేతువు. సర్వదాచింతయున్ను అనుకొనని ఆపదలు వచ్చుట, కాదగిన పనులకు అనేక ఆటంకములున్ను స్థానచలనమున్ను, రాకీయాజది చిక్కులున్ను, ధనవ్యయము ద్రవ్యమునకు శ్రమపడుట, దుర్మార్గులచే చిక్కులున్ను బుద్ధిస్థిమితము లేకుండుట, అకారణకలహాములున్ను దాయాది జనకలహములున్ను, వ్యాధిచే ధనవ్యయమున్ను అకారణనిందలు వచ్చుట, నష్ట కష్టములధికముగ నుండుట, ఋణవృద్ధి. శతృజయము శతృమూలకముగ లాభించుట పరాక్రమము వృద్ధియగుట జరుగును.

**మకరరాశి:** ఉ-షాఢ 2, 3, 4 శ్రవణం, ధనిష్ఠ 1, 2 బో, జా, జి - జూ, జె, జో, ఖ - గా, గి. మకరరాశి వారికి 2, 3 గురువు. 6 శని. 11 రాహువు. 5 కేతువు అయినందున మనస్సౌఖ్యము, కీర్తియున్ను, సౌభాగ్యవృద్ధి, ధనలాభమున్ను, ధర్మకార్యములు చేయుటయందాసక్తియున్ను శుభకార్యాలోచనయున్ను, ధనధాన్యాదివృద్ధియున్ను, గృహనిర్మాణాది ఆలోచనయున్ను, కుటుంబమునకు కలసివచ్చుట, క్రయవిక్రయాదులచే లాభించుట. అనుకొనని చిక్కులున్ను, లాభించదగినవాటిలో నష్టపడుట, శరీరసుఖములేకుండుట, అపవాదభయమున్ను, అనారోగ్యతయున్ను, అధిక ప్రయాణములుచేయుట జరుగును.

**కుంభరాశి:** ధనిష్ఠ 3, 4 శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 గు గె - గో, సా, సీ, సు - సె, సో, దా. కుంభరాశివారికి 1, 2, గురువు.5 శని. 10 రాహువు. 4 కేతువు. అయినందున చేయుపనులకు ఆటంకము రాదగిన ఆదాయమునకు విఘ్నముకలుగుట, మనోచింత, ద్రవ్యమునకు శ్రమపడుట యున్ను, జాతిమూలకచిక్కులున్ను, మనస్సంతాపము, రాజకీయాది చిక్కులున్ను, అపకీర్తి

యున్ను, చేయుకృషికి ఆటంకమున్ను, శతృభయము, శరీరఅనారోగ్యతయున్ను, నష్టకష్ఠము లధికమగుట, స్వజననష్టమున్ను, అనుకొననిచింతలు కలుగుటయు, చేయుపనులకు విఘ్నమున్ను, శుభకార్యాది ఆలొచనయున్ను జరుగుచుండును.

మీనరాశి : పూ-భాద్ర 4 ఉ-భాద్ర రేవతి. ది-దు, శం, ఛా, థ- దె, దో, చా, చి. మీనరాశివారికి 12, 1 గురువు 4 శని 9 రాహువు 3 కేతువు అయినందున శుభమూలకముగ ధనవ్యయము, అకారణ దూషణకలుగుట, ద్రవ్యమునకు శ్రమకలుగుట, రాజకీయాచి చిక్కులున్ను, అపకీర్తియున్ను, అనారోగ్యమున్ను, కాదగినపనులకు ఆటంకమున్ను, రావలసిన ఆదాయమునకు భంగము కలుగుట, మనోచింతయున్ను, ఖర్చులధికమున్ను, దేహపీడయున్ను, దుఃఖకరమగు మాటలు వినుట, అనుకొనవి ఆపదలువచ్చుట, గౌరవభంగమున్ను, మనోక్లేశమున్ను, అల్పసుఖము, అల్పధనాదాయము, జరుగుచుండును.

---

## శ్రీ ఆనందనామసంవత్సర సుముహూర్తములు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 5-4-74 | శుక్రవారం | ఉదయం | 7-35 | ఉ పల్గునీ | నక్షత్రం | మేషలగ్నం |
| 17-4-74 | బుధవారం | పగలు | 3-20 | ధనిష్ఠ | ,, | సింహలగ్నం |
| 25-4-74 | గురువారం | పగలు | 2-48 | రోహిణి | ,, | సింహలగ్నం |
| 26-4-74 | శుక్రవారం | పగలు | 2-39 | మృగశిర | ,, | సింహలగ్నం |
| 3-5-74 | శుక్రవారం | పగలు | 2-10 | హస్తా | ,, | గృహారంభములకు |
| 15-5-74 | బుధవారం | పగలు | 1-32 | శతభిష | ,, | సింహలగ్నం |
| 23-5-74 | గురువారం | పగలు | 12-55 | మృగశిర | ,, | సింహలగ్నం |
| 30-5-74 | గురువారం | పగలు | 12-20 | ఉ. పల్గునీ | ,, | సింహలగ్నం |
| 31-5-74 | శుక్రవారం | పగలు | 12-24 | హస్తా | ,, | సింహలగ్నం |
| 2-6-74 | ఆదివారం | పగలు | 12-16 | స్వాతీ | ,, | సింహలగ్నం |
| 6-6-74 | గురువారం | పగలు | 12-00 | మూలా | ,, | సింహలగ్నం |
| 9-6-74 | ఆదివారం | సాయంత్రం | 12-20 | శ్రవణ | ,, | తుల లగ్నం |
| 28-7-74 | ఆదివారం | పగలు | 1-00 | అనూరాధా | ,, | తుల లగ్నం |
| 4-8-74 | ఆదివారం | పగలు | 12-30 | ధనిష్ఠ | ,, | తుల లగ్నం |
| 9-8-74 | శుక్రవారం | పగలు | 12-12 | అశ్విని | ,, | తుల లగ్నం |
| 27-11-74 | ఆదివారం | పగలు | 1-11 | అశ్విని | ,, | కుంభలగ్నం |
| 1-12-74 | ఆదివారం | పగలు | 12-50 | మృగశిర | ,, | కుంభలగ్నం |
| 27-12-74 | శుక్రవారం | పగలు | 11-00 | రోహిణి | ,, | కుంభలగ్నం |
| 25-12-74 | శనివారం | పగలు | 10-56 | మృగశిర | ,, | కుంభలగ్నం |
| 2-1-75 | గురువారం | పగలు | 10-12 | మఖ | ,, | కుంభలగ్నం |
| 8-1-75 | బుధవారం | ఉదయం | 10-05 | అనూరాధ | ,, | కుంభలగ్నం |
| 21-2-75 | శుక్రవారం | ఉదయం | 7-50 | మృగశిర | ,, | మీన లగ్నం |
| 28-2-75 | శుక్రవారం | ఉదయం | 7-21 | హస్త | ,, | మీన లగ్నం |
| 8-3-75 | శనివారం | ఉదయం | 6-50 | ఉత్తరాషాఢా | ,, | మీన లగ్నం |
| 8-3-75 | ,, | రాత్రి | 7-22 | ,, | ,, | కన్యాలగ్నం |

2

# సిద్ధాన్త విశేషములు

## రాజాది నవనాయక విజ్ఞానము

ఓమ్॥ వత్సరాదావజేసింహే కటకేచాపయుగ్మయోః।
రవిసంక్రమవారేశాః ఆర్ధ్రాయాం తౌళినక్రయోః॥

రాజా మంత్రీ చమూపస్తు సస్యపోధాన్యపస్తుధా।
అర్ఘపోమేఘపశ్చైవ రసపో నీరసాధిపః।
క్రమా దేవం వత్సరేషు భవన్తి నవనాయకాః॥

తా॥ చాంద్రమాన ప్రకారము వత్సరప్రారంభవారముయొక్క అధిపతి ఆ సంవత్సరమునకు 1. రాజుగానుండును 2. మేష సంక్రమణవారాధిపతియగు గ్రహము మంత్రిగానుండును. 3. సింహసంక్రమణ వారాధిపతియగు గ్రహము సేనాధిపతిగానుండును. 4. కటక సంక్రమణ వారాధిపతియగు గ్రహము సస్యాదిపతిగానుండును. 5. ధనుస్సంక్రమణ వారాధిపతియగు గ్రహము ధాన్యాధిపతిగా నుండును. 6. మిథున సంక్రమణ వారాధిపతియగు గ్రహము అర్ఘాధిపతిగా నుండును. 7. ఆర్ద్రయందు రవి ప్రవేశ వారాధిపతియగు గ్రహము మేఘాధిపతిగా నుండును. 8. తులాసంక్రమణ వారాధిపతి రసాధిపతిగానుండును. 9. మకరసంక్రమణ వారాధిపతి నీరసాధిపతిగా నుండును. ఈ ప్రకారముగా శాస్త్రీములు సంవత్సరమునకు నాయకులను నిర్ణయించి ఫలములను ప్రబోధించు చున్నవి.

షరా: రవియొక్క సంక్రమణము అర్ధరాత్రమునకు పరమందు అయినయెడల పర దిన వారాధిపతిని సంక్రమణ వారాధిపతిగా తెలియవలెను.

## పశునాయక విజ్ఞానం

శ్లో॥ భానౌ భౌమే యమోరాజ్ఞి బలభద్రో బుధే శనౌ।
సోమే శుక్రే గురౌ భూయాత్ గోపాలః పశునాయకః॥

తా॥ సంవత్సరమునకు రవిగాని కుజుడుగాని రాజు అగుచుండగా యముడు పశునాయకుడగును. బుధుడుగాని శనిగాని రాజు అగుచుండగా బలభద్రుడు పశునాయకుడగును. చంద్రుడుగాని శుక్రుడుగాని గురువుగాని రాజు అగుచుండగా గోపాలుడు పశునాయకుడగును.

## మేఘ విజ్ఞానము

"వాయు వారుణ నీలాశ్చ కాలోద్రోణస్తథైవ చ। పుష్కలశ్చహిసంవర్తః ఆవర్తో తమఇత్యపి।
గణనం నవమేఘానాం, నిశ్చితం శాస్త్రకోవిదైః॥

తా॥ మేఘక్రమము— 1 వాయుమేఘము, 2 వారుణమేఘము, 3 నీలమేఘము, 4 కాలమేఘము, 5 ద్రోణ మేఘము, 6 పుష్కలమేఘము, 7 సంవర్తమేఘము, 8 ఆవర్తమేఘము, 9 తమోమేఘము. అని నవమేఘములు శాస్త్ర వేత్తలచేత నిశ్చయింపబడినవి. ఈ మేఘవిజ్ఞానమార్గమేమన శాలివాహనశక గతాబ్దములను తెలుసుకొని దానిలో ఒకటిచేర్చగా వర్తమాన శకసంఖ్యయగును. ఆ సంఖ్యను 9 చే భాగించగా మిగిలినశేషసంఖ్య మేఘసంఖ్యయగును. ఆమేఘము ఆసంవత్సరము ఉదయించి వర్షించును. అని తెలియదగినది.

## వర్ష విజ్ఞానం

సంవత్సరమునకు గురు శుక్రులలో నొకరు రాజు అగుచుండగా 4 తూముల వర్షము. చంద్ర బుధులలో ఒకరు రాజు అగుచుండగా 3 తూముల వర్షము. రవి కుజులలో నొకరు రాజు అగుచుండగా 2 తూముల వర్షము. శని రాజు అగుచుండగా 1 తూము వర్షము లభించును.

## వర్ష, వాయువిజ్ఞానము

సంవత్సరమునకు రాజగు గ్రహముననుసరించి వర్షమును వాయువును తెలియదగియున్నది. చూడుము.

| | | |
|---|---|---|
| 1 రవికి | 2 భాగములు వర్షము | 4 భాగములు వాయువు |
| 2 చంద్రునకు | 3 " | 2 " |
| 3 కుజునకు | 2 " | 3 " |
| 4 బుధునకు | 3 " | 4 " |
| 5 గురువునకు | 4 " | 1 " |
| 6 శుక్రునకు | 4 " | 3 " |
| 7 శనికి | 1 " | 2 " |

## కందాయ విజ్ఞానము

సంవత్సరముయొక్క చైత్ర శుద్ధ ప్రతిపత్తు యొక్కవారమును భానువారాదిగాను, నక్షత్రమును అశ్విన్యాదిగాను, యోగమును విష్కంభాదిగాను, కరణమును బవాదిగాను, లెక్కించి వాటినంతయు మొత్తముచేసి అందు ఒకటిచేర్చిన అదిఫలము, అని చెప్పబడును. అశ్విన్యాదిగానెన్నవ నక్షత్రమునకు కందాయఫలమెత్తవలెనో ఆ నక్షత్రసంఖ్యయందు పైనచెప్పిన ఫలమును చేర్చవలెను. ఆ చేర్చిన మొత్తమును 3 చే పెంచి 8 చే భాగించగా మిగిలిన శేషము మొదట కందాయము అగును. మరియు పై మొత్తమును అనగా ఆ ఫలముచేర్చిన మొత్తమును 3 చే భాగించగా మిగిలిన శేషము 2 వ కందాయముగా నగును. మరియు పూర్వమువలె నాచేర్చిన పై మొత్తమును 3 చే పెంచి 5 చే భాగించగా మిగిలిన శేషము 3 వ కందాయముగా నగును.

ఉదాహరణము—పరిధావినామ సంవత్సర చైత్రశుక్ల ప్రతిపత్ గురువారం ఉ॥ భా॥ నక్షత్రం, శుక్లయోగం బవ కరణము కలిగియున్నది గాన.

వారము 5
నక్షత్రము 26
యోగము 24
కరణము 1
———
56
1 చేర్చవలెను
———
57 ఫలమగు చున్నది.

3 కృత్తిక నక్షత్రమునకు కందాయ మెత్తవలెను.
57 ఫలము
———
60
3
———
8)180(22
16
———
20
16
———
శేషము 4 మొదటికందాయము

3)60ఫలము(20
60
———
0 రెండవ కందాయము.
———
0
3
5)180(36
15
———
30
30
———
0 మూడవ కందాయము

కృత్తిక నక్షత్రమునకు కందాయములు
4
0
0
అగుచున్నవి

పరిధావి సంవత్సర పంచాంగమునగల కృత్తికా కందాయమును చూడుము.

## ఆదాయ వ్యయ పరిజ్ఞానము

ప్రమాణం॥ షట్సూర్యేతు ద్వయంచంద్రే అష్ట సంఖ్యాధరానుతె సప్తదశబుధేసంఖ్యా గురా వేకోనవింశతిః। ఏక వింశతి శుక్రేచ, శనిర్దశమసంఖ్యయా "రాశీశేన్నృపతేరైక్యం త్రైగుణ్యాం శరసంయుతం పంచదశహరేద్భాగం శేషమాదాయనిశ్చితం తల్లబ్ధం త్రిగుణీకృత్య బాణసంఖ్యాం తు యోజయేత్। పంచదశహరేద్భాగం శేషం తు వ్యయమాదిశేత్॥"

తాత్పర్యము॥ యే రాశివారికి ఆదాయం తెలియవలెనో. ఆరాశినాధునిధ్రువకమును ప్రకృత వత్సరమునకు రాజు అగుగ్రహముయొక్క ధ్రువకమునుచేర్చి 3 చే పెంచి ఆ పెంచిన మొత్తములో 5 చేర్చి ఆ మొత్తమును 15 చే భాగించిగా శేషము ఆదాయమగును. ఆ భాగించు సమయమున వచ్చిన లబ్ధమును 3 చే పెంచి ఆ పెంచిన మొత్తములో 5 ను చేర్చి ఆ మొత్తమును 15 చే భాగించగా వచ్చిన శేషము వ్యయమగును.

గ్రహములయొక్క ధ్రువకములను చూడుము.

| | | | |
|---|---|---|---|
| రవికి | 6 ధ్రువకం | గురువునకు | 19 ధ్రువకం |
| చంద్రునకు | 2 " | శుక్రునకు | 21 |
| కుజునకు | 8 " | శనికి | 10 |
| బుధునకు | 17 " | | |

ఇట్లు ధ్రువకములును తెలియవలెను.

ఉదాహరణము—ఈ పరిధావినామ సంవత్సరము మేషరాశికి ఆదాయ వ్యయములను గుర్తింపుము.

మేషమునకు అధిపతి కుజుడు. కుజునకు 8 ధ్రువకము
సంవత్సరమునకు రాజు గురువు గురువునకు 19 ధ్రువకము

| | | |
|---|---|---|
| 5 లబ్ధము | 27 | 15)86(5 లబ్ధము |
| 3 పెంచి | 3. పెంచి | 75 |
| 15 | 81 | 11 శేషము మేషరాశికి ఆదాయము |
| 5 చేర్చి | 5 చేర్చి | |
| 15)20(1 | 86 | |
| 15 | | |
| 5 శేషము మేషరాశికి వ్యయము. | | |

పరిధావి పంచాంగమును చూడుము. మేషరాశికి 11 ఆదాయము 5 వ్యయము

## చాంద్రమానార్ఘ విజ్ఞానము

1. అశ్విని, కృత్తిక, మృగశిర, పుష్యమి, మఘ, పుబ్బ, హస్త, చిత్త, అనూరాధ, మూలా, పూర్వాషాఢ, శ్రవణం, ధనిష్ఠ, పూర్వాభాద్రా, రేవతి, ఈ పదునైదు నక్షత్రములయందు చంద్రుడుదయించిన సమార్ఘమనియు,
2. భరణి, జ్యేష్ఠ, ఆశ్లేష, ఆరుద్ర, శతభిషం, స్వాతీ, ఈ ఆరునక్షత్రములలో చంద్రుడుదయమైన శూన్యార్ఘమనియు,
3. మిగిలిన, రోహిణీ, పునర్వసు, ఉత్తర, విశాఖా, ఉత్తరాషాఢా, ఉత్తరాభాద్రా, ఈ ఆరునక్షత్రములలో చంద్రుడుదయమైన అత్యర్ఘమనియు చెప్పబడుచున్నది.

## సౌరమానార్ఘ విజ్ఞానము

సూర్యుడు రాశియందు సంక్రమించుకాలమున ఏ తిథి ఏ వారము ఏ నక్షత్రము అగుచున్నదో ఆ తిథి శుక్ల ప్రతిపదాదిగాను ఆ వారము భానువారము ఆదిగాను, ఆ నక్షత్రము అశ్వన్యాదిగాను లెక్కించి ఆ మూడు మొత్తములు కలిపి 3 భాగించగా నిలుచు శేషము 1 మిగిలిన అత్యర్ఘము. 2 మిగిలిన సమార్ఘము. 3 మిగిలిన శూన్యార్ఘముగా తెలియవలసియున్నది.చే

ఉదా: వృష ము ఒక పంచాంగమును చూడుము.

## చంద్రశృంగ విజ్ఞానము

ఆర్ద్రా, పునర్వసు, పుష్యమి, ఆశ్లేష, మఖ, పుబ్బ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతీ, విశాఖా, అనూరాధా, జ్యేష మూలా, పూర్వాషాఢా, ఉత్తరాషాఢా, ఈ పదహారునక్షత్రములయందు చంద్రుడుదయించెనేని ఉత్తర శృంగముగానుండును. శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, పూర్వాభాద్రా, ఉతరాభాద్ర, ఈ అయిదు నక్షత్రములయందు చంద్రుడుదయించెనేని దక్షణ శృంగముగానుండును. రేవతి, అశ్వని, భరణి, కృత్తిక, రోహిణి, మృగశిర, ఈ ఆరు నక్షత్రములయందు చంద్రుడుద యించెనేని సమశృంగముగా నుండును. అని శాస్త్రములు చెప్పుచున్నవి. మరియు చంద్రుడు మీనమందు మేషమందు ఉదయించె నేని దక్షిణశృంగము కలవాడై యుండును. వృషభమందు కుంభమునందు ఉదయించెనేని సమశృంగము కలవాడై యుండును. మిగిలిన మిధున, కటక, సింహ, కన్యా, తుల, వృశ్చిక, ధను, మకర, రాశియందు అనగా మిగిలిన యెనిమిది రాశులయందు ఉద యించెనేని ఉత్తరశృంగము కలవాడైయుండును. రాశినిర్ణయ మార్గముగూడా చెప్పుచున్నది.

## దిగ్విజ్ఞానము

నీటిమట్టముచేత సమానముగా చేయబడిన భూమియొక్కవర్తుల ప్రదేశమందు మధ్యభాగమున ద్వాదశాంగుళ ప్రమాణమగు ఒకశంకువును నిలుపవలెను. ఆ శంకువుయొక్క నీడ పూర్వాహ్ణమునందు ఎచ్చటికి వ్యాపించునో అచ్చట నొక బిందువును గుర్తుగా నుంచవలెను. మధ్యాహ్నమునకు పైన ఆ శంకువునీడ యెంతవరకు పోవునో అచ్చటగూడా నొకగుర్తు నుంచవలెను. అవి పూర్వదిక్కు పరదిక్కు అగును. ఈ రెండు బిందువులనుబట్టి రెండుమత్స్యరేఖలు వ్రాయవలెను. తరువాత పూర్వ అపరదిశలకొక సూత్రముబట్టి మధ్యప్రదేశములు గుర్తుపెట్టి మత్స్యాకారములు వ్రాయవలెను. అప్పుడు మత్స్యచతుష్టయ మగును. ఇందువలన ఉత్తర దక్షిణములుకూడా యేర్పడును చూడుము.

## అధికమాసాది విజ్ఞానము

చాంద్రమానమునందు యే మాసములు సూర్యుని సంక్రమణము లేకయున్నవో అనగా సౌరమానము ప్రారంభమ కానేరదో మాసముయొక్క శుక్లపాడ్యమి మొదలు అమావాస్య వరకు సూర్యుడున్న రాశికి చలనములేదో ఆ మాసము అధిక మాసముగా తెలియనగును.

చాంద్రమాసమునందు యే మాసమునందు సూర్యుడు రెండురాశులయందు ప్రవేశించునో, అనగా రెండు సంక్రమ ణము లుండునో ఆ మాసము క్షయ మాసముగా తెలియదగినది. దానిని రెండుమాసములుగా వ్యవహరించుచున్నారు.

సంక్రాన్తి శూన్యమగు మాసము అధికమాసము.

సంక్రాన్తిద్వయముతోకూడిన మాసము క్షయ మాసము

అధికమాసము– పూర్వ అధికమాసము మొదలు ముప్పది మాసములకుపైన 8 వ మాసమునగాని 9 వ మాసమున గాని రాగలదు.

క్షయమాసము 141 సంవత్సరములకుగాని 19 సంవత్సరములకుగాని రాగలదు. అధికమాసమువలె స్వల్పకాలమున రానేరదు. మరియు నా క్షయ మాసము కార్తికమాసముగాని, మార్గశిర మాసముగాని పుష్యమాసముగాని, కాగలదు. ఇతర మాసములు క్షయమాసములు కానేరవు.

యే సంవత్సరమునందు క్షయమాసము వచ్చుచున్నదో, ఆ క్షయమాసమునకు పూర్వమునందు ఒక అధికమాసమున్నూ పరమునందు ఒక అధికమాసమున్నూ తప్పకరాగలవు అనితెలియవలెను.

## సంక్రమణ పుణ్యకాల విజ్ఞానము

1. మేషరాశియందు సూర్యుడు ప్రవేశించిన సంక్రమణమునకు విషువమనిపేరు. ఈ సంక్రమణమునకు పూర్వము 15 ఘడియలకాలము, పరమునందు 15 ఘడియలకాలము, విషువపుణ్యకాలము. ఆపుణ్యకాలమునందు స్నానదానములు చేయుట పుణ్యముగా భావించవలెను.

| | | | | |
|---|---|---|---|---|
| 2. | వృషభమునందు | సంక్రమణమునకు | విష్ణుపదమనిపేరు | పూర్వమునందు 16 ఘడియలు పుణ్యకాలము. |
| 3. | మిథునమునందు | ,, | షడశీతి | పరము 16 ఘడియలు |
| 4. | కటకమునందు | ,, | అయనము | పూర్వము 30 ఘడియలు |
| 5. | సింహమునందు | ,, | విషు పదము | పూర్వము 16 ఘడియలు |
| 6. | కన్యయందు | ,, | షడశీతి | పరము 16 ఘడియలు |
| 7. | తులయందు | ,, | విషువము | పూర్వము 15 పరము 15 ఘడియలు |
| 8. | వృశ్చికమునందు | ,, | విషు పదము | పూర్వము 16 ఘడియలు |
| 9. | ధనుస్సుయందు | ,, | షడశీతి | పరము 16 ఘడియలు |
| 10. | మకరమునందు | ,, | అయనము | పరము 40 ఘడియలు |
| 11. | కుంభమునందు | ,, | విష్ణుపదము | పూర్వము 16 ఘడియలు |
| 12. | మీనమునందు | ,, | షడశీతి | పరము 16 ఘడియలు పుణ్యకాలము |

ఈ విష్ణుపద, షడశీతి, విషువ, అయన, అనునామములుగల సూర్య సంక్రమణ పుణ్యకాలములలో ఉత్తరోత్తరము పుణ్యమధికముగా తెలియవలెను.

## సూర్యోదయాస్తమయ కాలజ్ఞానము.

అహోరాత్ర రూపమగు దినము షష్ఠి (60) ఘటకాత్మక కాలముకలది అని సిద్ధాన్తము. సమానమగు పగలు రాత్రిగల దినము, పగలు 30 ఘడియలు రాత్రి 30 ఘడియలు కలదిగాను యుండును. సూర్యగమన వైషమ్యముచే, పగలు రాత్రులయందు యెక్కువ తక్కువలు వచ్చినప్పుడు, పగలు యెంత ఎక్కువయుండునో రాత్రి అంత తక్కువయుండును. పగలు యెంత తక్కువయుండునో రాత్రి అంత యెక్కువయుండును. యెట్లైనను పగలు రాత్రిగల దినము అరువదిఘడియలు కాలము కలదిగా తెలియవలెను. అహోరాత్రములు సమానముగనున్నప్పుడు సూర్యోదయకాలము గం॥ 6–0 గాను అస్తమయ కాలము గం॥ 6–0 లు గాను యేర్పాటు చేసుకొని వ్యవహరించు చున్నారు. యెక్కువ తక్కువలగునప్పుడు సూర్యోదయకాలమును సూర్యాస్తమయ కాలమును తెలియుటకు మార్గమును చూడుము.

ది 10–8–1972 గురువారము అహస్సు (పగలు) ఘ. 31 వి. ఘ. 36 లు అని పంచాంగము చెప్పుచున్నది చూడుము. అప్పుడు ఉదయకాలమును అస్తమయకాలమును కనుగొనెదము. దినప్రమాణము ఘ. 60–0 దానిలో 31–36 అహస్సుయొక్క ప్రమాణమును తీసివేసిన ఘ. 28 వి. ఘ. 24 లు రాత్రిప్రమాణ మేర్పడును. ఆ రాత్రిప్రమాణమును విఘడియలు చేయగా 1704 అగుచున్నది. ఆ మొత్తమును 300 చే భాగించగా 5 గం. 41 నిమిషములు వచ్చుచున్నవి. ఇది సూర్యోదయకాలము. పగలుయొక్క ప్రమాణము. ఘ. 31 వి. ఘ. 36 లను విఘడియలు చేయగా 1896 అగుచున్నవి. ఈ మొత్తమును 300 చే భాగించగా 6 గం. 19 నిమిషములు వచ్చుచున్నవి. అది అస్తమయకాలము. ఇటులనే అన్నిదినముల యందు తెలుసుకొనదగియున్నది.

## వాస్తుకర్తరీ విజ్ఞానము.

సూర్యుడు భరణీనక్షత్రముయొక్క మూడు నాలుగు పాదములయందు సంచరించు చుండగాను, కృత్తికానక్షత్రముయొక్క 1, 2, 3, 4, పాదములయందు సంచరించు చుండగాను, రోహిణి నక్షత్రముయొక్క మొదటిపాదమునందు సంచరించు చుండగాను, ఆ కాలము కర్తరీయను పేరుతో వ్యవహరింపబడుచున్నది. ఆ కాలమునందు గృహమునకు శంకుస్థాపనమొనరించినను గృహనిర్మాణ మొనరించినను అగ్నిహోత్ర ప్రీతికరములగును అని కాలామృతము కృష వార్తు మొదలగు గ్రంథములు చెప్పుచున్నవి.

ఓమ్

శ్రీయై నమః

శ్రీవేంకటేశాయనమః

# పంచాఙ్గ విషయ విజ్ఞానమార్గము

భారతదేశమున వేదాంగమగు జ్యోతిశ్శాస్త్రము ప్రతి మానవునకు అవసరమగు సాహాయ్యమును చేయుచున్నది. ఆ జ్యోతిశ్శాస్త్రము జాతకభాగము, ముహూర్తభాగము, సిద్ధాన్తభాగము అని మూడు విధములుగా ప్రచారములోనున్నది. ప్రతి మానవునకు 1 జాతకభాగము, భూతభవిష్యద్వర్తమాన రూపమగు త్రికాల విషయములను చెప్పుచూ జీవయాత్రకు తోడ్పడుచున్నది. 2 ముహూర్తభాగము, కార్యసిద్ధిని శుభఫలములను సమకూర్చుచు సాహాయ్య మాచరించుచున్నది. 3 సిద్ధాంతభాగము, పంచాంగరూపముగా నేర్పడి, దైనందినయాత్రలో సర్వవిధముల సాహాయ్య మాచరించుచున్నది.

ఈ భాగములన్నియు కాలమునకు సంబంధించి యున్నవిగా తెలియదగియున్నది:

సమయ వేత్తలు. ఆ కాలమును వత్సరము, అయనము, ఋతువు, మాసము, పక్షము, దినము అని ఆరువిధములుగా విభజించి ధర్మాచరణమునకు శ్రేయః ప్రాప్తికి మార్గమును చూపి యున్నారు.

1. **వత్సరము — అయిదు విధములు :**

చాంద్రవత్సరము, సౌరవత్సరము, సావనవత్సరము, నాక్షత్రవత్సరము, బార్హస్పత్య వత్సరము అని

1 చాంద్రవత్సరము : అనగా శుక్లప్రతిపత్ మొదలు దర్శాన్తములగు చైత్రాదిమాసములు 12 కలదై 354 దినములు కలిగియుండును. ఈ చాంద్రవత్సరము ప్రభవాది అరువది నామములు కలదైయున్నది.

2 సౌరవత్సరము : అనగా మేషాది ద్వాదశరాశులయందు రవిసంక్రమణముచే ఏర్పడి 365 దినములు కలిగియుండును

3 సావనసంవత్సరము : అనగా మాసమునకు ముప్పది దినముల చొప్పున 360 దినములు కలదైయుండును.

4 నాక్షత్రవత్సరము : అనగా అశ్వని మొదలుగు 27 నక్షత్రములయందు చంద్ర సంచారముచేత యేర్పడిన 12 మాసములకలదై 324 దినములు కలిగియుండును.

5 బార్హస్పత్యసంవత్సరము : అనగా మేషాది రాశులయందు బృహస్పతిసంచారముచేత యేర్పడి 361 దినములు కలిగి యుండును.

**అయనము — రెండు విధములు :** దక్షిణాయణము — ఉత్తరాయణము

1 దక్షిణాయనము — అనగా సూర్యునియొక్క కటక సంక్రమణము మొదలు ఆరురాశుల యందు సంచారముచేత యేర్పడునది. అప్పుడు భూమధ్యరేఖకు దక్షిణముగా సంచరించును

2 ఉత్తరాయణము — అనగా సూర్యునియొక్క మకర సంక్రమణము మొదలు ఆరురాశుల యందు సంచారముచే యేర్పడునది. అప్పుడు భూమధ్యరేఖకు ఉత్తరముగా సంచరించును

3. **ఋతువు — రెండు విధములు :** సౌరము — చాంద్రము అని

1 సౌరము — అనగా సూర్యునియొక్క రాశి ద్వయ సంచారముచే యేర్పడి వసంతాది ఆరునామములు కలిగియున్నది.

2 చాంద్రము — అనగా చైత్రాదిమాస ద్వయ రూపమై వసంతాది ఆరు నామములు కలిగియున్నది.

4. **మాసము — నాలుగువిధములు :** చాంద్రము — సౌరము సావనము — నాక్షత్రము.

1 చాంద్రమాసము — అనగా శుక్ల ప్రతిపత్ మొదలు దర్శాన్తముగాని కృష్ణప్రతిపత్ మొదలు పూర్ణిమాన్తముగాని చాంద్రమాసము. అని రెండు విధములుగా నున్నవి. అది చైత్రాదినామములు కలిగియున్నది.

**దర్శాన్తమాసము — ముఖ్యపక్షము :** పూర్ణిమాన్తమాసము — వింధ్యకు ఉత్తరదేశమునందు గ్రహింపదగియున్నది.

2 సౌరమాసము — అనగా కొందరు సూర్యుని మీనరాశి సంక్రమణము ప్రారంభించియు, కొందరు మేషరాశి సంక్రమణము ప్రారంభించియు, చైత్రాదిమాసములను చెప్పుచున్నారు.

3 సావనమాసము — అనగా ముప్పది దినములుగలదైయుండును.

4 నాక్షత్రమాసము — అనగా చంద్రుడు అశ్వని మొదలు 27 నక్షత్రములయందు సంచరించు కాలము.

5. పక్షము — రెండు విధములు: శుక్లపక్షము — కృష్ణపక్షము

1 శుక్లపక్షము — అనగా శుక్ల ప్రతిపత్ మొదలు పూర్ణిమాన్త పక్షము.

2 కృష్ణపక్షము — అనగా బహుళ ప్రతిపత్ మొదలు దర్శాన్తపక్షము.

6. దినము — అనగా :

అరువది ఘడియల కాలము. అది సూర్యోదయము మొదలు తిరిగి సూర్యోదయమువరకు గల కాలము. ఇటుల ఆరు విధములగు కాలమును తెలియజేయుటకు ప్రవర్తించునది పంచాంగము. ఇది మానవులకు కల్పవృక్షమువంటిది అట్టి పంచాంగమును వివరణములతోను, విశేషములతోను తెలియుటకు మార్గమును చూడుము.

(1) పంచాఙ్గము : అనగా అయిదు అంగములు కలది. 1 తిథి, 2 వారము, 3 నక్షత్రము, 4 యోగము, 5. కరణము.

తిథులు 15: 1 పాడ్యమి, 2 విదియ, 3 తదియ, 4 చవితి, 5 పంచమి, 6 షష్ఠి, 7 సప్తమి, 8 అష్టమి, 9 నవమి, 10 దశమి, 11 ఏకాదశి, 12 ద్వాదశి, 13 త్రయోదశి, 14 చతుర్దశి, 15 ○ పూర్ణిమా, ● అమావాస్యా.

వారములు 7: 1 ఆదివారము, 2 సోమవారము, 3 మంగళవారము, 4 బుధవారము, 5 గురువారము, 6 శుక్రవారము, 7 శనివారము,

నక్షత్రములు 27: 1 అశ్వని, 2 భరణి, 3 కృత్తిక, 4 రోహిణి, 5 మృగశిర, 6 ఆర్ద్ర, 7 పునర్వసు, 8 పుష్యమి, 9 ఆశ్లేష, 10 మఖ, 11 పుబ్బ, (పూర్వఫల్గుని) 12 ఉత్తర, (ఉత్తరఫల్గుని) 13 హస్త, 14 చిత్త, 15 స్వాతి, 16 విశాఖ, 17 అనూరాధ, 18 జ్యేష్ఠ, 19 మూల, 20 పూర్వాషాఢ, 21 ఉత్తరాషాఢ, (అభిజిత్) 22 శ్రవణం, 23 ధనిష్ఠ, 24 శతభిషం, 25 పూర్వాభాద్రా, 26 ఉత్తరాభాద్రా, 27 రేవతి.

యోగములు 27: 1 విష్కంభం, 2 ప్రీతి, 3 ఆయుష్మాన్, 4 సౌభాగ్యం, 5 శోభనం, 6 అతిగండం, 7 సుకర్మ, 8 ధృతి, 9 శూలం, 10 గండం, 11 వృద్ధి, 12 ధ్రువము, 13 వ్యాఘాతము, 14 హర్షణము, 15 వజ్రము, 16 సిద్ధి, 17 వ్యతీపాత్, 18 వరియాన్, 19 పరిఘా, 20 శివం, 21 సిద్ధం, 22 సాధ్యం, 23 శుభం, 24 శుభ్రం, 25 బ్రాహ్మం, 26 ఐంద్రం, 27 వైధృతి.

కరణములు 11: 1 బవ, 2 బాలవ, 3 కౌలవ, 4 తైతుల, 5 గరజి, 6 వణజి, 7 భద్ర, 8 శకుని, 9 చతుష్పాత్, 10 నాగవం, 11 కింస్తుఘ్నం.

పక్షములు 2: 1 శుక్లపక్షము. (చంద్రునకు కళలు వృద్ధియగు దినములు),
2 కృష్ణపక్షము. (చంద్రునకు కళలు తగ్గిపోవు దినములు),

సూచన: పంచాంగములో ఈ తిథి, వార, నక్షత్ర యోగ కరణములయొక్క ప్రథమాక్షరములను చూచి తిథి, వార, నక్షత్ర యోగ కరణములుగా చదువుకొన వలయును.

(2) మాసముల వివరణము :

| చాంద్ర | సౌర | ద్రావిడ | శాలి | ఇంగ్లీషు |
|---|---|---|---|---|
| చైత్రము | మేషం | చిత్రి | చైత్ర 30 | జనవరి 31 |
| వైశాఖము | వృషభం | వైయ్యాశి | వైశాఖ 31 | ఫిబ్రవరి 28 |
| జ్యేష్ఠము | మిథునం | ఆని | జ్యేష్ఠ 31 | మార్చి 31 |
| ఆషాఢము | కర్కాటకం | ఆడి | ఆషాఢ 31 | ఏప్రియల్ 30 |
| శ్రావణము | సింహం | ఆవణి | శ్రావణ 31 | మే 31 |
| భాద్రపదము | కన్య | పెరటాసి | భాద్రపద 31 | జూన్ 30 |
| ఆశ్వయుజము | తుల | అల్పిసి | ఆశ్వన 30 | జూలై 31 |
| కార్తీకము | వృశ్చికం | కార్తికి | కార్తికి 30 | ఆగస్టు 31 |
| మార్గశిరము | ధనుస్సు | మార్గళి | మార్గశీర్ష 30 | సెప్టెంబరు 30 |
| పుష్యము | మకరం | తై | పౌష 30 | అక్టోబరు 31 |
| మాఖము | కుంభం | మాసి | మాఖ 30 | నవంబరు 30 |
| ఫాల్గుణము | మీనం | పంగుని | ఫాల్గుణ 30 | డిశంబరు 31 |

సూచన : శాలి, ఇంగ్లీషు, నెలలలో ప్రక్కనగల సంఖ్యలు ఆ నెలలకు గల రోజులుగా తెలియవలెను.

(3) చాంద్రమానమున మాసనామనిర్ణయము ఇట్లు యేర్పడెను.

| | | | | |
|---|---|---|---|---|
| పూర్ణిమయందు | చిత్తా | నక్షత్రముకల | మాసము | చైత్రమాసము |
| ,, | విశాఖా | ,, | ,, | వైశాఖమాసము |
| ,, | జ్యేష్ఠ | ,, | ,, | జ్యేష్ఠమాసము |
| ,, | పూర్వాషాఢ, | ఉత్తరాషాఢ | | ఆషాఢమాసము |
| ,, | శ్రవణ | ,, | ,, | శ్రావణమాసము |
| ,, | పూర్వాభాద్ర, | ఉత్తరాభాద్ర | | భాద్రపదమాసము |
| ,, | అశ్వని | ,, | ,, | ఆశ్వయుజమాసము |
| ,, | కృత్తిక | ,, | ,, | కార్తీకమాసము |
| ,, | మృగశిర | ,, | ,, | మార్గశిరమాసము |
| ,, | పుష్యమి | ,, | ,, | పుష్యమాసము |
| ,, | మఖ | ,, | ,, | మాఖమాసము |
| ,, | పూర్వఫల్గుని, | ఉత్తరఫల్గుని | | ఫాల్గుణమాసము |

(4) సౌరమానమున మాసనామనిర్ణయము ఇట్లు యేర్పడెను.

| | | | | |
|---|---|---|---|---|
| సూర్యుడు | మేష | లగ్నమున ప్రవేశించినది | మొదలు | మేషమాసము |
| ,, | వృషభ | ,, | ,, | వృషభమాసము |
| ,, | మిథున | ,, | ,, | మిథునమాసము |
| ,, | కర్కాటక | ,, | ,, | కర్కాటకమాసము |
| ,, | సింహ | ,, | ,, | సింహమాసము |
| ,, | కన్య | ,, | ,, | కన్యామాసము |

| | | | | |
|---|---|---|---|---|
| సూర్యుడు | తులా | లగ్నమున | ప్రవేశించినది మొదలు | తులామాసము |
| ,, | వృశ్చిక | ,, | ,, | వృశ్చికమాసము |
| ,, | ధనుస్సు | ,, | ,, | ధనుర్మాసము |
| ,, | మకర | ,, | ,, | మకరమాసము |
| ,, | కుంభ | ,, | ,, | కుంభమాసము |
| ,, | మీన | ,, | ,, | మీనమాసము |

(5) ద్రావిడమాసములు, సౌరమానముననుసరించి సూర్యుడు మేషము, వృషభము మొదలగు లగ్నములయందు ప్రవేశించిన దినములయందే చిత్రి, వైయ్యాశి మొదలగు మాసములు ప్రారంభమగుచున్నవి. చాంద్రమానచ్ఛాయ ననుసరించి సామాన్యముగా ఆ మాసముల నామములు యేర్పడుచున్నవిగా భావించవలెను.

(6) శాలిశకమాసములు, సౌరమానము ననుసరించి సూర్యునియొక్క మేషసంక్రమణమునకు ముందుగా మేషాయనము ప్రారంభమగుచున్నది! ఆ మేషాయన ప్రారంభ దినమే శాలిశక చైత్రమాస ప్రారంభ దినము. ఇటులనే సూర్యునియొక్క వృషభాది సంక్రమణములకు ముందుగా వృషభాద్యయనములు ప్రారంభమగుచున్నవి. ఆ వృషభాద్యయన ప్రారంభదినములే, శాలిశక వైశాఖాదిమాస ప్రారంభ దినములగుచున్నవి. ఇటుల శాలిశకమాసములు సౌరమానముననుసరించి ప్రారంభమగుట. చాంద్రమానము ననుసరించి చైత్ర వైశాఖాది నామములు యేర్పడుట అని తెలియదగియున్నది. ముఖ్యాంశమేమన సూర్యునియొక్క మేషాదిలగ్న సంక్రమణముల ననుసరించి ద్రావిడమాసములు. చిత్రి, వైయ్యాశి అను మొదలగు మాసనామములు ప్రారంభమగుచున్నవి. సూర్యునియొక్క మేషాద్యయనముల ననుసరించి శాలిశకమాసములు. చైత్ర వైశాఖ మొదలగు మాసములు ప్రారంభమగు చున్నవిగా తెలియదగియున్నది రెంటికి మాసముల నామములు చాంద్రమానచ్ఛాయలోనే యేర్పడుచున్నవి గాని వేరుగాదు అని తెలియదగియున్నది.

(7) 1 చైత్రశుద్ధపాడ్యమి - చాంద్రమాన సంవత్సర ప్రారంభమగును. 2 మేషమాసము 1 వ తేదీ సూర్యుని మేషసంక్రమణ ప్రారంభమే సౌరమాన సంవత్సర ప్రారంభమగును. 3 చిత్రినెల 1 వ తేదీ ద్రావిడ సంవత్సర ప్రారంభమగును. 4 సూర్యుని మేషాయన ప్రారంభమే చైత్ర 1 వ తేది శాలివాహనశక వత్సరారంభమగును. 5 జనవరి 1 వ తెది హూణశకవత్సర ప్రారంభమగును. ఇటులనే భారతదేశమున పలువిధములగు సంవత్సరములు, తత్ప్రారంభములున్నూ కలిగియున్నవి.

(8) విశేషములు — హూణశక సంవత్సరములను నాలుగుచే భాగించిన శేషము సున్న వచ్చిన యెడల ఆసంవత్సరమునకు లీప్ సంవత్సరమని పేరు. అట్టి లీప్‌సంవత్సరములో ఫిబ్రవరినెలకు 29 దినములు వచ్చును. శాలివాహనశక వత్సరములను నాలుగుచే భాగించిన శేషము రెండువచ్చిన లీప్ సంవత్సరమనబడును. అట్టి లీప్ సంవత్సరములో చైత్ర 31 రోజులు - మామూలు సంవత్సరములో ఆ చైత్ర 30 రోజులు కలదై యుండును. వైశాఖ, జ్యేష్ఠ, ఆషాఢ, శ్రావణ, భాద్రపద ఈ ఐదు నెలలలో ఎల్లప్పుడు ప్రతి నెలకు 31 రోజులు ఉండును. మిగతా ఆశ్వన, కార్తీక, మార్గశీర్ష, పౌష, మాఖ, ఫాల్గుణ, ఈ ఆరునెలలలో ఎల్లప్పుడు ప్రతినెలకు 30 రోజులుండును, ద్రావిడ సంవత్సరములో సౌరసంవత్సరమునను సరించి సామాన్యముగా మాసములు రోజులు కలవై యుండును.

(9) ఋతువులు 6 : 1 వసంతర్తువు, 2 గ్రీష్మర్తువు, 3 వర్షర్తువు, 4 శరదృతువు 5 హేమంతర్తువు, 6 శిశిరర్తువు.

(10) అయనములు 2 : 1 ఉత్తరాయణము అనగా భూమధ్యరేఖకు ఉత్తరమున సూర్యుడు సంచరించుకాలము (మాఘమాసము మొదలు ఆషాఢమాసము వరకు). 2 దక్షిణాయనము అనగా భూమధ్య రేఖకు దక్షిణమున సూర్యుడు సంచరించుకాలము (శ్రావణమాసము మొదలు పుష్యమాసము వరకు) అని తెలియదగియున్నది.

(11) సంవత్సరములు 60 :

| | | | |
|---|---|---|---|
| 1 ప్రభవ | 16 చిత్రభాను | 31 హేమలంబ | 46 పరిధావి |
| 2 విభవ | 17 సుభాను | 32 విళంబ | 47 ప్రమాదీ |
| 3 శుక్ల | 18 తారణ | 33 వికారి | 48 ఆనంద |
| 4 ప్రమోద | 19 పార్థివ | 34 శార్వరి | 49 రాక్షస |
| 5 ప్రజాపతి | 20 వ్యయ | 35 ప్లవ | 50 నల |
| 6 అంగీరస | 21 సర్వజిత్ | 36 శుభకృత్ | 51 పింగళ |
| 7 శ్రీముఖ | 22 సర్వధారీ | 37 శోభకృత్ | 52 కాళయుక్త |
| 8 భావ | 23 విరోధీ | 38 క్రోధీ | 58 సిద్ధార్థి |
| 9 యువ | 24 వికృతి | 39 విశ్వావసు | 54 రౌద్ర |
| 10 ధాత | 25 ఖర | 40 పరాభవ | 55 దుర్మతి |
| 11 ఈశ్వర | 26 నందన | 41 ప్లవంగ | 56 దుందుభి |
| 12 బహుధాన్య | 27 విజయ | 42 కీలక | 57 రుధిరోద్గారి |
| 13 ప్రమాధి | 28 జయ | 43 సౌమ్య | 58 రక్తాక్షి |
| 14 విక్రమ | 29 మన్మధ | 44 సాధారణ | 59 క్రోధన |
| 15 వృష | 30 దుర్ముఖ | 45 విరోధకృత్ | 60 క్షయ |

ఇవి పురాణప్రసిద్ధములగు సంవత్సరములుగా తెలియవలయును. ఇంగ్లీషు సంవత్సరములలో మార్చి, ఏప్రియల్ నెలలలో ఈ సంవత్సరములు ప్రారంభమగును. ఇంగ్లీషు సంవత్సరములలో మార్చి 21, 22 తేదీలలో శాలివాహనశక వత్సరము ప్రారంభమగును.

(12) నవగ్రహములు 9 : 1 సూర్యుడు, 2 చంద్రుడు, 3 కుజుడు, 4 బుధుడు, 5 గురువు, 6 శుక్రుడు, 7 శని, 8 రాహువు, 9 కేతువు.

(13) ద్వాదశరాశులు 12 :– 1 మేషము, 2 వృషభము, 3 మిథునము, 4 కర్కాటకము, 5 సింహము, 6 కన్య, 7 తుల, 8 వృశ్చికము, 9 ధనుస్సు, 10 మకరము, 11 కుంభము, 12 మీనము ఈ రాశులను లగ్నములు అనియు, హోరలనియు వ్యవహరించుచున్నారు. ఈద్వాదశ రాశులలో 1,4,7,10, చరరాసులు 2,5,8,11, స్థిరరాశులు 3,6,9,12, దివ్యభావ రాశులుగా తెలియవలెను.

(14) ఈ ద్వాదశరాశులకధిపతులు :

1 మేషమునకు 8 వృశ్చికమునకు = కుజుడు.
2 వృషభమునకు 7 తులకు = శుక్రుడు.
3 మిథునమునకు 6 కన్యకు = బుధుడు.
4 కర్కాటమునకు = చంద్రుడు.
5 సింహమునకు = సూర్యుడు.
9 ధనుస్సుకు 12 మీనమునకు = గురువు
10 మకరమునకు 11 కుంభమునకు = శని

అని తెలియవలెను.

(15) ఈ రాశులు నక్షత్రములవలన యేర్పడుచున్నవి. యెట్లు అనగా ఒక్కొక్క నక్షత్రమునకు నాలుగు పాదములు. అందుచే $27 \times 4 = 108$ పాదములు ఈ పంద్రెండు రాశులకు 108 పాదములు చేర్చవలెను. $12 \times 9 = 108$ పాదములు గాన ఒక్కొక్కరాశికి 9 పాదములు చేరుచున్నవి. అనగా వివరణ మిట్లు :

1. అశ్వని 4, భరణి 4, కృత్తిక 1 = 9 పాదములు మేషము
2. కృత్తిక 3, రోహిణి 4, మృగశిర 2 = 9 పాదములు వృషభము
3. మృగశిర 2, ఆర్ద్ర 4, పునర్వసు 3 = 9 పాదములు మిథునము
4. పునర్వసు 1, పుష్యమి 4, ఆశ్లేష 4 = 9 పాదములు కర్కాటకము
5. మఖ 4, పుబ్బ 4, ఉత్తర 1 = 9 పాదములు సింహము
6. ఉత్తర 3, హస్త 4, చిత్త 2 = 9 పాదములు కన్య
7. చిత్త 2, స్వాతి 4, విశాఖ 3 = 9 పాదములు తుల
8. విశాఖ 1, అనూరాధ 4, జ్యేష్ఠ 4 = 9 పాదములు వృశ్చికము
9. మూల 4, పూర్వాషాఢ 4, ఉత్తరాషాఢ 1 = 9 పాదములు ధనుస్సు
10. ఉత్తరాషాఢ 3, శ్రవణం 4, ధనిష్ఠ 2 = 9 పాదములు మకరం
11. ధనిష్ఠ 2, శతభిషం 4, పూర్వాభాద్రా 3 = 9 పాదములు కుంభము
12. పూర్వాభాద్రా 1, ఉ-భాద్రా 4, రేవతి 4 = 9 పాదములు మీనము

(16) ఈ నక్షత్రముల వలన యేర్పడు మహాదశలు వివరము,

| | | |
|---|---|---|
| కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢా | = ఈ 3 నక్షత్రములకు రవి మహాదశా | ఆరు సంవత్సరములకాలము. |
| రోహిణి, హస్త, శ్రవణము | = ఈ 3 నక్షత్రములకు చంద్రమహాదశా | పది సంవత్సరములకాలము. |
| మృగశిర, చిత్త, ధనిష్ఠ | = ఈ 3 నక్షత్రములకు కుజమహాదశా | ఏడు సంవత్సరములకాలము. |
| ఆర్ద్ర, స్వాతి, శతభిషం | = ఈ 3 నక్షత్రములకు రాహుమహాదశా | పదునెనిమిది సంవత్సరములు. |
| పునర్వసు, విశాఖా, పూర్వాభాద్రా | = ఈ 3 నక్షత్రములకు గురుమహాదశా | పదహారు సంవత్సరములు. |
| పుష్యమి, అనూరాధా, ఉ-భాద్రా | = ఈ 3 నక్షత్రములకు శనిమహాదశా | పందొమ్మిది సంవత్సరములు. |
| ఆశ్లేష, జ్యేష్ఠ, రేవతి | = ఈ 3 నక్షత్రములకు బుధమహాదశా | పదిహేడు సంవత్సరములు. |
| మఖ, మూలా, అశ్వని | = ఈ 3 నక్షత్రములకు కేతుమహాదశా | యేడు సంవత్సరములు. |
| పుబ్బ, పూర్వాషాఢా, భరణి | = ఈ 3 నక్షత్రములకు శుక్రమహాదశా | ఇరువది సంవత్సరములు. |

మహాదశలు మొత్తము 120 సంవత్సరములుగా తెలియవలసియున్నది. ఈ పై తెలిపిన నక్షత్రములలో జాతకుడు ఏ నక్షత్రములో జన్మించెనో ఆ నక్షత్రము జన్మనక్షత్రము, ఆ నక్షత్రమునకు చెప్పిన దశ జననకాల మహాదశగా తెలియవలయును.

(17) భగణము = ద్వాదశరాశ్యాత్మక కాలచక్రము. ఇది రాశి భాగ లిప్త విలిప్త రూపములుగా గుణింపబడుచున్నది. అందు 60 విలిప్తలు 1 లిప్త, 60 లిప్తలు 1 భాగ, 30 భాగలు 1 రాశి, 12 రాశులు 1 భగణము ఈ భగణము—సప్తవింశతి నక్షత్రాత్మకమును అగుచున్నది. చూడుము భగణము = 12 రాశులు మరియు 27 నక్షత్రములు నక్షత్రమునకు 4 పాదముల చొప్పున 108 పాదములు కలది అగుచున్నది.

360 భాగలు  21600 లిప్తలు  1296000 విలిప్తలు

సమీకరణముచేయగా నక్షత్రమునకు 800 లిప్తలు అగుచున్నవి. నక్షత్ర పాదమునకు 200 లిప్తలు అగుచున్నవి. సూర్యుడు రమారమి దినమునకు 60 లిప్తలు నడచుటచె నక్షత్ర పాదమునకు 3 దినములు,

20 లిప్తలు (ఘడియలు) అగుచున్నవి. నక్షత్రపాదములు 9కి 30 భాగలు లేక 30 దినములు లేక 1 రాశి లేక 1800 లిప్తలు సూర్యుడు నడచువాడగుచున్నాడు. అందుచే సూర్యుడు ఒక రాశిని నడచుకాలము 1 మాసము అగుచున్నది. ద్వాదశరాశ్యాత్మక భచక్రమును చుట్టువచ్చుకాలము ఒక సంవత్సరము 360 దినములు, 360 భాగలు 21600 లిప్తలు అగుచున్నది.

ఈ భచక్ర క్షేత్రమునను సరించి 1 శనికక్ష్య, 2 గురుకక్ష్య, 3 కుజకక్ష్య,, 4 సూర్యకక్ష్య, 5 శుక్రకక్ష్య, 6 బుధకక్ష్య, 7 చంద్రకక్ష్య, వరుస క్రమముగా ఒకదానిక్రింద ఒకటి యుండి అన్నికక్ష్యల క్రింద భూగోళమున్నది. ఈ ఏడు గ్రహముల ననుసరించియే వారము లేర్పడుచున్నవి.

ఎట్లనగా ప్రమాణములచే

శని కక్ష్యకు నాల్గవకక్ష్య సూర్యకక్ష్య గాన భానువారము
సూర్య కక్ష్యకు నాల్గవకక్ష్య చంద్రకక్ష్య గాన సోమవారము
చంద్ర కక్ష్యకు నాల్గవ కక్ష్య కుజకక్ష్య గాన మంగళవారము
కుజ కక్ష్యకు నాల్గవకక్ష్య బుధకక్ష్య గాన బుధవారము
బుధ కక్ష్యకు నాల్గవకక్ష్య గురుకక్ష్య గాన గురువారము
గురు కక్ష్యకు నాల్గవకక్ష్య శుక్రకక్ష్య గాన శుక్రవారము
శుక్ర కక్ష్యకు నాల్గవకక్ష్య శనికక్ష్య గాన శనివారము

ఇట్లుగా వారములు యేర్పడినవి.

ఈ కక్ష్యాక్రమము ననుసరించియె హోరాధిపత్యము లేర్పడుచున్నవి. అందువలన వారముల క్రమ సంబంధములు విశదీకరించబడుచున్నవి. చూడుము

హోర అనగా $2\frac{1}{2}$ ఘడియ కాలము, సూర్యుని గమనము ననుసరించి దినము షష్టి (60) ఘటికాత్మకముగాన 24 హోరలు కలదగుచున్నది. ఈ హోరలనే ఇతరులు గంటలు అని వాడుచున్నారు. ఆ పరిపాటిచే మనము దినమునకు 24 గంటలు అని వాడుకొనుచున్నాము. ఈ హోరలు ప్రతిదినము సూర్యోదయమునుంచి ప్రారంభమగుచున్నవి. సూర్యోదయమునకు యెవరి ఆధిపత్యముగల హోరవచ్చుచున్నదో ఆ దినము ఆ వారముగా యేర్పడి నడుచుచున్నది చూడుము,

సూర్యుడు గ్రహములలో మండలగ్రహము, ప్రబలుడు, ప్రధానుడు కనుకనే మొదటివాడు. అందువలననె సూర్యునకు ఆధిపత్యము గలవారమును ఆదివారము అని వ్యవహరించుచున్నారు. ఆదివారమునందు సూర్యోదయమునకు ప్రారంభమగు మొదటి హోరకు సూర్యుడధిపతి. తరువాత హోరలకు పైనచెప్పబడిన కక్ష్యాక్రమము ననుసరించి శుక్ర, బుధ, చంద్ర, శని, గురు, కుజ గ్రహములు ఆరుగురు క్రమముగా నధిపతులగుచున్నారు. దినమునకు 24 హోరలు అగుటచే ఈ రవ్యాది గ్రహముల ఆధిపత్యములలోనున్న యేడుహోరలు మూడు పర్యాయములు తిరుగగా $(7 \times 3 = 21)$ 21 ఇరువదియొక్క హోరలగుచున్నవి. మిగిలిన మూడు హోరలకాలమునకు ఆదిపత్యములుగల మూడుగ్రహములు వెళ్ళగా నాల్గవగ్రహముయొక్క ఆధిపత్యముగలహోర సూర్యోదయమునకు వచ్చుచున్నది.

అనగా ఈ ఆదివారము ఉదయమునుంచి హోరలు త్రిరావృత్తముకాగా ఇరువది ఒకటవ హోరవచ్చినది. 22 వ హోర పై కక్ష్యాప్రకారము రవి హోర. 23 హోర శుక్రహోర. 24 వ హోర బుధహోర అగుచున్నది. అప్పటికి 24 హోరలుకల దినము పూర్తి అగుచున్నది.

అప్పుడు తిరిగి సూర్యోదయమునకు ప్రారంభమయ్యెడు హోరకుపైన చెప్పిన కక్ష్యల ప్రకారము చంద్రుడు ఆధిపత్యము గల వాడగుచున్నాడు. అందుచే నాదినము సోమవారమగుచున్నది. సూర్యోదయమునకు ప్రారంభమగు హోరకు అధిపతియెవరగుచున్నారో ఆదినము ఆవారము అని పూర్వము చెప్పియున్నాము.

అందువలననే "ఉదయాదుదయం వారం" అను వచనముచే వారము సూర్యోదయమునుంచి ప్రారంభమై తిరిగి సూర్యోదయమువరకు ఉంటున్నది. అనిశాస్త్రములు చెప్పుచున్నవి. ప్రకృతము ఆదివారమునకు పిమ్మట సోమవారము వచ్చినది. ఈ సోమవారమునకు పిమ్మట మంగళవారము రాగలదు చూడుము. దినమునకు 24 హోరలుగాన సోమవారము చంద్రహోరు నుంచి 7 హోరలు, త్రిరావృత్తముకాగా 21 హోరలు అగుచున్నవి. 22 వ హోర చంద్రహోర. 23 వ హోర శనిహోర 24 వ హోర గురుహోర. అప్పటికి దినము పూర్తి అయినది. తిరిగి సూర్యోదయమునకు ప్రారంభమగు హోరకు అధిపతి పైకక్ష్యా క్రమప్రకారము కుజుడు అగుచున్నాడు. గాన సోమవారము పిమ్మట మంగళవారము వచ్చినది. ఇటులనే అన్నివారములు పైచెప్పిన కక్ష్యా క్రమప్రకారము విశదము కాగలవు.

ఈ క్రింద దివా (పగలు) హోరాచక్రము రాత్రిహోరాచక్రము చూపబడుచున్నవి. ఆ చక్రములలో సూర్యోదయమునకు ఏర్పడిన హోరలను పరిశీలించి ఆ వారములను గుర్తింపుము.

ఒక గ్రహముయొక్క మహాదశాకాలములో అంతర్దశలు విభిన్నగ్రహాధిపత్యములు కలవై యెటుల నడుచుచున్నవో ఒక గ్రహముయొక్క అంతర్దశాకాలములో విదశలు విభిన్న గ్రహాధిపత్యములు గలవై యెటుల నడుచుచున్నవో, అటులనే ఒక గ్రహము యొక్క ఆధిపత్యముకల వారములో విభిన్నాధిపత్యములుగల ఇతరగ్రహ హోరలు కూడా నడుచుటకాక్షేపములేదు.

**ఫలితాంశము** వారములు పైకనుపరచిన కక్ష్యాక్రమములో నాల్గవ కక్ష్యననుసరించి యెటుల బయలుదేరుచున్నవో అటులనే హోరాప్రదర్శనములోకూడ ఆ కక్ష్యా క్రమములోని నాల్గవకక్ష్య ననుసరించి బయలుదేరుచున్నవి అని విశదమగుచున్నది.

అవియు సూర్యోదయము మొదలు తిరిగి సూర్యోదయమువరకు నడుచుచున్నవి అని స్పష్టముగా తెలియబడుచున్నది.

ఇటుల వేదాంగమగు జ్యోతిశ్శాస్త్రము వలన సర్వవిషయములు క్రమబద్ధములుగాను ప్రమాణబద్ధములుగాను ప్రకాశించు చున్నవి. హోరాచక్రములను చూడుము.

## దివా హోరా చక్రము

(ప్రతిహోరయు సూర్యోదయము మొదలు ఒక్కొక్క గంటకాలము చొప్పున తిరిగి సూర్యోదయము వరకు జరుగుచుండును)

| వారం | 6మొ 7వ | 7-8 | 8-9 | 9-10 | 10-11 | 11-12 | 12-1 | 1-2 | 2-3 | 3-4 | 4-5 | 5-6 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఆది | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని |
| సోమ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య |
| మంగళ | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర |
| బుధ | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ |
| గురు | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ |
| శుక్ర | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు |
| శని | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర |

## రాత్రి హోరా చక్రము

| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఆది | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ |
| సోమ | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు |
| మంగళ | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర |
| బుధ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని |
| గురు | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య |
| శుక్ర | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర |
| శని | బుధ | చంద్ర | శని | గురు | కుజ | సూర్య | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ |

**షరా:** చంద్ర శుక్ర హోరలుశుభఫలమును, బుధ కుజ హోరలు మధ్యమఫలమును, సూర్య శని హోరలు అధమ ఫలమును యిచ్చును. చంద్ర గురు శుక్ర, హోరలయందు రాహుకాలముగానుండినను కార్యానుకూలంగానుండును. క్షీణ చంద్రుడు, పాపసహిత బుధుడు వీరుపాపులు. అని తెలియవలసియున్నది,

ఇటులనే తిథి, నక్షత్ర, యోగ, కరణములు కూడా సూర్య చంద్ర గమన, స్థితి, వైషమ్యముల చేతను, చంద్రస్థితి, గమనాదుల చేతను, సూర్యచంద్రగతి స్థిత్యాదులచేతను, సూర్యచంద్రుల స్ఫుటరీతి చేతను యేర్పడుచున్నవి. ఇటుల పంచాంగము యేర్పడియున్నది.

విశేషము : సూర్యుడు ద్వాదశరాశ్యాత్మక భచక్రమును పూర్ణముగా చుట్టివచ్చుటచేత 360 దినములు 12 మాసములుగల ఒక సంవత్సరము యేర్పడుచున్నది. ఇట్టి సంవత్సరములు 432000 సంవత్సరముల పరిమితిగల కాలము కలియుగము, 864000 సంవత్సరముల పరిమితిగల కాలము ద్వాపరయుగము, 1296000 సంవత్సరముల పరిమితకాలము త్రేతాయుగము, 1728000 సంవత్సరముల పరిమిత కాలము కృతయుగము, ఈ నాలుగుయుగముల పరిమాణకాలము మొత్తము 4320000 సంవత్సరములు. ఇట్టి పరిమాణముగల కాలమును మహాయుగము అని చెప్పుచున్నారు.

ఇట్టి మహాయుగములు 71 అయిన కాలమును ఒక మనువు పరిపాలించుచున్నాడు. దానిని మన్వన్తరము అనుచున్నారు. ఇట్టివి 14 మన్వంతరముల కాలము సృష్టికర్తయగు బ్రహ్మదేవునకు ఒక పగలు అగుచున్నది. ఇటుల బ్రహ్మయొక్క పగటికాలము వెయ్యి మహాయుగములు (అనగా 4320000000 సంవత్సరములు) ఇది ఉదయకల్పము. అనియు ఇంత పరిమాణముగల రాత్రి కాలమును క్షయకల్పమనియు వ్యవహరించుచున్నారు

1. ఉదయకల్పము అనగా ప్రపంచ రచనాకాలము (పగటికాలము), 2. క్షయకల్పము అనగా బ్రహ్మ నిద్రించుకాలము (రాత్రికాలము). ఈ రెండు కల్పములయొక్క పరిమితికాలము 8640000000 సంవత్సరములు. ఇట్లు ఉదయ క్షయకల్పములు రెండును సృష్టికర్తయగు బ్రహ్మకు అహోరాత్రమగుచున్నది. అనగా బ్రహ్మకు ఒకదినము. ఇట్టి 360 దినములు బ్రహ్మకు ఒక సంవత్సరమగుచున్నది.

ఇట్టి సంవత్సరములు నూరు (శతసంవత్సరములు) బ్రహ్మకు ఆయుర్భాగ్యము కలిగియున్నది. అనాదియగుకాలమునందు ఒక సంకేతము ననుసరించి ఈ చతుర్ముఖబ్రహ్మను 7-వ బ్రహ్మనుగా చెప్పుచున్నారు. శ్రీభారతమున శాన్తిపర్వమున వేదవ్యాసులవారు అఖిల హేయ ప్రత్యనీక కల్యాణగుణా కరుండును, అఖిలవేద వేదాన్త వేద్యుండును, అఖిల చరా చర సృష్టి స్థితి లయ కర్తయునగు శ్రీ మన్నారాయణుని సంకల్పము వలన 1 మానసజన్మ, 2 చాక్షుషజన్మ, 3 వాచికజన్మ, 4 శ్రావణజన్మ, 5 నాసికజన్మ, 6 అండజన్మ గల ఆరుగురు సృష్టికర్తలు బ్రహ్మలు అనాదికాలంలో ఒక సంకేతకాలం నుంచి ఇప్పటికి గతించినారు.

ఇప్పుడు సప్తమ జన్మయగు (పద్మభూః) నాభికమలమున జన్మించిన చతుర్ముఖుడు సృష్టికర్తృత్వమును స్వీకరించియున్నాడు. ఈ బ్రహ్మకు ఆయుర్భాగ్యమగు నూరుసంవత్సరములలో యేబది సంవత్సరములు గడచినవి. (దీనిని పూర్వపరార్థము అనుచున్నారు). ఇప్పుడు ద్వితీయ పరార్థము ప్రారంభమైనది. అనగా 51-వ సంవత్సరము ప్రారంభమైనది. ఆ ప్రథమ సంవత్సరములో ప్రథమమాసము, ప్రథమపక్షము, ప్రథమదినము జరుగుచున్నది. ఆ ప్రథమదినములో పగటికాలములో (ద్వితీయయామమున తృతీయముహూర్తమునందు) 13 ఘడియల 42 విఘడియల కాలము గతించినది అని కాలవేత్తలు చెప్పుచున్నారు.

ఈ సమయము లోపల 1 స్వాయంభువ, 2 స్వారోచిష, 3 ఉత్తమ, 4 తామస, 5 రైవత 6 చాక్షుష అను నామధేయములుగల 6-గురు మనువులు ఒక్కొక్కరు 71 మహాయుగముల కాలమును పరిపాలించి గతించినారు. ఇప్పుడు 7-వ మనువు అగు వైవస్వతమనువు పరిపాలించుచున్నాడు. ఈ వైవస్వతమనువునకు ఆయుర్భాగ్యముగా నేర్పడియున్న 71 మహాయుగముల కాలములో 28-వ మహాయుగములో కలియుగము నడచుచున్నది. 432000 సంవత్సరముల పరిమాణముగల ఆ కలియుగములో ఈ ప్రమాదినామ సంవత్సరము 5074 వ సంవత్సరముగా ప్రారంభమగుచున్నది. అని కాలవిజ్ఞాన సంపన్నులగు మహాశయులు శాస్త్రీకదృక్కులై తెలుసుకొని యున్నారు. ప్రాచీనులగు మనపూర్వులు. అంతర్ముఖులై నియమ నిష్ఠాగరిష్ఠులై పరమేశ్వరోపాసన మొనరించి సర్వజ్ఞు లగుటయేకాక వారి విజ్ఞానమును శాస్త్రములయందు నిక్షేపించి అర్వాచీనులగు మన పూర్వుల ద్వారా మనకందజేయుటచే నీ విజ్ఞానమును బడయగలుగుచున్నామని మనము సంతసించవలసియున్నది.

(16) పంచాజ్గమునందు కొన్ని గూఢపదములు కొన్ని సంకేతపదములు కలవు. వీనికివివరణము

1. తిథిద్వయం = ఒక దినమున రెండు తిథులు కలిగియుండుట
2. అవమ = ఒక దినమున మూడు తిథులు కలిగియుండుట
3. త్రిద్యుస్పృక్ = ఒక తిథి మూడు దినములలో కలిగియుండుట
4. ప్రాగుదయం = (గ్రహము) తూర్పున ఉదయించుట
5. ప్రాగస్తమయం = ,, తూర్పున అస్తమించుట
6. పశ్చాదుదయం = ,, పడమర ఉదయించుట
7. పశ్చాదస్తమయం = ,, పడమర అస్తమించుట
8. వక్రారంభము = గ్రహము వెనుకకు నడచుట ప్రారంభించుట
9. వక్రత్యాగము = గ్రహము వెనుకకు నడచుట వదలుకొనుట
10. వర్జ్యము = విడిచిపెట్టదగిన కాలము
11. అహః = (పగటికాలముయొక్క పరిమాణము)
12. భోగ్యము = సూర్యుడుదయించిన లగ్నములో సూర్యుడు నడువబోవు కాలము
13. భుక్తి = సూర్యుడుదయించినలగ్నములో ఉదయమునకు సూర్యుడు నడచినకాలము
14. చందు = అనగా మహమ్మదీయుల తేది (చంద్రోదయము అయిన మరుదినము మహమ్మదీయులకు నెలలు ప్రారంభమగును. నెల ప్రారంభము నుండి చందు 1, చందు 2, చందు 3, అని వ్యవహరింతురు.

15. ర. వె. = రవి వేధ, 16. కు. వె. = కుజ వేధ, 17. శ. వె. = శని వేధ,
18. ర. క్రాం. = రవి క్రాన్తి, 19. కు. క్రాం. = కుజక్రాన్తి, 20. శ. క్రాం. = శనిక్రాన్తి
ఇటులనే రా. వె. కే. వె. రా. క్రాం. కే. క్రాం. ఇత్యాదులు తెలియవలెను.

విశేషములు: సూర్యునియొక్క స్థిరరాశులయందలి సంక్రమణమును "విష్ణుపదం" అనియును ద్విస్వభావ రాశులయందలి సంక్రమణమును "షడశీతి" అనియును.

చరరాశులై సమసప్తకములగు తులామేషరాశులయందలి సంక్రమణమును "విషువం" అనియును చరరాశులై సమసప్తకములగు కటకమకరరాశులయందలి సంక్రమణమును "అయనం" అనియును శాస్త్రములు చెప్పుచున్నవి. ఇట్టి శాస్త్రసంకేత విశేషములు కూడా తెలియదగియున్నవి.

## సంవత్సరఫలమును తెలుసుకొనుట

శ్లో॥ చైత్రాదితిథివారక్షాం యోగం కరణసంయుతమ్। జన్మనక్షత్ర సంయుక్తం సప్తభిర్భాగమాహరేత్॥
అర్థలాభం మనస్తాపం రాజమానం చ యుద్ధతః। భూషణం రోగమాయుష్యం సంవత్సరఫలం భవేత్॥

తా॥ తెలుగు సంవత్సరాదినాటి తిథి వారము నక్షత్రము యోగము కరణము వీటి సంఖ్యను జన్మనక్షత్ర సంఖ్యతో కూడి ౭ చే భాగించగా వచ్చిన శేషము ౧ అర్థలాభము, ౨ మనస్తాపము, ౩ రాజపూజ్యత, ౪ యుద్ధము, ౫ భూషణము, ౬ రోగము, ౭ ఆయుష్యము ఇవి సంవత్సర ఫలములుగా తెలియునది.

## మాసఫలమును తెలుసుకొనుట

శ్లో॥ శుక్లాది తారమారభ్య జన్మభాంతం చ గణ్యతే। నవసంఖ్యాహరేచ్ఛేషం మాసి మాసఫలం స్మృతమ్॥

తా॥ శుక్లపక్షపాడ్యమియొక్క ప్రవేశమునందు యే నక్షత్రముండునో ఆ నక్షత్రము మొదలుకొని జన్మ నక్షత్రమువరకు లెక్కించి అయిన సంఖ్యను తొమ్మిదిచే భాగింపగా మిగిలిన సంఖ్యకు క్రింది శ్లోకములోని ఫలములు మాసఫలములని తాత్పర్యము.

శ్లో॥ పంథాః సుభోజ్యం తనుతాపశౌర్యే విద్యా చ వస్త్రం విపులం చ శోకమ్।
అనంతపుణ్యం చ మహాఫలం చ నవేతి మాసస్య ఫలాని చాహుః॥

తా॥ ౧ త్రోవనడచుట, ౨ మంచిభోజనము, ౩ శరీరసంతాపము, ౪ శౌర్యము, ౫ విద్యాలాభము ౬ వస్త్ర లాభము, ౭ దుఃఖాధిక్యము, ౮ అనంతపుణ్యము, ౯ విశేషఫలము. ఈ పైచెప్పిన ౯ మాసఫలములు.

## దినఫలమును తెలుసుకొనుట

దినఫలము॥ జన్మనక్షత్రము మొదలు దిన నక్షత్రమువరకు ఆదివారము మొదలు నాటివారము వరకును యెంచి వచ్చినలెక్కను ౯ తో భాగించగా, శేషము ౧ వ్యాకులత, ౨ శుభం, ౩ క్రూరము, ౪ బంధుదర్శనము, ౫ స్త్రీ సంభోగము, ౬ శుభము, ౭ కలహము, ౮ రోగము, ౯ మంచిమాటలుకలుగును.

## వర్షదశాఫలమును తెలుసుకొనుట

వర్షదశను తెలుసుకొనుటకు అశ్విన్యాది జన్మనక్షత్రమువరకు యెంచి ఆ సంఖ్యను గతాబ్దసంఖ్యతో కూడాచేర్చి మొత్తముచేసి అందులో ౨ తీసి మిగతను ౯ తో భాగించిన శేషము ౧ మిగిలితే సూర్యదశ, ౨ చంద్ర, ౩ కుజ, ౪ రాహు, ౫ గురు, ౬ శని, ౭ బుధ, ౮ కేతు, ౯ శుక్ర దశయగును. దశాప్రమాణ దినములను నక్షత్ర భుక్తిగడియలతో గుణించి నక్షత్రాద్యంత ఘడియలతో భాగించిన లబ్ధము గతదినములు. దశాప్రమాణ దినములలో గతదినములను తీసివేయగా మిగిలినది వర్ష ప్రవేశకాలము, మొదలు ప్రథమ దశా శేష దినములగును తర్వాత క్రమముగా ౮ దశలు వ్రాసి అనంతరము ప్రథమదశయందలిగతదినములను వ్రాయ వలయును. ఇట్లు సంవత్సరమునకు తొమ్మిది గ్రహదశలు పూర్తియగును. ఈవర్షదశాఫలములు వర్షలగ్న కుండలిలోని గ్రహ బలాబలముల ననుసరించి చూడదగినవి.

| దశాధిపతులు | రవి | చంద్ర | కుజ | రాహు | గురు | శని | బుధ | కేతు | శుక్ర |
|---|---|---|---|---|---|---|---|---|---|
| దశాప్రమాణ దినములు | ౧౮ | ౩౦ | ౨౧ | ౫౪ | ౪౮ | ౫౭ | ౫౧ | ౨౧ | ౬౦ |

రవిదశాఫలం—శ్లో॥ రాజ్ఞాంవార్తా ప్రసంగా ప్తిముష్ణాధిక్యం మనోరుజం। పత్రికాదర్శనం దూర సంచారం నేత్రరోగతాం। అపూర్వవార్తాశ్రవణం జీర్ణవస్త్రాదిధారణం। కరోతి మనుజానాం తు రవేర్వర్ష దశాఫలం ॥ ౧ ॥

చంద్రదశాఫలం—శ్లో॥ విద్యావినోదగోష్ఠీంచ వేదశాస్త్రాదిచింతనం। పురాణశ్రవణం చైవ దూర బంధుసమాగమం। శుక్లవస్త్రాద్యలంకారం మాతృహస్తాన్న భోజనం। తీర్థయాత్రాప్రసంగంచ దద్యాచ్చంద్ర దశాఫలం ॥ ౨ ॥

కుజదశాఫలం—శ్లో॥ భోజనం కటుకాద్యైశ్చ ఉద్యోగే విఘ్నసంభవః। మనః క్లేశం మహత్కష్టం శరీరే రక్తదర్శనం। పరనిందాపవాదంచ కలహం శాత్రవైర్జనైః। ఏవం కరోతిభౌమస్య సంవత్సరదశాఫలం॥ ౩॥

రాహుదశాఫలం—శ్లో॥ అకస్మాత్కలహం నిత్యమరివర్గప్రపీడనం। సర్పవృశ్చిక దుస్స్వప్న సాధ్వసం పైత్యసంభవం। విషవైద్యప్రచారం చ మ్లేచ్ఛప్రభుసమాగమః। ఏవం రాహుదశా నృణాం కరోత్యత్ర న సంశయః ॥ ౪ ॥

గురుదశాఫలం—శ్లో॥ దేహారోగ్యం సుఖం చైవ బ్రాహ్మణానాం సమాగమః। నూతనాంబర గో లాభః పుత్రలాలనమన్వహం। ధనలాభశ్చ సంతోషో రాజప్రీతేశ్చ సంభవః। గ్రామాంతరాద్ధాన్యలాభో జీవస్యైవ దశాఫలం ॥ ౫ ॥

శనిదశాఫలం—శ్లో॥ మృతివార్తాప్రసంగంచ దేహజాడ్యం భయాస్పదం। హీనజాతివిరోధంచ హృదయవ్యాధిసంభవం। భ్రాతృభృత్యాది కలహం హీనకార్య ప్రవర్తనం। శనేర్వర్ష దశా దద్యాన్మనుజానాం సదా ఫలం ॥ ౬ ॥

బుధదశాఫలం—శ్లో॥ విద్యాలాభం భూషణాప్తిం నృపద్విజగురుప్రియం। పత్రికాగమనం బంధు సదనే భోజనం సదా। మిత్రమూలాత్కార్యసిద్ధిం చిత్రాంబరవిభూషణం। ప్రదదాత్యనిశం నృణాం బుధ వర్షదశా ఫలం ॥ ౭ ॥

కేతుదశాఫలం—శ్లో॥ శత్రువృద్ధిం సుహృత్పీడాం రాజకోపం మహద్భయం। చోరభీతిం మనః క్లేశం చతుష్పాద్భయమేవ చ। భైషజ్యం జ్వరతాపం చ గోమహిష్యాదినాశనం। క్వచిత్సుఖం క్వచిద్దుఃఖం కేతోస్తు ఫలమాదిశేత్ ॥ ౮ ॥

శుక్రదశాఫలం—శ్లో॥ సద్వస్త్రధారణం సౌఖ్యం బాలస్త్రీ చుంబనం తథా। నృత్తగీత ప్రసంగం చ వేశ్యాస్త్రీభోగసంభవం। కావ్యాలంకారశాస్త్రాది కాలక్షేపనమన్వహం। కురుతే మానవానాం తు శుక్రవర్ష దశాఫలం ॥ ౯ ॥

## జన్మలగ్నమును తెలిసికొనుట

శ్లో॥ చంద్రలగ్నాధిపో యత్ర తత్త్రికోణమథాపి వా। తత్సప్తమత్రికోణం వా ఇతి లగ్నస్య నిర్ణయః॥

**తా॥ చంద్రలగ్నమునకు చంద్రుడున్న రాశ్యధిపతి యెక్కడ నుండునో అదిమొదలు ౧-౫-౯ జన్మలగ్నము. ఆగును. అటులకానిపక్షమున ౩-౭-౧౧ జన్మలగ్నము కావలెను.**

## జన్మనక్షత్రమును తెలిసికొనుట

కేరళరహస్యే॥ శ్లో॥ పృచ్ఛకస్య తు లగ్నం తు వేదఘ్నం నాడిసంయుతమ్।
చరేషు పంచభిర్యుక్తం స్థిరేషు దశభిర్యుతమ్॥
ద్విస్వభావే సప్తయుక్తం సప్తవింశతిభాజితమ్।
శేషం తు జన్మనక్షత్రమిత్యుక్తం కాలకోవిదైః॥

**తా॥ ప్రశ్నలగ్నమును ౪ తో పెంచి, అప్పటికైన ఘటికలను కూడి, చరరాశికి ౫ న్ను, స్థిరరాశికి ౧౦ న్ని, ద్విస్వభావరాశికి ౭ న్ను కూడి, ౨౭ తో భాగించగా వచ్చిన శేషము జన్మనక్షత్రమని తెలియవలెను.**

## వర్షములను తెలిసికొనుట

మృగశిరకార్తిలో వర్షమున్ను, మఖకార్తిలో ఉరుమున్ను, స్వాతికార్తిలో మెరుపున్ను కలిగిన ఆ సంవత్సరము చక్కగా వర్షించును. శ్రావణమాసమునందు చిత్త-స్వాతి-విశాఖా ఈ నక్షత్రములయందు చినుకులుపడిన ఆ సంవత్సరము చక్కగా వర్షించును.

ఆని ౧౦ ఆడి ౮ ఆవణి ౬ పెరటాశి ౪ అల్పిశి ౨ కార్తికై ౧ తేదీలలో చినుకులు పడిన ఆ సంవత్సరము చక్కగా వర్షించును. అని ద్రావిడదేశ సంప్రదాయము.

## సుభిక్షదుర్భిక్షములను తెలిసికొనుట

చూడవలసిన సంవత్సరమునకు ప్రభవాదిగా యెంచి ఆసంఖ్యను ద్విగుణించి అందులో ౩ ను తీసి మిగిలినదానిని యేడింటభాగించగా మిగిలిన శేషము ౧, ౪ సుభిక్షము ౨, ౫ దుర్భిక్షము ౩ అయిన సమము శూన్యంబైన శూన్యము.

## కృష్యారంభమునకు యుక్తకాలము

శ్లో॥ మైత్రార్కత్రయరోహిణీ వసుమఘా దస్రోత్తరాంత్యాసురే-
ష్వాద్యార్కజ్ఞకవేర్దినేషు శుభదో మధ్యస్తు చాంద్రే దినే।
త్యక్త్వా రిక్తదినాని దగ్ధదివసాన్దర్శావమా వైధృతి-
వ్యాఘాతవ్యతిపాతవిష్టిదివసాః శేషాః కృషౌ శోభనాః॥ (జ్యోతిషఫలాభిదర్శిని)

**తా॥ అనూరాధ, హస్త, చిత్త, స్వాతి, రోహిణి, ధనిష్ఠ, మఘ, అశ్విని, ఉత్తరఫల్గుని, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, రేవతి, మూల ఈ నక్షత్రములును, భాను, భౌమ, బుధ, శుక్రవారములును, భూమి దున్నుటకారంభించుటచేత, శుభము గలుగుననియును, సోమవారము మధ్యమమనియును, రిక్తతిథులును, దగ్ధతిథులును, పాడ్యమియును, అమావాస్యయును, అవమయును, వైధృతి, వ్యాఘాత, వ్యతీపాతయోగములును, భద్రవాకరణమును, అనువానిని విడిచిపెట్టి, మిగిలినదినములయందు కృషినిచేయుటకు నూతనముగా ప్రవేశించుటచేత శుభములు గలుగును.**

## ఏరువాకకు యుక్తకాలము

శ్లో॥ శూర్పారేందుమఘాదితీ విధిహయశ్రీశత్రయత్ర్యుత్తర-
త్రవ్యాదాంత్యసమీరమిత్రగురుషు క్ష్మాజార్యతీక్ష్ణత్విషామ్
వారే స్యాద్ధలకర్మ గోంత్యయుగకన్యాచాపకీటే శుభం
తౌళీనక్రఘటాజకర్కిహరిషు ప్రాణఘ్నసస్యక్షయౌ ॥
చోరత్రాసపశుఘ్నదాహభుజగత్రాసా భవేయుః క్రమాత్ ॥

తా॥ విశాఖా, హస్త, మృగశిర, మఖ, పునర్వసు, రోహిణి, అశ్విని, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, ఉత్తర ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, మూల, రేవతి, స్వాతి, అనూరాధ, పుష్యమి, ౧౮ నక్షత్రములయందును, కుజ, గురు భానువారములయందును, వృషభము, మీనము, మిథునము, కన్య, ధనుస్సు, వృశ్చికము ఈ లగ్నములయందును కృషికర్మనారంభించుటచేత నానావిధములయిన శుభఫలములు గలుగును. తులాలగ్నమునందు కృషికర్మ నారంభించిన ప్రాణహాని గలుగును. మకరమునందారంభించిన సస్యనాశనమును-కుంభమునందారంభించిన చోరభయమును, మేషమునందారంభించిన పశుహానియు, కర్కాటకమునందారంభించిన దహనమును సింహమందారంభించిన యెడల సర్పముల వలన మనుష్యులకు భయమును గలుగునని తాత్పర్యము.

## చెరకు, అరటి, మామిడి మొదలగు చెట్లు వేయుటకు యుక్తకాలము

శ్లో॥ రేవత్యుత్తర రోహిణీ గురుకరాదిత్యేషు నక్తంచరే
వాయౌ వారుణ వాజినోశ్చ శశిజేంద్వార్యేషు వారేషు చేత్ ।
వృక్షస్థాపనబీజవాపనహలప్రారంభకార్యే శుభం
కన్యాకర్కియుగోక్షమీనమకరే సంపూర్ణ ధాత్రీఫలమ్ ॥

తా॥ రేవతి, ఉత్తర, రోహిణీ, పుష్యమి, హస్త, పునర్వసు, మూల, స్వాతి, శతభిషం, అశ్వని, ఈ పది నక్షత్రములును, గురు, బుధ, సోమవారములును, కన్యా, కర్కాట, మిథున, వృషభ, మీన, మకరరాశులును, అన్ని విత్తనములు నాటుటకు, కృషికర్మనారంభించుటకు, విత్తనములు చల్లుటకును, ప్రశస్తములయినవి. పై చెప్పబడిన కార్యములను ముహూర్తములు చూచి ప్రారంభించిన, సంపూర్ణముగా సకలసస్యములు ఫలించును.

## ఉల్లితోట వేయుటకు యుక్తకాలము

శ్లో॥ రేవత్యశ్విని మైత్రవాయువరుణాదిత్యేంద్రవిష్ణ్విజ్యమూ-
లార్కార్యేందుషు భానుసోమగురువారేష్వేవ వృద్ధిప్రదమ్ ।
పూర్ణాయాం మృగమీనకర్కటధనుఃకుంభేషు చారోకదయే
స్థాప్యం గృంజనముక్తమాహురితి వాసిష్ఠాత్రిగార్గ్యాదయః ॥

తా॥ రేవతి, అశ్విని, అనూరాధ, స్వాతి, శతభిషం, పునర్వసు పుష్యమి, ఉత్తర, హస్త, జ్యేష్ఠ, శ్రవణము, మూల, మృగశీర్షః, ఈ పదమూడు నక్షత్రములును, ఆది, గురు, సోమవారములును, పంచమీ, దశమీ, పూర్ణిమా తిథులును, మకర, మీన, వృశ్చిక, ధనుః, కుంభములు ఈ లగ్నములున్ను ఉల్లివిత్తనములు పాతిపెట్టుటకు మేలని వసిష్ఠాది మహామునులు చెప్పిరని తాత్పర్యము.

## శనగవిత్తనము మొదలగునవి చల్లుటకును, విత్తనములు కట్టకట్టుటకును యుక్తకాలము

శ్లో॥ మూలాత్ర్యుత్తర వైష్ణవేంద్వదితివస్వంత్యాజ మైత్రానిలే-
ష్వేవం కర్కిధనుర్ఘట స్థిరగృహేష్వాహ్నశ్చ వారే శుభే ।
బీజావాపనమన్వహం చణక గోధూమాఢకానాం శుభం
మూలాత్ర్యుత్తర మైత్ర శూర్పమఘ విష్ణ్వంత్యేజ్యభే బంధనమ్ ॥

తా॥ మూల, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, శ్రవణము, మృగశిర, పునర్వసు, ధనిష్ఠ, రేవతి, రోహిణి, అనూరాధ, స్వాతి, ఈ ౧౨ నక్షత్రములయందును కటకము, ధనుస్సు, తుల, వృషభము, సింహము, వృశ్చికము, కుంభము ఈలగ్నములయందును, బుధ, గురు, శుక్ర వారములయందును శనగ, గోధుమ, కందులు ఈవిత్తనములు చేలయందు చల్లుటచేత అధికముగా ఫలించునని యెరుంగవలయును. మరియు మూల, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, అనూరాధ, విశాఖ, మఖ, శ్రవణము, రేవతి, పుష్యమీ — ఈ పది నక్షత్రములయందు నానాజాతి విత్తనములను మూటలు కట్టిపెట్టుటచే నానావిధములగు శుభములు గలుగునని తాత్పర్యము.

## మౌఢ్యమునందు చేయతగని కార్యములు

గురు శుక్రులలో నెవరయినను అస్తంగతుఁ డగుచుండఁగా బావి, కొలను, చెరువు త్రవ్వుట, యాగము గమనము, క్షురకర్మ, దేవతాప్రతిష్ఠ, వివాహోపనయనములు, విద్యారంభము, నూతనగృహారంభము, కర్ణవేధ, మహాదానములు, వనములు స్థాపించుట, పుణ్యతీర్థములు సేవించుట, నూతన మంత్రానుష్ఠానము చేయుట పట్టాభిషేకములు మొదలయిన సమస్త శుభకర్మములుచేయుట వర్జింపవలయును వివాహాది శుభకార్యములు క్షయమాసాధిక మాసముల యందు కూడా చేయఁగూడదు.

## మౌఢ్యమందు జేయతగిన కార్యములు

ఆశ్లేషా జ్యేష్ఠా మూలాది గండనక్షత్రముల శాంతులకును, రోగసంబంధమైన జపహోమాది శాంతులకును గ్రహశాంతికిని, అభిషేకము, సమస్తవ్రతములు, ఉత్పాతదోషములు మొదలగువాని శాంతులకును మాస ప్రయుక్తము లగు పుంసవనాది కార్యములకును గురు శుక్రమౌఢ్యములు దోషములు కానేరవు.

## కర్తరియందు జేయతగని కార్యములు

కర్తరియందు చెట్లు నఱకుట, నారతీయుట, కృష్యారంభముచేయుట, విత్తనమువేయుట, భూమినిత్రవ్వుట, క్రొత్తగ్రామమును కట్టుట, గృహమును కట్టుట, క్షౌరము చేసికొనుట, తోటలువేయుట, చెరువులు బావులు త్రవ్వుట, క్రొత్తబండి నెక్కుట ఇట్టికార్యములు చేయఁగూడదు.

## కర్తరియందు జేయతగిన కార్యములు

" మౌంజీబంధే వివాహే చ ప్రవేశే యజ్ఞకర్మణి । భరణీ కృత్తికా చైవ న దోషో మంటపాదిషు "

తా॥ కర్తరియందు ఉపనయనము, వివాహము, ప్రవేశము, యజ్ఞము, మంటపాదులు గట్టుట ఇట్టికార్యములు చేయవచ్చును. అని కొందరి అభిప్రాయము.

## ఆయామాసములయందు చేయతగని కార్యములు

చిత్రి ౬-౧౫ వైయ్యాశి ౮-౧౬-౧౮ ఆని ౧-౬ ఆడి ౨-౧౦-౨౦ ఆవణి ౨-౯-౨౮ పెరటాశి ౧౬-౨౯ అల్పిశి ౬-౨౦ కార్తికి ౧-౧౦-౧౮ మార్గళి ౬-౯-౧౧ తై ౧-౨-౩-౧౧-౧౮ మాశి ౧౫-౧౬-౧౮ పంగుని ౬-౧౫-౧౮ ఇఁదులో కనిన తేదులలో పగలు శుభకార్యములు వర్జింపతగినవి. ఇది ద్రావిడాచారము.

## జన్మనక్షత్రమందు చేయతగిన కార్యములు

నిషేకము, యాగము, చౌలము, అన్నప్రాశనము, వ్యవసాయము, ఉపనయనము, పట్టాభిషేకము, భూసంపాదనము అక్షరాభ్యాసము ఇట్టి కార్యములు చేయవచ్చును.

## జన్మనక్షత్రమందు చేయతగని కార్యములు

పుంసవనము, యుద్ధము, సీమంతము, గర్భాధానము, శ్రాద్ధము, క్షౌరము, ఔషధసేవ, ప్రయాణము, వివాహము ఇవి చేయగూడదు. మఱియును, స్త్రీలకు వివాహవిషయమందు జన్మనక్షత్రము శ్రేష్ఠమని గ్రంథాంతరమందు జెప్పియుండుటవలన ఈ వివాహనిషేధము పురుషుని విషయమని తెలియదగినది,

## వివాహానంతరము చేయతగని కార్యములు

కుటుంబమునందొకరికి వివాహముజరిగిన ఆరుమాసములలోగా చెవులు కుట్టుట, ఉపనయనము, తీర్థయాత్ర, వ్రతములు, ఉద్యాపనము మొదలైన కార్యములు పనికిరావు.

" కర్ణవేధన మౌంజ్యాది తీర్థయాత్రాది వేశ్మని । వ్రతోద్యాపనకర్మాణి నిందితాని మహర్షిభిః ॥ "

## నక్షత్రములయందు వదలతగినకాలము

త్యాజ్యస్వరూపము — గార్దభముఖము, సర్పనేత్రములు, సింహకంఠము, సప్తభుజములు, తోకవంటి చేతులు, కృశించిన ఉదరము, మూడుపాదములుగల ఈత్యాజ్య స్వరూపము పంచాంగ తిథ్యాదులలో వ. ఘ. రా. ఘ. అని వ్రాసియుండు ఘడియలు మొదలు సుమారు 4 ఘడియల కాలముండును. నక్షత్రాద్యంత ఘడియలను ౧౫ తో భాగించిన లబ్ధము త్యాజ్య స్వరూపకాలము. ఈ కాలము నక్షత్రములకు ఋతుకాలము. ఇందు శుభకార్యములు చేయకూడదు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| అశ్వని | — 50 | మఖ | — 30 | మూలా | — 56 |
| భరణి | — 24 | పుబ్బ | — 20 | పూర్వాషాఢ | — 25 |
| కృత్తిక | — 30 | ఉత్తర | — 18 | ఉత్తరాషాఢ | — 20 |
| రోహిణి | — 40 | హస్త | — 21 | శ్రవణం | — 10 |
| మృగశిర | — 14 | చిత్త | — 20 | ధనిష్ఠ | — 10 |
| ఆర్ద్ర | — 20 | స్వాతి | — 14 | శతభిషం | — 18 |
| పునర్వసు | — 30 | విశాఖ | — 14 | పూర్వాభాద్ర | — 10 |
| పుష్యమి | — 20 | అనూరాధ | — 10 | ఉత్తరాభాద్ర | — 24 |
| ఆశ్లేష | — 32 | జ్యేష్ఠ | — 14 | రేవతి | — 30 |

ఈ నక్షత్రములకు కనుపరచిన ఘడియలకు పైన వర్జ్యకాలము వచ్చును. ఆ వర్జ్యకాలము 4 ఘడియల పరిమితిగల కాలము అది (గం॥ 1–36 నిమిషములకాలము) ఆకాలమందు శుభకార్యములు, ప్రయాణములు మొదలగునవి చేయకూడదు.

## లగ్నములయందు వదలతగిన కాలము

మేష వృషభ ధనుః కన్యాలగ్నముల ఆదియందు భుజంగమను పేరుతోను, మీన మకర కర్కాటక వృశ్చికముల కడపట రాహువను పేరుతోను, మిథున కుంభ తులా సింహముల మధ్యభాగమందు గృధ్రమను పేరుతోను లగ్నత్యాజ్యము కలదు. కనుక త్యాజ్యకాలము అరగడియ దానిని విడువవలయును

మరియు కాలవిధానమందు లగ్నస్యాదౌ విషం త్యక్త్వా పశ్చాత్కర్మాణి కారయేత్ ।
తల్లగ్నం వర్జయేద్ధీమాన్ లగ్నస్యాన్తే విషం యది ॥

లగ్నమునకు ఆదియందు విషఘడియలు వచ్చినచో ఆ ఘడియలనుమాత్రము త్రోసి శుభ కర్మలుచేయవచ్చును. కడపట విషఘడియలు తగిలిన లగ్నమునే విడువవలెను.

## వివాహ చక్రము - ఫలములు

| | | |
|---|---|---|
| ఈశాన్యం<br>సకల సంపదలు | తూర్పు<br>శుభము | ఆగ్నేయం<br>వంశహాని |
| ఉత్తరం<br>ధనము, ధాన్యము | మధ్య<br>దంపతులకు<br>మరణము | దక్షిణం<br>వైధవ్యం |
| వాయవ్యం<br>స్త్రీ వ్యభిచారిణి | పశ్చిమం<br>ఋణం, వ్యాధి | నైరృతి<br>కులవృద్ధి |

రేఖాస్సూర్ధ్వముఖాశ్చతస్ర ఉదితాస్తద్వచ్చతిర్యఙ్ముఖాః ।
చక్రం స్యాన్నవకోష్ఠకం పరిణయేఽర్కర్క్షాద్విధోర్భాంతకం ।
మధ్యే ప్రాగనలాది దిక్షువిలిఖేత్త్రీణి క్రమాత్త్రీణివై ।
తన్మధ్య స్థితకోష్ఠగ త్రిభమిదం హంత్యాశు తౌ దంపతీ ॥
ప్రాగాద్యష్టసు తత్క్రమాదతి శుభం తద్వంశ హానింతతో ।
వైధవ్యంకులవర్ధనం బహూరుణవ్యాధీస్త్రియం జారిణీం ।
ధాన్యార్థే ఽఖిల సంపదశ్చ కురుతేవైవాహికం చాంద్రభం ।
దైవం చక్రకదంబ మద్రిపతినా శ్రీనందినే భాషితం ॥

తా॥ నిడువుగా నాలుగురేఖలును అడ్డముగా నాలుగురేఖలును లిఖింపగా తొమ్మిదిగదులుగల వివాహచక్రమేర్పడును. ఆ చక్రమునందు సూర్యుడున్న నక్షత్రము మొదలుకొని, మధ్యం, ప్రాక్, ఆగ్నేయాదిక్రమముగా గదికి మూడు నక్షత్రముల చొప్పున 9 గదులకు $(9\times 3=27)$ నక్షత్రములు లిఖించవలయును. అప్పుడు చంద్రుడున్న నక్షత్రము అనగా వివాహ ముహూర్త కాలిక చంద్ర నక్షత్రము, యే దిక్కునగదిలో నున్నదో తెలుసుకొనవలయును. ఆ దిక్కున యే ఫలము ఈ ఫల చక్రమున చూపబడినదో చూడును. అది శుభఫలమేని. ఆ నక్షత్రమున వివాహము శుభప్రదము ఈ చక్రమును, ఫలములను. శివుడు నందికేశ్వరునకు చెప్పినాడు. అని కాళిదాసు చెప్పుచున్నాడు.

# వధూవరుల పొంతనములు

| నామాద్యక్షరములు | నక్షత్రం | పాదము | రాశులు | రాశ్యధిపతులు | ౧ గణము | ౨ జంతువులు | ౩ నాడి | ౪ రజ్జు |
|---|---|---|---|---|---|---|---|---|
| చూ చే చో ల | అశ్విని | ౪ | మేషం | కుజ | దేవ | గుఱ్ఱం | ఆది | పాద |
| లీ లూ లే లో | భరణి | ౪ | మేషం | కుజ | మను | ఏనుగ | మధ్య | కటి |
| ఆ ఈ ఊ ఏ | కృత్తిక | ౧_౩ | మే_వృష | కు_శు | రాక్ష | మేక | అంత్య | ఉదర |
| ఓ వా వీ వో | రోహి | ౪ | వృషభం | శుక్ర | మను | పాము | అంత్య | కంఠ |
| వే వో కా కి | మృగ | ౨_౨ | వృష_మిథు | శు_బు | దేవ | పాము | మధ్య | శిరస్సు |
| కూ ఘ జ ఛ | ఆర్ద్ర | ౪ | మిథునం | బుధ | మను | కుక్క | ఆది | కంఠ |
| కే కో హా హి | పునర్వ | ౩_౧ | మిథు_కట | బు_చం | దేవ | పిల్లి | ఆది | ఉదర |
| హూ హే హో డా | పుష్య | ౪ | కటకం | చంద్ర | దేవ | మేక | మధ్య | కటి |
| డి డూ డే డో | ఆశ్లే | ౪ | కటకం | చంద్ర | రాక్ష | పిల్లి | అంత్య | పాద |
| మా మి మూ మే | మఖ | ౪ | సింహం | రవి | రాక్ష | ఎలుక | అంత్య | పాద |
| మో టా టి టూ | పుబ్బ | ౪ | సింహం | రవి | మను | ఎలుక | మధ్య | కటి |
| టే టో పా పి | ఉత్తర | ౧_౩ | సింహ_కన్య | రవి_బు | మను | గోవు | ఆది | ఉదర |
| పూ ష ణ ఠ | హస్త | ౪ | కన్య | బుధ | దేవ | ఎనుము | ఆది | కంఠ |
| పే పో రా రి | చిత్త | ౨_౨ | కన్య_తుల | బు_శు | రాక్ష | పులి | మధ్య | శిరస్సు |
| రూ రే రో త | స్వాతి | ౪ | తుల | శుక్ర | దేవ | దున్న | అంత్య | కంఠ |
| తీ తూ తే తో | విశాఖ | ౩_౧ | తుల_వృశ్చి | శు_కు | రాక్ష | పులి | అంత్య | ఉదర |
| నా నీ నూ నే | అనూ | ౪ | వృశ్చికం | కుజ | దేవ | జింక | మధ్య | కటి |
| నో యా యి యూ | జ్యేష్ఠ | ౪ | వృశ్చికం | కుజ | రాక్ష | జింక | ఆది | పాద |
| యే యో బా బీ | మూల | ౪ | ధనుస్సు | గురు | రాక్ష | కుక్క | ఆది | పాద |
| బూ ధా భా ఢా | పూ_షా | ౪ | ధనుస్సు | గురు | మను | కోతి | మధ్య | కటి |
| బే బో జా జీ | ఉ_షా | ౧_౩ | ధను_మక | గు_శని | మను | ముంగిస | అంత్య | ఉదర |
| జూ జే జో ఖా | అభి | | మకరం | శని | ౦ | ముంగిస | ౦ | ౦ |
| ఖీ ఖూ ఖే ఖో | శ్రవణ | ౪ | మకరం | శని | దేవ | కోతి | అంత్య | కంఠ |
| గా గీ గూ గే | ధనిష్ఠ | ౨_౨ | మకర_కుంభ | శని_శని | రాక్ష | సింహం | మధ్య | శిరస్సు |
| గో సా సీ సూ | శతభిష | ౪ | కుంభం | శని | రాక్ష | గుఱ్ఱం | ఆది | కంఠ |
| సే సో దా దీ | పూ_భా | ౩_౧ | కుంభ_మీనం | శ_గురు | మను | సింహం | ఆది | ఉదర |
| దు శం ఝా థా | ఉ_భా | ౪ | మీనం | గురు | మను | గోవు | మధ్య | కటి |
| దే దో చా చీ | రేవతి | ౪ | మీనం | గురు | దేవ | ఏనుగు | అంత్య | పాద |

కృష్ణ — మృగ ౩    హృష్ణ — స్వాతి ౧    శ్రీధరః — చిత్త ౪    క్షేత్రపాల — హస్త ౨

జ్ఞాన — ఆర్ద్ర ౩    భీమ — మూల ౩    భైరవ — పూ-షా ౩    బ్రహ్మ — చిత్త ౩-౪

ప్రభాకర — చిత్త ౩-౪    ప్రహ్లాద — చిత్త ౩-౪    ప్రాణ — ఉత్తర ౩    ద్రోణ — స్వాతి ౧

ద్రౌపది — స్వాతి ౩    ఇవి నామ నక్షత్రములు.

షరా: ఈ వధూవరుల పొంతనములు జన్మనక్షత్రముల ననుసరించిచూచుట యుక్తముగా భావించవలెను. జన్మనక్షత్రములు లభించనప్పుడు నామనక్షత్రములను ఉపయోగించవచ్చును. 40 సంవత్సరములకు పైన నామనక్షత్రములు ఫలదాయకములు అని శాస్త్రములు చెప్పుచున్నవిగాన వధూవరులనుగూర్చి జన్మనక్షత్రములే పూర్ణఫలము నిచ్చునవి. నామనక్షత్రములైనను మానవుల అదృష్టానుసారముగా నామములేర్పడి అందువలన నక్షత్రములేర్పడుచున్నవి గాని వేరుకాదు అని విచారించి పెద్దలు ఆ నామనక్షత్రములకు ఉపయోగమును చెప్పిరి.

## వింశతి (కూట) వర్గములు

దైవజ్ఞులు వివాహప్రకరణమున వధూవరుల పొంతనములనుగూర్చి కొందరు వింశతి వర్గములనియు, కొందరు ద్వాదశ వర్గములనియు, కొందరు దశవర్గములనియు, కొందరు అష్టవర్గములనియు, కొందరు షడ్వర్గములు ప్రధానమనియు, కొందరు చతుర్వర్గములు ప్రధానమనియు, చెప్పుచున్నారు. శాస్త్రముల అభిప్రాయమననుసరించి ఇరువది వర్గములు ఈ క్రింద వివరించబడుచున్నవి. చూడుము.

### వింశతివర్గ నామములు

1. గ్రహమైత్రవర్గము,
2. గణవర్గము,
3. స్త్రీదీర్ఘవర్గము,
4. యోనివర్గము,
5. నాడీవర్గము,
6. రాశివర్గము,
7. మాహేంద్రవర్గము,
8. గణితాగతాయుష్యవర్గము,
9. ఆయవర్గము,
10. వశ్యవర్గము,
11. దినవర్గము,
12. జాతివర్గము,
13. వేధావర్గము.
14. పక్షివర్గము
15. రజ్జువర్గము,
16. యోగినీవర్గము,
17. లింగవర్గము,
18. భూతవర్గము,
19. చంద్రయోగవర్గము,
20. గోత్రవర్గము.

### 1. గ్రహమైత్రవర్గః వివరణము :

| గ్రహములు | రవికి | చంద్రునకు | కుజునకు | బుధునకు | గురునకు | శుక్రునకు | శనికి |
|---|---|---|---|---|---|---|---|
| మిత్రులు | చం_కు_గు | ర_బు | ర_చం_గు | ర_శు | ర_చం_కు | బు_శ | బు_శు |
| సములు | బు | కు_గు_శు_శ | శు_శ | కు_గు_శ | శ | కు_గు | గు |
| శత్రువులు | శు_శ | ౦ | బు | చం | బు_శు | ర_చం | ర_చం_కు |

ఈ చక్రము నైసర్గికములగు (స్వభావసిద్ధములగు) శత్రుత్వమును, మిత్రత్వమును, సమత్వమును తెలియచేయుచున్నది.

### విశేషములు

రాశిచక్రమునందు గ్రహమునకు 2_3_4_10_11_12 స్థానములయందుగల గ్రహములు తాత్కాలిక మిత్రులగుచున్నారు.

1_5_6_7_8_9 స్థానములయందుగల గ్రహములు తాత్కాలిక శత్రువులగుచున్నారు.

నైసర్గికమిత్రులు తాత్కాలిక మిత్రులయిన. అధి మిత్రులగుచున్నారు.

నైసర్గిక శత్రువులు తాత్కాలిక శత్రువులైన అధి శత్రువులగుచున్నారు.

నైసర్గిక మిత్రులు తాత్కాలికశత్రువులైనను, నైసర్గిక శత్రువులు తాత్కాలిక మిత్రులైనను సములు అగుచున్నారు.

నైసర్గికసములు తాత్కాలిక శత్రువులైన, శత్రువులుగానే అగుచున్నారు. తాత్కాలిక మిత్రులైన మిత్రులుగానే అగుచున్నారు. అని తెలియదగియున్నది.

ఫలం : వధూవరులయొక్క జన్మ రాశ్యాధిపతులు మిత్రులైనను, ఏకరాశ్యాధిపత్యము కలిగియున్నను. శుభప్రదము. శత్రువులైన వధూవరులు పరస్పరము కలహము కలవారగుదురు

2. గణవర్గః ॥ పునర్వసు పుష్యమి స్వాతీ హస్త శ్రవణం రేవతి అనూరాధా మృగశిర అశ్వనీ ఈ తొమ్మిది నక్షత్రములు దేవగణ నక్షత్రములు

రోహిణి పుబ్బ పూర్వాషాఢా పూర్వాభాద్రా భరణి ఆర్ద్ర ఉత్తర ఉత్తరాషాఢా ఉత్తరాభాద్రా ఈ తొమ్మిది నక్షత్రములు మనుష్యగణ నక్షత్రములు

కృత్తికా ఆశ్లేష మఖ చిత్త విశాఖా జ్యేష్ఠ మూలా ధనిష్ఠ శతభిషం ఈ తొమ్మిది నక్షత్రములు రాక్షసగణ నక్షత్రములు

ఫలం : శ్లో॥ స్త్రీ రాక్షసగణాజ్జాతా హంతి మర్త్యగణం వరమ్ ।

తా॥ వధూవరుల నక్షత్రములు ఏక గణమైన ఉత్తమం, దేవమనుష్యగణములలో చేరిన మధ్యమం, దేవ రాక్షస గణములలో చేరిన అశుభం, మనుష్యరాక్షస గణములలో చేరిన మరణం, అని తెలియదగినది.

3. స్త్రీదీర్ఘవర్గః ॥ వధూనక్షత్రమారభ్య వరభంచోర్ధ్వసంస్థితమ్ । వరభం శుభదం ప్రోక్తమితి దైవవిదాం వరైః ॥

ఫలం : తా॥ వధూనక్షత్రము మొదలు వరనక్షత్రము వరకు లెక్కించగా ప్రథమ నవకములో చేరియున్న అశుభము. సదాకలహ ప్రదము అనియు, రెండవనవకములో చేరియున్న మధ్యమఫలము అనియు, మూడవ నవకములో చేరియున్న శుభదాయకము, సుఖదాయకము అనియు దైవజ్ఞులలో కొందరు చెప్పుచున్నారు. మరికొందరు అట్లు లెక్కించుటలో వరనక్షత్రము వధూ నక్షత్రమునుంచి 13 నక్షత్రములకు పైనయున్న అత్యంత శుభదాయకమని చెప్పుచున్నారు. మరికొందరు వర నక్షత్రము వధూనక్షత్రమునకు పైసంఖ్యలోనున్న శుభకరమే ననియు చెప్పుచున్నారు.

4. యోనివర్గః ॥ అశ్విని - శతభిషం గుఱ్ఱములు, భరణి - రేవతి ఏనుగులు, కృత్తిక - పుష్యమి మేకలు, రోహిణి - మృగశిర సర్పములు, ఆర్ద్ర - మూల కుక్కలు, పున - ఆశ్లేష పిల్లులు, మఖ - పుబ్బ ఎలుకలు, హస్త - స్వాతి ఎనుములు, చిత్త - విశాఖ పులులు. అ - జ్యే జింకలు, ఉ - ఫ ఉ - భా ఆవులు, అభి ఉ - షా ముంగిసలు, పూ - భా - ధని సింహములు, పూ - షా శ్రవ కోతులు ఈ నక్షత్రముల జంటలలో మొదటి నక్షత్రము పురుష నక్షత్రముగాను రెండవ నక్షత్రము స్త్రీ నక్షత్రముగాను తెలియదగియున్నది.

ఫలం : తా॥ స్త్రీ పురుషులు ఏక యోనివర్గములో చేరియున్న సంపద కలుగును. వేరు వేరు యోనివర్గములలో నున్న మధ్యమ ఫలము. శత్రుత్వముగల యోనివర్గములలో చేరిన అశుభప్రదము మరియు స్త్రీతారలకు స్త్రీతారల తోటి సంబంధము కలుగకూడదు. అట్లు జరిగేని మధ్యమ ఫలము, పురుష తారలకు పురుషతారల తోటి సంబంధము కలిగిన దాంపత్యము, సర్వకాల సర్వావస్థలయందును కలహములు కలదై అశుభమును పొందుచున్నది.

### నైసర్గిక విరోధముకల జంటలు వివరము

1. గో వ్యాఘ్రములు, 2. గజ సింహములు, 3. అశ్వ మహిషములు, 4. శునక హరిణములు, 5. నకుల సర్పములు, 6. వానర మేషములు, 7. మార్జాల మూషకములు.

ఇటులయేనక్షత్రములకు పరస్పర విరోధము స్వతస్సిద్ధమో అట్టి విరుద్ధ నక్షత్రముల సంబంధము కలిగిన వధూవరులు సదా వైరములు కలవారై యుందురు అని తెలియదగియున్నది

5. నాడీవర్గః ॥ (18) చతుష్పాన్నక్షత్రములు ఈ నక్షత్రములయందు బుట్టిన స్త్రీకి అశ్విన్యాదిగా మూడు ప్రేళ్లయందును (6) త్రిపాన్నక్షత్రములు, ఈనక్షత్రములయందు బుట్టిన స్త్రీకి కృత్తిక మొదలుగా నాలుగు ప్రేళ్లయందును, (3) ద్విపాన్నక్షత్రములు, ఈ నక్షత్రములయందు బుట్టిన స్త్రీకి మృగశిర మొదలుగా అయిదుప్రేళ్లయందును లెక్కించగా కన్యాజన్మ నక్షత్రము వరుని జన్మనక్షత్రమున్న ప్రేలియందు కాక నురియొక ప్రేలియందున్న శుభకరమున్ను సౌభాగ్య ప్రదాయకమున్ను అగుచున్నది అని తెలియవలెను

ఫలం :

6. రాశివర్గః ॥

ఫలం :

| | | | |
|---|---|---|---|
| స్త్రీరాశికి – పురుషరాశి | 12 అయిన | } దీర్ఘాయుష్యం | |
| పురుషరాశికి – స్త్రీరాశి | 2 అయిన | | |

వ్యుత్క్రమముగా

| | | | |
|---|---|---|---|
| స్త్రీరాశికి – పురుషరాశి | 2 అయిన | } మృత్యువు | |
| పురుషరాశికి – స్త్రీరాశి | 12 అయిన | | |

ఇటులనే పై భాగములను తెలియదగియున్నది.

అనగా స్త్రీరాశికి పురుషరాశి 12_11_10_9_8 అయిన క్రమముగా దీర్ఘాయుష్యం, సౌఖ్యం సంపత్తి, శుభము, పుత్రసంపదలు గలుగును శుభకరములు. అని తెలియవలయును.

స్త్రీరాశికి పురుషరాశి 2_3_4_5_6 అయిన క్రమముగా మరణము, దుఃఖము, దారిద్ర్యం అశుభము, పుత్రనాశనము కలుగును గాన అశుభకరంబులని తెలియదగినది.

స్త్రీరాశి పురుషరాశి ఒక్కటియైనను సమసప్తకరాశులైనను అత్యుత్తమము. అనగా పుత్రలాభము, అన్యోన్యానురాగము, మాంగల్యము, సర్వసంపదలు లభించును. శుభ దాయకము అని తెలియదగియున్నది.

7. మాహేంద్రవర్గః ॥ వధూనక్షత్రము మొII వరనక్షత్రం వరకు గణనము చేయగా 4_7_10_13_16_19_22_25 ఈ యెనిమిది వర్గములు మాహేంద్రవర్గములు. ఈసంఖ్యలు వచ్చెనేని దంపతులకు సుపుత్ర ప్రదములు ఇతర వర్గములు (అనగా 1_2_3_5_6_8 9_11_12_14_15_17_18_20_21_23 24_26_27) ఈ సంఖ్యలు వచ్చెనేని దంపతులకు కలహ ప్రదములు అని తెలియవలెను.

ఫలం :

8. గణితాగతాయుష్యవర్గము : వధూవరుల జన్మనక్షత్రములలో వధూనక్షత్రము మొదలు వరనక్షత్రము వరకు (అభిజిత్తుతో లెక్కించవలెను) లెక్కించి ఆసంఖ్యను 7 చే గుణించి 28 చే భాగించగా మిగిలిన శేషము వధూశేషము. తిరిగి ఇటులనే వరనక్షత్రము మొదలు వధూనక్షత్రమువరకు (అభిజిత్తుతో లెక్కించవలెను) లెక్కించి ఆసంఖ్యను 7 చే గుణించి 28 చే భాగించగా మిగిలిన శేషము వరశేషము.

ఫలం: ఈ వరశేషము వధూశేషముకంటె తక్కువ అగునెడల దంపతులలో ముందు పురుషునకు మరణం కలుగును వరశేషమధికమయేనేని ముందు స్త్రీకి మరణము కలుగును అని తెలియవలెను.

9. ఆయవర్గః

| | | | | | |
|---|---|---|---|---|---|
| తూర్పు | – ధ్వజ, | అశ్విని, | ఆశ్లేష, | అనూరాధా, | పూర్వాభాద |
| ఆగ్నేయం | – ధూమ, | భరణి, | మఖ, | జ్యేష్ఠ, | ఉత్తరాభాద |
| దక్షిణం | – సింహ, | కృత్తిక, | పుబ్బ, | మూలా, | రేవతి. |
| నైఋతి | – శునక, | రోహిణి, | ఉత్తర, | పూర్వాషాఢా. | |
| పడమర | – వృషభ, | మృగశిర, | హస్త, | ఉత్తరాషాఢా. | |
| వాయవ్యం | – ఖర, | ఆర్ద్ర, | చిత్త, | శ్రవణం. | |
| ఉత్తరం | – గజ, | పునర్వసు, | స్వాతి, | ధనిష్ఠ | |
| ఈశాన్యం | – కాక, | పుష్యమి, | విశాఖా, | శతభిషం. | |

ఫలం : వధూవరుల జన్మనక్షత్రములలో పురుష జన్మనక్షత్రము. యే ఆయాముగల నక్షత్రములలో నున్నదో తెలుసుకొని ఆ ఆయామునకు అయిదవ ఆయామునగల నక్షత్రములయందు స్త్రీ జన్మనక్షత్రముండె నేని నిత్యము వధూవరులు కలహములు కలిగియుందురు.

10. వశ్యవర్గః॥

| | | | | | |
|---|---|---|---|---|---|
| మేషరాశికి | సింహవృశ్చికరాశులు | వశ్యములు | తులారాశికి | మకర కన్యారాశులు | వశ్యములు |
| వృషభరాశికి | కటక తులారాశులు | ,, | వృశ్చికరాశికి | కటకరాశి | ,, |
| మిథునరాశికి | కన్యారాశి | ,, | ధనూరాశికి | మీనరాశి | ,, |
| కటకరాశికి | వృశ్చిక ధనూరాశులు | ,, | మకరరాశికి | మేష కుంభరాశులు | ,, |
| సింహరాశికి | తులారాశి | ,, | కుంభరాశికి | మేషరాశి | ,, |
| కన్యారాశికి | మీన మిథునరాశులు | ,, | మీనరాశికి | మకరరాశి | ,, |

ఫలం : శ్లో "వశ్యయోగాచ్ఛుభం ప్రోక్తం స్త్రీరాశేః పురుషస్య చ"

తా॥ స్త్రీ రాశికి పురుషరాశికి వశ్యయోగము కలుగుటవలన శుభమని తెలియదగినది.

11. దినవర్గః॥ శ్లో॥ కన్యాదివరబుక్షాన్తంగణయేన్నవభాజితమ్। శిష్టం సమంయది శుభంవిషమం చేదరిష్టదమ్॥

ఫలం : తా॥ వధూనక్షత్రం మొదలుకొని వరనక్షత్రం వరకు లెక్కించి 9 చే భాగించగా శేషం 1 మృత్యువు 2 క్షేమ 3 ఆపద 4 సుఖం 5 పీడ 6 పశులాభం 7 రోగప్రాప్తి 8 ప్రజావృద్ధి 9 శత్రువృద్ధి గాన సరిసంఖ్య శుభదాయకమనియు విషమ సంఖ్య అశుభదాయకము అనియు తెలియవలెను.

12. జాతివర్గః॥

| | | | |
|---|---|---|---|
| కటకరాశి, | మీనరాశి, | వృశ్చికరాశి, | బ్రాహ్మణజాతి |
| సింహరాశి, | ధనూరాశి, | మేషరాశి, | క్షత్రియజాతి |
| తులారాశి, | మిథునరాశి, | కుంభరాశి | వైశ్యజాతి |
| వృషభరాశి, | కన్యారాశి, | మకరరాశి, | శూద్రజాతి |

ఫలం : శ్లో॥ న దద్యాద్వర్ణహీనస్య వర్ణశ్రేష్ఠాం తు కన్యకామ్॥

తా॥ వధూవరుల రాశులొక వర్గముకలవైయున్న శుభకరం వరరాశికంటె వధూరాశి అధికవర్గము కలదైయున్న అశుభకరం హీనరాశియైయున్న మధ్యమ ఫలము అని తెలియదగియున్నది.

13. వేధావర్గః

| | | | |
|---|---|---|---|
| అశ్వనీ - జ్యేష్ఠ | భరణి - అనూరాధ | కృత్తికా - విశాఖా | రోహిణి - స్వాతీ |
| ఆర్ద్ర - శ్రవణం | పునర్వసు - ఉత్తరాషాఢా | పుష్య - పూర్వాషాఢా | ఆశ్లేష - మూలా |
| మఖ - రేవతి | పుబ్బ - ఉత్తరాభాద్ర | ఉత్తర - పూర్వాభాద్రా | హస్త - శతభిషం |

ఫలం : ఈ జంట నక్షత్రములు పరస్పర విరోధములు కలవి. చిత్త, మృగశిర, ధనిష్ఠ ఈ ద్విపాన్నక్షత్రములు మూడు అన్యోన్య విరోధము కలవి గాన ఈ నక్షత్రముల జంటలలో నొకజంట దంపతుల జన్మనక్షత్రద్వయమై యుండెనేని దంపతులకు సదావిరోధము సిద్ధమైయుండును.

14. పక్షివర్గః 1 గరుడపక్షి, 2 పింగళపక్షి, 3 కాకి, 4 కోడి, 5 నెమలి ఇవి అయిదు పక్షులు.

| | | | | |
|---|---|---|---|---|
| 5 | అశ్వని, భరణి, కృత్తిక, రోహిణి, మృగశిర, కు | — | గరుడపక్షి | అధిపతి |
| 6 | ఆర్ద్ర, పునర్వసు, పుష్యమి, ఆశ్లేష, మఖ, పుబ్బ కు | — | పింగళపక్షి | ,, |
| | ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, విశాఖా, అనూరాధా | — | కాకి | ,, |
| 5 | జ్యేష్ఠ, మూలా, పూర్వాషాఢా, ఉత్తరాషాఢా, శ్రవణం | — | కోడి | ,, |
| 5 | ధనిష్ఠ, శతభిషం, పూర్వాభాద్రా, ఉత్తరాభాద్రా, రేవతి | — | నెమలి | ,, |

ఫలం : వధూవరుల జన్మనక్షత్రములు, ఒకపక్షియాధిపత్యములోయున్న అన్యోన్యము ప్రీతికలవారై యుందురు. ఆ నక్షత్రములు వేరు వేరు. పక్షుల ఆధిపత్యములలోయున్న నిత్య కలహము కలవారై యుందురు.

15. రజ్జువర్గః ॥ అశ్వని ఆశ్లేష మఖ జ్యేష్ఠా మూలా రేవతి ఈ ఆరు పాదరజ్జు నక్షత్రములు.
భరణి పుష్యమి పుబ్బ అనూరాధా పూ-షా ఉ-భా ఈ ఆరు కటిరజ్జు నక్షత్రములు.
కృత్తిక పునర్వసు ఉత్తర విశాఖా ఉ-షా పూ-భా[illegible] ఈ ఆరు ఉదరరజ్జు నక్షత్రములు.
రోహిణీ ఆర్ద్రి హస్త స్వాతి శ్రవణం శతభిషం ఈ ఆరు కంఠరజ్జు నక్షత్రములు,
మృగశిర చిత్త ధనిష్ఠ ఈ మూడు శిరోరజ్జు నక్షత్రములు.

ఫలం: శ్లో ॥ ఏకరజ్జుర్మృత్యుకరీ భిన్నరజ్జుశ్శుభావహా ॥

తా॥ స్త్రీ, పురుష నక్షత్రములు, శిరోరజ్జువు యందున్న భర్తను, కంఠరజ్జువు యందున్న భార్యను ఉదర రజ్జువుయందున్న కుమారులను నశింపచేయును. కటిరజ్జువు యందున్న దారిద్ర్యమును పాదరజ్జువుయందున్న వ్యభిచారమును కలుగచేయును అని తాత్పర్యము.

16. యోగినీవర్గము: 1 బ్రహ్మణీ, 2 కౌమారీ, 3 వారాహీ, 4 సిద్ధా, 5 వైష్ణవీ, 6 మాహేంద్రీ, 7 చాముండీ, 8 మాహేశ్వరీ అను యెనిమిది దిక్శక్తులు కలవు.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| బ్రహ్మణీ : | తూర్పు | - అశ్వనీ, | ఆశ్లేష, | అనూరాధా, | పూర్వాభాద్రా |
| కౌమారీ : | ఆగ్నేయం | - భరణి, | మఖ, | జ్యేష్ఠ, | ఉత్తరాభాద్రా |
| వారాహీ : | దక్షిణం | - కృత్తిక, | పుబ్బ, | మూలా, | రేవతి |
| సిద్ధా : | నైఋతి | - రోహిణీ, | ఉత్తర, | పూర్వాషాఢా | |
| వైష్ణవీ : | పడమర | - మృగశిర, | హస్త, | ఉత్తరాషాఢా | |
| మాహేంద్రీ | వాయవ్యం | - ఆర్ద్రి, | చిత్త, | శ్రవణం | |
| చాముండీ : | ఉత్తరం | - పునర్వసు, | స్వాతీ, | ధనిష్ఠ | |
| మాహేశ్వరీ | ఈశాన్యం | - పుష్యమి, | విశాఖా, | శతభిషం | |

ఫలం: వధూవరుల జన్మనక్షత్రములు ఒక శక్తి నక్షత్రములలో యున్న యెడల అన్యోన్యప్రేమ కలవారై యుందురు. భిన్నశక్తుల నక్షత్రములలో యున్న యెడల పరస్పరము కలహముకలవారై యుందురు.

17. లింగవర్గము: భరణి, అర్ద్రి, ఆశ్లేష, మఖ, పుబ్బ ఉత్తర, చిత్త, స్వాతీ, విశాఖ, జ్యేష్ఠ, పూర్వాషాఢ ఉత్తరాషాఢా, ధనిష్ఠ, రేవతి. ఈ 14 నక్షత్రములు స్త్రీలింగములు.

మృగశిర, మూలా, శతభిషం ఈ 3 నక్షత్రములు నపుంసక లింగములు.

అశ్వని, కృత్తిక, రోహిణీ, పునర్వసు, పుష్యమి, హస్త, అనూరాధా, శ్రవణం, పూర్వాభాద్రా, ఉత్తరాభాద్రా, ఈ పది నక్షత్రములు పుంలింగములు.

ఫలం: వధూవరుల జన్మ నక్షత్రములు ఏకలింగము కలవైయున్న పరస్పరము ప్రేమకలవారైయుందురు. భిన్నలింగము కలవైయున్న పరస్పరము కలహము కలవారైయుందురు.

18. భూతవర్గము: 5 పృథివీ - అశ్వని, భరణి, కృత్తిక, రోహిణీ, మృగశిర
6 జలం - ఆర్ద్రి, పునర్వసు, పుష్యమి, ఆశ్లేష, మఖ, పుబ్బ
6 అగ్ని - ఉత్తర హస్త, చిత్త, స్వాతీ, విశాఖా, అనూరాధా
5 వాయువు - జ్యేష్ఠ, మూలా, పూర్వాషాఢా, ఉత్తరాషాఢా, శ్రవణం
5 ఆకాశం - ధనిష్ఠ, శతభిషం, పూర్వాభాద్రా, ఉత్తరాభాద్రా, రేవతి

ఫలం: వధూవరుల జన్మనక్షత్రములలో నొకటి జలవర్గములోను మరియొకటి అగ్నివర్గములోను చేరిన వధూవరులకు మరణము సంభవించును. మిగిలిన నక్షత్రములు శుభకరంబులగును.

**19. చంద్రయోగవర్గము :**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| తూర్పు-ఇంద్రుడు | పాడ్యమి-నవమి | అశ్వని, | ఆశ్లేష | అనూరాధ, | పూర్వాభాద్ర, | సూర్యః |
| ఆగ్నేయం-అగ్ని | విదియ-దశమి | భరణి, | మఘ, | జ్యేష్ఠ, | ఉత్తరాభాద్ర, | చంద్రః |
| దక్షిణము-యముడు | తదియ-ఏకాదశి | కృత్తిక, | పుబ్బ, | మూల, | రేవతి, | కుజః |
| నైఋతి-నిర్ఋతి | చవితి-ద్వాదశి | రోహిణి, | ఉత్తర, | పూర్వాషాఢ | | బుధః |
| పశ్చిమం-వరుణుడు | పంచమి-త్రయోదశి | మృగశిర, | హస్త, | ఉత్తరాషాఢ, | | గురుః |
| వాయవ్యం-వాయువు | షష్ఠి-చతుర్థశి | ఆర్ద్ర, | చిత్త, | శ్రవణం, | | శుక్రః |
| ఉత్తరం-కుబేరుడు | సప్తమి-పూర్ణిమ | పునర్వసు, | స్వాతీ, | ధనిష్ట, | | శనిః |
| ఈశాన్యం-ఈశానుడు | అష్టమి-అమావాస్య | పుష్యమి, | విశాఖ, | శతభిషం, | | రాహుః |

ఫలం : వధూవరుల జన్మనక్షత్రములలో పురుషుని జన్మనక్షత్రము ఏ దిక్కున యున్నదో ఆ దిక్కునగల దినాధిపతిని, నక్షత్రాధిపతిని, గ్రహాధిపతిని, దిక్పతిని తెలుసుకొని వారికిని, స్త్రీజన్మనక్షత్ర మేదిక్కున యున్నదో, ఆదిక్కునగల దినాధిపతిని, నక్షత్రాధిపతిని, గహాధిపతిని, దిక్పతిని తెలుసుకొని వీరికిని, మిత్రత్వమున్న దంపతులకు మిత్రత్వమును, శత్రుత్వమున్న దంపతులకు శత్రుత్వమును సమత్వమున్న దంపతులకు సమత్వమును ఉండునని తెలియవలెను.

**20. గోత్రవర్గః**

| | | | | | |
|---|---|---|---|---|---|
| మరీచిః | అశ్వనీ | భరణి | కృత్తిక | రోహిణి |
| అత్రిః | మృగశిర | ఆర్ద్ర | పునర్వసు | పుష్యమి |
| వసిష్ఠః | ఆశ్లేష | మఖ | పుబ్బ | ఉత్తర |
| అంగిరాః | హస్త | చిత్త | స్వాతీ | విశాఖా |
| పౌలస్త్యః | అనూరాధా | జ్యేష్ఠ | మూలా | పూర్వాషాఢ |
| పులహః | ఉత్తరాషాఢా | అభిజిత్ | శ్రవణం | ధనిష్ఠ |
| క్రతుః | శతభిషం | పూర్వాభాద్రా | ఉత్తరాభాద్రా | రేవతి |

అశ్వన్యాది నాలుగునక్షత్రములు మరీచి గోత్రమునకు చెందియున్నవి. మృగశీర్షాది నాలుగు నక్షత్రములు అత్రిగోత్రమునకు చెందియున్నవి. ఇటులనే పైనక్షత్రముల గోత్రములను కూడా తెలియవలెను.

ఫలం : వధూవరుల జన్మ నక్షత్రములు ఒకే గోత్రమునకు చెందియున్నయెడల వధూవరులు నిత్యము కలహము కలవారై యుందురు భిన్నగోత్రములకు చెందియున్నయెడల శుభప్రదము.

ఈ పైన వివరింపబడిన వింశతివర్గములు వధూవరుల పొంతనములనుగూర్చి ముఖ్యములైనవి ఈ ఇరువదివర్గములయందు అనుకూల్యమును చూచి స్త్రీపురుషులకు దాంపత్యమును సమకూర్చుట ఉత్తమోత్తమము అయియున్నది ఇది దుర్లభము. అదృష్టాయత్తము. కూడా అయియున్నది.

మొదటి ఆరువర్గములు వివాహ సమయమున ముఖ్యతరములనియు, మిగిలినవి 14 వర్గములు అముఖ్యములైనను అభ్యుచ్చయములుగా కాలజ్ఞులు చెప్పుచున్నారు గాన ఆ ఆరు వర్గములయందు అనుకూల్యమును చూచి దాంపత్యమును నిర్ణయించుట ఉత్తమము

శ్లో॥ గ్రహమైత్రం ద్విజాతీనాం క్షత్రియాణాంగణస్తథా
కన్యాకూటంతు వైశ్యానాం శూద్రాణాంయోనిరేవచ॥ ఇత్యాది

తా॥ ప్రమాణముచే బ్రాహ్మణులు గ్రహమైత్రవర్గమును క్షత్రియులు గణవర్గమును, వైశ్యులు స్త్రీదీర్ఘవర్గమును, శూద్రులు యోనివర్గమును నియతముగా విచారించి స్త్రీ పురుషుల దాంపత్యమును నిర్ణయించవలెను ఇతరవర్గములు అప్రధానములు అభ్యుచ్చయసాధనములుగా భావించవలెను.

ఇతరవర్గములు దేశభేదముచే ప్రత్యేకముగా ప్రాధాన్యము నొందుచూ సాఫల్యమును గడించుచునే యున్నవి. వైఫల్యమేమాత్రమును లేదు. అని సముహూర్తశాస్త్రపారదృశ్వలు చెప్పుచున్నారు

## పంచకరాహిత్యము చేయుట

౧. పంచకము ॥ ప్రతిపదాది తిథులు, భానువారాది వారములు, అశ్విన్యాది నక్షత్రములు, మేషాది లగ్నములను జేర్చి ఆ సంఖ్యను తొమ్మిదితో భాగించగా మిగిలిన సంఖ్య ౧ మృత్యు, ౨ అగ్ని, ౪ రాజ, ౬ చోర, ౮ రోగ పంచకములు అనబడును. ఇవి అశుభములు. చోర రోగములు రాత్రియందును, రాజాగ్నులు పగటి యందును, మృత్యువు దివారాత్రులయందును పనికిరానేరవు. అవసరమై ఆచరించవలసి వచ్చినప్పుడు 1-2-4-6-8 పంచకములకు క్రమముగా, రత్నము, చందనము, నిమ్మపండ్లు, దీపము, ధాన్యము దానముచేసిన రోగపరిహారమగును అని కొందరి మతము.

## పంచకరాహిత్యములో విశేషములు

సుముహూర్త నిర్ణయమునందు తిథి, వార, నక్షత్ర లగ్నములుకాక ధ్రువకమునుకూడా చేర్చిన పంచకమగును. అప్పుడు పంచకరాహిత్యము చేయవలెను అని కొందరిమతము.

ధ్రువకమనగా— శ్రుతిః బాణః ఋతుః పంచ వేద త్రీణి ద్వి చంద్రమాః।
గగనేందు ద్వయం త్రీణి ధ్రువకంచేత్యనుక్రమాత్॥ ఇతి

తా॥ ధ్రువకసంఖ్య మేషమునకు 4, వృషభమునకు 5, మిథునమునకు 6, కటకమునకు 5, సింహమునకు 4, కన్యకు 3, తులకు 2, వృశ్చికమునకు 1, ధనస్సుకు 0, మకరమునకు 1, కుంభమునకు 2, గా తెలియవలెను. పైనాలుగు సంఖ్యలతో ధ్రువకసంఖ్యను కూడా చేర్చి పంచకరాహిత్యము చేయవలెను.

## తారాబలమును చూచుట

శ్లో॥ జన్మనక్షత్రమారభ్య నిత్యభాంతం చ గణ్యతే। నవసంఖ్యాహృతంభాగం నవతారాః ప్రకీర్తితాః॥
జన్మభం దేహనాశాయ సంపత్సంపద ఏవ చ। విపత్కార్యనాశాయ క్షేమం క్షేమకృతే భవేత్॥
ప్రత్యక్ కార్యనాశాయ సాధనం కార్యసాధనే। నైధనం నిధనేఽపి స్యాన్మిత్రం చ సుఖసంపదః।
పరమమైత్రం సుఖే విద్యాత్తారాబలమితి క్రమాత్॥

తారాబలము ॥ జన్మనక్షత్రము [లేక నామనక్షత్రము] మొదలు దిననక్షత్రము వరకు లెక్కించి ఆసంఖ్యను తొమ్మిదితో భాగించగా మిగిలిన సంఖ్య ౧ జన్మతార, ౨ సంపత్తార, 3 విపత్తార, ౪ క్షేమతార, ౫ ప్రత్యక్తార, ౬ సాధనతార, ౭ నైధనతార, ౮ మిత్రతార, ౯ పరమ మైత్రతార॥

పై చెప్పబడిన తొమ్మిది తారలలో జన్మతారవలన దేహనాశనమును, సంపత్తారవలన సంపదయును, విపత్తారవలన కార్యనాశమును, క్షేమతారవలన క్షేమమును, ప్రత్యక్తారవలన కార్యహానియు, సాధనతారవలన కార్యసాధనమును, నైధనతారవలన మరణమును, మిత్రతారవలన సుఖసంపద్వృద్ధియు, పరమమైత్రతారవలన దేహసౌఖ్యమును కలుగును

శుభతారలు : సంపత్ - క్షేమ - సాధన - మిత్ర - పరమమైత్రములు ॥

అశుభతారలకు దానములు : జన్మతారకు శాకము - విపత్తారకు గుడము - ప్రత్యక్తారకు లవణము - నైధనతారకు తిలసహితకాంచనము॥ అశుభతారలయందు మిక్కిలి క్రూరకాలము - జన్మతారయందు 3 పాదము విపత్తారయందు ౧ పాదము ప్రత్యక్తారయందు ౪ పాదము నైధనతారయందు ౨ పాదము

శ్లో॥ ప్రథమే ప్రథమం త్యాజ్యం ద్వితీయేతు తృతీయకం। తృతీయే పంచమం త్యాజ్యం నైధనం త్రిషువర్జయేత్॥

తా॥ పరిగణనమున 1-వ పర్యాయమున జన్మతారయు, 2-వ పర్యాయమును విపత్తారయు, 3-వ పర్యాయము ప్రత్యక్తారయు, మూడు పర్యాయములయందు నైధనతారయు పనికిరానేరవు.

## చంద్రబలమును చూచుట

౩. చంద్రబలము॥ జన్మరాశి (లేక నామరాశి) మొదలు ౧-౩-౬-౭-౧౦-౧౧ రాశులయందు చంద్రుడు శుభుడు. ౨-౪-౫-౮-౯-౧౨ రాశులయందు అశుభుడు. శుక్లపక్షమున ౨-౫-౯ రాశులయందును, కృష్ణ పక్షమున ౪-౮-౧౨ రాశులయందును శుభుడు.

## కుజదోషము

వధూవరుల జాతకములలో కుజుడు ౨, ౪, ౭, ౮, ౧౨, ఈ స్థానములలో నుండినయెడల కుజదోషము, ఆదోషము పురుషునకు భార్యా వియోగము, స్త్రీకి భర్తృ వియోగమును చేయును.

## కుజదోష పరిహారము

కటక సింహ రాశులలోను, మకరరాశియందును, కుజునికి మిత్రక్షేత్రములందును జన్మించిన వారలకు ఈ కుజ దోషము లేదు.

ద్వితీయే భౌమదోషస్తు యుగ్మకన్యకయోర్వినా। ద్వాదశే భౌమదోషస్తు వృషతౌలికయోర్వినా। చతుర్థే భౌమదోషస్తు మేషవృశ్చికయోర్వినా। సప్తమే భౌమదోషస్తు నక్రకర్కటయోర్వినా। అష్టమేభౌమ దోషస్తు ధనుర్మీనద్వయం వినా। కుంభేసింహే న దోషస్స్యాత్ప్రత్యక్షం దేవకేరళే ॥

తా॥ కుజుడు రెండవస్థానమునందుండెడి కుజదోషము మిథున కన్యలలో నుండునప్పుడు లేదు. అటులనే పండ్రెండవస్థానము వృషభ తులలైనను, నాల్గవస్థానము మేషవృశ్చికములైనను, ఏడవ స్థానము మకర కర్కాటకములైనను, అష్టమస్థానము ధనుర్మీనములైనను కుజదోషములేదు.

కుజుడు బృహస్పతితోచేరినప్పుడును. చంద్రునితో చేరినప్పుడును కుజదోషము లేదు.

వధూవరులకు పైనచెప్పినట్లు ౨. ౪. ౭. ౮. ౧౨ ఈ స్థానములలో ఉభయులకు కుజుడుండిన యెడల దోషములేదు. దీర్ఘకాలము దాంపత్య సుఖమనుభవించి పుత్రారామ ధన క్షేత్రాదులతో సుఖింతురు. ఒకరిజాతకమందే యుండిన యెడల కష్టనష్టములు కల్గును అట్లని దేవకేరళమందు చెప్పబడినది.

పురుషులకు ౨. ౧౨ యందును స్త్రీలకు ౪, ౭ యందును ఉభయులకు అష్టమమందును కుజుడుండెనేని కుజదోషము తప్పదని పెద్దల అభిప్రాయము

## ఖచర యోగము

శ్లో॥ రవిభతః సమారభ్య చంద్రభాన్తం చ గణ్యతే. నవ త్రీణి చతుః పంచ యోగో౽యం ఖచరం విదుః॥
ఉపనీతో వటోర్నాశః సీమంతే చ శిశుక్షయః। వివాహే విధవా నారీ ప్రయాణే మరణం ధ్రువమ్॥

తా॥ సూర్యుడుండెడి నక్షత్రమునుండి చంద్రుడుండు నక్షత్రపర్యంతం తొమ్మిదివరకు గుణించి ౯-౩-౪-౫ ఈ నాల్గున్ను ఖచరములు. వీట్లలో శుభకర్మలు చేసిన ఉపనయనములో వటువునాశనము. సీమంతములో శిశునాశము. వివాహములో కన్య విధవయగును. యాత్రలో మరణము సిద్ధించును.

## వై నా శి క యో గ ము

శ్లో॥ వైనాశికాఖ్యనక్షత్రే వ్యష్టాశీతితమోఽంశకః। తేషాంశాశ్శుభదాస్సర్వే కేచిద్వృక్షవివర్జితమ్॥

తా॥ జన్మనక్షత్రమునకు ౮౦-వ పాదం (అనగా ౨౦-వ నక్షత్రమువ) వైనాశికము. దీనిలో సర్వకర్మలను, వర్జించ తగినవని, కొందరు ఋషులు ఆ నక్షత్రమును పూర్తిగానే పనికిరాదని చెప్పుచున్నారు.

## బాలారిష్టదోషములు

జననకాల లగ్నమునకు చంద్రుడు ౮ టను, కుజుడు ౭ టను, రాహువు ౯ టను, శని ౧ టను, గురుండు ౩ టను, సూర్యుడు ౫ టను, శుక్రుడు ౬ టను, బుధుడు ౪ టను, కేతువు ౨ టను, ఉన్నపక్షమున బాలారిష్ట దోషములు సంభవించును. శిశువు జన్మించిన లగ్నమునకు ౧-౫-౬-౭-౮-౧౨ రాశులయందు పాపగ్రహములుండినను లేక పాప గ్రహములచే జూడబడినను, మరియు క్షీణచంద్రుడు ౧౨-వ రాశియందుండినను బాలారిష్టదోషములు సంభవించును

జన్మకాలమున అష్టమాధిపతి దశవచ్చిన బాలారిష్టము. లగ్నమందు శనియు, సప్తమమందు రవియు అష్టమ మందు కుజుడును ఉండి చంద్రుడు పాపగ్రహములచే చూడబడిన బాలారిష్టము.

కుజుడు లగ్నమందును శని షష్ఠమమందుగాని అష్టమమందుగాని ఉన్నయెడల బాలారిష్టము.

చంద్రుడు శనిరాహువులతోకలసి లగ్నమందుండి అంగారకుడష్టమందున్నయెడల బాలారిష్టము.

## బాలారిష్ట దోషభంగములు

శిశు జన్మలగ్నమునకు పైరాశులందు ఆయా గ్రహములుండినను, ఆయా రాశులను బలమగు శుభ గ్రహములు చూచినను. కేంద్రములందు ఒక శుభ గ్రహముండినను దోషములేదు.

లగ్నాధిపతి బలవంతుడై శుభగ్రహవీక్షణము కలిగియున్న బాలారిష్టములేదు.

పూర్ణచంద్రుడు శుభాంశయందుండి శుక్రునిచె చూడబడిన బాలారిష్టములేదు.

గురుశుక్రులు కేంద్రములయందున్న బాలారిష్టములేదు.

శుక్లపక్షమున రాత్రియందైనను కృష్ణపక్షమున పగటియందైనను జన్మించిన బాలారిష్టములేదు.

## జననమందు దుష్టకాల ఫలనిర్ణయము

**తిథులు:** కృష్ణచతుర్దశి - అమావాస్య, అశుభకరములు.

వివరణము :— అమావాస్య అనునది సినీవాలి, కుహూ, దర్శ అని మూడు విధములుగా యున్నది అమావాస్యయొక్క 8 ఝామముల కాలములో (1) మొదటిఝామము సినీవాలి, చివర 7–8 ఝామములు రెండు కుహూ, మధ్యగల 5 ఝామములు దర్శ అని కొందరు అభిప్రాయపడుచున్నారు.

అమావాస్యయొక్క వృద్ధియందు మధ్యదినమందుగల 60 ఘడియలకాలము దర్శ — కృష్ణచతుర్దశితో కూడిన అమావాస్య పూర్వకాలము సినీవాలి — ప్రతిపత్తుతో కూడిన అమావాస్యోత్తరకాలము కుహూ అనియు అమావాస్య క్షయ సమయమున అంతయు దర్శ అనియు మయూఖమునందు తెలియ వచ్చుచున్నది.

**శిశుజననము:** దర్శయందైన తల్లితండ్రులకు దారిద్ర్యము. సినీవాలియందైన మహాదోషము. అనగా ఆకాలమునందు తన ఇంటగల ఆవు, ఎనుము, దాసి, కుక్క, పక్షి మొదలగునవి యేవి ప్రసవించిన తనకు ఇంద్రైశ్వర్యమున్నను నశింపచేయును. కుహూ యందైన సర్వదోషములు కలుగును గాన, గ్రహశాన్తి గోముఖప్రసవశాన్తి వెంటనే చేయవలయును.

నక్షత్రములు: చిత్త 1–2 పాదములు, పుష్యమి 2–3, పూర్వాషాఢ 3, ఉత్తర 1, మఖ 1, రేవతి 2–3–4, అశ్వని 2–3 పాదములు అశుభప్రదములు.

ఆశ్లేష 1 వ పాదము శుభము. 2 వ పాదము ధనహాని. 3 మాతృహాని. 4 పితృహాని. స్త్రీ పురుష శిశువులు యెవరైనను అత్తగారికి హానికలుగచేయుదురు.

జ్యేష్ఠా : పురుషుడైన అన్నగారికి, స్త్రీ అయిన భర్త అన్నగారికి హానిని కలుగచేయును.

1–2–3 పాదములలో జ్యేష్ఠుడుగా జనించినను, 4 వ పాదమున జనించినను తండ్రికి తనకు హానిని కలుగ చేయును. మరియు జ్యేష్ఠానక్షత్రకాలమును పదిభాగములు చేసిన 1 భాగమున జననము మాతామహికి, 2 మాతామహునకు, 3 మేనమామకు 4 తల్లికి, 5 తనకు, 6 గోత్రస్థులకు, 7 ఉభయకులములకు, 8 తన అన్నగారికి, 9 తన మామకు 10 సర్వమునకు హానిని కలుగచేయును.

మూలా : 1 వ పాదమునందు తండ్రికి 2 తల్లికి, 3 ధనమునకు, 4 కులమునకు హానిని కలుగచేయును.

స్త్రీజననము : మూలయందు మామగారికిని, ఆశ్లేషయందు అత్తగారికిని, జ్యేష్ఠయందు భర్త అన్నగారికిని, విశాఖ యందు భర్త తమ్మునకు హానిని కలుగచేయును. ఈ నక్షత్రములయందు యథాశాస్త్రముగా శాన్తి చేయగలుగును.

మూలానక్షత్రకాలమును 15 భాగములు చేయగా 1 తండ్రికి, 2 పినతండ్రికి, 3 సోదరులకు, 4 పితామహికి, 5 తల్లికి 6. పినతల్లికి, 7 మేనమామకు, 8 పెద్దమామకు, 9 మామకు, 10 పశువులకు, 11 దాసీజనమునకు, 12 శిశువునకు, 13 సోదరులకు, 14 తోబుట్టువులకు, 15 జనినీజనమునకు సర్వథాదోషకరముగాన శాన్తిని వెంటనే చేయవలయును.

గండాన్త దోషములు మూడువిధములుగానున్నవి. 1 లగ్నగండాన్తము, 2 తిథిగండాన్తము. 3 నక్షత్రగండాన్తము.

1 లగ్నగండాన్తము : 12–1 లగ్నములయొక్కయు 4–5 యొక్కయు, 8-9 యొక్కయు సంధికాలముల నందు $(\frac{1}{2}+\frac{1}{2})$ ఒక గడియకాలము అశుభదాయకము.

2 తిథిగండాన్తము : 5–6 తిథులయొక్కయు 10–11 యొక్కయు 15–1 తిథులయొక్కయు సంధికాలము $(4+4)$ 8 ఘడియలకాలము అశుభదాయకము.

3 నక్షత్రగండాన్తము : రేవతి అశ్వనుల యొక్కయు, ఆశ్లేష మఖల యొక్కయు, జ్యేష్ఠమూలలయొక్కయు సంధి కాలము $(2+2)$ 4 ఘడియలకాలము అశుభదాయకము.

ఈ జ్యేష్ఠా మూలలయొక్క సంధి కాలమును అభుక్తమూలము అని శాస్త్రములు చెప్పుచున్నవి. ఈ సంధికాల పరిమాణము $(\frac{1}{2}+\frac{1}{2})$ 1 ఘడియ అని బృహస్పతి $(1+1)$ 2 ఘడియలు అని వసిష్ఠుడు $(2+2)$ 4 ఘడియలు అని నారదుడు $(4+4)$ 8 ఘడియల కాలము అని కాలామృతకారుడు చెప్పుచున్నారు. ఇట్టి సంధికాలమున జనించిన శిశువును పరిత్యాగము చేయువలెను. లేదా 8 సంవత్సరముల వరకు తండ్రి శిశువును చూడకూడదు. పూర్ణముగాశాన్తిచేయవలెను.

యోగములు : విష్కంభము, వ్యతీపాత్, శూలం, వజ్రం, అతిగండం, వ్యాఘాతం, పరిఘాపూర్వార్ధం, వైధృతి, ఈ యోగములు అశుభదాయకములు.

కరణములు : భద్ర, (విష్టి) అశుభదాయకము.

విశేషములు : సంక్రమణము, గ్రహణము, విషఘడియలు, రాహుకాలము, యమగండము, అవమా త్రిద్యుస్పృక్, వై-ప్ర వ్య.ప్ర. వేధ, క్రాన్తి మొదలగు దుష్టకాలములందు జనించిన అశుభదాయకము. మరియు యమల జననము, త్రికప్రసవము ప్రసవవైకృతి, సదంతజననము మొదలగు వికృత ప్రసవములు. అశుభదాయకములు.

ఏకనక్షత్రజనన దోషము : తండ్రి, తల్లి, అన్న అక్క వీరల నక్షత్రమందు శిశుజననము అశుభదాయకము గాన యదా శాస్త్రముగా శాన్తిచేయవలెను.

"శాన్తిర్వాపుష్కలాస్యాచ్చేత్తర్హిదోషోనవిద్యతె" అని శాస్త్రముం చెప్పుచున్నవి. గాన శాన్తిఅవసరము.

ఆశ్లేష, జ్యేష్ఠ మూలాది నక్షత్రములయందు కొన్నిపాదములయందు దోషము లేదన్నను ఉగ్రనక్షత్రములగుటచేత తప్పక నవగ్రహశాన్తి, గోముఖ ప్రసవ శాన్తిచేయుట యుక్తముగా భావించవలెను.

**విశేషం : ఉత్తరనక్షత్రమందు జన్మించిన రెండుమాసములను, పుష్యమినక్షత్రమున జన్మించినమూడు మాసములను, చిత్తానక్షత్రమందు జన్మించిన ఆరు మాసములును, పూర్వాషాఢా నక్షత్రమందు జన్మించిన యెనిమిది మాసములను, ఆశ్లేషానక్షత్రమందు జన్మించిన తొమ్మిది మాసములను, జ్యేష్ఠానక్షత్రమందు జన్మించిన పదునైదు మాసములను, మూలానక్షత్రమందు జన్మించిన 8 సంవత్సరములను తండ్రి పుత్రదర్శనము మానివేయవలయును అని కూడా శాస్త్రములు చెప్పుచున్నవి. అందుచే శాస్త్రోక్తముగా నవగ్రహశాన్తి సర్వథా చేయతగియున్నది.**

## జన్మ నక్షత్ర ఫలములు

అశ్వనీ : పూర్ణాయుర్దాయము జనప్రియత్వము సామర్థ్యము, బుద్ధిమత్వము, రాజపూజ్యత భూమిప్రేమ, స్థూల శరీరము, విశాలనేత్రములు దుర్జన సంగం, సాహసం, లుబ్ధత్వం అస్థిరత్వం ఈ మొదలగు గుణములు కలిగియుండును.

భరణి : దీర్ఘాయుష్యం, సౌఖ్యం, సత్యవాదం, భోజనప్రియత్వం, నిద్ర, దీర్ఘలలాటము, రక్తనేత్రములు, వక్ర కేశములు, భోగశరీరం, అస్థిరత్వం శత్రువులను బాధించుట కలిగియుండును.

కృత్తిక : తేజస్సు, బుద్ధి, ఖ్యాతి, బంధుప్రేమ, ధనార్జనం, పాపచింత, మొదలగు గుణములు కలిగియుండును.

రోహిణి : రూపం, సామర్థ్యం, ధనం, నేత్రరోగం, స్వల్పలలాటము కలిగియుండును.

మృగశిర : ఉత్సాహము, పాపభీతి, మాతృభక్తి, ఆయుర్దాయము, వివేకాభావం, శరీరసౌఖ్యము కలిగియుండును.

ఆర్ద్ర : ఆచారము, దర్పం, గర్వం, సామర్థ్యం, పాపచింత, కృతఘ్నత, దీర్ఘాయుష్యము కలిగియుండును.

పునర్వసు : సత్యం, ఉత్సాహం, త్యాగం, వైభవం, సద్బుద్ధి, హాస్యకారిత్వం కలిగియుండును.

పుష్యమి : విజ్ఞానం, తీవ్రక్రోధం, ధైర్యం, అభిమానం, మధురప్రీతి, బంధుప్రేమ, ఆయుర్దాయం, జ్యోతిషజ్ఞానము కలిగి యుండును.

ఆశ్లేష : వక్తృత్వం, రాజపూజ్యత, ప్రతాపం, శత్రుభీతి, స్వామికార్యశ్రద్ధ, కాముకత్వం, కలవారై యుందురు.

మఖ : వినయం, ధనం, విజ్ఞానం, కార్యనైపుణ్యం, బంధుప్రేమ, సుగుణములు, స్వస్త్రీప్రీతి, వశీకరణవాక్, అల్పబుద్ధి, అనారోగ్యం కలిగియుండును.

పూర్వఫల్గుని : ధనము, ధాన్యం, దాతృత్వం, రూపం, అలంకారప్రీతి, జనప్రీతి, గానప్రీతి, అస్థైర్యం, మాతృహాని, కలిగియుండును.

ఉత్తరఫల్గుని : అభిమానము, సామర్థ్యం, ధర్మము, ప్రతాపం, ఉష్ణ శరీరము, స్త్రీవ్యసనం, అల్పసౌఖ్యం, వినయం, విజ్ఞానం, కార్యనిర్వాహణ చాకచక్యము కలిగియుండును.

హస్త : ఖ్యాతి, గాంభీర్యము, బహుపుత్రత్వము, స్త్రీ సంతోషకారిత్వము, ద్విజగురుపూజారతి, కీర్తి, శత్రునాశము సుగుణములు కలిగియుండును.

చిత్త : కాముకత్వము, స్త్రీప్రేమ, భోగం, మృదుభాషణము, జనప్రియత్వం, కామశాస్త్ర విజ్ఞానము, ఔదార్యం కలిగియుండును.

స్వాతి : దాతృత్వము, భాగ్యము, ధైర్యం, విఖ్యాతి, భోగం, దేవద్విజ, గురుపూజారతి, బంధుప్రీతి, స్వాతంత్ర్యం, బుద్ధి, అల్పోదరము కలిగియుండును.

విశాఖ : చిరాయువు, వినయం, ధనం, కార్యనైపుణ్యం, బంధూవశ్యతి, ఋణం, స్పష్టభాషణము, స్త్రీప్రియత్వం, రక్తనేత్రములు కలిగియుండును,

అనూరాధ : స్నేహం, దయా, పరోపకారం, ప్రజ్ఞా, సన్మార్గం, భోగం, అల్పసంతానము, అన్నదానం, ఖ్యాతి, రాజపూజ్యత కలిగియుండును.

జ్యేష్ఠా : నల్లనిదేహం, బహుపుత్రత్వం, స్నేహం, సంతోషం, సత్యం, స్త్రీలోలత, దీర్ఘనాసికా, ప్రతాపంకలిగి యుండును.

మూలా : ధర్మజ్ఞానం, ధనం, చిత్తచాంచల్యము, కామం, దయా, స్త్రీవాల్లభ్యము కలిగియుండును.

పూర్వాషాఢా : బుద్ధి, సూక్ష్మగ్రహణము, ఖ్యాతి, సూక్ష్మాంగుళి, సర్వకార్యానురాగము కలిగియుండును.

ఉత్తరాషాఢా : విజ్ఞానము, అతిధిపూజనము, బహుపుత్రత్వము, సౌభాగ్యం, గుణసంపద, సౌఖ్యం, దయా, వినయం, దీర్ఘనాసిక కలిగియుండును.

శ్రవణము : చిత్రమాల్యసుగంధప్రీతి, స్థూలశరీరం, సౌభాగ్యం, ఉదారస్వభావం, బంధుజనాశ్రయణము, ప్రియకర్త వాచాలకత్వం, విదేశరతి, చాపల్యం, వివేకం కలిగియుండును.

ధనిష్ఠ : ధనాభిలాష, చిరాయుష్యము, సంగీతసాహిత్యాభిలాష, బలం, సాహసం, కార్యకరణ, సామర్ధ్యం, వైద్య ప్రేమ, నిమ్నోన్నతజీవనము కలిగియుండును.

శతభిషము : లోకమాన్యత, బహుసంతానం, బంధూపకృతి, చిరాయుష్యము, శాంతస్వభావం, వ్యవహారజ్ఞానము, వాచాలకత్వము, దీర్ఘనాసిక, సరళస్వభావము కలిగియుండును.

పూర్వాభాద్రా : జ్ఞానము, వినయసంపద, బహుపుత్రవైభవం, దీర్ఘజిహ్వ, కర్ణరోగం, ఉన్నతకార్యాభిలాష, దీర్ఘ దేహము కలిగియుండును.

ఉత్తరాభాద్రా : వృద్ధి, ధైర్యం, నీతి, అలస్యము రోగం, చాపల్యము కలిగియుండును,

రేవతి : సౌభాగ్యం, స్థూలశరీరం, తేజస్సు, రూపం, భోగము, పాండిత్యం, అర్థప్రేమ, అన్నదానము, దీర్ఘాలోచన, కుటుంబము పరకార్యరతి మొదలగు గుణములు కలిగియుండును.

★

## రాహుకాలము

| వారములు. | ఘంటలు మొదలు | ఘంటలు వరకు |
|---|---|---|
| ఆది ... | $4\frac{1}{2}$ | 6 |
| సోమ ... | $7\frac{1}{2}$ | 9 |
| మంగళ ... | 3 | $4\frac{1}{2}$ |
| బుధ ... | 12 | $1\frac{1}{2}$ |
| గురు ... | $1\frac{1}{2}$ | 3 |
| శుక్ర ... | $10\frac{1}{2}$ | 12 |
| శని ... | 9 | $10\frac{1}{2}$ |

సోమోశనిర్భృగుశ్చైవ,
సౌమ్యోజీవః కుజోరవిః ।
ఆదిలోపశ్చతుర్నాద్యః,
రాహుకాలః ప్రకీర్తితః ॥

## యమకంటకకాలము

| వారములు. | ఘంటలు మొదలు. | ఘంటలు వరకు |
|---|---|---|
| ఆది ... | 12 | $1\frac{1}{2}$ |
| సోమ ... | $10\frac{1}{2}$ | 12 |
| మంగళ ... | 9 | $10\frac{1}{2}$ |
| బుధ ... | $7\frac{1}{2}$ | 9 |
| గురు ... | 6 | $7\frac{1}{2}$ |
| శుక్ర ... | 3 | $4\frac{1}{2}$ |
| శని ... | $1\frac{1}{2}$ | 3 |

గురుస్సౌమ్యః కుజస్సోమః,
భానుర్మందశ్చ భార్గవః ।
అన్త్యలోపః చతుర్నాద్యః,
కాలోఽయం యమకంటకః ॥

## గుళికకాలము

| వారములు. | ఘంటలు మొదలు. | ఘంటలు వరకు. |
|---|---|---|
| ఆది ... | 3 | $4\frac{1}{2}$ |
| సోమ ... | $1\frac{1}{2}$ | 3 |
| మంగళ ... | 12 | $1\frac{1}{2}$ |
| బుధ ... | $10\frac{1}{2}$ | 12 |
| గురు ... | 9 | $10\frac{1}{2}$ |
| శుక్ర ... | $7\frac{1}{2}$ | 9 |
| శని ... | 6 | $7\frac{1}{2}$ |

శనిశ్శుక్రో గురుస్సౌమ్యః,
కుజస్సోమోదివాకరః ।
అన్త్యలోప శ్చతుర్నాద్యః,
కాలోయంగుళి కస్స్మృతః ॥

ఉదయం ౬ ఘంటల మొదలు కాలం ౧కి ౧॥ ఘంటవంతున సాయంకాలం ౬ ఘంటలవరకు ౮ కాలములు ప్రతిదినము ఆవారాధిపతి మొదలు రవి కుజ గురు బుధ శుక్ర శని చంద్ర రాహువులు క్రమంగా ౮ కాలములకు అధిపతులు, పాపగ్రహాధిపత్య కాలములు, రాహుకాలము శుభ కార్యములకు మిక్కిలి వర్జింపతగినవి.

## వింధ్యకు దక్షిణదేశమందు వాడబడుచుండెడి వింశోత్తరీదశాన్తర్దశా చక్రము.

| భుక్తులు | సూర్యమహాదశా సం॥౬ | | | భుక్తులు | చన్ద్రమహాదశా సం॥ ౧౦ | | | భుక్తులు | కుజమహాదశా సం॥ ౭ | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | సం. | మా. | ది. | | సం. | మా. | ది. | | సం. | మా. | ది. |
| రవి | ౦ | ౩ | ౧౮ | చన్ద్ర | ౦ | ౧౦ | ౦ | కుజ | ౦ | ౪ | ౨౭ |
| చన్ద్ర | ౦ | ౬ | ౦ | కుజ | ౦ | ౭ | ౦ | రాహు | ౧ | ౦ | ౧౮ |
| కుజ | ౦ | ౪ | ౬ | రాహు | ౧ | ౬ | ౦ | గురు | ౦ | ౧౧ | ౬ |
| రాహు | ౦ | ౧౦ | ౨౪ | గురు | ౧ | ౪ | ౦ | శని | ౧ | ౧ | ౯ |
| గురు | ౦ | ౯ | ౧౮ | శని | ౧ | ౭ | ౦ | బుధ | ౦ | ౧౧ | ౨౭ |
| శని | ౦ | ౧౧ | ౧౨ | బుధ | ౧ | ౫ | ౦ | కేతు | ౦ | ౪ | ౨౭ |
| బుధ | ౦ | ౧౦ | ౬ | కేతు | ౦ | ౭ | ౦ | శుక్ర | ౧ | ౨ | ౦ |
| కేతు | ౦ | ౪ | ౬ | శుక్ర | ౧ | ౮ | ౦ | రవి | ౦ | ౪ | ౬ |
| శుక్ర | ౧ | ౦ | ౦ | రవి | ౦ | ౬ | ౦ | చన్ద్ర | ౦ | ౭ | ౦ |

| భుక్తులు | రాహుమహాదశా సం॥ ౧౮ | | | భుక్తులు | గురుమహాదశా సం॥ ౧౬ | | | భుక్తులు | శనిమహాదశా సం॥ ౧౯ | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | సం. | మా. | ది. | | సం. | మా. | ది. | | సం. | మా. | ది. |
| రాహు | ౨ | ౮ | ౧౨ | గురు | ౨ | ౧ | ౧౮ | శని | ౩ | ౦ | ౩ |
| గురు | ౨ | ౪ | ౨౪ | శని | ౨ | ౬ | ౧౨ | బుధ | ౨ | ౮ | ౯ |
| శని | ౨ | ౧౦ | ౬ | బుధ | ౨ | ౩ | ౬ | కేతు | ౧ | ౧ | ౯ |
| బుధ | ౨ | ౬ | ౧౮ | కేతు | ౦ | ౧౧ | ౬ | శుక్ర | ౩ | ౨ | ౦ |
| కేతు | ౧ | ౦ | ౧౮ | శుక్ర | ౨ | ౮ | ౦ | రవి | ౦ | ౧౧ | ౧౨ |
| శుక్ర | ౩ | ౦ | ౦ | రవి | ౦ | ౯ | ౧౮ | చన్ద్ర | ౧ | ౭ | ౦ |
| రవి | ౦ | ౧౦ | ౨౪ | చన్ద్ర | ౧ | ౪ | ౦ | కుజ | ౧ | ౧ | ౯ |
| చన్ద్ర | ౧ | ౬ | ౦ | కుజ | ౦ | ౧౧ | ౬ | రాహు | ౨ | ౧౦ | ౬ |
| కుజ | ౧ | ౦ | ౧౮ | రాహు | ౨ | ౪ | ౨౪ | గురు | ౨ | ౬ | ౧౨ |

| భుక్తులు | బుధమహాదశా సం॥ ౧౭ | | | భుక్తులు | కేతుమహాదశా సం॥ ౭ | | | భుక్తులు | శుక్రమహాదశా సం॥ ౨౦ | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | సం. | మా. | ది. | | సం. | మా. | ది. | | సం. | మా. | ది. |
| బుధ | ౨ | ౪ | ౨౭ | కేతు | ౦ | ౪ | ౨౭ | శుక్ర | ౩ | ౪ | ౦ |
| కేతు | ౦ | ౧౧ | ౨౭ | శుక్ర | ౧ | ౨ | ౦ | రవి | ౧ | ౦ | ౦ |
| శుక్ర | ౨ | ౧౦ | ౦ | రవి | ౦ | ౪ | ౬ | చన్ద్ర | ౧ | ౮ | ౦ |
| రవి | ౦ | ౧౦ | ౬ | చన్ద్ర | ౦ | ౭ | ౦ | కుజ | ౧ | ౨ | ౦ |
| చన్ద్ర | ౧ | ౫ | ౦ | కుజ | ౦ | ౪ | ౨౭ | రాహు | ౩ | ౦ | ౦ |
| కుజ | ౦ | ౧౧ | ౨౭ | రాహు | ౧ | ౦ | ౧౮ | గురు | ౨ | ౮ | ౦ |
| రాహు | ౨ | ౬ | ౧౮ | గురు | ౦ | ౧౧ | ౬ | శని | ౩ | ౨ | ౦ |
| గురు | ౨ | ౩ | ౬ | శని | ౧ | ౧ | ౯ | బుధ | ౨ | ౧౦ | ౦ |
| శని | ౨ | ౮ | ౯ | బుధ | ౦ | ౧౧ | ౨౭ | కేతు | ౧ | ౨ | ౦ |

# ప్రథమార్తవమున దుష్టమాసాది నిర్ణయము

1 మాసములు: చైత్రము, జ్యేష్ఠము, ఆషాఢము. భాద్రపదము, కార్తీకము, పుష్యము. ఈ ఆరుమాసములు స్త్రీప్రథమ రజస్వలయైన అశుభదాయకము.

2 తిథులు: ప్రతిపత్, చవితి, షష్ఠి, అష్టమి, నవమి, ద్వాదశీ, చతుర్దశీ, పూర్ణిమా, అమావాస్య, అవమాత్రిద్యుష్పృక్, ఈ తిథులు అశుభప్రదములు.

3 నక్షత్రములు: భరణి, కృత్తిక, పునర్వసు, ఆశ్లేష, మఖ, పూ-ఫ॥ పూర్వాషాఢా, పూర్వాభాద్రా, విశాఖా, జ్యేష్ఠ, ఈ నక్షత్రములు అశుభప్రదములు. మరియు భర్తృనక్షత్రము తనకు నైదవతార, భర్తకు అష్టమిచంద్రుడు అశుభప్రదములు.

4 వారములు: ఆదివారము, మంగళవారము, శనివారము, అశుభప్రదములు.

5 యోగములు: విష్కంభము, గండము, అతిగండము, శూలము. వ్యాఘాతము, వజ్రము, పరిఘుపూర్వార్ధము, వ్యతీపాత్ వైధృతి, ఈ యోగములు అశుభప్రదములు.

6 కరణములు: భద్ర (విష్టి) అశుభప్రదము.

7 లగ్నములు: మేషము, సింహము, వృశ్చికము, మకరము, కుంభము, ఈ లగ్నములు అశుభప్రదములు.

8 విశేషములు: సంక్రమణము. గ్రహణము సూర్యోదయకాలము, సూర్యాస్తమయకాలము, అపరాహ్ణము, అర్ధరాత్రి, అపరరాత్రి, వర్జ్యకాలము, రాహుకాలము, యమగండకాలము, నిద్రాసమయము, ఆర్తిసమయము, వ్య, ప్ర, వై, వ్ర, వేధలు, క్రాన్తలు, మొదలగు కాలములు అశుభప్రదములు.

9 వస్త్రములు: నీలవస్త్రము, రక్తవస్త్రము, చిత్రావస్త్రము, జీర్ణవస్త్రము, దిగంబరత్వము అశుభదాయకములు.

10 స్థానములు: పరగృహము, గ్రామాన్తరము, మార్గమధ్యము, అపవిత్రార్థములు అశుభప్రదములు.

11 సంనివేశము: సంమార్జనీ, కాష్ఠము, తృణము, అగ్ని,చేట, కత్తి, హస్తములోధరించియున్న సంనివేశములు అశుభప్రదములు.

12 బిందుఫలము: వస్త్రమునందు ఒకటి రెండు బిందువులు శుభప్రదము అనేకబిందువులు అశుభప్రదములు.
కొందరు బేసిబిందువులు శుభప్రదములు పుత్రప్రదములు సరిబిందువులు రోగప్రదములు పుత్రికాప్రదములు అనియు చెప్పుచున్నారు.

ప్రథమార్తవశుభకాలపు నిర్ణయము : అశ్వనీ, రోహిణీ, మృగశిర, పుష్యమి, ఉత్తర, హస్త, చిత్త, స్వాతీ, విశాఖా, అనూరాధా, మూలా, ఉత్తరాషాడా, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, ఉత్తరాభాద్రా, రేవతి ఈ 17 నక్షత్రములయందును సోమ, బుధ, గురు, శుక్రవారముల యందును, ఈ గ్రహములయొక్క లగ్నములయందును, ఆర్తవ లగ్నమునకు శుభగ్రహములు. 2, 4, 5, 7, 9, 10, 11. ఈ స్థానములయందుండగాను పాపగ్రహములు 3, 6, 11, స్థానములయందుండగాను, చంద్రహోరయందును ప్రథమార్తవము జరిగెనేని సౌఖ్యము సౌభాగ్యము సంతానము, సంపద, ఆయుష్యము, అర్ధలాభము, ఆరోగ్యము ఆనందము ప్రియవాల్లభ్యము యశస్సు మొదలగు శుభఫలములు లభించును.

## రోగులకు పీడాంగజ్ఞానవివరము

| నక్షత్రములు | అంగవిభాగములు | నక్షత్రములు | అంగవిభాగములు | నక్షత్రములు | అంగవిభాగములు |
|---|---|---|---|---|---|
| కృత్తికకు | శిరము | ఉత్తరకు | కంఠము | ఉత్తరాషాఢకు | మోకాళ్లు |
| రోహిణికి | లలాటము | హస్తకు | ఱొమ్ము | శ్రవణమునకు | పిక్కలు |
| మృగశిరకు | భ్రూయుగ్మం | చిత్తకు | చన్నులు | ధనిష్ఠకు | కాళ్లసంధులు |
| ఆర్ద్రకు | నేత్రములు | స్వాతికి | కడుపు | శతభిషమునకు | అరికాలు |
| పునర్వసుకు | నాసికములు | విశాఖకు | నడుము | పూర్వాభాద్రకు | కుడికాలు |
| పుష్యమికి | కర్ణములు | అనూరాధకు | పిరుదులు | ఉత్తరాభాద్రకు | గుల్ఫములు |
| ఆశ్లేషకు | అధరము | జ్యేష్ఠకు | శిశ్నము | రేవతికి | మీగాళ్లు |
| మఖకు | చుబుకము | మూలకు | అండములు | అశ్వినికి | నఖములు |
| పుబ్బకు | చేతి వేళ్లు | పూర్వాషాఢకు | తొడలు | భరణికి | వ్రేళ్లు |

### జ్ఞానప్రదీపికాయామ్

శ్లో॥ శిరోలలాటభ్రూనేత్రనాసికాశ్రుతయో౽ధరః । చుబుకాంగుళిరిత్యేవం కృత్తికాద్యుడవో నవ ।
కంఠవక్షఃస్థలకుచోదరమధ్యనితంబకః । శిశ్నమండోరవః ప్రోక్తా శ్చోత్తరాద్యా నవోడవః ।
జానుజంఘాపాదసంధిః పృష్ఠాన్తఃస్థలగుల్ఫకం । పాదాగ్రనఖరాంగుళ్యో వైశ్వాద్యాశ్చోడవో నవ ॥

## నక్షత్రజనితరోగవృత్తిదినములు

| | | | | | |
|---|---|---|---|---|---|
| అశ్వినీనక్షత్రమున | ౯ | దినములు పీడించును | పూర్వాషాఢానక్షత్రమున | ౧౫ | దినములు పీడించును |
| కృత్తిక | ౯ | ,, | ఉత్తరాషాఢా | ౨౦ | ,, |
| రోహిణి | ౩ | ,, | శ్రవణం | ౧౦ | ,, |
| మృగశిర | ౫ | ,, | ధనిష్ఠ | ౧౫ | ,, |
| పునర్వసూ } పుష్యమీ } | ౭ | ,, | శతభిషము | ౨౦ | ,, |
| ఆశ్లేష | ౯ | ,, | ఉత్తరాభాద్రా | ౩౦ | ,, |
| పుబ్బ | ౨ | ,, | రేవతి | ౧౦ | ,, |
| ఉత్తర | ౫ | ,, | భరణి | } కష్టముపంభవించును | |
| చిత్త | ౪౫ | ,, | ఆర్ద్రా | | |
| స్వాతి | ౬౦ | ,, | మఘ | | |
| విశాఖ | ౨౦ | ,, | హస్త | | |
| అనూరాధ | ౧౫ | ,, | మూల | | |
| జ్యేష్ఠ | ౧౫ | ,, | పూర్వాభాద్రా | | |

ఏ యే నక్షత్రమునందు రోగాప్రదమౌనో ఆ నక్షత్రాధిపతులగు గ్రహములకు జపహోమతర్పణ దానార్చనాదులుచేయగా గ్రహముల శాన్తివలన రోగములు నివర్తించును.

## రోగాంగవిభాగస్థానచక్రము.

| రాశులకు | రోగాంగవిభాగ స్థానములు | గ్రహములకు | రోగాంగవిభాగ స్థానములు |
|---|---|---|---|
| మేషమునకు | శిరము | కుజునకు | శిరము |
| వృషభమునకు | ముఖము | శుక్రునకు | ముఖము |
| మిథునమునకు | భుజము | బుధునకు | మెడ, చేతులు |
| కటకమునకు | కరతలము | చంద్రునకు | రొమ్ము |
| సింహమునకు | రొమ్ము | సూర్యునకు | కడుపు |
| కన్యకు | కుచములు | గురువునకు | నాభిక్రింది చోటు |
| తులకు | కడుపు | శనికి | తొడలు |
| వృశ్చికమునకు | నడుము | రాహువునకు | కాళ్లు |
| ధనుస్సునకు | లోఁదొడలు | | |
| మకరమునకు | అపానద్వారము, లింగము, యోని మొదలగు చోటులు | | |
| కుంభమునకు | తొడలు | | |
| మీనమునకు | పాదములు | | |

శ్లో॥ పృష్ఠోదయక్షేత్ర తచ్ఛత్రేవ్యాధిమోక్షో న జాయతే। వ్యాధిస్థానమిదం ప్రాహుర్మూర్ధ్నివక్త్రే భుజేకరే। వక్షసి స్తనయోఃకుక్షౌకట్యాం మూలే చ మేహనే। ఊరౌ పాదే చ మేషాద్యాః రాశయః పరికీర్తితాః॥ కుజో మూర్ధ్ని ముఖే శుక్రః కంధరాభుజయోర్బుధః। చన్ద్రో వక్షసి కుక్షౌ తు భానుర్నాభేరధో గురుః। ఊరౌ శని రహిః పాదే గ్రహాణాం స్థానమీరితం। ఏతేష్వేవ స్థలేషు స్యాన్నష్టమే తేషు రాశిషు॥

### ఔషధసేవా కాలము

ఔషధసేవ చేయుటకు॥ శుభవారములు,—ఆది - మంగళ - గురు - శుక్ర వారములు.

శుభనక్షత్రములు॥ అశ్వి. మృ. పున. పుష్య. హ. చి. స్వా. అనూ. మూ. శ్ర. ధ. శత. రే.

### తైలాభ్యంగ కాలము

తైలాభ్యంగము॥ శ్లో॥ నిషిద్ధ తిథివారర్క్ష గ్రహణేష్వపి రాత్రిషు। కించిద్గోఘృత సంయుక్తం విప్రపాద రజోన్వితం॥ సార్షపం గంధతైలంచ యత్తైలం పుష్పవాసితం। అన్యద్రవ్యయుతం తైలం న దుష్యతి కదాచన॥ తైలాభ్యంగమునకు వ్రతదినములు శ్రాద్ధదినములు మొదలగువానిని విడిచి సామాన్యశుభదినముల యందు తైలమున ఆవు నెయ్యినిగాని సుగంధాది వస్తువులనుగాని చేర్చి అభ్యంగము చేసుకొనవచ్చును.

### ఆయుష్కర్మ కాలము

క్షౌరమునకు శుభ తిథులు॥ ద్వి-తృ-పం-సప్త-దశ-త్రయో. శుభవారములు॥ సో॥ ౭-బు ౫-గు ౧-శు ౧౧ మాసములు ఆయుర్వృద్ధి యగును. శుభనక్షత్రములు॥ అశ్వి-మృ-పున-పుష్య-హ-చి-స్వా-జ్యే-శ్ర-ధ శత-రే. ప్రాతఃకాలము, భోజనాత్పూర్వము, కూర్పులేక ఉత్తరముఖముగా కూర్చుని, దక్షిణకర్ణము మొదలు క్షౌరము చేసుకొందగినది. కాశ్యాది పుణ్య క్షేత్ర ప్రవేశకాలమందు, రాజాజ్ఞలందు, వివాహ యజ్ఞాది దీక్షల యందు, మృతసూతక ప్రాయశ్చిత్తాదులయందును నిషిద్ధ తిథివారమైనను క్షౌరము చేసుకొనవచ్చును.

## * మరణవిషయమై దుష్ట నక్షత్రములు

మృగశిర - చిత్త - ౬ నెలలు, కృత్తిక - పునర్వసు - ఉత్తర - విశాఖ - ఉత్తరాషాఢా నక్షత్రములకు - ౩ నెలలు, రోహిణి - మఘ నక్షత్రములకు - ౨ నెలలు, ధనిష్ఠ - శతభిషం - పూర్వాభాద్రా - ఉత్తరాభాద్రా - రేవతి నక్షత్రములకు - ౧ నెలలు. పై నక్షత్రములయందు మరణము సంభవించిన యెడల, ఆ యా నక్షత్రమున కేర్పడిన నెలలకాలము ఇంటిని విడువవలెను. శాంతినిచేసి ఇంటిలో తిరిగి చేరవలెను.

* కొందరిమతమున, తల్లిదండ్రుల మరణము, పై నక్షత్రాదులలో గలిగిన, ఇల్లు విడువ బనిలేదు. ఇది దేశాచారము ననుసరించినది.

## ఆశౌచ నిరూపణమ్

### ధర్మశాస్త్రములు

కూటస్థుని దగ్గిరనుంచి యేడుగురు పురుషులవరకు, సపిండులు, తరువాత యేడుగురు పురుషుల వరకు (14) సమానోదకులు. తరువాత యేడుగురు పురుషుల వరకు (21) సగోత్రులు అనియు చెప్పుచున్నవి. మరియు - సాపిండ్యము. పురుష జనన విషయములో సప్తపూరుషము — స్త్రీ జనన విషయములో త్రిపూరుష మనియు చెప్పుచున్నవి. — ఈ సాపిండ్యాదుల ననుసరించియె ఆశౌచము ప్రవర్తించుచున్నది. ఆ॥ చము — జాతా॥ చము — మృతాశౌచము అని రెండు విధములుగా నున్నది.

### జాతాశౌచము

కన్యకాజననమందు : కన్యక సోదరులకు, భిన్నోదర భ్రాతలకు, తండ్రికి, తండ్రిసోదరులకు, తత్పుత్రులకు, పితామహునకు, పితామహసోదరులకు (దశరాత్రా॥ చము) పదిదినములు జాతా॥ చము.

పుత్రజననమందు: తండ్రికి సపిండులగు జ్ఞాతులందరకు పది దినములు జాతా॥ చము.

గర్భస్రావము : 4 మాసమున జరిగిన తండ్రికిమాత్రము స్నానము.
5, 6 మాసములయందు జరిగిన తండ్రికి జ్ఞాతులకు స్నానము.
7, 8, 9 మాసములయందు జరిగిన, అందరకు 10 దినములు ఆ॥ చము.
తల్లికి. 3 మాసమునందు — 3 దినములు ఆ॥ చము.
4 ,, 4 ,, ,,
5 ,, 5 ,, ,,
6 ,, 6 ,, ,,
7 మాసమునందైన సూతికకువలె ఆశౌచము.

సూతికయగు తల్లికి: పురుషప్రసవమునందు 30 ముప్పది దినములు — స్త్రీ ప్రసవమునందు 40 నలుబది దినములు ఆ॥ చము అనంతరము శుద్ధియగును.

10 దినములవరకు — అనిరీక్ష్యత్వాది (చూడకుండుట) రూపమగు ఆ॥ చము.

అనంతరము — అస్పృశ్యత్వ (తాకకుండుట) కర్మానర్హత్వ (కర్మలకు పనికిరాకుండుట) రూపమగు ఆశౌచము.

స్వగృహమునందు కుమార్తె ప్రసవించిన, ఆకుమార్తెయొక్క తల్లితండ్రులకు 3 మూడుదినములు జాతా॥ చము, ఇతరత్ర ప్రసవించిన ఆశౌచములేదు మేనమామ మొదలగువారి గృహములయందు ప్రసవించిన వారలకు ఒకదినము జాతా॥ చము.

జాతాశౌచము అతిక్రమించినయెడల ఆ॥ చము లేదు తండ్రికి స్నానమాత్రము.

### మృతాశౌచము

జననము మొదలు 10 పది దినములలోగా శిశువు మరణించిన తండ్రికి జ్ఞాతులకు అందరకు జాతాశౌచశేషముతో శుద్ధియగును — మృతా॥ చము లేదు.

పది దినములకు పైన 6 ఆరుమాసములకు లోగా శిశువు మరణించిన, తల్లితండ్రులకు సోదరభిన్నోదర భ్రాతల దశరాత్రాశౌచము జ్ఞాతులకుస్నానమాత్రము.

6 ఆరుమాసములకు పైన 3 మూడుసంవత్సరములకు లోగా శిశువు మరణించిన, తల్లితండ్రులకు సోదరభిన్నోదర భ్రాతలకు దశరాత్రా॥ చము, జ్ఞాతులకు బాలమరణమున దినమును. బాలికామరణమున సద్యశ్శౌచము.

3 మూడు సంవత్సరములకు పైన 7 యేడు సంవత్సరములవరకు బాలమరణమునందు తల్లిదండ్రులకు సోదరభిన్నోదర భ్రాతలకు దశరాత్రము, జ్ఞాతులకు త్రిరాత్రము ఆ॥ చము.

ఉపనయనానంతరము వటువు మరణించిన, తల్లిదండ్రులకు భ్రాతలకు అందరు జ్ఞాతులకు దశరాత్రము ఆ॥ చము.

3 మూడు సంవత్సరములకు పైన వివాహములోపల బాలికామరణమునందు తల్లిదండ్రులకు భ్రాతలకు దశరాత్రా॥ చము జ్ఞాతులకు దినము ఆ॥ చము.

## దశరాత్రాశౌచము

జ్ఞాతి (సపిండుని) మరణమునందు జ్ఞాతులకు దశరాత్రా॥ చము.

## త్రిరాత్రాశౌచము

శిశు జననమందును, ఉపనీతుని మరణమందును సమానోదకులకు మూడుదినములు ఆ॥ చము, సగోత్రులకు అహస్సు ఆ॥ చము, అనుపనీతుని మరణమునందు స్నానమాత్రము.

(సపిండుడు సమానోదకుడు సగోత్రుడు మొదట వివరించబడియున్నారు)

ఆశౌచవిషయములో ప్రమాణము.

దశాహేన సపిండానాం శుద్ధిస్స్యాత్తు త్రిరాత్రతః
సమానోదక జాతానాం, గోత్రజానా మహస్స్మృతం.

పుత్రీమరణమునందు — తల్లిదండ్రులకు ప్రత్యక్షమున త్రిరాత్రము — పరోక్షమున పక్షిణీ ($1\frac{1}{2}$ దినము)

తల్లితండ్రుల మరణమునందు — పుత్రికకు ప్రత్యక్షమున త్రిరాత్రము, పరోక్షమున, పక్షిణీ అనూఢకు దశరాత్రము.

దౌహిత్రుని మరణమునందు — మాతామహికి, మాతామహునకు సన్నిధానమున త్రిరాత్రము పరోక్షమున పక్షిణీ అనుపనీత దౌహిత్రుని మరణమున పక్షిణి.

భగినీపుత్ర (తోబుట్టువుకుమారుని) మరణమందు తల్లితోబుట్టువులకు, తల్లిసోదరులకు సన్నిధానమున త్రిరాత్ర పరోక్షమున పక్షిణీ — అనుపనీత మరణమునందు పక్షిణి.

తల్లితోబుట్టువు, మేనమామ, మేనమామభార్యల మరణమునందు భాగినేయునకు సన్నిధానమున త్రిరాత్రం పరోక్షమున పక్షిణి.

పినతల్లి అనూఢ అయిన మేనమామ అనుపనీతుడైన భాగినేయునకు సన్నిధానమున పక్షిణి పరోక్షమున స్నానమాత్రము.

మాతామహి మాతామహులయొక్క మరణమునందు దౌహిత్రునకు సన్నిధానమున త్రిరాత్రము పరోక్షమున పక్షిణి.

అత్త, మామలమరణమందు — అల్లునకు తనభార్యజీవించియున్న సన్నిధానమున త్రిరాత్రము పరోక్షమున పక్షిణి — తన భార్య మరణించియున్న ఒక దినము — సంతానమున్న సన్నిధానమున త్రిరాత్రము — పరోక్షమున పక్షిణీ.

## పక్షిణ్యాశౌచము

వివాహితయగు స్త్రీకి :— 1. తల్లితండ్రి, 2. తల్లితల్లి, 3. మేనమామ, 4. ఆయనకొడుకు, 5. కూతురు, 6. తల్లి తోబుట్టువు, 7. ఆమెకొడుకు 8. కూతురు, 9. తనతోబుట్టువు, 10. ఆమెకొడుకు, 11. కూతురు, 12. తనతోబుట్టినవాడు, 13. ఆయనకొడుకు, 14. కూతురు, 15. తండ్రితోబుట్టువు, 16. ఆమె కొడుకు, 17. కూతురు, 18. తండ్రితోబుట్టినవాడు, 19. ఆయనకొడుకు, 20. కూతురు, 21. కొడుకు కూతురు, 22. కూతురికూతురు, 23. తండ్రితండ్రి, 24. తండ్రి తల్లి.

ఈ పైతెల్పిన 24 మంది యొక్క మరణమునందు వివాహితయగు స్త్రీకి పక్షిణి ఆశౌచము సంభవించును

పురుషునకు :— 1. మేనమామకొడుకు, 2. కూతురు, 3. తల్లితోబుట్టువు కొడుకు, 4. కూతురు, 5. తండ్రితోబుట్టువు కొడుకు, 6. కూతురు 7. తనతోబుట్టువు, 8. ఆమెకొడుకు, 9. కూతురు, 10. తనసోదరుని కూతురు, 11. తండ్రిసోదరునికూతురు, 12. కుమారునికూతురు, 13. కూతురికూతురు.

ఈ పైతెల్పిన 13 మరణమునందు పురుషునకు పక్షిణి ఆశౌచము సంభవించును.

ఈ పక్షిణీ ఆ॥చము వివాహితలగు స్త్రీలయొక్కయు ఉపనీతులగు పురుషులయొక్కయు మరణమునందే సంభవించును. అంతకుపూర్వమైన స్నానముచేతనే శుద్ధియగును. పక్షిణి అనగా ఆశౌచమువిన్న పగలుభాగము. ఆరాత్రిభాగము మరుదినము పగలుభాగము. 3 భాగములుకలసిన పక్షిణి అనబడును. రాత్రివిన్నను ఇటులనే రాత్రి పగలు రాత్రిమూడుభాగములు పక్షిణి అనబడును.

## ఏకదినాశౌచము

సవతికూతురుయొక్క మరణమునందు సవతితల్లికి, సవతితల్లియొక్క మరణమునందు సవతికూతురునకు, ఏకదినము. భిన్నోదరమాతుల మరణమునందు ఒకదినము రాజుయొక్క మరణమునందు సన్నిధానమున ఒకదినము.

## ఏకకాలాశౌచము

రాజుమరణమున పరోక్షమున ఒకకాలము.

## సద్యశ్శౌచము

భార్యాసోదరుని పరోక్షమరణమున అల్లునియొక్కయు తోబుట్టువు భర్తయొక్కయు మరణమున (స్నానమాత్రము.)

## అతిక్రాంతాశౌచము

జననవిషయములో అతిక్రాన్తా॥చములేదు అనిచెప్పబడినది.

మరణవిషయములో దశాహా॥చముకలవారికి 10 దినములు అతిక్రమించిన తరవాతమూడుమాసములవరకు త్రిరాత్రా॥చము, ఆరుమాసములవరకు పక్షిణీ ఆ॥చము సంవత్సరమువరకు ఒకదినము ఆ॥చము సంవత్సరాంతమున స్నానమాత్రము. ఇందులకు ప్రమాణము.

> అత్రిమాసాత్త్రిరాత్రంస్యాదాషణ్మాసాత్పక్షిణీ తతః
> పరమేకాహమావర్షాత్ తతస్స్నానేనశుద్ధ్యతి ఇతి.

త్రిరాత్రా॥చము అతిక్రమించినయడల ఒకదినము ఆ॥చము.

ఏకదినా॥చము అతిక్రమించినయడల స్నానమాత్రం.

పక్షిణ్యా॥చము అతిక్రమించినయడల దశాహమధ్యమందైన ఏకకాలము, అనగా పగలు విన్నపగలు రాత్రి విన్న రాత్రి ఆ॥చము, దశాహానంతరమందైన స్నానమాత్రము.

## ఆశౌచసాంకర్యమునందు

జాతా॥చకాలములో సమానపరిమాణముగల మరియొకజాతా॥చమువచ్చిన అదిపూర్వా॥చశేషముతోడనే శుద్ధియగును.

మృతా॥చకాలములో సమపరిమాణముగల మృతా॥చముకాని జాతా॥చముకాని వచ్చినయడల ఆ రెండును పూర్వా॥చము శేషముతోడనే శుద్ధియగును.

## విశేషము

భర్తకుప్రాప్తించిన ఆ॥చము భార్యకుకూడాలభించును గాన ఆచరించవలెను. భార్యకు ప్రాప్తించిన ఆ॥చము భర్తకు లభించదుగాన భర్త ఆచరించనవసరములేదు.

## ఆశౌచకాలనిర్ణయము

ఋతువు, జననము, మరణము రాత్రికాలమునజరిగిన నిర్ణయమార్గము.

సంధ్యాకాలవ్యతిరిక్తమగు రాత్రిని అనగా త్రియామను, (రాత్రిని) మూడుభాగములుచేసి మొదటి 1–2 భాగములు పూర్వదినమునకు చెందినవిగాను చివరమూడవభాగము పరదినమునకు చెందినదిగాను నిర్ణయింపదగియున్నవి.

ఇతరవిశేషములు ధర్మశాస్త్రములో చూడనగును.

## నక్షత్రశూలలు

శ్లో॥ పూర్వే జ్యేష్ఠాధనిష్ఠే చ శ్రోణాశ్విన్యా చ దక్షిణే। పశ్చిమేపుష్యరోహిణ్యావుత్తరేహస్త ఫల్గునీ
ఏతన్నక్షత్రశూలాసు యాత్రా న పునరాగమః ॥

తా॥ జ్యేష్ఠ ధనిష్ఠ తూర్పుదిక్కునకును, శ్రవణాశ్వినులు దక్షిణదిక్కునకును, పుష్యమిరోహిణులు పశ్చిమదిక్కునకును, హస్త పుబ్బ ఉత్తరలు ఉత్తరదిక్కునకును శూలసంజ్ఞలు గలవి. కనుక ఈ నక్షత్ర శూలలలో ప్రయాణము చేసినవారు తిరిగిరారు అని తాత్పర్యము. వీనికి శాంతులు:

శ్లో॥ నక్షత్రశూలాశాంత్యర్థం దధి తైలం గుడం తథా। పాయసం చ ప్రదాతవ్యం దిక్షు ప్రాగాదిషు క్రమాత్ ॥

తా॥ తూర్పుదిక్కునందు శూలలుగల నక్షత్రములకు పెరుగును, దక్షిణదిక్కునందు శూలలుగల నక్షత్రములకు తైలమును, పశ్చిమదిక్కునందు శూలలుగల నక్షత్రములకు బెల్లమును, ఉత్తరదిక్కునందు శూలలు గల నక్షత్రములకు క్షీరాన్నమును దానము చేయవలెను.

### అమృతాదియోగములు

| నక్షత్రములు. | ఆ | సో | మం | బు | గు | శు | శ |
|---|---|---|---|---|---|---|---|
| అశ్వని | సి | సి | సి | మృ | అ | అ | సి |
| భరణి | ప్ర | సి | సి | సి | సి | సి | సి |
| కృత్తిక | సి | మృ | సి | అ | మృ | సి | అ |
| రోహిణి | సి | అ | అ | సి | మృ | మృ | అ |
| మృగశిర | సి | అ | సి | సి | మృ | సి | సి |
| ఆర్ద్రా | సి | సి | మృ | సి | మృ | సి | సి |
| పునర్వసు | సి | అ | సి | సి | అ | సి | సి |
| పుష్యమి | సి | సి | సి | సి | అ | మృ | సి |
| ఆశ్లేష | సి | సి | సి | సి | సి | మృ | మృ |
| మఖ | మృ | మృ | సి | సి | అ | మృ | అ |
| పూఫ | సి | సి | సి | అ | సి | సి | సి |
| ఉఫ | అ | సి | అ | అ | మృ | సి | మృ |
| హస్త | అ | సి | సి | మృ | సి | అ | మృ |
| చిత్త | సి | ప్ర | సి | సి | సి | సి | మృ |
| స్వాతి | సి | అ | సి | సి | అ | సి | అ |
| విశాఖ | మృ | మృ | మృ | సి | సి | సి | సి |
| అనూరాధ | మృ | సి | సి | సి | సి | సి | సి |
| జ్యేష్ఠ | మృ | సి | సి | సి | ప్ర | మృ | సి |
| మూల | అ | సి | అ | మృ | సి | అ | సి |
| పూషా | సి | ప్ర | సి | అ | సి | ప్ర | సి |
| ఉషా | అ | మృ | ప్ర | అ | సి | సి | సి |
| శ్రవణం | అ | అ | సి | సి | సి | మృ | సి |
| ధనిష్ఠ | మృ | సి | సి | ప్ర | సి | సి | సి |
| శతభిషం | సి | సి | మృ | సి | మృ | సి | అ |
| పూభా | సి | మృ | మృ | అ | సి | సి | మృ |
| ఉభా | అ | సి | అ | సి | సి | సి | సి |
| రేవతి | అ | సి | సి | మృ | సి | అ | ప్ర |

అ. — అమృతయోగము

సి. — సిద్ధయోగము

ప్ర. — ప్రబలారిష్టయోగము

మృ. — మృత్యుయోగము

### తిథిసమీక్ష

శ్లో॥ ద్వితీయా చ తృతీయా చ పంచమీ సప్తమీ తథా।
దశమ్యేకాదశీ చైవ యాత్రాసిద్ధిం త్రయోదశీ ॥
కృష్ణే వా యది వా శుక్లే వర్జనీయా చతుర్దశీ।
పౌర్ణమాస్యామమాయాం చ న గంతవ్యం కదాచన ॥

తా॥ కృష్ణపక్షమునందును, శుక్లపక్షమునందును విదియ, తదియ, పంచమీ, సప్తమీ, దశమీ, ఏకాదశీ, త్రయోదశీ అను యాతిథులు కార్యసిద్ధిని గలిగించును. శుక్లకృష్ణపక్షములయందు చతుర్దశిని విడువవలయును. పూర్ణిమ, అమావాస్యా తిథులలో ఎప్పుడును ప్రయాణము చేయరాదు.

### కాలసమీక్ష

ఉషఃకాలము ప్రయాణమునకు శుభదాయకము.

ఉషఃకాలము అనగా సూర్యోదయమునకు పూర్వ ముహూర్తము, కనుక్యుషఃకాలము ప్రయాణమునకు ముఖ్యతమము అని గర్గమహర్షి మతము.

ప్రయాణము చేయువారు శకునమునుచూచి కార్యసిద్ధిని నిర్ణయించుకుని ప్రయాణము చేయవలయును గాన శుభ శకున కాలమే ప్రయాణకాలము అని బృహస్పతి మతము.

"జగామలంకాం మనసా మనస్వీ" అను హనుమద్యాన న్యాయముచే కార్యసిద్ధిత్వరా భినివేశములుగల మానసిక వేగముకల కాలమే ప్రయాణకాలము అని మాండవ్యమతము.

నమోస్తురామాయ సలక్ష్మణాయ
దేవ్యైచ తస్యైజనకాత్మజాయై
నమోస్తు రుద్రేంద్రయమానిలేభ్యః
నమోస్తు చంద్రార్కమరుద్గణేభ్యః ॥

అని కార్యసిద్ధిసాధక దేవతా ధ్యానకాలమే ప్రయాణ శుభకాలములని సంప్రదాయ వేత్తలు చెప్పుచున్నారు.

# ప్రయాణమునకు ఆనందాదియోగములు

| వారము / యోగములు | ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని | ఫలములు |
|---|---|---|---|---|---|---|---|---|
| ఆనందయోగము | అ | మృ | ఆశ్లేష | హ | అనూ | ఉ_షా | శ | ద్రవ్యలాభము |
| కాలదండయోగము | భ | ఆర్ద్ర | మ | చి | జ్యే | అభి | పూ_భా | విఘ్నము |
| ధూమ్రయోగము | కృ | పున | పూ_ఫ | స్వా | మూ | శ్ర | ఉ_భా | హాని |
| ధాతృయోగము | రో | పు | ఉ | వి | పూ_షా | ధ | రే | కార్యసిద్ధి |
| సౌమ్యయోగము | మృ | ఆ | హ | అనూ | ఉ_షా | శ | అ | సుఖము |
| ధ్వాంక్షయోగము | ఆరు | మ | చి | జ్యే | అభి | పూ_భా | భ | విఘ్నము |
| ధ్వజయోగము | పున | పూ_ఫ | స్వా | మూ | శ్ర | ఉ_భా | కృ | రాజ్యలాభము |
| శ్రీవత్సయోగము | పు | ఉ_ఫ | వి | పూ_షా | ధ | రే | రో | లక్ష్మీప్రదము |
| వజ్రయోగము | ఆ | హ | అనూ | ఉ_షా | శ | అ | మృ | కలహము |
| ముద్గరయోగము | మ | చి | జ్యే | అభి | పూ_భా | భ | ఆరు | మరణము |
| ఛత్రయోగము | పూ_ఫ | స్వా | మూ | శ్ర | ఉ_భా | కృ | పున | రాజ్యలాభము |
| మిత్రయోగము | ఉ_ఫ | వి | పూ_షా | ధ | రే | రో | పు | కార్యసిద్ధి |
| మానసయోగము | హ | అనూ | ఉ_షా | శ | అ | మృ | ఆ | స్త్రీలాభము |
| పద్మయోగము | చి | జ్యే | అభి | పూ_భా | భ | ఆరు | మ | ఐశ్వర్యము |
| లంబయోగము | స్వా | మూ | శ్ర | ఉ_భా | కృ | పున | పూ_ఫ | కార్యహాని |
| ఉత్పాతయోగము | వి | పూ_షా | ధ | రే | రో | పు | ఉ_ఫ | ద్రవ్యనాశనము |
| మృత్యుయోగము | అనూ | ఉ_షా | శ | అ | మృ | ఆ | హ | హాని |
| కాలయోగము | జ్యే | అభి | పూ_భా | భ | ఆరు | మ | చి | కార్యహాని |
| సిద్ధయోగము | మూ | శ్ర | ఉ_భా | కృ | పున | పూ_ఫ | స్వా | కార్యసిద్ధి |
| శుభయోగము | పూ_షా | ధ | రే | రో | పు | ఉ_ఫ | వి | శుభకార్యసిద్ధి |
| అమృతయోగము | ఉ_షా | శ | అ | మృ | ఆ | హ | అనూ | స్త్రీసంతోషము |
| ముసలయోగము | అభి | పూ_భా | భ | ఆరు | మ | చి | జ్యే | భోజనహాని |
| గదాయోగము | శ్ర | ఉ_భా | కృ | పున | పూ_ఫ | స్వా | మూ | అశుభము |
| మాతంగయోగము | ధ | రే | రో | పు | ఉ_ఫ | వి | పూ_షా | స్వర్ణలాభము |
| రాక్షసయోగము | శ | అ | మృ | ఆ | హ | అనూ | ఉ_షా | క్లేశము |
| చరయోగము | పూ_భా | భ | ఆరు | మ | చి | జ్యే | అభి | దుర్వార్తా శ్రవణము |
| స్థిరయోగము | ఉ_భా | కృ | పున | పూ_ఫ | స్వా | మూ | శ్ర | కార్యసిద్ధి |
| వర్ధమానయోగము | రే | రో | పు | ఉ_ఫ | వి | పూ_షా | ధ | అధికలాభము |
| విషయోగము* | కృ | చి | రో | భ | అనూ | శ్ర | రే | |
| | ౫ | ౨ | ౧౫ | ౩ | ౧౩ | ౬ | ౭ | |

* విషయోగమునందలి సంఖ్యలు తిథులు. అమృతాదులయందు లేని యోగములు ఆనందాదులయందు చూడతగినవి. ఈ అమృత ఆనందాదియోగములు దైవజ్ఞవిలాస గ్రంథరీత్యా వ్రాయబడినవి.

## సమ్ముఖచంద్రుని తెలిసికొనుట

శ్లో॥ మేషే మృగేంద్రే ధనుషీందు రైంద్ర్యాం వృషేచ కన్యామృగయో రవాచ్యామ్
కుంభే తులాయాం మిథునే ప్రతీచ్యాం మీనాళి కర్కాటకరాశి షూత్తరే॥

ఫలం॥ అర్థలాభం మహాసౌఖ్యం కురుతే సంముఖశ్శశీ।
సవ్యపార్శ్వే ద్రవ్యలాభం వామే తు ధననాశనమ్।
పృష్ఠభాగే సదా దుఃఖం కరోత్యేవ న సంశయః॥

మేష, సింహ, ధనుస్సులకు — తూర్పుదిక్కు
వృషభ, కన్యా, మకరములకు — దక్షిణదిక్కు
మిథున, తులా, కుంభములకు — పశ్చిమదిక్కు
కర్కాటక, వృశ్చిక, మీనములకు — ఉత్తరదిక్కు

స్థానములగుచున్నవి. కనుక తమజన్మరాశుల దిక్కును తెలుసుకొని ఆదిక్కుకు ఎదురుగానున్న రాశులయందు చంద్రుడుండగా శుభకార్యములు చేసేయడల అర్థలాభము, మహాసౌఖ్యము లభించును. జన్మరాశిదిక్కునకు కుడిప్రక్క దిక్కునగలరాశులయందు చంద్రుడుండగా శుభకార్యములొనరించిన ద్రవ్యలాభము కలుగును. ఎడమప్రక్క దిక్కునగల రాశులయందు చంద్రుడుండగా శుభకార్యము లాచరించిన ధననాశము కలుగును. పృష్ఠభాగమునకలరాశులయందు చంద్రుడుండగా శుభకార్యములాచరించిన ఎల్లప్పుడు దుఃఖము కలుగును.

## ప్రయాణమున యోగినీ, దిక్శూలలు

| యోగిని. | | | దిక్శూలలు. | |
|---|---|---|---|---|
| దిక్కులు. | శుక్లతిథులు. | కృష్ణ తిథులు. | తిథులు. | వారములు. |
| తూర్పు | ౧, ౧౧ | ౬ | ౧, ౬ | సో, శ |
| ఆగ్నేయం | ౩, ౧౩ | ౮ | ౩, ౧౧ | గు, శ |
| దక్షిణం | ౫, ౧౫ | ౧౦ | ౫, ౧౩ | గు |
| నైఋతి | ౪, ౧౪ | ౯ | ౪, ౧౨ | సో, శు |
| పశ్చిమం | ౬ | ౧, ౧౧ | ౬, ౧౪ | ఆ, శు |
| వాయవ్యం | ౭ | ౨, ౧౨ | ౭, ౧౫ | ఆ, మం |
| ఉత్తరం | ౨, ౧౨ | ౭ | ౨, ౧౦ | మం, బు |
| ఈశాన్యం | ౮ | ౩, ౧౩ | ౮, ౩౦ | బు |
| ఆకాశం | ౯ | ౪, ౧౪ | | |
| భూమి | ౧౦ | ౫, ౩౦ | యోగినిదిక్శూలలుండు దిక్కుల లో ప్రయాణమును చేయకూడదు. | |

సోమ శనివారములు ౮ ఘడియలపైన, మంగళ బుధవారములు ౧౨ ఘడియలపైన, ఆది శుక్రవారములు ౧౫ ఘడియలపైన, గురువారము ౨౨ ఘడియలపైన వారశూల దోషములేదు.

ప్రయాణయోగ్యతిథులు॥ ద్వితీయ, తృతీయ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి, కృష్ణపాడ్యమి.

వారములు॥ తూర్పునకు_మంగళవారము, దక్షిణమునకు_సోమ శనివారములు, పశ్చిమమునకు_బుధ గురువారములు, ఉత్తరమునకు_ఆది శుక్రవారములు శుభములు.

శుభనక్షత్రములు॥ అశ్వనీ, మృగశిర, పుష్య, హస్త, అనూరాధా, మూల, శ్రవణ, ధనిష్ఠ, రేవతులు.

శుభలగ్నములు॥ మేష, వృషభ, కటక, తుల, ధనుస్సు, మకర, మీనములు.

గౌరీపంచాంగము. కాలము ౧-కి ౩౻ ఘడియ- పగటిముహూర్తములు ౮ కి

| కాలం | ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|---|
| ౩౻ | ఉద్యోగం | అమృతం | రోగం | విషం | ఉద్యోగం | రోగం | విషం |
| ౭౺ | లాభం | విషం | ఉద్యోగం | అమృతం | విషం | జ్వరం | అమృతం |
| ౧౧౹ | విషం | ఉద్యోగం | జ్వరం | శుభం | జ్వరం | అమృతం | జ్వరం |
| ౧౫ | అమృతం | లాభం | లాభం | ఉద్యోగం | లాభం | కలహం | ఉద్యోగం |
| ౧౮౻ | శుభం | జ్వరం | అమృతం | రోగం | అమృతం | లాభం | శుభం |
| ౨౨౺ | ధనం | అమృతం | ఉద్యోగం | శుభం | విషం | సుఖం | లాభం |
| ౨౬౹ | అమృతం | లాభం | విషం | ధనం | కలహం | ధనం | ధనం |
| ౩౦ | విషం | ధనం | లాభం | అమృతం | జ్వరం | అమృతం | లాభం |

రాత్రి ముహూర్తములు ౮ కి

| కాలం | ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|---|
| ౩౻ | శుభం | రోగం | జ్వరం | లాభం | శుభం | అమృతం | విషం |
| ౭౺ | అమృతం | లాభం | ఉద్యోగం | రోగం | రోగం | జ్వరం | ఉద్యోగం |
| ౧౧౹ | జ్వరం | ఉద్యోగం | కలహం | విషం | కలహం | కలహం | శుభం |
| ౧౫ | రోగం | ధనం | లాభం | ఉద్యోగం | లాభం | లాభం | అమృతం |
| ౧౮౻ | కలహం | రోగం | రోగం | శుభం | ఉద్యోగం | శుభం | కలహం |
| ౨౨౺ | లాభం | అమృతం | లాభం | లాభం | జ్వరం | ధనం | రోగం |
| ౨౬౹ | ఉద్యోగం | విషం | ఉద్యోగం | ధనం | లాభం | అమృతం | అమృతం |
| ౩౦ | జ్వరం | జ్వరం | ధనం | లాభం | ఉద్యోగం | విషం | లాభం |

శ్లోకం॥ న తిథిర్న చ నక్షత్రం న యోగం కరణం తథా । న హోరా యోగినీ చక్రం న లగ్నం న తమోగుణః॥ వ్యతీపాతే చ సఙ్క్రాన్తౌ భద్రాయామశుభే దినే । దేవదేవార్చనం కృత్వా సర్వత్ర విజయీభవేత్॥

## పురశ్శుక్రదోషములు

గర్భిణీస్త్రీ, శిశుసహితస్త్రీ, నూతనవధువు వీరలు శుక్రుడు, తూర్పుదిక్కున నున్నప్పుడు పశ్చిమ దిక్కునుండి వాయవ్యదిక్కునకు, ఉత్తరమునకు, ఈశాన్యమునకు తూర్పు దిక్కునకు ప్రయాణము చేయకూడదు. పశ్చిమదిక్కున శుక్రుడున్నప్పుడు తూర్పుదిక్కునుండి ఆగ్నేయము. దక్షిణము, నైఋతి, పశ్చిమములకు ప్రయాణముచేయకూడదు. ఏకగ్రామమందు ఈదోషములేదు. దుర్భిక్ష, రాజవిడ్వర, వివాహ తీర్థయాత్రలలో ఈదోషము వర్తింపదు.

## శు భ శ కు న ము లు

సువాసినీ, వేశ్య, ఇద్దరుబ్రాహ్మణులు, దండధరుడగు శూద్రుడు, మంగళవాద్యము, ఫలములు, పుష్పములు, ఛత్రము, చామరము, అశ్వము, ఏనుగు, పూర్ణజలకుంభము, చెఱకు, అన్నము, పాలు, పెరుగు, మాంసము, పొగలేనిఅగ్ని, తేనె, చలువవస్త్రములు, అక్షతలు, వీణ, మద్దెల, శంఖము, వధూవరులు, ఘంటానాదము, జయశబ్దము, మంగళవస్తువులు, అభిముఖముగావచ్చినమృదుశీతలవాతము, అనుకూలమగుపశ్చాద్వాతము. కోడి కుక్క, నక్క మొదలగువాని వామగమనము, మొదలగునవి శుభశకునములు శుభఫలములను ఇచ్చును.

## అ శు భ శ కు న ము లు

ఒంటి బ్రాహ్మణుడు, విధవ, కాషాయవస్త్రధారీ, కట్టెలుమోపు, పాము, క్రొత్తకుండ, నూనెకుండ, బిచ్చగాడు, కుంటికుక్క, ముక్కులేనివాడు, రోగి, అంధుడు, కుంటివాడు, రజస్వలా, ఒంటితుమ్ము, సకిలించుట వస్త్రాదికముజారిపడుట, దురుక్తులు వినుట, భుజించిపొమ్మనుట, నేను కూడా వచ్చెదననుట ఈ పూటవద్దనుట, ప్రధానవస్తువులు మరచుట, వెతికిన దొరకకపోవుట, ఎదురుదెబ్బ తగులుట ఈ మొదలగునవి అశుభశకునములు అశుభఫలములను ఇచ్చును

## ఉ ప శ్రు తి

తాను ప్రయాణముచేయు సమయమున ఇతరులు వారివారిసంభాషణ సందర్భము ననుసరించి, నీకు జయమే, అనిగాని లాభమే, అనిగాని సిద్ధమే, అనిగాని శుభమే అనిగాని, ఆనందమే అనిగాని, తుమ్మాటికి శుభము, అనిగాని పలుకుట ప్రశస్తమైనది. ఇటులనే ఉపశ్రుతులను అనుకూలముగా గమనించి చేయనగును.

## అ ప శ్రు తి

తాను ప్రయాణముచేయు సమయమున ఇతరులు వారి వారి సంభాషణ సందర్భము ననుసరించి నాశనమే అనిగాని, క్షౌరమే అనిగాని, ప్రాణాంతకమే, అనిగాని, గంగలోదూకు, అనిగాని తనకు వ్యతిరేకము లగు వచనములను వినుట, అపశ్రుతి అట్టి సమయమున ప్రయాణము చేయగూడదు.

## సు స్వ ప్న ము లు

మేడలు, పర్వతములు, ఫలవృక్షములు, రథము, గుఱ్ఱము, ఏనుగులను చూచుట, ఎక్కుట ప్రభువు బంగారము, ఎద్దు, ఆవు, పండ్లు, పూలు, గోక్షీరము, గోఘృతము, కన్య, వేశ్య, రత్నములు ముత్యములు, శంఖము, దేవతావిగ్రహములు, చందనము, పుణ్యస్థలములనుచూచుట, పాలు, పెరుగు, నెయ్యి, తేనె, భక్ష్యములను భక్షించుట పీతాంబరమును ధరించుట, ఆభరణములుధరించుట, జయములనుపొందుట ఈ మొదలగు స్వప్నములు, శుభ స్వప్నములు_శుభఫలమునిచ్చును

## దు స్వ ప్న ము లు

సర్పము, దున్నపోతు, నూనె, ఆముదము, బురదలోదిగుట, సముద్రములోదిగుట, బండినుంచిపడుట మృతవార్తవినుట, ప్రలాపముచేయుట, ఖైదుపడుట వైద్యునిచూచుట, విధవనుచూచుట, క్షౌరముచేయుంచు కొనుట, మండ్లపొదలోపడుట. తనగొంతుకు ఉరివేయుట, తనచేతిలోని ఫలములను ఇతరులు లాగికొనుట తనను కొట్టుట, గాడిదను ఎక్కుట, దున్నపోతును ఎక్కుట, కాకినిచూచుట, ఈ మొదలగు స్వప్నములు దుస్వప్న ములు దుష్ఫలముల నిచ్చును.

## అ శు భ శ కు నా ది శా న్తి

అశుభశకునము, అపశ్రుతి, దుస్వప్నము జరిగినవెంటనే వెనుకకు తిరిగివచ్చి కరపాదములను కడుగు కొని గండూషముచేసి (పుక్కిలించి ఉమ్మివేయుట) నేత్రములను జలముచే తుడుచుకొని సుఖాసీనుడై హృదయ కమలమునందు విషయాంతరములను తొలగించి తదేకధ్యానముతో శ్రీ శ్రీనివాస వరదైవమును అయిదునిమిషములు ధ్యానించవలెను. ఆదోషములు తొలగిపోవును. శుభఫలములు సంభవించును.

# గౌళిపతన (బల్లిపాటు) ఫలములు

| స్థానములు | ఫలములు |
| --- | --- |
| చెవిమీద | దుర్వార్తవినుట |
| కనుబొమలమీద | ధనలాభము |
| కనుబొమలమధ్య | కలహసూచకము, దైవిక-భయము |
| కుడికన్నున | పరాజయము |
| ఎడమకన్నున | అవమానము |
| ముక్కుమీద | కార్యహాని |
| ముక్కుకొనయందు | పరాజయము |
| ముక్కుప్రక్కన | మిత్రలాభము |
| మీసముమీద | అధికారలాభము |
| పైపెదవిమీద | భూలాభము |
| క్రిందిపెదవిమీద | సుభోజనము |
| నాలుకయందు | విద్యాలాభము |
| గడ్డముమీద | అపమృత్యువు |
| గండస్థలములమీద | భూమినష్టము |
| గడ్డము వెంట్రుకలమీద | కారాగృహప్రాప్తి |
| వెనుక మెడయందు | మరణభయము |
| ముందువైపు కంఠమందు | బుద్ధినాశనము, ఆత్మ-హత్య, భయము |
| గొంతురొముకమీద | ఉభయసంకటములు |
| రొమ్మున | జయము |
| గుండెలోన | ఆధైర్యము |
| పైకడుపున | పుత్రలాభము |
| బొడ్డున | భయము |
| బొడ్డునకుదిగువున | రోగము |
| కడుపుప్రక్కన | ఆరోగ్యము |
| భుజములయందు | సహాయము |
| రెట్టలయందు | యత్నకార్యభంగము |
| అరచేతియందు | ద్రవ్యలాభము |
| మోచేతియందు | సహాయనాశము |
| మణిబంధమున | గర్వభంగము |
| గోళ్లయందు | జంతుభయము |
| చంకలో | ప్రేతభయము |
| వెన్నున | శత్రుభయము |
| వెన్నుఎముకయందు | పిశాచభయము |
| నడుమువెనుక | వస్త్రలాభము |
| పిరుదున | శయ్యాలాభము |
| తొడవెనుక | విషభయము |
| ముందొడమీద | సుఖము |
| స్త్రీకి తొడమీద | వ్యభిచారము |
| తొడ మొదట | బలహీనము |
| శిశ్నమందు | సంతానము |
| శిశ్నాగ్రమున | దాంపత్యభంగము |
| శిశ్నరోమములందు | దేశభ్రమణము |
| వృషణములయందు ను దానికిదిగువను | చోరత్వము |
| గుదమందు | ఆయుధభయము |
| మోకాలియందు | వాహనలాభము |
| మోకాలిసంధియందు | వాహనభ్రంశము |
| మోకాలిక్రింద | వాతరోగము |
| మోకాలిక్రింద-నరములయందు | రోగమూలా-ధనవ్యయము |
| పిక్కలయందు | కార్యానుకూలము |
| మోకాలి క్రింది రొముకమీద | వ్యాపార లాభము |
| పాదములరొముకమీద | కార్యహాని |
| పాదసంధియందు | రోగము |
| పాదములవెనుక | కారాగృహప్రవేశము |
| పాదమున | ప్రయాణము |
| వ్రేళ్ళయందు | రోగము |
| అరికాలియందు | రాజ్యలాభము |

# గౌళి పతన (బల్లి పాటు) ఫలములు

| స్థానములు | ఫలములు | స్థానములు | ఫలములు |
|---|---|---|---|
| తలమీద బ్రహ్మరంధ్రమునకు వెనుక బల్లి పడిన | లక్ష్మీకరము | జుట్టుమీద | కష్టము |
| | | జడమీద | పతికి మృత్యువు |
| నడినెత్తిమీద | రోగము | ముచ్చిలిగుంటలో | భారము మోయుట |
| కుడినెత్తిమీద | సోదరునికి భయము | పాదమందు | కల్యాణము |
| నెత్తి వెనుక | తమ్మునికరిష్టము | గండస్థలమందు పురుషులకు | బంధువులువత్తురు |
| బ్రహ్మరంధ్రమునకు ముందు | మేనమామకు చేటు | ,, స్త్రీలకు | అశుభము |
| బ్రహ్మరంధ్రమున | మృత్యుభయము | స్త్రీలకు చెవిదగ్గర చెంప మీద | శుభము |
| ముఖమునకు యెగువ | ధనలాభము | | |
| ముంగురులమీద | హాని | తలముసుకుల మీద స్త్రీకైతే | కీడు సంభవించును వైధవ్యసూచకం |
| కేశాంతమందు | అనాయాసమరణము | | |

## బల్లిపలుకులు, నక్కఅరుపు, తుమ్ము వీట్ల ఫలములు

| దిక్కులు | ఆది వారము | సోమ వారము | మంగళ వారము | బుధ వారము | గురు వారము | శుక్ర వారము | శనివారము |
|---|---|---|---|---|---|---|---|
| తూర్పు | భయము | ధనలాభం | సంపద | సంతోషము | అశుభం | శుభవార్త | శుభవార్త |
| ఆగ్నేయం | మృతివార్త | కలహము | బంధులాభం | ధనలాభం | బంధుసన్మానం | అలంకారం | గంధలాభం |
| దక్షిణం | సుఖము | ద్వేషము | సుఖవార్త | వ్యాధి | ధనలాభం | బంధుదర్శనం | రాజదర్శనం |
| నైఋతి | బంధుదర్శనం | హానివార్త | శత్రుభయం | బంధుహాని | సర్వార్థసిద్ధి | శుభవార్త | రోగప్రాప్తి |
| పశ్చిమం | కలహము | రాజసన్మానం | అనుకూలం | భయం | నష్టము | సంతోషము | నూతనవస్త్రలాభము |
| వాయవ్యం | వస్త్రలాభము | అమంగళం | దూరదేశవార్త | అర్థనాశనం | శుభవార్త | గృహచ్ఛిద్రం | నవస్త్రీరతి |
| ఉత్తరం | కలహము | వస్త్రలాభము | శత్రుభయం | సుఖము | కార్యహాని | కలహం | ప్రియవార్త |
| ఈశాన్యం | లాభవార్త | శుభవార్త | వాహనారోహణం | కార్యభంగం | భోజనసుఖం | శత్రుభయం | చోరాగమనం |
| ఊర్ధ్వం | జయము | హానివార్త | యాత్ర | శుభవార్త | కలహము | వస్త్రలాభం | కార్యహాని |
| అధోదిక్కు | కార్యసిద్ధి | ఐశ్వర్యప్రాప్తి | విశేషధనలాభం | ఐశ్వర్యప్రాప్తి | కలహము | నూతకస్నానం | సకలకార్యసిద్ధి |

## స్వర విశేష ఫలములు

మానవునకు వామనాసాపుటమున ఇడా నాడియు, దక్షిణనాసాపుటమున పింగళనాడియు కలవు. అందుచే వామనాసాపుటమున వచ్చు వాయువు చంద్రస్వరమనియు చంద్రనాడి యనియు, దక్షిణనాసాపుటమునవచ్చు వాయువు సూర్యనాడియనియు సూర్యస్వరమనియు చెప్పుచున్నారు. చంద్రనాడీ సంచార కాలము; యుద్ధం, వ్యాపారం, దాంపత్యసుఖం, రాజదర్శనం మొదలగు కార్యములకు శుభదాయకము, సూర్యనాడీ సంచారకాలము : భూషణధారణం, వివాహం, వ్యవసాయం మొదలగు కార్యములకు శుభదాయకము. యేనాడి సంచరించునో ఆకార్యసిద్ధికై ఆపాదమును ప్రారంభముచేయవలెను. అందుచే శుభము.

## అంగస్ఫురణము

శిరసి_భూలాభః. లలాటే_స్థానవృద్ధిః. భ్రూమధ్యే_ప్రియజనసమాగమః. నాసాక్షిమధ్యే_సహాయలాభః. నేత్రాగ్రే_ఇష్టవస్తుప్రాప్తౌ కాలవిళంబః. నేత్రాంతే_ధనలాభః. నేత్రాధోభాగే_యుద్ధేజయః. నాసికాయాం_ప్రీతిస్సుఖం చ. గండస్థలే_స్త్రీలాభః. కర్ణే_ప్రియవార్తాశ్రవణం. ఓష్ఠయోః_ఇష్టవస్తుభోజనప్రాప్తిః. కంఠే_భోగః. అంసే_భోగవృద్ధిః. భుజయోః_మిత్రలాభః. హస్తయోః_ధనలాభః వక్షసి_విజయః. స్తనయోః_ప్రియవస్తులాభః. హృదయే_దుఃఖం. ఆంత్రే_ధనప్రాప్తిః. నాభ్యాం_స్థానభ్రంశః. నాభేరధఃప్రదేశే స్త్రీలాభః. పార్శ్వయోః_ఆనందః. పృష్ఠే_పరాజయః. కట్యాం_సంతోషః బలంచ. కట్యధోభాగే_వాహనప్రాప్తిః_శిశ్నే, యోనౌ_సంతానప్రాప్తిః. ఊర్వోః పృష్ఠభాగే_దోషః. ఊర్వోః పురోభాగే_సహాయలాభః. జాన్వోః_శత్రుసంధిః. జంఘయోః_నష్టం. పాదయోః_స్థానలాభః. పాదాగ్రయోః_లాభసహిత ప్రయాణం_

ఈ అంగస్ఫురణము పురుషులకు కుడిపార్శ్వమున, స్త్రీలకు యెడమపార్శ్వమున కలిగినేని మిక్కిలి శుభము. పురుషులకు యెడమపార్శ్వమున, స్త్రీలకు కుడిపార్శ్వమున కలిగినేని అశుభము కలుగును. అశుభ ఫలములకు సువర్ణదానము చేయతగినది.

## వాస్తుపురుష లక్షణము

భాద్రపదాశ్వయుజ కార్తిక మాసములయందు పూర్వశిరస్సుగాను, మార్గశిర పుష్య మాఘమాసములయందు యామ్యశిరస్సుగాను, ఫాల్గుణ చైత్రవైశాఖమాసములయందు పశ్చిమ శిరస్సుగాను, జ్యేష్ఠాషాఢ శ్రావణమాసములయందు ఉత్తర శిరస్సుగాను వాస్తుపురుషుడు వామహస్తమును తలక్రిందనుంచుకొని పవళించి యుండును. గనుక ఆతనిదృష్టి ప్రచారదిశలయందును పాదములుండుదిక్కునను గృహములను కట్టరాదు.

## దేవాలయారంభము

ఉత్తరాయణము — చైత్ర, వైశాఖ, జ్యేష్ఠ, ఫాల్గుణమాసములు ఉత్తమము — శ్రావణ కార్తీక మాసములు మధ్యమము — శుక్లపక్షము ఉత్తమము, అన్త్య పంచకమును వదలిన కృష్ణపక్షము మంచిది. సోమ, బుధ, గురు, శుక్ర వారములు ప్రశస్తము — రోహిణి, పునర్వసు, ఉత్తర, హస్త, స్వాతీ, అనూరాధా, శ్రవణము, శతభిషము ఈ నక్షత్రములు ఉత్తమములు, స్థిరలగ్నము ముఖ్యము — పాపులు 3-6-11 రాశులయందును శుభులు కేంద్ర త్రికోణములయందును ఉండగా స్థిరలగ్నమున ప్రారంభించుట ఉత మోత్తమము.

## దేవాలయప్రతిష్ఠా

ఉత్తరాయణము — చైత్రము, వైశాఖము, జ్యేష్ఠము, ఫాల్గుణ మాసములు ఉత్తమము — శ్రావణ, ఆశ్వయుజ కార్తీక మాసములు మధ్యమము, మార్గశీర్ష, మాఘమాసములు పనికిరానివి. అశ్వనీ, రోహిణి, పునర్వసు, పుష్యమి, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూరాధా, శ్రవణము ఈ పది నక్షత్రములు, శుక్లపక్షము—సోమ, బుధ, గురు, శుక్ర వారములు ప్రశస్తములు. స్థిరలగ్నము ఉత్తమము చరలగ్నము పనికిరాదు — శుభులు కేంద్ర త్రికోణములయందును, పాపులు త్రిషడాయములయందును ఉండగా స్థిరలగ్నమున దేవాలయమునందు పరమేశ్వరార్చారూపమును ప్రతిష్ఠించుట ఉత్తమోత్తమము.

# కూప వాపీ నిర్మాణము

శ్లో॥ చక్రాన్వర్త్యధిభాత్రిభంతు విలిఖేత్త ద్వచ్చపూ ర్వాదిషు, త్వేవంసంగణితెఒతి శ్శీఘజలదం, తన్నిర్జలం మధ్యమం
నీరాభావ జలాధికా మృతజల క్షారోద నీరా న్వితం మధ్యంస్యాద్విధుభాత్ఫలం భవతి కూపస్యవాప్యాశ్చహి ॥

తా॥ వర్తులముగా కూపచక్రమును, చతురశ్రముగా వాపీ (దిగుడుబావి) చక్రమును లిఖించి ఆచక్రముల మధ్యమునందు రోహిణ్యాది మూడునక్షత్రములను, ప్రాక్, ఆగ్నేయాది క్రమముగా దిక్కులయందు దిక్కునకు మూడు నక్షత్రములచొప్పున 27 నక్షత్రములను యెనిమిది దిక్కులయందును లిఖించి సుముహూర్తకాలిక నక్షత్ర మేదిక్కునగల నక్షత్రములలో చేరియున్నదో తెలుసుకొని ఈ దిగువ వ్రాసిన విధముగా ఆ నక్షత్రఫలములను తెలియవలయును.

యెట నగా కూప చక్రములో

| | | |
|---|---|---|
| మధ్యమునగల రోహిణి, మృగశిర, ఆర్ద్రలకు | = | అతిశ్శీఘ్రముగా జలము లభించును. |
| తూర్పునగల పైమూడు నక్షత్రములకు | = | జలాభావము. |
| ఆగ్నేయమునగల పైమూడు నక్షత్రములకు | = | మధ్యమ జలము. |
| దక్షిణమునగల పైమూడు నక్షత్రములకు | = | జలాభావము |
| నైరుతిమూలగల పైమూడు నక్షత్రములకు | = | జలాధిక్యము. |
| పడమరగల పైమూడు నక్షత్రములకు | = | మధురజలము. |
| వాయవ్యమునగల పైమూడు నక్షత్రములకు | = | క్షారోదకము. |
| ఉత్తరమునగల పైమూడు నక్షత్రములకు | = | జలయోగము. |
| ఈశాన్యమునగల పైమూడు నక్షత్రములకు, పూర్వాభాద్రా, ఉత్తరాభాద్రా రేవతులకు | = | మధ్యమజలము. |

ఇట్లుగా ఆయా నక్షత్రములకు ఫలమును తెలియవలెను. వాపీచక్రముయొక్క ఫలములుకూడా ఇట్లుగానే తెలియవలెను.

పరమార్థము :

రోహిణి, మృగశిర, ఉత్తరాషాఢా ఈ మూడునక్షత్రములు కూప, వాపీ నిర్మాణమునకు అతిప్రశస్తములుగు నక్షత్రములుగా తెలియుదగియున్నవి.

# గృహారంభము

ఉత్తరాయణము—చైత్రము, వైశాఖము, కార్తికము, మాఘము. ఈ మాసములు—శుక్లపక్షమున 2, 3, 5, 7, 10, 13 తిథులు ప్రశస్తము, కృష్ణపక్షమున చివర పంచకము పనికిరాదు. మిగతా 1, 2, 3, 5, తిథులు పనికి వచ్చును—అవమా, త్రిద్యుస్పృక్ మొదలగు దుష్ట తిథులు మంచివికావు—రోహిణీ, మృగశిర, ఉత్తర, హస్త, చిత్త, జ్యేష్ఠ, ఉత్తరాషాఢా, శ్రవణం ఈ నక్షత్రములు ప్రశస్తములు. అశ్విని, పుష్యమి, స్వాతీ, అనూరాధా, శతభిషం, ఉత్తరాభాద్రా, రేవతి, ఈ ఏడు నక్షత్రములు మధ్యమములు — ఇతర నక్షత్రములు మంచివికానేరవు — బుధ, గురు, శుక్రవారములు పూర్ణేందువారము ప్రశస్తము — పరిఘ, వైధృతి, వ్యతీపాత్, గండం, అతిగండం, వ్యాఘాతం ఈ యోగములు మంచివికావు — భద్రకరణము మంచిదికాదు — స్థిరలగ్నము, ద్విస్వభావ లగ్నములు మంచివి.

వృషభలగ్నము ప్రశస్తమైనది—అష్టమశుద్ధి ఉండవలెను—కేంద్ర త్రికోణములయందు పాపులు ఉండకూడదు.

శుభగ్రహములు కేంద్ర త్రికోణములయందున్నను పాపులు 3, 6, 11 రాశులయందున్నను శుభప్రదము — గురు శుక్రులయొక్క మౌఢ్యము, బాల్యము, వార్ధక్యము, చాతుర్మాస్యకాలము, శూన్యమాసము మంచివికావు.

## గృహప్రవేశము

ఉత్తరాయణము — మాఘ, ఫాల్గుణ, వైశాఖ జ్యేష్ఠమాసములు ప్రశస్తము. కుంభమాసము మంచిదికాదు, శుక్లపక్షము 2-3-5-7-10-13 తిథులు కృష్ణపక్షమున చివరపంచకముగాక 1-2-3-5 తిథులు మంచివి, అవమా త్రిద్యుస్పృక్ మొదలగు దుష్టతిథులు పనికిరావు — బుధ, గురు, శుక్రవారములు పూర్ణేందువారము మంచివి — రోహిణి, మృగశిర, ఉత్తర, చిత్త, అనూరాధా, ఉత్తరాషాఢా, శతభిషం, ఉత్తరాభాద్రా, రేవతి, ఈ నక్షత్రములు ప్రశస్తములు — అశ్వని, పునర్వసు, హస్త, స్వాతీ, శ్రవణం ఈ నక్షత్రములయందు గృహమున ప్రవేశించిన గృహము కొలది కాలములోనే అన్యాక్రాంతమగును — శేషించిన నక్షత్రములు మంచివి కానేరవు — పరిఘాది యోగములు భద్రకరణము మంచివికావు — జన్మరాశియందు గృహప్రవేశము శుభప్రదము — గురు శుక్రులయొక్క మౌఢ్యము, బాల్యము, వార్ధక్యము, చాతుర్మాస్యకాలము, శూన్యమాసము మంచివికావు — స్థిరలగ్నములు, ద్విస్వభావ లగ్నములు మంచివి, వృషభ లగ్నము ప్రశస్తమైనది — ద్వాదశశుద్ధి ఉండవలెను, కేంద్ర త్రికోణములయందు పాపులు వుండకూడదు — శుభులు కేంద్రకోణములయందున్నను పాపులు 3-6-11 రాశులయందున్నను ప్రశస్తమైనది. చంద్రబలము గృహప్రవేశమునకు ముఖ్యముగా చూడతగినది. కలశ వృషభచక్రముల ఫలములనుగూడా చూడుము.

## కలశచక్రముయొక్క ఫలము

కలశచక్రమును లిఖించి రవియున్న నక్షత్రము మొదలు 27 నక్షత్రములు కలశముయొక్క పార్శ్వాదిభాగముల యందు వ్రాసిచంద్రుడున్న సుముహూర్తకాలికనక్షత్రము యెచ్చటనున్నదో తెలుసుకొని లెక్కించి ఫలము చెప్పబడుచున్నది.

దానిపరమార్థము ఈ క్రిందవివరింపబడుచున్నది. రవియున్ననక్షత్రము మొదటిదిగా వ్రాయదగియున్నది. చంద్రుడున్న నక్షత్రమును తెలుసుకొని ఫలమును గుర్తింపుము.

1) 1 నక్షత్రము = శిరశ్ఛేదము
2) 2, 3, 4, 5 నక్షత్రములు = పరదేశగమనము
3) 6, 7, 8, 9 నక్షత్రములు = నిర్భయము
4) 10, 11, 12, 13 నక్షత్రములు = ధాన్యము
5) 14, 15, 16, 17 నక్షత్రములు = దారిద్ర్యము
6) 18, 19, 20, 21 నక్షత్రములు = గర్భస్రావము
7) 22, 23, 24 నక్షత్రములు = సంపద
8) 25, 26, 27 నక్షత్రములు = పశువృద్ధి

### వృషభచక్రముయొక్క ఫలము :

వృషభచక్రమును లిఖించి సూర్యుడున్న నక్షత్రముమొదలు అభిజిత్తుతోసహ 28 నక్షత్రములుగా నిర్ణయించి వృషభావయవములయందువ్రాసి వృషభచక్రము లిఖించి అప్పుడు సుముహూర్తకాలికమగు చంద్రుడున్న నక్షత్రమెచ్చటనున్నదో కనుగొని లెక్కించి ఆ అవయవములననుసరించి ఫలముచెప్పబడుచున్నది. దాని పరమార్థము ఈ క్రిందవివరింపబడుచున్నది.

రవియున్ననక్షత్రము మొదటిదిగా, వ్రాయదగియున్నది. చంద్రుడున్న నక్షత్రమును తెలుసుకొని ఫలమును గుర్తింపుము.

1) 1, 2, 3 నక్షత్రములు = మృత్యువు
2) 4, 5, 6, 7 నక్షత్రములు = దురవస్థ
3) 8, 9, 10, 11 నక్షత్రములు = చిరకాల స్థైర్యము
4) 12, 13, 14 నక్షత్రములు = దేశభ్రమణము
5) 15, 16, 17, 18 నక్షత్రములు = ధనము
6) 19, 20, 21, 22 నక్షత్రములు = దారిద్ర్యము
7) 23, 24, 25 నక్షత్రములు = సంపద
8) 26, 27, 28 నక్షత్రములు = పశువృద్ధి

## గృహమునకు వీధి శూలలు

తాను నివసించు గృహమునకు వీధిశూలయున్న రాజులవలన భయము. ద్వారమునకు వీధిశూలయున్న, రోగములు, రాజ వీధి పోటీయున్న రామబాణమువలె తనను చెరచును. ఇతర గృహముల వెన్నుపోటీయున్న వంశహాని, గృహమునకుగాని స్థలమునకుగాని సందు పోటీయున్న సదారోగములచే బాధపడుచుందురు.

## గృహములు కట్టరాని ప్రదేశములు

శక్తికి పార్శ్వమునను రుద్రునకు దృష్టి ప్రదేశమునను, విష్ణువునకు పృష్ఠభాగమునను ఇండ్లు కట్టరాదు. రాజవీధి మధ్య అడ్డముగానున్నను కట్టవచ్చును. అని కొందరి మతము. గోవులుమందవేయు స్థలము. శ్మశాన భూమి మరుభూమి, మలత్యాగము చేయుస్థలము, చెరువులు బావులు పూడ్చినస్థలము లందును ఇండ్లు కట్టరాదు. క్రమముగా వంశమునకు లోపము తటస్థించును.

## గృహములో తేనెతుట్టె పెట్టినందుకు ఫలమ్

ఇంటిలో తేనెతుట్టె మధ్యభాగమున పెట్టిన యజమానునకు మరణము, తూర్పున ధనలాభము, ఆగ్నేయమూన అగ్నిభయము, దక్షిణమున మరణము, నైరుతిభాగమున ధాన్యలాభము, పశ్చిమమున వివాదోద్యోగ వాయువ్యమున ధననష్టము, ఉత్తరమున పుత్రలాభము, ఈశాన్యమున బంధు మిత్రదర్శనము. అశుభ స్థానములయందు పెట్టిన యడల శాంతిని చేయవలయును.

## గృహములో పుట్టపెట్టినందులకు ఫలమ్

ఇంటి మధ్యలో పుట్టపెట్టిన కళత్రమునకు హాని. తూర్పున యజమానునకు కీడు ఆగ్నేయమున అగ్ని భయము, దక్షిణమున మరణము, నైరుతిభాగమున ధనహాని, పడమర రాజపూజ్యత వాయువ్యమున మిత్ర దర్శనము. ఉత్తరమున పశునాశనము, ఈశాన్యమున ధనలాభము, అశుభ స్థానములయందు పెట్టిన యథా విధిగా శాంతి చేయవలెను.

## గృహమున మొండిచేయి మొలచినందులకు ఫలమ్

తూర్పున యజమానునకు హాని, ఆగ్నేయమున అగ్నిభయము, దక్షిణమున మరణము, నైరుతిభాగమున శత్రువులవలన కీడు, పడమర మరణము వాయువ్యమున పశువులకుహాని, ఉత్తరమున, ఈశాన్యమున కళత్రహాని, ఈ మొండిచేయి రామహస్తమనియు రావణహస్తమనియు రెండువిధములుగానుండును. రామహస్తం సుగంధంతో కూడియుండును అందులకు శాన్తి అవసరములేదు. రావణహస్తము దుర్గంధముతోను యర్రని కాసుపిళ్ళతోను కళ్ళుగలిగియుండును. ఇది యజమానునకు అశుభదాయకము గాన గృహమును ఆరుమాసములు వదలి తరువాత యథాశాస్త్రముగా శాన్తి చేసి ప్రవేశించవలయును. దిక్కులయందు విదిక్కులయందు దోషము కాన యథా విధిగా శాన్తి చేయవలయును.

## గృహములో గుడ్లగూబ ప్రవేశించినందులకు ఫలమ్

కాపురము చేయుచున్న ఇంటిలో గుడ్లగూబ ముఖద్వారముగావచ్చి ప్రవేశించిన పురుషునకు హాని. ఆరుమాసములు ఆ గృహమునువదలి శాన్తినిచేసి ప్రవేశించవలెను. పశ్చాద్వారముగా ప్రవేశించిన స్త్రీకి హాని. మూడుమాసములు ఆగృహమును వదలిశాన్తినిచేసి ప్రవేశించవలెను.

## గృహమునకు పెరటిలో అరటిచెట్టు గెలవేసినందులకు ఫలమ్

తూర్పున శుభము, ఆగ్నేయమున శత్రువృద్ధి, దక్షిణమున బంధుమిత్రనాశనము, నైరృతి పుత్రసంతాన లాభము, పడమర విపత్తు, వాయవ్యమున అనారోగ్యము, ఉత్తరమున ధనలాభము, ఈశాన్యమున కీర్తిలాభము, ఇటులనే నారికేళ క్రముక ఖర్జురాదివృక్షములకు కూడా తెలియవలెను.

## గృహమునందు పిడుగు పడినందులకు ఫలమ్

గృహమునందు పిడుగుపడుటవలన యజమానునకుహాని, ఆవరణమందు పడుటవలన అనుచరులకుహాని గాన యథావిధిగా శాన్తిని చేయవలయును. దేవాలయములందు పిడుగుపడిన గ్రామమునకు క్షేమములేదు. ధర్మకర్తకు, పూజకులకు కూడా నష్టము సంభవించునుగాన యథోక్తముగా శాన్తిని చేయవలెను.

## గర్భస్థ స్త్రీ పురుషాది వివేకప్రశ్న

శ్లో॥ లగ్నాద్భాగ్య కళత్ర పుత్ర సహజేష్వర్కార జీవాః స్థితాః చేత్పుత్రం ధనమాతృరంధ్ర రిపుగౌ చేచ్చంద్రశుక్రౌ వధూమ్।
తేష్వర్కీందుసుతౌ నపుంసకమితి ద్విర్భావలగ్నే యది పృచ్ఛేత్తజ్జననీగృహే యుగయుగం చేద్యుగ్మగర్భం వదేత్॥

తా॥ ప్రశ్నకాలీన లగ్నమునకు ౯, ౭, ౫, ౩ స్థానములయందు రవ్యంగారక గురువులున్న యెడల పురుష శిశువు గలుగుననియు, ఆ ప్రశ్నలగ్నమునకు ౨, ౪, ౬, ౮ స్థానములయందు శుక్రచంద్రులుండి రేని స్త్రీ శిశువు గలుగుననియు ఈ స్థానములయందే శనిబుధులున్న యెడల నపుంసకుండనియును, ప్రశ్నలగ్నము ద్విస్వభావలగ్నమై ఆ లగ్నమునకు నాల్గవస్థానమునందు రెండుగ్రహము లున్న యెడల కవలబిడ్డలు పుట్టుదురనియు తాత్పర్యము.

## రాశ్యంశ చక్రములు — ఫలములు

| | | | |
|---|---|---|---|
| మీనం | మేషం | వృషభం | మిధునం |
| కుంభం | రాశి చక్రము | | కటకం |
| మకరం | | | సింహం |
| ధనుః | వృశ్చికం | తుల | కన్య |

| | | |
|---|---|---|
| 96 | 91 | 98 |
| 97 | 95 | 93 |
| 92 | 99 | 94 |

అంశ చక్రము

ప్రశ్నఫలమును కోరువారు తన ఇష్టదైవమును ధ్యానించి కన్నులుమూసి ఒకపుల్లతో రాశి చక్రములో నొకరాశిని, తిరుగ అట్లుగానె అంశ చక్రములో నొక అంశను తాకవలయును. తరువాత, ఆ రాశిసంఖ్యను ఆ అంశ సంఖ్యను చేర్చి 12 చే భాగించగా రాశియేర్పడును. ఆ సంఖ్యనే 9 చే భాగించగా అంశ యేర్పడును. తరువాత యేరాశి యే అంశ యేర్పడినవో ఆరాశిలోని ఆ అంశ ఫలమును ఈ దిగువనున్న ఫల ప్రదర్శన పట్టికలో చూచుకొనవలయును.

| అంశ | మేషం | అంశ | వృషభము | అంశ | మిధునం | అంశ | కటకము |
|---|---|---|---|---|---|---|---|
| 1 | కార్యసిద్ధి | 1 | జాగ్రత్త | 1 | లాభములేదు | 1 | విచారముకలదు |
| 2 | మంచి గడచినది | 2 | లాభములేదు | 2 | పట్టువిడకున్నలాభము | 2 | ప్రయోజనముకలదు |
| 3 | చివరకు సుఖము | 3 | సందేహము | 3 | శ్రమచేసుఖము | 3 | సమయముకాదు |
| 4 | చింతవలదు | 4 | ప్రయోజనములేదు | 4 | మేలుకలుగును | 4 | విరోధికలడు |
| 5 | ప్రయోజనం లేదు | 5 | గట్టిగా యత్నించుము | 5 | సందేహము | 5 | గాలిలోదీపము |
| 6 | అనుకూలమే | 6 | ప్రతిబంధముకలదు | 6 | అపజయము | 6 | ప్రయోజనములేదు |
| 7 | హాని | 7 | దైవాధీనము | 7 | అల్పలాభము | 7 | దైవాధీనము |
| 8 | కొంతవరకు | 8 | సందేహము | 8 | దైవాధీనము | 8 | కార్యముకాదు |
| 9 | దైవాధీనం | 9 | లాభముకలదు | 9 | ఇంతలోజరుగదు | 9 | మరి ఒకదినంచూడు |

| అంశ | సింహము | అంశ | కన్య | అంశ | తుల | అంశ | వృశ్చికము |
|---|---|---|---|---|---|---|---|
| 1 | చింతవద్దు | 1 | కష్టముపైఫలించును | 1 | పూర్ణముగాయోగము | 1 | వృధాశ్రమ |
| 2 | మాటతప్పబోకు | 2 | ఇదిసమయముకాదు | 2 | కార్యమగును | 2 | మాటలతోజరుగదు |
| 3 | దుర్లభము | 3 | చిక్కులోనున్నది | 3 | దూరముగానున్నది | 3 | శ్రమపడుదువు |
| 4 | కష్టలాభము | 4 | దైవాధీనము | 4 | ప్రయత్నసాధ్యము | 4 | దైవాధీనము |
| 5 | దైవాధీనము | 5 | ఫలించును | 5 | నిష్ఫలము | 5 | మంచిలాభము |
| 6 | కానేరదు | 6 | త్వరయెందులకు | 6 | దైవాధీనము | 6 | చింతింపకుము |
| 7 | లాభమురావచ్చును | 7 | ప్రశ్నమంచిదికాదు | 7 | ప్రతిబంధముకలదు | 7 | ఆతురతవద్దు |
| 8 | సర్పస్నేహము | 8 | కార్యసిద్ధి | 8 | సమయముకాదు | 8 | కార్యమగును |
| 9 | సంతోషముతోనుండు | 9 | ప్రయోజనములేదు | 9 | ఆతురతవద్దు | 9 | నమ్మిచెడకుము |

| అంశ | ధనస్సు | అంశ | మకరము | అంశ | కుంభము | అంశ | మీనము |
|---|---|---|---|---|---|---|---|
| 1 | అత్యాశవద్దు | 1 | దైవాధీనము | 1 | కార్యమగును | 1 | కార్యముపెద్దది |
| 2 | అడ్డమున్నది | 2 | జాగ్రత్తగానుండు | 2 | మోసపడుదువు | 2 | లాభము |
| 3 | లాభించును | 3 | శ్రమవలదు | 3 | చేతిలోబెల్లము | 3 | దీక్షకావలెను |
| 4 | మంచిసమయము | 4 | కష్టమువెనుకసుఖము | 4 | ఉత్తరములోకష్టము | 4 | ఆయాసమెుందకు |
| 5 | ప్రయత్నించినజరుగదు | 5 | ప్రస్తుతముజరుగదు | 5 | అభ్యంతరములేదు | 5 | తప్పకలాభము |
| 6 | దగ్గిరనేయున్నది | 6 | ధనముకావలెను | 6 | దైవాధీనము | 6 | స్వామినినమ్ముము |
| 7 | నమ్మిచెడకుము | 7 | మంచిఫలము | 7 | కష్టమున్నది | 7 | ఆటంకములేదు |
| 8 | హస్తమునగలఫలము | 8 | పిచ్చిమార్గము | 8 | స్వల్పప్రయోజనము | 8 | బాలనాయకం |
| 9 | యేటికియెదురీత | 9 | జయము | 9 | ఫలముకలదు | 9 | మనస్సిద్ధియగును |

## తప్పిపోయినవాడు జీవించియున్నాడా లేదా అను ప్రశ్న

ఉదయాది ఘటీత్రిఘ్నం తిథివారేణ సంయుతమ్ । అర్కసంఖ్యాహరేచ్ఛేషం జీవనిర్జీవసంజ్ఞకమ్ ।
రామబాణ రసాదంతి నందరుద్రాస్సజీవతి । రూపపక్షయుగద్వీపదశభాను ర్నజీవతి ॥

తా॥ ప్రశ్నచేయబడిన దినమున సూర్యోదయము మొదలు ప్రశ్నకాలమువరకు అయిన ఘడియలకు మూడు చేత గుణించి, యా మొత్తముతో శుక్లపాడ్యమి మొదలు ఆ దినమువరకైన దినసంఖ్యనుకలిపి, ఆ మొత్తమును పండ్రెండు చేత భాగించగా ౩-౫-౬-౮-౯-౧౧ మిగిలెనేని తప్పిపోయినవాడు జీవించియున్నాడనియు, ౧-౨-౪-౭-౧౦-౧౨ మిగిలెనేని తప్పిపోయినవాడు మృతినొందెననియును తెలియవలెను,

## కార్యసిద్ధి ప్రశ్న

పృచ్ఛకుడు అడిగినప్పటి తిథిని, వారమును, నక్షత్రమును, ఆయామమును, ఆ పృచ్ఛకుడు యేదిక్కును చూచుచూ ప్రశ్నించెనో ఆ దిక్కును, క్రమముగా 1 పాడ్యమి మొదలు 2 ఆదివారము మొదలు 3 అశ్వని మొదలు 4 ఉదయాది ఝాములు, 5 తూర్పు మొదలు దిక్కులు లెక్కించి ఈ సంఖ్యలను కూడి మొత్తమును 8 చే భాగించగా మిగిలిన సంఖ్య 1-3-7 అయిన 20 దినములలో కార్యమగును, 5 అయిన శీఘ్రముగా ఫలించును. 2-8 అయిన కార్యము కాదనియు, 4-6 అయిన కార్యమగుట సందేహమనియు చెప్పవలెను.

## తాంబూల ప్రశ్న

ప్రశ్నకొరకుతెచ్చిన తాంబూలంయొక్క ఆకులు వక్కలు సంఖ్యను 5 చే గుణించి 6 చే భాగించగా శేషము 1 లాభం 2 నష్టము 3 సుఖం 4 దుఃఖం 5 సంపత్ 6 వ్యతిరేకము అని ఫలము చెప్పవలెను.

## ప్రశ్నచక్రములు

ప్రశ్నవలన ఫలమును తెలియగోరువారు భగవద్ధ్యానముచేయుచు బాలునివలన ఈ చక్రములో గుర్తుపెట్టించి ఆ సంఖ్యను తెలుసుకొని ఫలమును నిశ్చయించుకొనవలయును

### శ్రీ రామ చక్రము

| | | | |
|---|---|---|---|
| 15 | 1 | 14 | 4 |
| 10 | 8 | 11 | 5 |
| 3 | 13 | 2 | 16 |
| 6 | 12 | 7 | 9 |

1. స్థాననాశోభవేద్రామాత్,
2. సీతాయాఃదుఃఖసంభవః
3. లక్ష్మణాత్కార్యసిద్ధిశ్చ,
4. తద్వైవస్యాద్విభీషణాత్.
5. మరణం కుంభకర్ణేన
6. రావణేన కులక్షయః
7. అంగదేన ధ్రువంరాజ్యం
8. సుగ్రీవాద్బంధు దర్శనం
9. ఇంద్రజితా భవేత్క్షేమం
10. దీర్ఘాయుష్యంతు జాంబవాత్
11. హర్షోదర్కశ్చాంజనేయాత్
12. కైకేయ్యా కార్యనాశనం,
13. కౌసల్యయా కార్యసిద్ధిః,
14. శూర్పణఖ్యా మహద్భయం
15. భరతాత్స ఫలంకార్యం
16. గుహేన ప్రీతిసంభవః

### శ్రీ సీతా చక్రము

| | | | |
|---|---|---|---|
| 18 | 32 | 10 | 8 |
| 14 | 4 | 22 | 28 |
| 24 | 26 | 16 | 2 |
| 12 | 6 | 20 | 30 |

ప్రశ్నఫలమును తెలుసుకొనగోరువారు భగవంతుని ధ్యానించుచూ ఈ చక్రములో నొక అంకెను తాకవలయును దైవజ్ఞుడు ఆ అంకెను రెట్టించి రాశిసంఖ్యతోచేర్చి గ్రహసంఖ్యతో భాగించగా వచ్చిన శేషము. పూర్ణానుస్వారముగాని 5 గాని అయిన అనాయాసముగా కార్యము సిద్ధించుననియు, 1-3 అయిన శ్రమసాధ్యమనియు, 2-7 అయిన సంశయాస్పదమనియు, 4-6-8 అయిన తలంచిన కార్యము కానేరదు. అనియు ఫలము చెప్పతగియున్నది.

# గోచారఫలము

సూర్యష్షట్త్రిదశస్థిత స్త్రిదశషట్సప్తాద్యగశ్చంద్రమాః । జీవస్సప్తనవద్విపంచమగతశ్చారార్కజౌ షట్త్రిగౌ ।
సౌమ్యష్షడ్ద్విచతుర్దశాష్టమగతస్సర్వేప్యుపాంతే శుభాః । శుక్రస్సప్తమ షడ్దశర్క్ష సహితశ్శార్దూలవృత్తా సకృత్॥

జన్మకాల చంద్రలగ్నము (లేక నామరాశి) మొదలు ద్వాదశరాశులయందు చారవశంబున రవ్యాది గ్రహములు యిచ్చెడి ఫలములు.

| రాసులు | రవి | చం | కు | బు | గు | శు | శని | రా_కే |
|---|---|---|---|---|---|---|---|---|
| ౧ | స్థానభ్రంశం | సుఖభోజనం | ఖేదః | బంధనం | దేశభ్రంశః | ఆరోగ్యం | ఆపత్ | భయం |
| ౨ | భయం | ధనక్షయః | భాగ్యహానిః | స్వర్ణలాభః | లాభః | భోగః | హానిః | కలహః |
| ౩ | సంపత్ | ధనలాభః | భాగ్యం | పీడా | కార్యహానిః | లాభః | సంపత్ | సౌభాగ్యం |
| ౪ | మానభంగః | రోగః | శత్రుపీడా | శత్రుక్షయః | వ్యయః | అధిక సుఖం | కుక్షిరోగః | మానహానిః |
| ౫ | పీడా | కార్యహానిః | శత్రుక్షయః | దారిద్ర్యం | సంపత్ | సుతోదయః | పుత్రక్షయః | వ్యయః |
| ౬ | శత్రునాశః | ధనం | అర్థసిద్ధిః | భూమిలాభః | క్లేశః | మానహానిః | లక్ష్మీకరం | సుఖం |
| ౭ | వ్యథా | ధనలాభః | అర్థనాశః | ఖేదః | ఆరోగ్యం | రోగః | దైన్యం | రిపుక్షయః |
| ౮ | వ్యాధిః | మృత్యుప్రదం | శస్త్రభయం | సంతోషః | వ్యయః | వస్త్రలాభః | మృత్యుప్రదం | శోషణం |
| ౯ | క్రోధః | రాజక్రోధః | వ్యయః | వ్యయః | లాభః | ఆభరణం | దేహపీడా | శత్రువృద్ధిః |
| ౧౦ | కార్యసిద్ధిః | సుఖం | మనోదుఃఖం | సుఖం | పీడా | చింతా | పీడా | వ్యయః |
| ౧౧ | ధనలాభః | లాభః | ధనం | ఆనందః | సుఖం | లాభః | లాభః | శుభం |
| ౧౨ | వ్యయః | స్త్రీహానిః | క్రూరం | హానిః | వ్యయః | హానిః | నష్టం | మృత్యుప్రదం |

రవ్యాదినవగ్రహములు ప్రతిరాశియందుండు, కాలప్రమాణము. చంద్రుడు ౨౹ దినములు, సూర్య బుధ శుక్రులు ప్రతియొకరు ఒక నెల, అంగారకుడు ౧౹ నెల, గురువు ౧ సం॥రం, రాహుకేతువులు ౧౹ సంవత్సరము శని ౨౹ సంవత్సరము ఒక్కొక్క రాశియందు రమారమి సంచరించెదరు.

# నవగ్రహ శాంతి

సూర్యగ్రహమును :—యథావిధిగా పూజించి, సూర్య నమస్కారములుచేసినను, ఎఱ్ఱ పువ్వులచే పూజించినను, ఎఱ్ఱగుడ్డ మాణిక్యము ధరించినను, ఎఱ్ఱ ఆవు లేక గోధుమ దానముచేసినను దోషనివృత్తి.

చంద్రగ్రహమును :—యథావిధిగా పూజించి, శ్వేతపుష్పములచే పూజించినను, శ్వేతవస్త్రము ముత్యములు, వీటినిధరించినను, శంఖము లేక బియ్యము వీటిని దానము చేసినను దోషనివృత్తి.

కుజగ్రహమును :—యథావిధిగా పూజించి, రక్తవస్త్రము, పగడములు ధరించినను, ఎఱ్ఱయెద్దు లేక కందులు వీటిని దానముచేసినను దోషనివృత్తి.

బుధగ్రహమును :—యథావిధిగా పూజించి, పీతాంబరము మరకతము వీటిని ధరించినను, సువర్ణము లేక పెసలు వీటిని దానముచేసినను దోషనివృత్తి.

గురుగ్రహమును :—యథావిధిగా పూజించి, పుష్యరాగము పసుపువస్త్రము ధరించినను, లేక శనగలు వీటిని దానముచేసినను దోషనివృత్తి.

శుక్రగ్రహమును :—యథావిధిగా పూజించి, శ్వేతవస్త్రము వజ్రము ధరించినను, వెండి, తెల్లటి గుఱ్ఱము, అనుములు వీటిని దానముచేసినను దోషనివృత్తి.

శనిగ్రహమును :—యథావిధిగా పూజించి, నల్లనివస్త్రము ఇంద్రనీలమును ధరించినను, నల్ల ఆవు లేక నువ్వులు వీటిని దానముచేసినను దోషనివృత్తి.

రాహుగ్రహమును :—యథావిధిగా పూజించి, గోమేధికమును ధరించినను, కత్తి లేక ఇనుము ఉద్దులు(మినుములు) వీటిని దానము చేసినను దోషనివృత్తి.

కేతుగ్రహమును :—యథావిధిగా పూజించి, వైఢూర్యము ధరించినను, దానముచేసినను, ఉలవలు దానము చేసినను దోషనివృత్తి.

శ్లో॥ "గ్రహాయత్తానరేంద్రాణాముచ్ఛ్రియాః పతనానిచ। గ్రహా గావో నరేంద్రాశ్చ బ్రాహ్మణాశ్చ విశేషతః॥
పూజితాః పూజయన్త్యేవం నిర్దహన్త్యవమానితాః॥" ఇతి

ఇట్టి ప్రమాణములచే మహారాజులయొక్క ఔన్నత్యములు పతనములు నవగ్రహాధీనములైయున్నవి నవగ్రహములు మహారాజులు మొదలగువారు తమను పూజించిన వారిని పూజించెదరు. అవమానించిన వారిని దహించెదరు. గాన మానవులయొక్క లోకయాత్ర నవగ్రహాయత్తమగుటచే ఆత్మవిరోధము సంభవించిన సమయమునందైనను నవగ్రహములను యథావిధిగా మనోవాక్కాయములచే పూజించుట ముఖ్యకర్తవ్యము.

పూజించుట అనగా —

అఖిలచరాచర సృష్టిస్థితిలయకర్తయై సర్వనియన్తయై దయాసముద్రుడగు శ్రీమన్నారాయణుని యథాశాస్త్రముగా నారాధించి తన్నియామ్యవర్గములో చేరిన నవగ్రహములయొక్క రూపములు, గోత్రములు వర్ణములు వాహనములు కేతువులు, ఆభరణములు, ఆయుధములు, ఆకారములు, అధికారములు, దేశములు, దిక్కులు, మంత్రములు, అధిదేవతలు, తన్మంత్రములు, మొదలగునవి తెలుసుకొనుటయేగాక, తత్ప్రీతికరములగు పుష్పములు, ఓదనములు, దానములు, జపములు, సమిధలు, అగ్నులు, హోమములు, తర్పణములు మొదలైన తత్తద్గ్రహ ప్రత్యేక ప్రీతిపాత్రములగు విషయములను తెలుసుకొని నవగ్రహ స్వరూప వేత్తయగు ఆత్మజ్ఞాని ఆధ్వర్యమున శాస్త్రోక్తముగా పూజను చేయుటచేత గ్రహములు శాన్తినిపొందగలవు. ఇదియేగ్రహశాన్తి. గ్రహములు శాన్తిని పొందుటయేగాక గ్రహాయత్తములగు దుఃఖములు, వ్యాధులుకూడా శాన్తిని పొందగలవు. ఈ విషయమునే మహర్షులు "ఏతేన నవగ్రహజాదుఃఖావ్యాధయశ్చశాన్తింయాన్తి" అని స్పష్టముగా చెప్పచున్నారు ఇంతియే గాక నవగ్రహపూజను పురస్కరించుకొని సర్వకర్మలను ఆరంభించుట మంచిది. అని కూడా హితము నుపదేశించుచున్నారు.

# " నవగ్రహ మఖపట్టికా "

| గ్రహములు 1 | వర్ణములు 2 | అధిదేవతలు 3 | స్థానములు 4 | పీఠములు 5 | అగ్ని కుణ్డములు 6 | పుష్పములు 7 | ఓదనములు 8 | సమిధలు 9 | గ్రహ మంత్రము 10 | అధిదేవతా మంత్రము 11 | దానములు 12 | ప్రత్యామ్నాయములు 13 | ప్రత్యధి దేవతలు 14 | ప్రత్యధిదేవతా మంత్రములు 15 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఆదిత్యః | రక్తః | అనలః | మధ్య | చతురశ్రం | సభ్యము | కరవీరం | శుద్ధోదన | అర్క | ఆసత్యేన | అగ్నిం దూతం | రక్తధేనుః | గోధుమలు | పశుపతి | ఏషామీశే |
| చంద్రః | సితః | అప్పతిః | ఆగ్నేయ | వృత్తం | ఆహవనీయ | శంఖపుష్పం | పాయస | పలాశ | సోమో ధేనుగ్ం | ఏతేశతం | శంఖం | బియ్యము | గౌరీ | గౌరీమిమాయ |
| అంగారకః | అతిరక్తః | గుహః | దక్షిణ | త్రికోణం | అన్వాహార్య | ఉత్పలం | గుడోదన | ఖదిర | అగ్ని ర్మూర్ధా | స్యోనా పృథివి | తామ్రం | కందులు | క్షేత్రపతి | క్షేత్రస్యపతినా |
| బుధః | శ్యామః | హరిః | ఈశాన్య | బాణాకారం | అవసథ్య | నంద్యావర్తం | దధ్యోదన | అపామార్గ | ఉద్బుధ్యస్వ | ఇదంవిష్ణుః | హిరణ్యం | పెసలు | విష్ణుః | విష్ణోరరాటమసి |
| బృహస్పతిః | పీతః | ఇంద్రః | ఉత్తర | దీర్ఘచతురశ్రం | అవసథ్య | చంపకం | గౌడిక | అశ్వత్థ | బృహస్పతే అతియత్ | బ్రహ్మజజ్ఞానం | శుక్లంవాసః | శనగలు | బ్రహ్మ | బ్రహ్మజజ్ఞానం |
| శుక్రః | సితః | శచీ | పూర్వ | పంచకోణం | ఆహవనీయ | మల్లికా | ఘృతోదన | ఉదుంబర | శుక్రంతే అన్యత్ | ఇంద్రాణీ మాసు | ఘేనుః | అలచందలు | ఇంద్రః | ఇంద్ర మరుత్వః |
| శనైశ్చరః | అసితః | ప్రజాపతిః | పశ్చిమ | ధనురాకారం | గార్హపత్య | గిరికర్ణికా | కృసర | శమీ | శన్నోదేవీ | ప్రజాపతే | నీలగౌః | తిలలు | యమః | ఇమం యమప్రస్తరం |
| రాహుః | కృష్ణః | శేషః | నైరుతి | శూర్పాకారం | అన్వాహార్య | కల్హారం | మాషౌదన | దూర్వా | కయా నశ్చిత్ర | ఆయం గౌః | ఛాగః | మినుములు | నిర్ఋతికాలీ | యత్తేదేవీ |
| కేతుః | ధూమ్రః | యమః | వాయవ్య | ధ్వజాకారం | గార్హపత్య | తాఫించం | కణౌదన | కుశ | కేతుం కృణ్వన్ | బ్రహ్మా దేవానాం | అయసదణ్డః | ఉలవలు | చిత్రగుప్తః | సచిత్రచిత్రం |

విశేషములు : 1. గ్రహములకు జపము చేయవలెను, 2. జపదశాంశము తర్పణము చేయవలెను, 3. తర్పణదశాంశము హోమము చేయవలెను, 4. (త్రిమధునాఽక్తాభిస్సమిద్భిర్హోమః) పాలు, పంచదార, తేనె త్రిమధువులు. 5. కొన్నిశాఖలవారు ప్రత్యధి దేవతలనుకూడా పూజించుచున్నారు. 6. కొందరు కుజస్య - గుహః, రాహోః—కలింగః, ప్రత్యధిదేవతలుగా పూజించుచున్నారు, 7. అధిదేవతా ప్రత్యధిదేవతలను గ్రహములకు దక్షిణోత్తర పార్శ్వములయందు తదాకృతి పీఠములమీదగాని చతురశ్ర పీఠములమీదగాని పూజించవలెను. 8. అన్నిగ్రహములయొక్క దానములకు ప్రతినిధి సువర్ణముగాను యుండవచ్చును. 9. గ్రహములను, అధిదేవతలను, ప్రత్యధిదేవతలను సువర్ణ ప్రతిమలయందుగాని, కూర్చల యందుగాని ఆవాహనము చేయనగును. 10. ఈ గ్రహశాంతిని పురస్కరించుకుని మహర్షులు " అద్భుతశాన్తి " ని ఉపదేశించినారు.

## సుముహూర్తములు

దైవజ్ఞులు శుభకార్యములయందు శాస్త్రానుసారముగా తిథి వార నక్షత్ర యోగ కరణ శుద్ధులను సమయశుద్ధిని లగ్నశుద్ధిని పంచకరాహిత్యమును, తారాబల చంద్రబల సంపదలను లగ్న గుణములను సంపాదించి స్వల్ప దోషములను మహాదోషములను తొలగించి శుభలగ్నమును ఏర్పరచి ఆ లగ్నములో 3 లేక ౪ నిమిషముల పరిమితిగల పుష్కరకాలమును సుముహూర్తముగా నిశ్చయించుచున్నారు ఇదియే సుముహూర్తము.

## లగ్న గుణములు

లగ్నమునకు గురు శుక్రాదులలో నొకరు కేంద్ర కోణ ఉచ్చస్థాన మిత్ర క్షేత్రములలోనున్న గుణము. రవి శని కుజాదులు 3-౬-౧౧ స్థానములయందున్నను గుణము. ఇటులనే గుణములను తెలియదగినది.

## స్వల్పదోషములు - పరిహారములు

దుశ్శకునములు దుస్వప్నములు ఇంద్రధనుస్సు ధూమకేతువు దుష్టవస్తుదర్శనము దుర్వాక్యశ్రవణము గురు శుక్రులసమస్తకము యమకంటకం గుళికదోషం ఖచరయోగం శుభగ్రహవేధ శూన్యతిథులు మొదలగునవి. వీనికి పరిహారములు పైచెప్పిన లగ్న గుణములు, 'హన్త్యేవదోషాన్బుధం' అనుటచే శుభులు అన్నుద స్వల్పదోషములను, 'హన్త్యాశుదోషాయుతం' అనుటచే పాపులు ఆయుత స్వల్పదోషములను తొలగించుచున్నారు. అని శాస్త్రములు చెప్పుచున్నవి.

## ఏక వింశతి మహాదోషములు

1. పంచాంగశుద్ధిరాహిత్యదోషం
2. సంక్రాన్తిదోషము
3. పాపిషడ్వర్గదోషము
4. కునవాంశదోషము
5. కుజాష్టమదోషము
6. భృగుషట్కదోషము
7. కర్తరీదోషము
8. అష్టమలగ్నదోషము
9. అష్టమచంద్రదోషము
10. షడష్టరిష్ఫచంద్రదోషము
11. సగ్రహచంద్రదోషము
12. దుర్ముహూర్తదోషము
13. ఖార్జూరిసమాంఘ్రిభదోషము
14. గ్రహణభదోషము
15. ఉత్పాతభదోషము
16. క్రూరయుగ్భదోషము
17. అశుభసిద్ధభదోషము
18. విషయుగ్లగ్నదోషము
19. లగ్నాస్తదోషము
20. గండాన్తదోషము
21. వ్యతీపాత వైధృతి మహాదోషము

ఈ దోషములయొక్క స్వరూపమును శాస్త్రములవల్ల తెలుసుకొనుట యుక్తము గాన వ్రాయబడలేదు.

## లగ్న పుష్కరకాలములు

"ఏకవింశో మనుశ్చైవ జనాశ్చమునయః క్రమాత్ । మేషాది మీనపర్యన్తం పుష్కరాంశాః ప్రకీర్తితాః ॥

## గోధూళిలగ్నము

సూర్యోదయ లగ్నమునకు సప్తమలగ్నము గోధూళి లగ్నము. ఇది సర్వ శుభకార్యములయందు శుభప్రదము. ఈ లగ్నము పశ్చిమ దేశీయుల చేత కళింగదేశీయులచేతను ముఖ్యముగా ఉపయోగించబడుచున్నది.

## అభిజిల్లగ్నము

సూర్యుడుదయించుచున్న లగ్నమునకు నాల్గవలగ్నము అభిజిల్లగ్నము. ఇది సర్వదోషములను నశింపచేయును. సర్వదేశములయందును సర్వవర్ణముల యందును ఉపనయనాది రిక్తములగు సర్వశుభకర్మలయందును సర్వకార్యములయందును ప్రశస్తమైనది. అని మహర్షులు చెప్పుచున్నారు. దైవజ్ఞులు నిశ్చయించెడుసుముహూర్తములకు లగ్నబల సంపదచే స్వల్పదోషములు నశించినను మహాదోషములు తొలగుటనుగూర్చి చెప్పుటలేదు. ఈ అభిజిల్లగ్నమును గూర్చి శాస్త్రము "అశేషదోషాపహారం" అని దోషవిభేదములేకనే సర్వదోషములను నశింపచేయును. అనిచెప్పుచున్నది. గాన దైవజ్ఞభారము వహించలేనివారు ఈ అభిజిల్లగ్నమును సర్వకార్యములయందును ఆశ్రయించుట మంచిది. ఈ లగ్నము మనపూర్వులంగీకరించినదే గాన అభిజిల్లగ్నము శుభప్రదం.

## విష్టి కాలము

శుక్లపక్షమున, అష్టమీ పూర్ణిమా తిథులయొక్క పూర్వార్ధ కాలమందును, చతుర్థీ, ఏకాదశి తిథులయొక్క ఉత్తరార్ధ కాలమందును భద్రకరణము సంభవించును. మరియు కృష్ణపక్షమునందు, సప్తమీ చతుర్దశి తిథులయొక్క పూర్వార్ధకాలమందును, తృతీయా దశమీ తిథులయొక్క ఉత్తరార్ధ కాలమందును భద్రకరణము సంభవించును. ఆ భద్రకరణకాలమే విష్టికాలము. ఆ విష్టికాలము శుభ కర్మలయందు అతినింద్యము. మృత్యుప్రదము గాన అట్టి కాలమును వదలిపెట్టి శుభకర్మల నాచరింపవలయును. ఈ సందర్భములో మరీచిమహర్షి "విష్టి మష్ట విధాంత్యక్త్వా" అని యెనిమిది విధములగు విష్టికాలమును శుభకర్మలయందు పరిత్యజింపవలయును, అనిచెప్పుచున్నాడు.

## శూన్య మాస కాలము

చాంద్రమాన సిద్ధమగు చైత్రమాసము సౌరమానసిద్ధమగు మీనమాసముతో కూడినదైన, ఆకూడినకాలము శూన్యమాసమగుచున్నది. దానినే మీనచైత్రము అనుచున్నారు. ఇటులనే మిథునమాస కాలముతోకూడిన ఆషాఢమాసకాలమును మిథునాషాఢమనియు, కన్యామాసకాలముతోకూడిన భాద్రపదమాసకాలమును కన్యాభాద్రపదమనియు. ధనుర్మాసకాలముతోకూడిన పుష్యమాసకాలమును ధనుఃపుష్యమనియు చెప్పుచున్నారు. ఈ నాలుగువిధములగు మాసకాలములు శూన్యమాసము లగుచున్నవి. అట్టి శూన్యమాసములయందు శుభకార్యములుచేయుట మంచిది కానేరదు. అది నిషిద్ధమైనకాలముగా తెలియవలయును.

## త్రివిధ నవమీ కాలము

ప్రత్యక్షనవమీ, ప్రయాణనవమీ, ప్రవేశనవమీ అని మూడువిధములుగా నవమీపేరుతో వ్యవహరించుచున్నారు

1. ప్రత్యక్షనవమీ అనగా నవమీతిథి.

2. ప్రయాణనవమీ అనగా తానువచ్చిన నక్షత్రము మొదులుకొని తొమ్మిదవనక్షత్రమునగాని లేదా తానువచ్చిన దినము మొదలుకొని తొమ్మిదవదినమునగాని ప్రయాణము చేయుట.

3. ప్రవేశనవమీ అనగా తాను ప్రయాణముచేసిన నక్షత్రముమొదలుకొని తొమ్మిదవ నక్షత్రమునగాని లేదా తాను ప్రయాణము చేసిన దినము మొదలుకొని తొమ్మిదవ దినమునగాని తిరిగి ప్రవేశించుట.

ఈ మూడునవములు. అతినింద్యములును, మృత్యుప్రదములును అగుచున్నవిగాన శ్రేయస్కాములు. ఈమూడు నవములును వర్జింపవలయును.

## త్రివిధ ప్రవేశ కాలము

వధూప్రవేశము, రాజప్రవేశము, గృహప్రవేశము అని ప్రవేశములను మూడుగా యేర్పరచి శుభకాలమును చెప్పుచున్నారు.

1. వధూప్రవేశము — అనగా క్రొత్తగా వివాహితయగు స్త్రీ యొక్క ప్రవేశము.

2. రాజప్రవేశము — అనగా రాజ్యమునందు ప్రభువుయొక్క ప్రవేశము.

3. గృహప్రవేశము — అనగా క్రొత్తగా నిర్మాణము చేయబడిన గృహమునందు యజమానునియొక్క ప్రవేశము.

ఈ మూడుప్రవేశములలో 1. వధూప్రవేశమునకు పగటికాలము పనికిరానేరదు, 2. రాజప్రవేశమునకు రాత్రికాలము పనికిరానేరదు, 3. గృహప్రవేశమునకు పగటికాలము రాత్రికాలముకూడా యుక్తమైనవని మహర్షులు చెప్పుచున్నారు.

## రాహు కేతు దోష కాలము

వివాహాది శుభలగ్నమునందుగాని సప్తమమగు జామిత్రస్థానమందుగాని ఛాయాగ్రహములగు రాహు కేతువులున్నను దోషప్రదులు కానేరరు అని కొందరు చెప్పుచున్నారు. అటుల లగ్నజామిత్రస్థానముల యందు రాహుకేతువులున్నయెడల ఆ లగ్నమును వర్జింపవలయును అని స్కంధత్రయ వేత్తలగు పండితులు చెప్పుచున్నారు. మరికొందరు వివాహమునందును దేవప్రతిష్ఠల యందును ఉపనయనమునందును లగ్నసప్తమస్థానముల యందున్న రాహుకేతువులు దోషప్రదులు కానేరరు. ఇతర విషయములలో దోషప్రదు లగుచున్నారు అని చెప్పుచున్నారు.

## జననకాలఘటికాయాథార్థ్య విజ్ఞానము

జ్యోతిశ్శాస్త్రములో నొక స్కంధముగానై త్రికాలఫలములను చెప్పుచూ మానవుని జీవయాత్రకుతోడ్పడు జాతకభాగము జననకాలఘడియలమీద నాధారపడియున్నది. ఆఘడియలు గడియారముల అతివారాదులచేతనో ప్రసవకాలిక సన్నిహిత జన మాంద్యముచేతనో, ఊహాగానాదులచేతనో జననకాలఘడియలు అన్యథాగాయేర్పడిన ఆఘడియలమీద శాస్త్రముఅన్యథాగా ఫలములను చెప్పనారంభించును. అప్పుడు జాతకుడు తన జననకాల ఘడియలయందు ప్రామాణ్యబుద్ధిని తొలగించుకొనక శాస్త్రమందు ప్రామాణ్యబుద్ధిని తొలగించుకొనుచున్నాడు. ఇది అయుక్తము. గాన జ్యోతిర్విదుడు జాతకచక్రమునాంభూతమగు జననకాల ఘటికానిర్ణయమును ముందుగా చేయవలెను. అమార్గము ఈ క్రింద వివరింపబడుచున్నది. ఈ జననకాలఘడియలు సరియగు నేని చెప్పబోవుగణితముచేత ప్రత్యక్షమగు జాతకుని జన్మవారమును జన్మనక్షత్రమును వ్యక్తిభేదమును సరిగా చూపగలవు. అట్లు సరిచూపలేనప్పుడు ఆ ఘడియలకు కొంచెముచేర్చిగాని కొంచెముతీసిగాని గణితమునుచేయగా నక్షత్ర, వార, వ్యక్తిభేదములను సరి చూపగలుగును. సరిచూపినఘడియకే జననకాలఘడియలని తెలియవలసియున్నది. అందుమీద శాస్త్రప్రచారము ఫలవంతమగును. జననఘటికానిర్ణయ మార్గము—

1. జననకాలఘటికలను విఘటికలగామార్చి ఆ మొత్తమును 3 చే పెంచి 7 చే భాగించిన శేషసంఖ్యకు జననవారము భాను వారాదిగా రావలెను.

2. ఆ విఘటికలను 4 చే పెంచి 9 చే భాగించగా వచ్చినశేషసంఖ్యకు అశ్విన్యాదినవకములోగాని మఘాదినవకములోగాని మూలాది నవకములోగాని జనననక్షత్రసంఖ్య సరిపోయియుండవలయును.

3. ఆ జననకాల విఘటికలకు ధ్రువకరూపమగు 225 చే భాగించగా శేషమువలన స్త్రీ, పుం వ్యక్తి భేదము తెలియనగును చూడుము. ఆ ధ్రువకము ఈ అయిదుభాగలతో తయారు అయినదిగాన శేషమునంఖ్య ఆ అయిదుభాగములతో చూచిన పురుషవ్యక్తియో స్త్రీవ్యక్తియో సరిరాగలదు.

| | | | | |
|---|---|---|---|---|
| విఘడియలు | 1 నుండి | 15 వరకు | పురుషజన్మ | 15 పురుషజన్మ |
| ,, | 16 నుండి | 45 వరకు | స్త్రీజన్మ | 30 స్త్రీజన్మ |
| ,, | 46 నుండి | 90 వరకు | పురుషజన్మ | 45 పురుషజన్మ |
| ,, | 91 నుండి | 150 వరకు | స్త్రీజన్మ | 60 స్త్రీజన్మ |
| ,, | 150 నుండి | 225 వరకు | పురుషజన్మ | 75 పురుషజన్మ |

ఇట్లుగా మూడువిధములుగా సరిపోవలెను. కాదేని కొంచెము చేర్చిన కొంచెము తీసిన ఆఘటికలు నిరుక్తములగు మూడు విషయములను సరిచూపును.

ఇందులకు ఉదాహరణము:—

ఆన1966వ సంవత్సరం జూలై నెల 5 అయిదవతేది మంగళవారం ఉదయం 8గం॥—52 నిమిషములకు అనగా 8ఘ—25 విఘడియలకు శ్రవణ నక్షత్రమున పురుషశిశు జననము— ఆనాడు అహస్సు 32ఘ—30 విఘడియలు సూర్యోదయం 5గం॥—30 నిముషములు చూడుము.

## అంతర్దశాదికాలవిజ్ఞానము

1) యే మహాదశానాథుని కాలములో యెవరి అంతర్దశాకాలము తెలియవలెనో ఆఅంతర్దశానాథుని మహాదశాసంవత్సరములచేత ఆ మహాదశానాథుని సంవత్సరములను గుణించి ఆ మొత్తమును 120చే భాగించగా విభక్తము అంతర్దశానాథునికాలము అగును. ఈ ప్రక్కన 56వ పేజీలో విభజించి వ్రాయబడియున్నది చూడుము.

2) యే అంతర్దశానాథుని కాలములో యెవరి విదశాకాలము తెలియవలెనో ఆ విదశానాథుని మహాదశా సంవత్సరములచేత ఆ అంతర్దశానాథుని కాలమును గుణించి ఆ మొత్తమును 120చే భాగించగా విభక్తము. విదశానాథునికాలమగును.

3) యే విదశానాథుని కాలములో యెవరి సూక్ష్మదశాకాలము తెలియవలెనో ఆసూక్ష్మదశానాథుని మహాదశా సంవత్సరముల చేత ఆవిదశానాథుని కాలమును గుణించి ఆ మొత్తమును 120చే భాగించగా విభక్తము సూక్ష్మదశానాథుని కాలమగును.

4) యేసూక్ష్మదశానాథునికాలములో యెవరి ప్రాణదశాకాలము తెలియవలెనో ఆ ప్రాణదశానాథుని మహాదశా సంవత్సరముల చేత ఆ సూక్ష్మదశానాథుని కాలమునుగుణించి ఆమొత్తమును 120చే భాగించగా విభక్తము ప్రాణదశానాథునికాలమగును.

## సూర్యాదిగ్రహ గమనపట్టికా

| | దినము 1-కి | లిప్తలు | విలిప్తలు | క్షేత్రమును నడచును |
|---|---|---|---|---|
| 1. సూర్యుడు | ,, | 59 | 8 | ,, |
| 2. చంద్రుడు | ,, | 790 | 35 | ,, |
| 3. కుజుడు | ,, | 31 | 26 | ,, |
| 4. బుధుడు | ,, | 245 | 35 | ,, |
| 5. గురువు | ,, | 5 | 0 | ,, |
| 6. శుక్రుడు | ,, | 96 | 8 | ,, |
| 7. శని | ,, | 2 | 0 | ,, |
| 8. రాహువు | ,, | 3 | 11 | ,, |
| 9. కేతువు | ,, | 3 | 11 | ,, |

ఇటుల ప్రతిదినము గమనముచేయుచూ లోకయాత్ర నడుపుచున్నారు.

## మహాదశా శేషవిజ్ఞానము

ప్రథమమున జననకాలనక్షత్రమును అనుసరించి మహాదశానాథుని సంవత్సరములను నిర్ణయించవలెను. తరువాత జననకాలమును జన్మనక్షత్రముయొక్క భుక్తిపోగా శేషించియున్న ఘడియలకు జన్మనక్షత్రమునుబట్టి యేర్పడిన మహాదశానాథుని యొక్క సంవత్సరములచే గుణించవలెను. వచ్చినమొత్తమును ఆనక్షత్రము యొక్క ఆద్యంత ఘడియ విఘడియలచే భాగించుము. అట్లు భాగించగావచ్చిన విభక్తము మహాదశాశేష సంవత్సరములగును. అట్టితరి శేషము మిగిలినచో ఆమొత్తమును 12చే గుణించి పై విభాజకముచే భాగించుము వచ్చిన విభక్తము మాసములగును, తిరిగి శేషము మిగిలినచో ఆమొత్తమును 30చే గుణించి పై విభాజకముచే భాగించుము వచ్చిన విభక్తము దినములగును. ఇటులనే శేషము మిగిలిన ఘడియలలోనికి విఘడియలలోనికి మార్చుకొని పై విభాజకముచే భాగించి నిర్ణయించుకొనవలయును. జననకాలమునుంచి మహాదశ యెంత జరుగవలెననియున్నదో అది తెలియగలదు. (భోక్ష్యకాలము యేర్పడును.)

## గురుశుక్రమౌఢ్యవిజ్ఞానము

"గురోస్సదాప్రతీబ్యాంతు దిశిచాస్తమయంభవేత్
ప్రాఛ్యాముదయమేతస్య మూఢోమాసైకమేవహి
ప్రతీచ్యస్తంగతేశుక్రే మూఢోదశదినావధి
ప్రాగస్తగేభవేన్మూఢస్సార్ధమాసద్వయావధి"

గురువు ఎప్పుడును పడమరదిక్కునందు అస్తమయమును పొందుచుండును. తూర్పుదిక్కున ఉదయమును పొందుచుండును గాని అన్యథాగా జరుగుచుండదు. అస్తమయమును పొందినప్పుడు మౌఢ్యదోషము అది ఒకమాసమువరకు ఉండును. శుక్రుడు పడమరదిక్కున అస్తమయమును పొందినప్పుడు పదిదినములు మౌఢ్యదోషము కలుగును. తూర్పుదిక్కున అస్తమయమును పొందుచుండగా రెండుమాసముల పదునైదుదినములు మౌఢ్యదోషము కలుగును. ఇది సామాన్యముగా తెలియతగియున్నది. గురుశుక్రులు ఎప్పుడు అస్తమయమును పొందుచున్నను అట్లు అస్తమయమును పొందుటకుముందుగా 5 అయిదు దినములు వార్ధక్యములో నుందురు. యెప్పుడు ఉదయించినను ఉదయించినవెంటనే 5 అయిదు దినములు బాల్యములోనుందురు అని శాస్త్రములు చెప్పుచున్నవి. అందుచే గురుశుక్రులవార్ధక్యమందుగాని మౌఢ్యమందుగాని బాల్యమందుగాని శుభకర్మలు చేయరాదు. అశుభకర్మలు దోషశాన్తులు ప్రాయశ్చిత్తములు చేయనగును. ఈ విషయమును 41వ పేజీలో చూడుము.

## గురూదయాబ్ద విజ్ఞానము

పశ్చిమదిక్కున అస్తమయమును పొందిన గురువు యే మాసమునందుదయించునో ఆ మాసము కార్తీకమాసము మొదలుగా యెన్నవమాసమగునో లెక్కించి చైత్రాదిగ అన్నవమాసము గురూదయాబ్దమగునని తెలియవలసియున్నది.

## సూర్యోదయాస్తమయకాల ప్రదర్శనపట్టికా

| 1974 సం॥ | తేది | ఉదయము | | అస్తమయం | | 1974–75 సం॥ | తేది | ఉదయము | | అస్తమయం | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | గం. | ని. | గం. | ని. | | | గం. | ని. | గం. | ని. |
| ఏప్రెల్ | 7 | 5 | 51 | 6 | 09 | అక్టోబరు | 5 | 6 | 06 | 5 | 54 |
| | 15 | 5 | 46 | 6 | 14 | | 10 | 6 | 08 | 5 | 52 |
| | 20 | 5 | 45 | 6 | 15 | | 15 | 6 | 09 | 5 | 51 |
| | 25 | 5 | 43 | 6 | 17 | | 20 | 6 | 11 | 5 | 49 |
| | 30 | 5 | 41 | 6 | 19 | | 25 | 6 | 14 | 5 | 46 |
| | | | | | | | 30 | 6 | 16 | 5 | 44 |
| మే | 5 | 5 | 40 | 6 | 20 | నవంబరు | 5 | 6 | 19 | 5 | 41 |
| | 10 | 5 | 39 | 6 | 21 | | 10 | 6 | 21 | 5 | 39 |
| | 15 | 5 | 37 | 6 | 23 | | 15 | 6 | 22 | 5 | 38 |
| | 20 | 5 | 36 | 6 | 22 | | 20 | 6 | 24 | 5 | 36 |
| | 25 | 5 | 35 | 6 | 21 | | 25 | 6 | 25 | 5 | 35 |
| | 30 | 5 | 34 | 6 | 20 | | 30 | 6 | 26 | 5 | 34 |
| జూన్ | 5 | 5 | 33 | 6 | 27 | డిశంబరు | 5 | 6 | 27 | 5 | 33 |
| | 10 | 5 | 32 | 6 | 28 | | 10 | 6 | 28 | 5 | 32 |
| | 15 | 5 | 31 | 6 | 29 | | 15 | 6 | 29 | 5 | 31 |
| | 20 | 5 | 30 | 6 | 30 | | 20 | 6 | 30 | 5 | 30 |
| | 25 | 5 | 30 | 6 | 30 | | 25 | 6 | 30 | 5 | 30 |
| | 30 | 5 | 30 | 6 | 30 | | 30 | 6 | 30 | 5 | 30 |
| జూలై | 5 | 5 | 31 | 6 | 29 | 1975 జనవరి | 5 | 6 | 28 | 5 | 32 |
| | 10 | 5 | 32 | 6 | 28 | | 10 | 6 | 26 | 5 | 34 |
| | 15 | 5 | 33 | 6 | 25 | | 15 | 6 | 24 | 5 | 36 |
| | 20 | 5 | 35 | 6 | 27 | | 20 | 6 | 22 | 5 | 38 |
| | 25 | 5 | 36 | 6 | 24 | | 25 | 6 | 20 | 5 | 40 |
| | 30 | 5 | 37 | 6 | 23 | | 30 | 6 | 19 | 5 | 41 |
| ఆగస్టు | 5 | 5 | 59 | 6 | 21 | ఫిబ్రవరి | 5 | 6 | 17 | 5 | 43 |
| | 10 | 5 | 40 | 6 | 20 | | 10 | 6 | 16 | 5 | 44 |
| | 15 | 5 | 41 | 6 | 19 | | 15 | 6 | 15 | 5 | 45 |
| | 20 | 5 | 45 | 6 | 15 | | 20 | 6 | 14 | 5 | 46 |
| | 25 | 5 | 46 | 6 | 14 | | 25 | 6 | 13 | 5 | 47 |
| | 30 | 5 | 48 | 6 | 12 | | 28 | 6 | 12 | 5 | 48 |
| సెప్టెంబరు | 5 | 5 | 52 | 6 | 08 | మార్చి | 5 | 6 | 09 | 5 | 51 |
| | 10 | 5 | 54 | 6 | 06 | | 10 | 6 | 05 | 5 | 52 |
| | 15 | 5 | 55 | 6 | 05 | | 15 | 6 | 04 | 5 | 54 |
| | 20 | 5 | 57 | 6 | 03 | | 20 | 6 | 03 | 5 | 57 |
| | 25 | 5 | 59 | 6 | 01 | | 25 | 6 | 02 | 5 | 58 |
| | 30 | 6 | 1 | 5 | 59 | | 30 | 5 | 57 | 6 | 03 |

## సామాన్య, లగ్న ప్రమాణపుష్కర కాలాదిప్రదర్శనపట్టికా

| నెం. | లగ్నం | ప్రమాణము | | లగ్నపుష్కర ప్రమాణము | | పుష్కరాంశ | పుష్కర పరిమాణం |
|---|---|---|---|---|---|---|---|
| | | ఘ. వి. | గం. ని. | ఘ. వి. | గం. ని. | | ఘ. వి. |
| 1 | మేషం | 4 – 00 | 1 – 36 | 2 – 48 | 1 – 07 | 21 | 0 – 08 |
| 2 | వృషభం | 4 – 30 | 1 – 48 | 2 – 06 | 0 – 50 | 14 | 0 – 09 |
| 3 | మిథునం | 5 – 15 | 2 – 06 | 4 – 12 | 1 – 41 | 24 | 0 – 10½ |
| 4 | కటకం | 5 – 30 | 2 – 12 | 1 – 17 | 0 – 31 | 7 | 0 – 11 |
| 5 | సింహం | 5 – 30 | 2 – 12 | 3 – 51 | 1 – 32 | 21 | 0 – 11 |
| 6 | కన్య | 5 – 15 | 2 – 06 | 2 – 27 | 0 – 59 | 14 | 0 – 10½ |
| 7 | తుల | 5 – 15 | 2 – 06 | 4 – 12 | 1 – 41 | 24 | 0 – 10½ |
| 8 | వృశ్చికం | 5 – 30 | 2 – 12 | 1 – 17 | 0 – 31 | 7 | 0 – 11 |
| 9 | ధనుస్సు | 5 – 30 | 2 – 12 | 3 – 51 | 1 – 32 | 21 | 0 – 11 |
| 10 | మకరం | 5 – 15 | 2 – 06 | 2 – 27 | 0 – 59 | 14 | 0 – 10 |
| 11 | కుంభం | 4 – 30 | 1 – 48 | 3 – 36 | 1 – 26 | 24 | 0 – 09 |
| 12 | మీనం | 4 – 00 | 1 – 36 | 0 – 56 | 0 – 22 | 7 | 0 – 08½ |

## లగ్న విశేష, ప్రమాణ పుష్కర కాలాది ప్రదర్శనపట్టికా

తిరుమలకు విషవచ్ఛాయా అ 3–55అంగుళములు అక్షాంశములు 13–44 చరఖండములు 29–23–9

| నెం. | లగ్నప్రమాణములు | | | పుష్కరకాలములు | | పుష్కరాంశము | పుష్కరపరిమాణము |
|---|---|---|---|---|---|---|---|
| | లగ్నము | ఘ. వి. | గం. ని. | ఘ. వి. | గం. ని. | | ఘ. వి. |
| 1 | మేషం | 4 – 09 | 1 – 40 | 2 – 55 | 1 – 10 | 21 | 0 – 08 |
| 2 | వృషభం | 4 – 36 | 1 – 50 | 2 – 09 | 0 – 51 | 14 | 0 – 09 |
| 3 | మిథునం | 5 – 14 | 2 – 06 | 4 – 12 | 1 – 41 | 24 | 0 – 10½ |
| 4 | కటకం | 5 – 32 | 2 – 13 | 1 – 17 | 0 – 31 | 7 | 0 – 11 |
| 5 | సింహం | 5 – 22 | 2 – 09 | 3 – 44 | 1 – 31 | 21 | 0 – 11 |
| 6 | కన్య | 5 – 07 | 2 – 03 | 3 – 23 | 0 – 57 | 14 | 0 – 10 |
| 7 | తుల | 5 – 07 | 2 – 03 | 3 – 23 | 0 – 57 | 24 | 0 – 10 |
| 8 | వృశ్చికం | 5 – 22 | 2 – 09 | 3 – 44 | 1 – 31 | 7 | 0 – 11 |
| 9 | ధనుస్సు | 5 – 32 | 2 – 13 | 1 – 17 | 0 – 31 | 21 | 0 – 11 |
| 10 | మకరం | 5 – 14 | 2 – 06 | 4 – 12 | 1 – 41 | 14 | 0 – 10½ |
| 11 | కుంభం | 4 – 36 | 1 – 50 | 2 – 09 | 0 – 31 | 24 | 0 – 09 |
| 12 | మీనం | 4 – 09 | 1 – 40 | 2 – 55 | 1 – 10 | 7 | 0 – 08 |

# లగ్నప్రమాణాది విశేష ప్రబోధన పట్టికా

| నెం. | పట్టణములు | విషువ చ్ఛాయ | | అక్షాంశలు | | చరఖండములు | | | మేషము మీనము | | వృషభము కుంభము | | మిథునము మకరము | | కటకము ధనుస్సు | | సింహము వృశ్చికము | | కన్యా తులా | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | అం | వి. | భా | వి | 1 | 2 | 3 | ఘ. | వి. | ఘ. | వి. | ఘ. | వి. | ఘ. | వి. | ఘ. | వి. | ఘ. | వి. |
| 1 | వేంకటాద్రి | 2 | 55 | 13 | 44 | 29 | 23 | 9 | 4 | 9 | 4 | 36 | 5 | 14 | 5 | 32 | 5 | 22 | 5 | 7 |
| 2 | కలకత్తా | 4 | 52 | 21 | 58 | 48 | 39 | 16 | 3 | 50 | 4 | 20 | 5 | 7 | 5 | 39 | 5 | 38 | 5 | 26 |
| 3 | కాకినాడ | 3 | 39 | 16 | 55 | 36 | 29 | 12 | 4 | 2 | 4 | 30 | 5 | 11 | 5 | 35 | 5 | 28 | 5 | 14 |
| 4 | కాశీ | 5 | 54 | 26 | 2 | 59 | 47 | 19 | 3 | 39 | 4 | 12 | 5 | 4 | 5 | 42 | 5 | 46 | 5 | 37 |
| 5 | కాంచీ | 2 | 48 | 13 | 13 | 28 | 22 | 9 | 4 | 10 | 4 | 37 | 5 | 14 | 5 | 32 | 5 | 21 | 5 | 6 |
| 6 | గుంటూరు | 3 | 36 | 16 | 43 | 36 | 29 | 12 | 4 | 2 | 4 | 30 | 5 | 11 | 5 | 35 | 5 | 28 | 5 | 14 |
| 7 | చెన్నపట్టణం | 2 | 48 | 13 | 13 | 28 | 22 | 9 | 4 | 10 | 4 | 37 | 5 | 14 | 5 | 32 | 5 | 21 | 5 | 6 |
| 8 | జపాన్ | 12 | 5 | 56 | 0 | 120 | 96 | 40 | 2 | 38 | 3 | 23 | 4 | 43 | 6 | 3 | 6 | 35 | 6 | 38 |
| 9 | డిల్లీ | 6 | 34 | 28 | 32 | 65 | 52 | 21 | 3 | 34 | 4 | 7 | 5 | 2 | 5 | 44 | 5 | 51 | 5 | 43 |
| 10 | తెనాలి | 3 | 29 | 16 | 12 | 34 | 27 | 11 | 4 | 4 | 4 | 32 | 5 | 12 | 5 | 34 | 5 | 27 | 5 | 12 |
| 11 | నెల్లూరు | 3 | 9 | 14 | 46 | 31 | 25 | 10 | 4 | 7 | 4 | 34 | 5 | 13 | 5 | 33 | 5 | 24 | 5 | 9 |
| 12 | బందరు | 3 | 34 | 16 | 34 | 35 | 28 | 12 | 4 | 3 | 4 | 31 | 5 | 11 | 5 | 35 | 5 | 27 | 5 | 13 |
| 13 | బొంబే | 4 | 7 | 18 | 53 | 41 | 32 | 13 | 3 | 57 | 4 | 27 | 5 | 10 | 5 | 36 | 5 | 31 | 5 | 19 |
| 14 | మైసూరు | 2 | 39 | 12 | 33 | 26 | 21 | 9 | 4 | 11 | 4 | 38 | 5 | 14 | 5 | 32 | 5 | 20 | 5 | 4 |
| 15 | రంగూన్ | 3 | 40 | 16 | 50 | 36 | 29 | 12 | 4 | 2 | 4 | 30 | 5 | 11 | 5 | 35 | 5 | 28 | 5 | 14 |
| 16 | రాజమండ్రి | 3 | 43 | 17 | 13 | 37 | 30 | 12 | 4 | 1 | 4 | 29 | 5 | 11 | 5 | 35 | 5 | 29 | 5 | 15 |
| 17 | రామేశ్వరం | 2 | 0 | 9 | 36 | 20 | 16 | 7 | 4 | 18 | 4 | 43 | 5 | 16 | 5 | 30 | 5 | 15 | 4 | 58 |
| 18 | లండన్ | 15 | 6 | 52 | 42 | 151 | 120 | 50 | 2 | 7 | 2 | 59 | 4 | 33 | 6 | 13 | 6 | 59 | 7 | 9 |
| 19 | వంగవోలు | 3 | 24 | 16 | 34 | 35 | 28 | 12 | 4 | 3 | 4 | 31 | 5 | 12 | 5 | 34 | 5 | 27 | 5 | 13 |
| 20 | విశాఖపట్టణం | 3 | 49 | 17 | 38 | 38 | 30 | 13 | 4 | 0 | 4 | 29 | 5 | 10 | 5 | 36 | 5 | 29 | 5 | 16 |

## శుభముహూర్తములకు యోగ్యమగు తిథివార నక్షత్రలగ్నములను తెలుపు చక్రము

ఈ ముహూర్తములకు ఏకవింశతి మహాదోషములు లేక యుండవలెను
పాపగ్రహాక్రాన్త, వేధ, రాహిత్యముగూడా యుండవలెను.

| ముహూర్తములు | తిథులు | వారములు | నక్షత్రములు | లగ్నములు | విశేషములు |
|---|---|---|---|---|---|
| నిషేకము | 2-3-5 7-10 | సో-బు గు-శు | అ-రో-ఉఫ-హ-స్వా-అనూ ఉషా-శ్ర-శత-ఉభా | వృష-మిథు-కట కన్య-తు-ధ-మీ | లగ్నశుద్ధి మాఘాది పంచకము శుభము |
| గర్భాదానము | 2-3-5 7-10-13 | సో-బు గు-శు | రో-మృ-పున-పుష్య-ఉఫ-హ చి-స్వా-అనూ-ఉషా-శ్ర-ధ శత-ఉభా | వృష-కట-కన్య-తు ధను-మీనం | ౧-౮ శుద్ధి పంచపర్వ ములు కూడవు |
| పుంసవనము సీమంతము | 2-3-5-7 10-13 శు | సో-బు గు-శు | అశ్వ-రో-మృ-పున-పుష్య ఉఫ-హ-చి-స్వా-అనూ-మూ ఉషా-శ్ర-ధ-శత-ఉభా-రే | మే-వృ-సిం లగ్నములు కాక ఇతర లగ్నములు శుభం | 4-8 మాసములు |
| జాతకర్మ నామకరణం | 2-3-5-7 10-13 శు | సో-బు గు-శు | అశ్వ-రో-పున-పు-ఉఫ-హ స్వా-అనూ-ఉషా-శ్ర-ధ శత-ఉభా | వృ-మి-కటక-కన్య తుల-ధ-మీ | అష్టమశుద్ధి పక్షచ్ఛిద్రములు కూడదు |
| డోలా రోహణం | 2-3-5-7 10-13 | సో-బు గు-శు | అశ్వ-రో-మృ-పున-పు ఉఫ-హస్త-చి-అనూ ఉషా-ఉభా-రేవతి | వృ-మి-కట-కన్య-తు ధను-మీనం | 1-3-5 మాసములు అష్టమశుద్ధి |
| అన్నప్రాశనం | 2-3-5-7 10-13 | సో-బు గు-శు | అశ్వ-రో-మృ-పున-పు-ఉఫ హ-చి-స్వా-అనూ-ఉషా-శ్రవ ధ-శత-ఉభా-రేవతి | వృ-మిథు-కన్య-కట ధను-మీనం | 10 శుద్ధి పురుషులకు సరిమాసం స్త్రీలకు బేసిమాసం |
| కర్ణవేధ | 2-3-5-7 10-13 | సో-బు గు-శు | అశ్వ-మృ-పున-పుష్య-ఉఫ హస్త-చి-అనూ-ఉషా-శ్రవ ధని-ఉభా-రే | వృ-మి-కటక-కన్య ధను-మీనం | అష్టమశుద్ధి 6-7-8 మాసములు |
| కేశఖండనము | 2-3-5-7 10-13 | సో-బు గు-శు | అశ్వ-మృ-పున-పుష్య-హ చి-స్వా-శ్ర-ధ-శత-రే | వృ-మి-కటకం-కన్య తుల-ధను-మీనం | ఉత్తరాయణం పూర్వయామం |
| అక్షరా భ్యాసము | 2-3-5 7-10 | సో-బు గు-శు | అశ్వ-పున-పుష్య-హ-చి స్వాతీ-అనూ-శ్ర-రే | మే-కట-తు-మకర | అష్టమశుద్ధి ఉత్తరా యణము 5-వ సంవ త్సరము |
| విద్యాభ్యాసము | 2-3-5 7-10 | ఆ-సో-బు గు-శు | అశ్వ-మృ-పున-పుష్య-ఆర్ద్ర ఆశ్రే-హ-చి-స్వా-మూ-శ్ర | కట-తుల-మక మీనం-మేషం | అష్టమశుద్ధి అనధ్యాయ రహితం |

# శుభముహూర్తములకు యోగ్యమగు తిథివార నక్షత్రలగ్నములను తెలుపు చక్రము

ఈ ముహూర్తములకు ఏకవింశతి మహాదోషరాహిత్యము యుండవలెను.

పాపగ్రహాక్రాన్త, వేధ, రాహిత్యముగూడా యుండవలెను.

| ముహూర్తములు | తిథులు | వారములు | నక్షత్రములు | లగ్నములు | విశేషములు |
|---|---|---|---|---|---|
| ఉపనయనము | 2-3-5-7-10 కృ 2-3 | బు-గు-శు | అశ్వ-రో-మృ-పున-పుష్య ఉఫ-హ-చి-స్వా-అనూ-ఉషా శ్ర-ధ-శ-ఉభా-రే | వృష-మిథున-కటక కన్య-ధను-మీనం | రా శుద్ధి అనధ్యయన కూడదు కేంద్రమున పాపులుండకూడదు |
| వివాహం | 2-3-5-7 10-13 | బు-గు-శు | రో-మృ-మఘ-ఉఫ-హ స్వా-అనూ-మూ-ఉషా ఉభా-రే | వృష-మిథు-కట-తుల కన్య-ధను-మీనం | సప్తమశుద్ధి మాఖాది పంచకం |
| నూతన వస్త్రధారణం | 2-3-5-7 10-13 | సో-బు గు-శు | అశ్వ-రో.మృ-పున-ఉఫ-హ చి-స్వా-అనూ-మూ-ఉషా శ్ర-ధ-శత-ఉభా-రే | వృష-మిథు-కట కన్య-తుల-ధ-మీనం | తృతీయశుద్ధి |
| శంకుస్థాపనం | 2-3-5-7 10-13 | బు-గు-శు | అశ్వ-రో-మృ-పున-పు-ఉఫ హ-చి-స్వా-అనూ ఉషా-శ్ర-ధ-శత-ఉభా | వృష-మిథు-కన్య ధను-మీనం | చతుర్ధశుద్ధి అష్టమశుద్ధి |
| గృహ ప్రవేశము | 2-3-5-7 10-13 | బు-గు-శు | రో-మృ-ఉఫ-చి-అనూ ఉషా-ధ-శత-ఉభా-రే | వృష-మిథు-కన్య ధను-మీనం | చతుర్థశుద్ధి అష్టమశుద్ధి వృషభకలశ చక్రశుద్ధి స్థిరలగ్నము |
| కూపారంభం | 2-3-5-7 10-13 | సో-గు-శు | రో-పుష్య-మృ-ఉఫ-హ అనూ-ఉషా-శ్ర-ఉభా | కట-మక-మీనం | లగ్నమున చంద్ర శుక్రలు ఉత్తరము తూర్పు ఈశాన్యం శుభం |
| ప్రయాణం | 2-3-5-7 10-13 | సో-బు గు-శు | అశ్వ-మృ-పున-పుష్య-హ అనూ-శ్ర-ధ-రే-మూల | మేష-వృష-కట కన్య-తుల-ధను మీనం | వారశూలలు కూడదు |
| బీజావాపనం | 2-3-5-7 10-13 | సో-బు గు-శు | అశ్వ-రో-మృ-పుష్య-ఉఫ హ-స్వా-అనూ-ఉషా-శ్ర-ధ ఉభా-రేవతి | వృష-మిథు-కటక కన్య-ధను-మీనం | విత్తనముల రంగు ననుసరించినవారములు మంచివి |
| క్షౌరం | 2-3-5-7 13 | సో-బు | అశ్వ-మృ-పున-పు-హ-చి స్వా-శ్ర-ధ-శత | వృష-మిథు-కట-తుల ధను-మీనం | భోజనానన్తరం కూడదు భార్య 5 మాసములు గర్భవతిగఉండకూడదు |
| వాణిజ్యం | 2-3-5-7 10-13 | సో-బు గు-శు | అశ్వ-రో-మృ-పుష్య-హ చి-అనూ-రేవ-ఉత్త-ఉషా ఉభా | వృష-మిథు-కట కన్య-తు-ధ-మీనం | లాభ 11 స్థానమున శుభగ్రహముగాని దృష్టిగాని శుభము |

## శుద్ధి విశేషములు

ప్రవేశే ద్వాదశే శుద్ధిః యుద్ధే చైకాదశే తథా ప్రాశనే దశమే శుద్ధిః నవమే చౌలకర్మణి

ఉపనాయేష్టమే శుద్ధిః వివాహే సప్తమే తథా నవనస్త్రే చ షట్శుద్ధిః ప్రయాణే పంచమే తథా

విద్యారంభే చతుశ్శుద్ధిః ఔషధే చ తృతీయకే ద్విశుద్ధిర్నామకరణే లగ్నశుద్ధిస్తు సంగమే

**వివాహలగ్న విశేషములు :—** వివాహలగ్నమునకు పైచెప్పిన సప్తమశుద్ధిలేని యెడల జామిత్ర దోషము కలుగును. అనగా అ స్థానమునందు రవి, చంద్ర, కుజ, బుధ, గురు, శుక్రులలో నొక్కరున్న క్రమంగా వైధవ్యమును సాపత్న్యమును, (సవతిని)మరణమును, పుత్రహానిని, నాశమును, రోగమును స్త్రీకి కలుగ చేయుదురు. శని, రాహు, కేతువులున్న క్రమముగా దంపతులకు మరణము బంధనం ఆపదలు కలుగచేయుదురు. అని కొందరు సమయవేత్తలు చెప్పుచున్నారు, కొందరు శుభగ్రహములున్న దోషములేదని చెప్పుచున్నారు.

**ఉపనయన లగ్న విశేషములు :—** లగ్నమునకు 1_4_7_10 స్థానములయందు క్రూరగ్రహములు 1 రవి 2 కుజుడు, 3 శని, 4 రాహువు, 5 కేతువు ఉండకూడదు. రవియున్న స్ఫుజిత దోషము వటువును తండ్రిని హరించును. కుజుడున్న కూజితదోషము తల్లిని హరించును. శనియున్న రుధిరదోషము ఉపనీతుని కులమును హరించును. రాహువున్న ఉగ్రదోషము వటువును హరించును. 1 కేతువున్న రంధ్రదోషము తండ్రిని హరించును. గాన ఇట్టి దోషములులేక లగ్నగుణ సంపదకలిగి మహా దోషశూన్యమగు ముహూర్తమును నిశ్చయించుట దైవజ్ఞుని పూర్ణ విజ్ఞానసాధ్యము చిరకాల సాధ్యముగా తెలియవలెను.

## శాస్త్ర ప్రబోధము

“ఉద్వాహాదిషు చైకవింశతిమహాదోషాన్ విసృజ్యేతరాన్ స్వల్పాన్ దోషగణాన్ గుణాంశ్చగణితాన్ నిశ్చిత్య శాస్త్రాత్స్ఫుటం లగ్నం యత్ర గుణాధికంచ సకలైర్గ్రాహ్యం నదోషాధికం బ్రహ్మాపి వాపరిహర్తుమత్ర సకలాన్ దోషాన్ సమర్థో నహి.

తా॥ వివాహాది శుభలగ్నములయందు ఏకవింశతి మహాదోషాతిరిక్తములగు స్వల్ప దోషములను లగ్నగుణములను శాస్త్రముచే నిర్ణయించి దోషాధిక్యములేక గుణాధిక్యముగల లగ్నమును గ్రహింపవలెను. లగ్నమందు సర్వదోషములు నివృత్తి చేయుటకు సృష్టికర్తయే సమర్థుడు కానేరడు. అందుచే దోషశూన్యమగు లగ్నము దుర్లభ్యమని భావము.

## ఉపసంహారము

“యావత్స్పందతిలోచనం శుభకరం తత్కోటి భాగోభవేత్ తల్లగ్నే శుభకాలఏవ సతతం బ్రహ్మానజానాతితం।
అన్యే కింపునరేవ కర్తురగత తత్కాలశ్శుభోవాఽశుభః పూర్వాపాదృష్ట వశాద్భవేత్స మయవిత్తత్సాక్షిమాత్రం సదా॥

